# ఆధునిక ఆంధ్రశాస్త్ర మణిరత్నాలు

*గబ్బిట దుర్గాప్రసాద్*

ప్రచురణ:

**సరసభారతి**

ఉయ్యూరు, కృష్ణాజిల్లా

# Adhunika Andhra Sastra Mani Ratnalu

by

**Gabbita Durga Prasad**

First Edition: **march 2020**

Copies: 500

(C) **Author**

Price. Rs.**100/-**


Cover Design: **Kalasagar**

For Copies: **Gabbita Durga Prasad**
President, "Sarasabharathi"
H.No.2-405, Sivalayam Street,
Near Raja gari kota, Vuyyuru- 521 165
Krishna Dist. Phone:08676- 232797
Cell: 9989066375
e-mail: gabbita.prasad@gmail.com
sarasabharati.vuyyuru@gmail.com
http/sarasabharati.wordpress.com
http/suvarchalanjaneyaswamy.wordpress.com

Type Setting: **"Ramya Bharathi"** vja

Printed : **Rainbow Graphics,** vijayawada-2

# మరో ముందడుగు



సరసభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ స్థాపించి 10 సంవత్సరాలు గడిచాయి. 11వ ఏడాదిలోకి అడుగుపెట్టి, మరో ముందడుగు వేసింది. శ్రీ శార్వరి ఉగాది వేడుకలతో సంస్థ 150 కార్యక్రమాలు నిర్వహించింది. 36 పుస్తకాలు ప్రచురించింది. అందులో నేను రాసినవి 22 పుస్తకాలు. ఇదంతా కలా, నిజమా అనిపిస్తోంది ఒకసారి వెనక్కి తిరిగి చూస్తే. ప్రతి ఉగాదికి కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, ప్రముఖులకు ఉగాది, స్వయం సిద్ధ పురస్కారాలు అందిస్తూ ఈ ఏడు శ్రమశక్తి పురస్కారాలు కూడా అందజేస్తున్నాం. మా శ్రీ సువర్చలాన్జనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ట జరిగి 33 ఏళ్ళు గడిచిపోవటం, మా స్వగృహ నిర్మాణం జరిగి 21 ఏళ్ళు అవటం, నాకు 80 సంవత్సరాల వయసు మూడు నెలలో పూర్తి కాబోతూండటం, మా దంపతుల వివాహం జరిగి 56 ఏళ్ళు పూర్తికావటం వలన ఉగాది కార్యక్రమం కొంత భారీగానే రూపు దాల్చింది. ఇందులో నా గొప్ప చెప్పుకోవటానికి కానేకాదు. ఈ వేదికపై మహామహులైన సాహిత్య, సంగీత సరస్వతులను, నాకు, మా కుటుంబానికి, మా దేవాలయానికి బహువిధాలుగా సహకరించిన అనేక మంది సహృదయులను, నా సహాధ్యాయులను, శిష్యులను, ఆత్మీయంగా గౌరవించాలనే సంకల్పం మాత్రమే.

నేను రాసిన 1) ఊసుల్లో ఉయ్యూరు, 2) సోమనాథ్ నుంచి కాశీ విశ్వనాథ్ దాకా, 3) ఆధునిక ఆంధ్ర శాస్త్ర మణిరత్నాలు అనే మూడు పుస్తకాలు ఈ ఉగాదికి ఆవిష్కరింపబడటం నా అదృష్టం. మూడు పుస్తకాలు భిన్నమైన అంశాలతో కూడినవి అవటమూ ప్రత్యేకతే. ఇవన్నీ అంతర్జాలంలో రాసినవి అవటమూ విశేషమే. నా 75 ఏళ్ళ జ్ఞాపకాలు, అనుబంధాలు, అనుభవాలతో కూడిన మొదటి పుస్తకాన్ని నాకు, మా ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ గారికి తొలి గురువరేణ్యులైన కీ.శే. బ్రహ్మశ్రీ కోట సూర్యనారాయణ శాస్త్రి, గురుపత్ని కీ.శే. శ్రీమతి సీతమ్మ దంపతులకు అంకితమిస్తున్నాను. 6 రాష్ట్రాలలో మేము చేసిన యాత్రల విశేషాలతో యాత్రా సాహిత్యంగా ఉన్న రెండవ పుస్తకం ఆంధ్రుల ఆరాధ్య దైవం ఒంటిమిట్ట శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామికి, శ్రీ సంజీవరాయ హనుమకు అంకితమిచ్చాం. ఆధునిక కాలంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసి, పెద్దగా ఈ తరానికి పరిచయం కాని ఆంధ్ర శాస్త్రవేత్తలపై రాసిన మూడవ పుస్తకం మా ఉయ్యూరు శాస్త్రవేత్త కేమోటాలాజి పిత కీ.శే. డా. కొలచల సీతారామయ్య, పత్రకార శిరోమణి, కళాసరస్వతి, మహా మహోపాధ్యాయ 'మన లిపి పుట్టు పూర్వోత్తరాలు' ఫేమ్ కీ.శే. తిరుమల రామచంద్ర, పురావస్తు శాస్త్రవేత్త కృష్ణాజిల్లా చిరివాడలో జన్మించిన కీ.శే. డా. వేలూరి వెంకటకృష్ణశాస్త్రి గార్లకు సవినయంగా అంకితమిస్తూ ధన్యులమౌతున్నాము. ఈ పుస్తకానికి శ్రీవాసవ్య రాసిన 'ఆంధ్ర శాస్త్రవేత్తలు' వీకీపీడియా ఆధారాలు. ఈ మూడు పుస్తకాలు రూపు రేఖలు దాల్చటానికి నేను చెప్పినట్లు కవర్ పేజీల రూపకల్పనకు, ఎక్కడెక్కడో ఉన్న ఫోటోలు వెతికి కావాల్సిన చోట్ల పెట్టటంలో నాకు అనునిత్యం నెట్‌లో సాయపడిన మా అబ్బాయి శర్మ కృషి విశేషమైనది. మా పుస్తకాలకు నేను కోరిన విధంగా కవర్ పేజీలు డిజైన్ చేసిన శ్రీ కళాసాగర్ కళా చైతన్యానికి, రాయటం మాత్రమే నాపని. అవి అందంగా అనుకొన్న విధంగా డి.టి.పి.చేసి, సంతృప్తిగా ముద్రింపజేసి పుస్తకాలుగా తీసుకొచ్చే సకల బాధ్యతలు ఇప్పటికి 8 ఏళ్ళ నుండి వహించి నాకు, సంస్థకు తోడ్పడుతున్న సాహిత్యోపజీవి శ్రీ చలపాక ప్రకాష్‌కు మాటలతో మాత్రమే ఋణం తీర్చుకొంటున్నాను. గత మూడేళ్లుగా ప్రూఫ్ రీడింగ్ కూడా ఆన్‌లైన్‌లోనే చేస్తూ కొత్త ఒరవడి సృష్టించాము.

నేను రచించి, సరసభారతి ఇప్పటికి ప్రచురించిన 22 పుస్తకాలు దాదాపు నెట్లో రాసినవే. రిసెర్చ్ వంటివి అని అభిజ్ఞులన్నారు.. ఇవి కాక గణిత వేదాంత తత్వ కోవిదుడు ఇమాన్యూల్ కాంట్, సింఫనీ మాంత్రికుడు బీథోవెన్, కోన సీమ ఆహితాగ్నులు, వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాద సూరి మనీష, యాజ్ఞవల్క్య మహర్షి జీవితం, అలనాటి విజ్ఞాన శాస్త్రవేత్తలు, 150 ఎపిసోడ్‌ల 'నా దారి తీరు' అనే స్వీయ చరిత్ర,

గానకవిరాజు సంగీత సద్గురు త్యాగరాజస్వామి, కృష్ణాజిల్లా సంస్థానాలు–సాహిత్యసేవ, ఆలంకారిక ఆనంద నందనం, విన్నారా కన్నారా ఆంధ్ర సంగీతకారుల విశేషాలు, అథర్వ వేదం వ్రాత్యఖండం, నాదయోగం, దర్శనీయ శివ, వినాయక, దేవీ ఆలయాలు మొదలైనవి వివిధ వ్యక్తులు, గ్రంథాలుపై అంతర్జాలంలో రాసి, పుస్తక రూపం దాల్చాల్సి, దాల్చని రచనలు 60 దాకా ఉన్నాయి. ఈ మధ్యనే 'అంతర్జాలంలో నా సాహితీ ప్రస్థానం'గా రాసిన అక్షరరాసినంతా ఒకచోట చేర్చే ప్రయత్నం చేశాను. ఇదంతా గమనించిన మా అబ్బాయి శర్మ "నాన్నా! నువ్వు రాసిన ఆర్టికల్స్ లెక్కేస్తే సుమారు 8 వేలు వరకు ఉంటాయి" అని చెబితే "నిబిడాశ్చర్యంలో నేనే" అన్నట్లయింది నా పని. ఇంతటి "అక్షర వారాసి" కూర్చటం నా అదృష్టం, నా తలిదండ్రుల, సరస్వతీదేవిల ఆశీస్సులు, మా ఇలవేల్పు శ్రీ సువర్చలాన్జనేయ స్వామి అనుగ్రహం, నా సహధర్మ చారిణి శ్రీమతి ప్రభావతి సహకారం, మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహమేనని హృదయ పూర్వకంగా, వినమ్రంగా తెలియజేస్తున్నాను. గత సంవత్సరం వివిధ సాహితీ సంస్థలు నా సాహితీ కృషి గుర్తించి నాకు పురస్కారాలందజేయటం కూడా నా అదృష్టమే. సరసభారతి పుస్తక ప్రచురణకు, శ్రీ సువర్చలాన్జనేయ స్వామి వారల సేవకు ఆత్మీయంగా, సభక్తికంగా అడగకుండానే విరాళాలు అందజేస్తున్న వదాన్యులైన దాతలకు సదా కృతజ్ఞులం. ఇది వరకు మా అక్కయ్య కవితా సంకలనానికి, ఈసారి 'సోమనాథ్ నుంచి కాశీవిశ్వనాథ్ దాకా' పుస్తకానికి స్పాన్సర్‌గా ఉన్న సరసభారతి కార్యవర్గ సభ్యురాలు, మా కుటుంబ స్నేహితురాలు, మా ఆడపడుచులాంటి శ్రీమతి సీతంరాజు మల్లిక గారి సౌజన్యం మరువ లేనిది.

ఏ కార్యక్రమం నాకు తోచినా, దాన్ని నిర్విఘ్నంగా నిర్వహించటానికి, విస్తృత ప్రచారం జరపటానికి మా అబ్బాయి రమణ చేసే సేవ నిరుపమానం. నాతో వెంట ఉంటూ, సరసభారతిని ఇంతటి ఉన్నత స్థితికి తీసుకొచ్చిన గౌరవాధ్యక్షురాలు శ్రీమతి జోశ్యుల శ్యామలాదేవి, కార్యదర్శి శ్రీమతి మాదిరాజు శివలక్ష్మి, ఇతర కార్యవర్గ సభ్యుల నిరంతర సేవలకు ధన్యవాదాలు. ఉయ్యూరులో కవి సమ్మేళనం అంటే మహా ఆనందంగా విచ్చేసే వివిధ ప్రాంతాల కవి మిత్రులకు, మా పురస్కారాలను ఆదరంగా, అభిమానంగా స్వీకరిస్తున్న అతిరథ మహారథులైన ఆతిథులకు, సాహిత్య సంగీతాభిమానులకు ధన్యవాదాలు. ఇదే చైతన్యం, స్ఫూర్తి, సహకారం సరసభారతికి, నాకు అందిస్తూ మరిన్ని అడుగులు ముందుకు వేయటానికి సహకరించమని మనవి చేస్తున్నాను.

మీ

**గబ్బిట దుర్గాప్రసాద్**

# ఆధునిక ఆంధ్రశాస్త్ర మణిరత్నాలు కు దారిది..

1. కెమోటాలజి పిత డా. కొలచల సీతారామయ్య ............................. 9
2. నీటిపారుదల సాంకేతిక నిపుణులు – శ్రీ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్య .... 13
3. తైలసాంకేతిక, సాహిత్య నిపుణులు – శ్రీ సర్దేశాయి తిరుమలరావు ....... 14
4. 117వ నూతన మూలకం 'టెన్నెస్సిన్' ఆవిష్కరించిన శాస్త్రవేత్త
డా.శ్రీ ఆకునూరి వెంకట రామయ్య ................................. 16
5. ప్రయోగాత్మక కాంతిశాస్త్ర పరిశోధన పిత కీ.శే. శ్రీ పుచ్చా వెంకటేశ్వర్లు ... 19
6. లైట్ కాంబట్ ఎయిర్ క్రాఫ్ట్, సూపర్సానిక్ రూపశిల్పి
– డా. శ్రీ కోట హరినారాయణ .................................. 21
7. చర్మ విజ్ఞానశాస్త్ర నిపుణులు – డా. యలవర్తి నాయుడమ్మ ................ 23
8. అణుఇంధన కల్పనపిత – డా. శ్రీ నిడమర్తి కొండలరావు ................... 26
9. బ్లాక్&వైట్ టి.వి. సోలార్సెల్ రూపకర్త – యువి. వర్లు ................... 28
10. 'ఇండియన్' హానిమన్ హోమియో డాక్టర్ ఎం. గురురాజు ................ 31
11. ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త పద్మవిభూషణ్ సి.ఆర్.రావు ................... 33
12. ఔషధ మొక్కల శాస్త్రవేత్త డా.శ్రీ కొప్పుల హేమాద్రి.......................... 36
13. అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్త, ప్రముఖ సైన్స్ రచయిత
డా. మహీధర నళినీ మోహనరావు .................................. 38
14. కేన్సర్ మహమ్మారి సంహారి డా. శ్రీ నోరి దత్తాత్రేయుడు .................... 40
15. ఆచార్యులకే ఆచార్యుడైన ప్రకృతి జన్యు రసాయన శాస్త్రవేత్త
–ప్రొఫెసర్ శ్రీ లక్కరాజు రామచంద్రరావు ..................................43
16. హైదరాబాద్ ఇ. సి. ఎల్. నిర్మాణ శాస్త్రవేత్త డా. ఏ. ఎస్.రావు................ 44
17. విఖ్యాత సైంటిస్టయిన తెలుగు తండ్రీ తనయులు –
శ్రీ సూరి భగవంతం, శ్రీ బాలకృష్ణ ...................................... 47
18. సాంకేతికతక శాస్త్రవేత్త – చంద్రుపట్ల తిరుపతిరెడ్డి ..................................50
19. స్ట్రక్చరల్ ఇంజినీర్ – పట్నాయకుని ఇందుభూషణ్ ..............................51
20. హైబ్రిడ్ ఇంజన్ రూపశిల్పి – కర్రి విశ్వనాథ్ ...................................52
21. బందరులో 'ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ' స్థాపకులు
– అయ్యగారి రామమూర్తి .................................. 53

22. 'అర్జునటాంక్ 'రూపశిల్పి – దొనకొండ హనుమన్న ....................................55
23. ఎలెక్ట్రానిక్ దిగ్గజాలైన ప్రవాసాంధ్రులు
– ప్రభాకర్, అప్పారావు .............................................. 56
24. చిప్ మేకర్ – మండవ సురేంద్రబాబు ........................................ 57
25. ఉయ్యూరు కెసీపి షుగర్ ఫ్యాక్టరీ నిర్మాత – వెలగపూడి రామకృష్ణ ................58
26. టెలికాం పితామహ – డా. త్రిపురనేని హనుమాన్ చౌదరి ..........................62
27. ప్రొపిలీన్ గ్లైకాల్ తయారు చేసిన కెమికల్ ఇంజనీర్ – దాసరి మోహనప్రసాద్...64
28. 'సుగర్ కేన్ టెస్టింగ్ రిఫ్రాక్టో మీటర్' సృష్టికర్త – భాగవతుల విశ్వనాథ్ ..........65
29. 'హెమ' వర్జీనియా పొగాకు వంగడ రూపకర్త –
డా. వెలువలి వెంకట రమణారావు ...................................... 67
30. తమలపాకు తోటల పెంపకంలో విప్లవం సృష్టించిన –
చలసాని సుబ్బారావు ...............................................69
31. నూనెగింజలలో వంధ్యత్వ సమస్య పరిష్కరించిన
– శ్రీమతి మూల్పూరి సుజాత .................................. .........70
32. క్వాసే క్రిస్టలైన్ మిశ్రమధాతు రూపకర్త
– డా. పచ్చా రామచంద్రరావు ..............................................71
33. క్లోజ్ ఫాక్ట్ స్ట్రక్చర్స్ రూపకర్త – పద్మభూషణ్ పల్లె రామారావు ......................72
34. అరటిమట్టల నుంచి పొటాషియం పెర్మాంగనేట్ తయారుచేయించిన
ఆర్థికవేత్త –కాళీపట్నపు కొండయ్య .................................. 74
35. అమెరికాలో బాంక్ ఏర్పరచిన తొలి ఆంధ్రుడు – జాస్తి సతీష్......................75
36. తెలుగు–ఇంగ్లీష్, ఇంగ్లీష్–తెలుగు నిఘంటు నిర్మాత
– పావులూరి శంకరనారాయణ .............................................75
37. మహోన్నత భాషాశాస్త్రవేత్త – డా.కోరాడ మహాదేవశాస్త్రి ............................77
38. శాసన లిపి పరిశోధన పరబ్రహ్మ – డా.పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి..........78
39. ప్రామాణిక చరిత్ర పరిశోధకులు –
భారత చరిత్ర భాస్కర శ్రీ కోట వెంకటాచలం ..................................81
40.పురాలిపి శాస్త్రవేత్త, పరిశోధక శిఖామణి –
శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ (శాసనాల శర్మ) ...............................84
41 . ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు న్యాయవాది –
శ్రీ దిగవల్లి వెంకటశివరావు ...............................................88
42. ఆంధ్రచరిత్ర చతురానన – శ్రీ చిలుకూరి వీరభద్రరావు ......................123
43. కృష్ణాగోదావరి బేసిన్లో చమురు, సహజవాయు నిక్షేపాల ఉనికి తెలిపిన అనుపమ

భూగర్భ శాస్త్రవేత్త - శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రి ......................125
44. పురాతత్వ పరిశోధక పితామహ - శ్రీ వేలూరి వెంకటకృష్ణశాస్త్రి ..................127
45. మెదడుపై విశేష పరిశోధన చేసిన మానసిక శాస్త్రవేత్త
- డా.తురగ దేశిరాజు ....................................................132
46. ప్రముఖ పారా సైకాలజీ శాస్త్రవేత్త, తత్వవేత్త -
పద్మశ్రీ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు ..............................134
47. వాతావరణశాస్త్ర నావకు చుక్కాని తూర్పుకోస్తాలో తుఫాన్ హెచ్చరిక రాడార్
కేంద్ర నిర్మాత, పద్మభూషణ్ -శ్రీ పంచేటి కోటేశ్వరం ......................136
48. ఇమెయిల్ ఇన్ఫార్మర్ సృష్టికర్త - టి. సోనీరాయ్ ............................138
49. ప్రముఖ ఆర్థిక, రాజకీయ, సాంఘిక శాస్త్రవేత్త -
ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య ..................................139
50. ఆంధ్ర భగీరథ - డా. కానూరి లక్ష్మణరావు ................................140
51. మన లిపి పుట్టుపూర్వోత్తరాల పరిశోధకుడు -తిరుమల రామచంద్ర ............142
52. సృజనశీలి, నైరూప్య చిత్రకారులు పద్మశ్రీ ఎస్.వి. రామారావు ..................147
53. స్టాటిస్టిక్స్‌లో శాశ్వతకీర్తి నార్జించిన
స్వర్గీయ డా. శ్రీ పరుచూరి రామకృష్ణయ్యగారు ..........................154
54. ప్రపంచ ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త - డా. అరిగపూడి ప్రేమ్‌చంద్ .......... 155
55. బోదకాలు, పాండురోగం, టైఫాయిడ్లకు మందు,
ఆరియో మైసిన్ కనిపెట్టిన - డా.యల్లాప్రగడ సుబ్బారావు .................157
56. కంప్యూటర్‌పై తొలి తెలుగు పుస్తకం రాసిన
- ఆచార్య వేమూరి వెంకటేశ్వరరావు ....................................160
57.నంబర్థీరీ, సమ్మబిలిటీలపై గొప్ప పరిశోధనలు చేసిన
- డా. కొమరవోలు చంద్రశేఖరన్ .......................................162
58. కంట్రోల్ మెకానిజం ఫర్ లన్ నోస్ సిస్టమ్స్ పేటెంట్ పొందిన
ఎయిరోస్పేస్ సైంటిస్ట్ - బందా శివసుబ్రహ్మణ్యం ......................163
59. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి గుండెమార్పిడి శస్త్ర చికిత్స చేసిన
- డా. ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే ...............................165
60. ట్రాంబే న్యూక్లియర్రియాక్టర్, బాంబేహై ఆయిల్ క్షేత్రాల పరిశోధకుడు
- డా. నూతక్కి భానుప్రసాద్ ..................................154
61. లోహశాస్త్ర పరిశోధకుడు - డా. బూదరాజు శ్రీనివాసమూర్తి ..................167

# ఆధునిక ఆంధ్రశాస్త్ర మణిరత్నాలు

- గబ్బిట దుర్గాప్రసాద్



## 1) కెమోటాలజి పిత డా. కొలచల సీతారామయ్య

### భారత్‌లో చదువు

డా.కొలచల సీతారామయ్యగారు కృష్ణాజిల్లా ఉయ్యూరుదగ్గర యాకమూరు కుగ్రామంలో 15-7-1899న శ్రీ వెంకట కృష్ణ శాస్త్రి శ్రీమతి మూర్తమ్మ దంపతులకు జన్మించారు ఉయ్యూరులో. విద్య నేర్చి, మచిలీపట్నంలో సేకండరి విద్య పూర్తి చేశారు. ఆయనకు ఫిజిక్స్ గణితాలపై ఆసక్తి ఎక్కువ. మద్రాస్‌లో చదవాలని భావించి ఇంటి ఆర్దిక పరిస్థితులు సహకరించనందున 1917లో ఉయ్యూరు నుంచి మద్రాస్‌కు కాలినడకన నడిచి వెళ్లి, మదనపల్లిలో 1921లో బి.ఎస్.సి డిగ్రీ పూర్తి చేసి, తండ్రి మరణ వార్త తెలిసి ఉయ్యూరు వచ్చి అంత్యక్రియలు పూర్తయ్యాక, అన్నగారు శ్రీ గాయత్రి అనంతరామయ్యగారితో తాను కెమిస్ట్రీ ముఖ్యంగా ఉన్నత విద్య అమెరికాలో చదవాలను కొంటున్నానని చెప్పగా, అన్న వద్దని చెప్పినా వినకపోతే, తండ్రి ఆయన కోసం ఉంచిన రెండు వేల రూపాయలు ఇచ్చి పంపారు.

**అమెరికా చదువు, ప్రయోగాలు - ఉద్యోగం**

మద్రాస్‌లో మర్చంట్ షిప్ ఎక్కే ఏర్పాటు చేసుకొని, ఒక శిష్యుడు డాలర్లు

మార్చి తెస్తానని ఆయన దగ్గరున్న రెండు వేల రూపాయలు తీసుకొని 'జంప్ జిలానీ' అయితే, 'మోసం గురో' అనుకొని, రేవులోని జాలిపడినవారు పోగేసి ఇచ్చిన డబ్బుతో కొలంబో వెళ్లి, మోసం చేసినవాడు దొరకక, మళ్ళీ కెప్టెన్‌ను బ్రతిమిలాడుకొని అతని దయతో బొగ్గు గదిలో కూర్చుని అడవవా చాకిరీ చేస్తూ న్యూయార్క్ నగరం చేరారు. దొరికిన ప్రతి అడ్డమైన పనీ చేసి కొంత డబ్బు సంపాదించి చికాగో వెళ్ళారు. మంచి మేధావి కనుక అక్కడి పరీక్షలన్నీ పాసై 1924లో గ్రాడ్యుయేట్ స్కూల్‌లో చేరారు. 'డిగ్నిటి ఆఫ్ లేబరు గుర్తించి పని చేస్తూ చదువుకోవాలని నిర్ణయించుకొని, బరువులు మోసి రెస్టారెంట్‌లలో పని చేసి, దొరికింది తిని, పార్కుల్లో పడుకొని, వచ్చిన డబ్బుతో చదివి 10-6-1924 అంటే 25 ఏట కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ సాధించి కన్న కల నెరవేర్చుకొన్నారు. ఉన్నత విద్యలో అత్యున్నత శ్రేణి సాధిస్తున్నా కడుపునిండా తిండికి ఇబ్బంది పడుతూ, షాపులలో ప్యాకర్‌గా, హోటల్‌లో డిష్ వాషర్‌గా, బరువులు ఎత్తటం దించటం వంటివి చేస్తూ పొట్ట నింపు కోనేవారు. 1925లో కొలంబియా యూనివర్సిటి గ్రాడ్యుయేట్ స్కూల్‌లో కొన్ని కోర్సులు చేసినా అమెరికా వారి దృష్టిలో ఒక బిచ్చగాడిగా, దిగంబర సన్యాసిగా ఉండిపోయారు. ఖాళీ స్థలాల్లో రాత్రిళ్ళు నిద్రపోయారు. ఐతే ఇవేవీ ఆయన చదువుకు ఇబ్బంది కలిగించలేదు. ఇతాకాలోని కార్నెల్ యూనివర్సిటిలో పిహెచ్ డి ప్రోగ్రాం కు అర్హతసంపాదించి, ఫాక్టరీ ఫర్నేస్ మాన్ గా, రాష్ట్రాలు తిరుగుతూ సేల్స్ మాన్‌గా, తోటమాలిగా పని చేస్తూ, కొల్ సెల్లార్ దగ్గర చిన్నగదిలో ఉంటూ, అకుంఠిత దీక్షతో చదివి 1928లో పిహెచ్ డి.అందుకొన్నారు.

యూనివర్సిటిలో పెన్నీ లేకుండా చదువుకొన్న ఆయనకు నీడనిచ్చిన సారా అనే అమ్మాయి ప్రేమను పొంది వివాహం చేసుకొని, లూబ్రికేంట్స్ తయారు చేసే సకల సౌకర్యాలున్న లేబరేటరీతో న్యూయార్క్‌లో ఉన్న ప్రఖ్యాత కంపెనీ 'సోన్నే బారన్ సన్స్'లో మంచి జీతంతో చేరారు. అప్పటికే 1) టిక్సోట్రపి కొలిచే పద్ధతిలో ఒకటి 2) ఆయిల్ మోటార్ ఆయుస్సు పెంచే దానిలో రెండవది పేటెంట్లు పొందారు. ఇక్కడా మూడు పేటెంట్‌ల కోసం కృషి చేశారు. కంపెనీ అలక్ష్యం వలన ఒక్కటే దక్కింది. లాబ్‌ను సద్వినియోగం చేసుకొని, పెట్రో కెమికల్స్‌తో అద్భుత ప్రయోగాలు చేస్తూ మోటార్ ఇంజన్ ఆయిల్ వలన కరోసివ్ యాక్షన్ జరగకుండా, లూబ్రికేంట్స్‌లో వాడె పదార్ధాల మార్పు వలన మంచి రన్నింగ్ రాబట్ట వచ్చునని నిరూపించి 'వెల్వేరి లూబ్రికెంట్' తయారుచేశారు. శాశ్వతమైన 'వెల్వేరి కిట్టెన్ మోటారు' తయారు చేశారు. దీనితో కంపెనికి బఫర్ ఆఫర్లు వచ్చాయి. ఇది యజమానికి ఇష్టం లేదు. ఒక స్నేహితుడి పరిచయంతో కమ్యూనిజంపై ఆసక్తి కలిగి, రష్యా అభివృద్ధి చెందుతున్న తీరు ఆకర్షించింది. రష్యా వెళ్ళాలనే కోరిక బలీయమైంది. భార్య సారా ఆయనతో రావటానికి ఇష్టపడలేదు.

**రష్యా రామయ్య - కెమోటాలజి పిత**

ఒంటరిగా రష్యా చేరిన రామయ్యగారికి రెడ్ కార్పెట్ వెల్కం లభించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యుయేల్స్ అండ్ ఆయిల్స్ (నామి)కు అధిపతి అయ్యారు. యుద్ధ టాంక్‌లపై పరిశోధన చేశారు. అన్ని రకాల శీతోష్ణ స్థితులలో బాగా పని చేసే కిరోసిన్‌ను స్వీయ ప్రతిభతో తయారు చేసి, అందరి మన్ననలు పొందారు. ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీతో చేసిన టాంక్ యుద్ధాలలో రష్యాకు గొప్ప విజయాలు చేకూర్చి రామయ్యగారి కీర్తి ఖండాంతరాలకు వ్యాపించింది. ఇది రామయ్యగారి మేజర్ సైంటిఫిక్ విజయం. 1954లో రామయ్యగారు సమర్ధవంతంగా పనిచేసే కొత్త మోటార్ ఇంజన్ తయారు చేసి ఇంజన్ సామర్ధ్యం పెంచి, యంత్రభాగాలు పాడుకాకుండా చేసి ప్రగతి పథంలో ముందడుగు వేశారు. ఇదే 'డీకే నామి' ఇంజన్. దీని తర్వాత డికె-2 అనే మరొక అధునాతన యంత్రం తయారు చేసి భారీగా ఉత్పత్తి చేశారు సైంటిస్ట్ రామయ్య. ఈ యంత్రాలు రష్యాలోనే కాక, చైనా జెకోస్లోవేకియా మొదలైన సోషలిస్ట్ దేశాలలో విపరీతంగా ఉపయోగించారు. రామయ్యగారు తన లాబ్‌లో కొత్త లూబ్రికేంట్స్ అడిటివ్స్‌పై పరిశోధనలు తీవ్రంగా చేశారు. పదేళ్ళ కృషి ఫలితంగా 1964లో 'NAMIT' అనే యంత్రాన్ని నిర్మించారు. ఆయన సారధ్యంలో ఆయన ప్లాంట్ 'అడ్వాన్స్‌డ్ లూబ్రికెంట్ అడిటివ్స్'ను ఎంపిక చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఇంజన్‌లలోఉపయోగపడే కేంద్రంగా అభివృద్ధి చెందింది. 'ప్లాస్టిక్ స్పేస్' అనే కొత్త సూత్రానికి మార్గదర్శి అయ్యారు. ఇదే తన జీవితంలో అపూర్వ అద్భుత విజయమన్నారు రామయ్య. దీనితో సైన్స్‌లో కొత్త అధ్యాయం ఆవిష్కారం పొందింది. కొంతకాలానికి దీనికి 'కెమోటాలజి' అనే ప్రత్యేకమైన పేరు ఏర్పడి, ఆ తర్వాత 'ట్రైబో కెమిస్ట్రి'గా మారి, అదే మోటార్ ఆయిల్స్‌కు సంబంధించిన రసాయనిక శాస్త్రమై రామయ్యగారిని 'కెమోటాలజి పిత-ఫాదర్ ఆఫ్ కెమోటాలజి', 'ఫాదర్ ఆఫ్ ట్రైబో కెమిస్ట్రి'ని చేసింది. దీనికి రష్యా ప్రభుత్వం రామయ్య గారికి జాతీయ బహుమతి అందించింది. లూబ్రికెంట్స్‌లో అడిటివ్స్ కలిపే విషయంలో 70 రిసెర్చ్ పేపర్లు రాశారు.

లూబ్రికేంట్స్‌లో 'గరిష్ట టెన్షన్ ఆఫ్ డిస్ప్లేస్‌మెంట్'ను విజయవంతంగా గణన చేసినందుకు రామయ్యగారికి అవార్డ్ కోపెన్ అనే జర్మని అతనితోపాటు లభించింది. ఇప్పటిదాకా ఒంటరిగా ఉన్న రామయ్యగారు కరువు కాలాలలో సర్వం కోల్పోయిన అనాధ కాత్యా అనే పల్లెటూరి పిల్లను పెళ్లి చేసుకొని గృహస్త జీవిత మాధుర్యం అనుభవించి ఇద్దరు ఆడపిల్లలు లీలావతి, నీలవేణిలకు జన్మనిచ్చారు. కాత్యా వలననే తాను రష్యా భాష నేర్చుకున్నానని, దేశ పరిస్థితులను ఆకళింపు చేసుకోన్నానని వినయంగా చెప్పారు రామయ్య.

**బహుముఖ ప్రజ్ఞా రామయ్య**


రామయ్యగారు బహు భాషావేత్త, చరిత్ర, సంస్కృతీ, భాషల అధ్యయనం చేసిన ఇండాలజిస్ట్. సోవియెట్ యూనియన్‌లో ఉన్నవారిలో తన భాష తెలుగు నేర్పిన ప్రప్రథములు. ఏటుకూరి బలరామయ్యగారి 'ఎ బ్రీఫ్ సర్వే ఆఫ్ దిహిస్టరీ ఆఫ్ ఆంధ్ర' పుస్తకాన్ని రష్యన్ భాషలోకి రామయ్యగారు అనువదించారు. మొదటి 'తెలుగు-రష్యన్' నిఘంటు నిర్మాణానికి కృషి చేశారు. రష్యాలో ఆయన పేరు 'కాన్ స్టాన్టిన్ సెర్జియో విచ్'. మాస్కోలో ఉంటున్న ఆయన ఇంటికి వచ్చిన తెలుగు వారందరికీ కమ్మని ఆంధ్రా భోజనం వండి వడ్డించేది అన్నపూర్ణలాంటి భార్య కాత్యా. నిత్యం సంధ్యా వందనం, పూజలతో ఆయన దినచర్య ప్రారంభమయేది.

**42 ఏళ్ళ తర్వాత 42 రోజులు ఉండటానికి ఇండియా వచ్చిన రామయ్య**

రష్యా వెళ్ళిన 42 ఏళ్ళ తర్వాత కేవలం 42 రోజులు గడపటానికి రామయ్యగారు 1963 ఏప్రిల్ 22 నుంచి జూన్ 5 వరకు స్వదేశం ఇండియాలో గడపటానికి వచ్చి ఉయ్యూరుతో సహా పలు నగరాలలో అపూర్వ స్వాగత సత్కారాలు, పౌరసన్మానాలు అందుకొన్నారు. మరల జూన్ 1న బొంబాయి వెళ్లి అక్కడ ఆకాశవాణిలో మాట్లాడి, రష్యా ప్రయాణమై జూన్ 5న చేరారు. చివరగా సెంట్రల్ సైంటిఫిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆటో మొబైల్స్ అండ్ రోడ్ బిల్డింగ్స్ సంస్థలో పని చేశారు. అనేక సైంటిఫిక్ కంపెనీలకు, సైంటిఫిక్ కౌన్సిల్స్‌కు శాస్త్రీయ సలహాదారుగా సేవలందించారు. వృద్ధాప్యం మీద పడుతున్నా, చివరి రోజుల్లో సైతం సృజనశీలత ప్రదర్శించారు. థర్మో న్యూక్లియర్ చర్యలలో నాల్గవ స్థితి 'ప్లాస్మా' ఏర్పడుతుంది అని ఊహించి చెప్పారు. ఇది రుజువుకాక ముందే రామయ్యగారు చనిపోయారు. అలాగే అయిన్ స్టీన్ కూడా తాను ఊహించి చెప్పిన సిద్ధాంతాలన్నిటినీ ఒకచోట చేర్చి ఏక సూత్రత సాధించాలను కొన్నాడు కాని ముందే మరణించాడు. ఈ విషయంలో రామయ్యగారిని అయిన్ స్టీన్‌తో పోలుస్తారు విశ్లేషకులు.

బ్రాన్కైట్ ఆస్మాతో బాధపడి, ఎంఫి సేమా జబ్బువచ్చి ఊపిరి పీల్చటం కష్టమై దీనికి డబల్ టైఫాయిడ్ తోడై అలేక్జాందర్ సెర్జియో విచ్ - కెమోటాలజి పిత డా. కొలచల సీతారామయ్యగారు 29-9-1977న మాస్కోలో 78వ ఏట మరణించారు. ఆయన ఇండో-సోవియెట్ మైత్రికి వారధి.

ఆధారం - నేను రాసిన పుస్తకం - "కెమోటాలాజి పిత డా.కొలచల సీతారామయ్య-పుల్లేరు నుంచి వోల్గా దాకా.



## 2) నీటి పారుదల సాంకేతిక నిపుణులు శ్రీ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్య

గుంటూరుజిల్లా రేపల్లె దగ్గర బేతపూడిలో శ్రీ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్య 3-3-1927న జన్మించారు. మద్రాస్ అన్నామలై యూనివర్సిటిలో చదివి ఇంజనీరింగ్ డిగీ తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖలో నలభై ఏళ్ళు వివిధ హోదాలలో సేవలందించారు. రాష్ట్ర నీటిపారుదల సౌకర్యాలకు యెనలేని కృషి. 1989లో చీఫ్ఇంజనీర్గా పదవీ విరమణ చేశారు. భూనీటినిల్వహణశిక్షణ పరిశోధన సంస్థ డైరెక్టర్ అయ్యారు. ముఖ్యమంత్రికి నీటిపారుదల సలహాదారుగా, కేంద్రప్రభుత్వ అటవీ పర్యావరణశాఖ అభివృద్ధి మండలి గౌరవ సభ్యులుగా ఉన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టాబోర్డ్ల చైర్మన్ అయ్యారు.

కేంద్రప్రభుత్వం తరపున చాలా దేశాలలో జరిగిన సదస్సులలో పాల్గొని భారత దేశ ఖ్యాతి ఇనుమడింప జేశారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సంస్థ గౌరవ సభ్యత్వ మిచ్చి గౌరవించింది, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటి 1989లో గౌరవ డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సన్మానించింది. 1987లో నేషనల్హైడ్రాలజీ అవార్డ్ అందుకున్నారు కృష్ణయ్యగారు. అనతపురంజిల్లా రామక్రష్ణయ్యగారికి ఎంతో రుణపడి ఉంది. అక్కడ నీటిపారుదలకు విశేష కృషిచేసి అభివృద్ధి మార్గంలో ప్రవేశపెట్టారు. ఆయా ప్రాంతాల నైసర్గికభోగోళిక, వాతావరణ పరిస్థితులను అధ్యనంచేసి వాటిపై పరిశోధనలు సలిపి వీటికి అనుకూలంగా తగినట్లు నీటిపారుదల సౌకర్యాలు కల్పించటంలో ఆయన అందెవేసిన చేయి. అంకితభావంతో ఇంత శ్రమ చేసేవారు ప్రజోపయోగకార్యాలు నిర్వహించేవారు అరుదు. శ్రీ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్యగారు హైదరాబాద్లో 20-3-2002న 74వ ఏట మృతి చెందారు. ఆయన రాసిన వాటిలో ది స్టోరి ఆఫ్పెన్నా బేసిన్, డ్రాట్ -రాయలసీమ, ఎక్స్ప్లాయిటేషన్ ఆఫ్గ్రౌండ్వాటర్ ఇన్ రాయలసీమ, కాంప్రహెన్సివ్ మాస్టర్ప్లాన్ఫర్డ్రైనేజ్ ఇన్కోస్టల్బెల్ట్ ఆంధ్ర, యుటిలైజేషన్ ఆఫ్గోదావరివాటర్స్బై లిఫ్ట్. ఇర్రిగేషన్ ఇన్ ఏన్శేంట్ ఇండియా మొదలైనవి.

2002లో వీరి స్మారక ట్రస్ట్ ఏర్పడి విద్యావికాసానికి, నీటిపారుదలకు, పుస్తకప్రచురణకు సేవలందిస్తోంది. మార్చి 3 రామక్రిష్ణయ్యగారి జన్మదినాన్ని ఆయన గౌరవార్ధం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఇరిగేషన్డే'గా నిర్వహిస్తోంది.



## 3) తైలసాంకేతిక, సాహిత్య నిపుణులు

## శ్రీ సర్దేశాయి తిరుమలరావు

**జననం-చదువు**

కర్నూలుజిల్లా జోహరాంపురంలో మాధవ బ్రాహ్మణ కుటుంబంలో 1928 నవంబర్ 28నలో శ్రీసర్దేశాయి తిరుమలరావు జన్మించారు. తండ్రి నరసింగరావు. తల్లి కృష్ణవేణమ్మ. వీరి పూర్వీకుడు వెంకన్న పంతులు ఆదోని నవాబు వద్ద మంత్రిగా పనిచేసి మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి మఠం స్థాపనకు సహకరించాడు. ఆదోని అనంతపురాలలో ప్రాధమిక, ఉన్నత విద్యపూర్తి చేసి, తర్వాత అనంతపురం దత్తమండల కళాశాలలో చదివారు. ప్రముఖ పరిశోధకులు, పరిశోధక పరమేశ్వర శ్రీ చిలుకూరి నారాయణరావు గారికి శిష్యుడయ్యాడు. 1954లో రాజస్థాన్లోని పిలానిలో ఉన్న బిర్లా ఇన్స్టిట్యూటలో చదివి ఎం.ఎస్.సి ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

**ఉద్యోగం - సంస్థకు అవార్డుల సాధన**

ఆయిల్ టెక్నలాజి కర్రిసెర్చ్ ఇన్స్టిట్యూట్లో ఇంజనీర్గా చేరారు. 1962-69 కాలంలో డైరెక్టర్ ఇన్చార్జిగా, 1974లో డైరెక్టర్గా ఉన్నారు. తనకిష్టమైన ఆయిల్రిసెర్చ్ను సాగిస్తూనే ఉన్నారు. అనంతపురంలోనే తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టు 1954లో చేరి, 1983లో రిటైరయ్యారు. ఈ సంస్థ వీరి నేతృత్వంలో కేంద్ర సంస్థ ఆయిల్ టెక్నాలజీ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్నుంచి ఏటా ఉత్తమ పరిశోధనకు అందించే బంగారు పతాకాలను 5 సార్లు, 10 సార్లు వెండి, కాంస్య పతాకాలను అందుకొన్నది, ఇదంతా రావుగారి అనితరసాధ్య పరిశోధనా కృషి ఫలితమే.

**ఫెలోషిప్లు**

ఆయిల్ టెక్నాలజిస్ట్ అసోసియేషన్, ఇండియన్మెడికల్సొసైటీ మొదలైనవి ఫెలోషిప్ ఇచ్చి సర్దేశాయిని ప్రోత్సహించాయి. ఆయిల్ టెక్నాలజీ రంగంలో విశేష కృషిచేసి జాతీయస్థాయిలో కీర్తి పొందారు. ముప్పై ఏళ్ళు తైల సాంకేతిక పరిశోధన చేసిన ఘనత ఆయనది. 500కుపైగా సాధికార పరిశోధనా పత్రాలు రాసి ప్రచురించారు. ఇవి జాతీయ అంతర్జాతీయ మేగజైన్లో ప్రచురింపబడి గౌరవస్థానం పొందాయి.

**తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు**

తమ మేధస్సుకు పదునుపెట్టి తిరుమలరావుగారు పత్తిగింజలు, బియ్యం,

తవుడు, పొగాకు గోగు విత్తనాల నుండి నూనె తీసే ప్రక్రియకు ఆద్యులై విజయం సాధించారు. ఈ ప్రక్రియను అనేక విధాల అభివృద్ధి పరచి ఖ్యాతి చెందారు. ఆయన కృషి ఫలితమే నేటి తవుడునూనె పత్తిగింజల నూనే. ఇవేకాక మల్లెపూలు మరువందవనం మొదలైనవాటి నుంచి పెర్ఫ్యూమ్స్ తీసే పరిశాధనలోనూ అగ్రగాములయ్యారు.

**పేటెంట్ల పిత పురస్కార గ్రహీత**

వేపనూనె, కానుగ నూనె వంట ి అఖాద్య తిలాలను ఖాద్య తిలాలతో ఆవిష్కరించారు. ఈ ప్రక్రియకు కేంద్రప్రభుత్వ గుర్తింపు లభించింది. తన పరిశోధనల వలన ఆయన తైల సాంకేతిక రంగాలలో 11 పేటెంట్లను పొందారు.

వీరి సాంకేతిక నైపుణ్యానికి అమెరికన్ ఆయిల్కెమిస్ట్స్ సొసైటీ, పెన్ ఆయిల్ ఇండియా సెంటర్, ఇండియన్ అసోసియేషన్ఫర్ స్టరీ అండ్ఫిలాసఫీ ఆఫ్సైన్స్ (ఉజ్జయిని) మొదలైన సంస్థలు గౌరవ పురస్కారాలు అందజేశాయి. 1974లో ప్రాణనారాయాణ మెమోరియల్ అవార్డ్, 1976లో ఇండియన్ప్లాంట్ అసోసియేషన్ అవార్డ్, 1968లో ఇండియన్ ప్లాట్ అసోసియేషన్ అవార్డ్, ఇన్వెన్షన్స్ అండ్ ప్రమోషన్ బోర్డ్ అవార్డ్, 1977లో ఆయిల్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ వారి గోల్డ్మెడల్ అందుకున్నారు. మొత్తం మీద 3 స్వర్ణపతకాలు, 9 అవార్డులు ఆయన పరిశోధనలకు దక్కాయి. సాహిత్యకృషికి 'డాక్టర్ ఆఫ్లెటర్స్' గౌరవ పురస్కారం లభించింది.

**సాహితీ పరిమళ తైల శోధన**

సర్దేశాయితిరుమలరావు గారికి తైలం పిండటమే కాదు అక్షరంపిండటంలోనూ నైపుణ్యం ఉంది. ఆయనకు తెలుగు సాహిత్యంపై అత్యంత మమకారమే కాదు, విమర్శపై ఆదిపత్యమూ ఉంది. ఆయనకు గురజాడ కన్యాశుల్క నాటకం, ఉన్నవ వారి మాలపల్లి నవల, గడియారంవారి శివభారత చారిత్రిక కావ్యం అత్యంత ప్రీతిపాత్రమైనవి. 1) కన్యాశుల్కనాటకకళ–సాహిత్యతత్త్వం, 2) శివభారత దర్శనం అనే ప్రముఖ విమర్శగ్రంథాలు రచించారు. 3) మాలపల్లిపై విమర్శగ్రంధం మొదలుపెట్టి, పూర్తిచేయకుండానే మరణించారు. ఇవి విమర్శకుల మన్ననలు అందుకున్నాయి. పాఠకులకు కరదీపికలయ్యాయి. ఏది చెప్పినా అత్యంత సాధికారకతతో చెబుతారు కనుక వారి నిర్ణయాలు శిరోధార్యాలుగా ఉంటాయి. విమర్శ మాత్రమేకాక సృజనాత్మక రచనలు కూడా చేశారు. అందులో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి, 'పగచిచ్చు' నాటికలు 'భూసూక్తం' అనే కథ ఉన్నాయి. అనేక చర్చా గోష్టులలో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను వెల్లడించారు. మచ్చుకి కొన్ని –

1) బసవేశ్వరుడు కాయకమే కైలాసమనెనా? – ఆంధ్రపత్రిక దినపత్రిక


2) భారత, రామాయణ, భాగవతముల ఆద్యంతముల ఆంతర్యము - ఆంధ్రప్రభ దినపత్రిక
3) తిక్కన స్త్రీపర్వములోని ఛందోవైవిధ్యములోని ఆంతర్యము - ఆంధ్రప్రభ దినపత్రిక
4) వేదవ్యాసుడు బ్రాహ్మణేతరుడా? - భారతి
5) కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా? - భారతి
6) హిమలేహ్యం - శేషేంద్రజాలం - భారతి
7) మినీకవిత - మాక్సీవ్యాఖ్య - భారతి
8) తెలుగుమీద కన్నడ ప్రభావమెంత? - భారతి
9) మాలపల్లిపై ఈస్టలిన్ ప్రభావం కలదా? - భారతి

వీరి విమర్శలను 'విమర్శ-ప్రతివిమర్శ' పేరుతో తెలుగువిశ్వవిద్యాలయం శ్రీ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో ప్రచురించింది. పత్రికలలో వచ్చిన లేఖలు విమర్శలు సేకరించి కొడిహళ్లి మురళీమోహన్, నాగసూరి వేణుగోపాల్ సంపాదకత్వంలో 'జ్ఞానసింధు సర్దేశాయ్తిరుమలరావు' పుస్తకంగా వచ్చింది.

**సాహితీ పురస్కారాలు**

వీరి సాహిత్యకృషికి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటి 1969లో గౌరవ డాక్టరేట్ ఇస్తే, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి పురస్కారమిచ్చి గౌరవించింది. వీరి సాహితీవ్యాసాలు భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలూ ప్రముఖంగా ప్రచురించాయి. 'తి', 'తిమ్మణ్ణ', పైథాగరస్మాదలైన కలం పేర్లతో రాసేవారు.

ఆయన మనసు విజ్ఞాన శాస్త్రానికి, హృదయం సాహిత్యానికి అంకితమయ్యాయి. సాంకేతిక సాహిత్య సవ్యసాచి శ్రీ సర్దేశాయ్తిరుమలరావుగారు 1994 మే నెలలో 68 ఏళ్ళకే మరణించటం ఆ రెండు రంగాలకు తీవ్రమైన లోటు. సవ్యసాచి ఆజన్మ బ్రహ్మచారి సర్దేశాయిగారు ఆజన్మబ్రహ్మచారి అని తెలిస్తే అవాక్కౌతాం. పచ్చి నిజం.❁



## 4) 117వ నూతన మూలకం 'టెన్నెస్సిన్' ఆవిష్కరించిన శాస్త్రవేత్త డా.శ్రీ ఆకునూరి వెంకట రామయ్య

**జననం - విద్యాభ్యాసం**

శ్రీ ఆకునూరి రామయ్య, 20 మంది బృందం కలిసి 2010లో పీరియాడిక్ టేబుల్‌లో 117వ మూలకం

కనిపెట్టారు. ఇటీవలే దానికి 'టేన్నేస్సిన్' అని నామకరణం చేశారు. దీని సింబల్ 'Ts'. ఇండియన్ అమెరికన్ ప్రొఫెసర్ రామయ్యగారు వాండర్బిల్ట్ యూనివర్సిటిలో ఫిజిక్స్ ప్రొఫెసర్.

డా.రామయ్యగారు శ్రీ ఆకునూరి వెంకటరావు శ్రీమతి వెంకట సుబ్బమ్మ దంపతులకు 15-8-1938న జన్మించారు. వీరిది ఉయ్యూరు దగ్గర ఆకునూరు. తాతగారు వెంకటరామయ్యగారు ఆకునూరు నుంచి గోదావరిజిల్లా కొవ్వూరులోని ఆకునూరి వారికే దత్తత వెళ్ళారు. గ్రామకరణీకం వృత్తి. తండ్రిగారు బెజవాడలో ఉద్యోగం చేస్తున్నప్పుడు డా. రామయ్య చుండూరు వెంకటరెడ్డి మునిసిపల్ హైస్కూల్‌లో 1950లో ఎస్ ఎస్ ఎల్సి పాసై, 1952 వరకు ఎస్ ఆరార్ సి వి ఆర్ కాలేజీలో ఇంటర్ పాసై, విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1957లో బిఎస్ సి ఆనర్స్, 1958లో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎం.ఎస్సి ఫస్ట్-క్లాస్ సెకండ్ రాంక్‌లో పాసయ్యారు.

**అమెరికాలో పరిశోధనలు**

అప్పటి న్యూక్లియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ డా.స్వామి జ్ఞానానంద సలహా రికమండేషన్‌తో అమెరికా వెళ్లి ఇండియానా యూనివర్సిటిలో న్యూక్లియర్ స్ట్రక్చర్ అంటే అణు నిర్మాణంపై పరిశోధన చేసి పిహెచ్ డి సాధించి, 1964లో వాండర్ బిల్ట్ యూనివర్సిటిలో హామిల్టన్‌తో కలిసి పరిశోధనలు సాగించారు. శ్రీమతి కృష్ణమయిని వివాహమాడి ఒక అమ్మాయి అబ్బాయిలకు జన్మనిచ్చారు.

**117వ మూలకం టెన్నిస్సిన్ ఆవిష్కరణ**

ఒక్ రిడ్జి నేషనల్ లాబ్, రష్యాలోని ఫియర్రోన్ లాబ్ ఫర్ న్యూక్లియర్ రియాక్షన్స్, కాలిఫోర్నియాలోని లారెన్స్ లివర్ మోర్నేషనల్ లాబ్, నాక్స్‌విల్‌లోని యూనివర్సిటి ఆఫ్ టెన్నెస్సికి చెందినా డా. రామయ్య, డా. హామిల్టన్, మరో 20మంది పరిశోధకులు కలిసి టెన్నిస్సిన్ అనే నూతన మూలకాన్ని ఆవిష్కరించారు. ఈ పరిశోధన ఎక్కువకాలం రాష్యాలోనే సాగటానికి కారణం అక్కడ సైక్లోట్రాన్, రీకాయిల్ మాస్ సర్ప్యులేటర్లు ఉండటమే. ఏడాదిన్నర సుదీర్ఘ పరిశోధనా ఫలితంగా వచ్చిన అద్భుత విజయం ఇది.

2010లో ఆవిష్కరింపబడినా, ఆరేళ్ళ తర్వాత 2016లో టెన్నిస్సన్‌గా నామకరణం, 'Ts'గా సింబల్ పొందిన ఈ కొత్తమూలకం జీవితకాలం కేవలం 100 మిల్లీ సెకన్లు మాత్రమే. రేడియో ఐసోటోప్ ఉన్న ఈ మూలకాన్ని 'హై ఎక్సైటెడ్ స్టేట్'లో అంటే అత్యధిక ఉత్తేజిత స్థితిలో తయారుచేశారు. ఈ ఆవిష్కరణ 2000 సంవత్సరంలో సూపర్ హెవీ ఎలిమెంట్ ఉండవచ్చు, దాన్ని కనుక్కోవచ్చు అనే ముందస్తు ఊహ అంటే ప్రిడిక్షన్‌తో ప్రారంభమైంది.

**ఉద్యోగ సోపానం**

డా.రామయ్య 1964 వేసవిలో ఇండియానా యూనివర్సిటి రిసెర్చ్ అసోసియేట్, 1964-69లో వాండర్ బిల్ట్ యూనివర్సిటిలో రిసెర్చ్ అసోసియేట్, 1969 సమ్మర్‌లో కాలేజి టీచర్స్ సమ్మర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్. 1969-70లో వాండర్ బిల్ట్ యూనివర్సిటి సీనియర్ రిసెర్చ్ అసోసియేట్ అండ్ లెక్చరర్. 1970-71లో నెదర్ లాండ్స్‌లోని డెల్ టెక్నికల్ యూనివర్సిటిలో విజిటింగ్ ప్రొఫెసర్. 1970-75లో వాండర్‌బిల్ట్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్, 1972 సమ్మర్‌లో ఓక్ రిడ్జి నేషనల్ లాబ్‌కు యూనిసార్, 1975లో ఒకనెల ఓక్ రిడ్జిలో 1979-80లో వాండర్ బిల్ట్ యూనివర్సిటి ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, 1981-82 సెలవలలో సీనియర్ అలేక్జాండర్ వాన్ హంబోల్ట్ ఫెలో. 1987 ఫాల్‌లో రోచెస్టర్ యూనివర్సిటిలో విజిటింగ్ ప్రొఫెసర్, 1980 నుంచి నేటి వరకు వాండర్ బిల్ట్ యూనివర్సిటి ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

**రచనా ప్రక్రియ**

రామయ్యగారి రచనలు ప్రపంచమంతా 4 వేల లైబ్రరీలలో స్థానం పొందాయి. రాసిన పుస్తకాలు జర్నల్ పబ్లికేషన్‌లు వందల సంఖ్యలో ఉన్నాయి. ఆయన రాసిన 'కర్రిక్యులం విటే' (సి.వి) బహు విస్తృతంగా వంద పేజీలకు మించి వందలాది పేర్లతో బహు వివరంగా ఉంటుంది. ఇది పరిశోధకులపాలిటి కల్ప వృక్షమే. ఆయన పరిశోధనా వ్యాసాలే వెయ్యికి పైనే ఉంటాయి.

**బిరుదులూ - సత్కారాలు**

రామయ్యగారు ఉంటున్న టెన్నేస్సి రాష్ట్ర ఆరుఉరు ప్రముఖులలో ఒకరు. అమెరికన్ ఫిజికల్ సొసైటీ ఫెలో సిగ్మా ఎక్స్‌రే ప్రెసిడెంట్. అమెరికా కెమికల్ సొసైటీ, డివిజన్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ మెంబర్ డా.ఫిల్.యెన్ ఎస్ టి. అందుకున్నారు. రుమేనియాలోని బుఖారెస్ట్ కాసా యూనివర్సిటి నుండి 'అనోరియా' పొందారు. వర్జీనియా యూనివర్సిటి ఫిజిసిస్ట్ మొదటి లీనియర్ ఆక్సిల రేటర్. కేవెండిష్ టెక్నిక్‌తో గ్రావిటేషనల్ కాన్స్టంట్ మొదలైన పరిశోధనలతో అమెరికా ఫిజికల్ సొసైటీ చేసి, నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ అవార్డ్ పొందిన జెస్సీ నేక్ ఫీల్డ్ బీమ్స్ పేరిట సౌత్ ఈస్ట్‌లో పది ప్రాంతాలలో కొత్త విషయం కనిపెట్టటానికి దోహద పడే రిసెర్చ్ చేసిన వారికి కాని, ఫిజిక్స్‌లో ఫన్డమెంటల్ ఇన్సైట్ మొదలైన వారికి కాని ప్రోత్సాహంగా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన అవార్డ్‌ను డా. రామయ్య 2006లో అందుకొన్నారు. వాండర్ బిల్ట్ యూనివర్సిటి ఉత్తమ భౌతిక శాస్త్ర బోధనా పురస్కారమిచ్చి సత్కరించింది. 2009లో ఈస్టర్న్ కెంటకి యూనివర్సిటి గౌరవ డి ఎస్ సి. ప్రదానం చేసింది. 2010లో గురు ఘాసీ దాస్ సెంట్రల్ యూనివర్సిటి

కూడా డిఎస్ సి అందజేసింది. గే అండ్ రెబెక్కా సంస్థ ఫిజిక్స్‌లో ఎక్సెలెంట్ టీచింగ్‌కు ఫాల్మన్ అవార్డ్ ఇచ్చింది.

**రామయ్యగారిపై కరదీపిక – ఆవిష్కరణ**

డా. రామయ్యగారిపై నేను రాసి, సరసభారతి ప్రచురించి శ్రీ మైనేని గోపాల కృష్ణ శ్రీమతి సత్యవతి దంపతులు స్పాన్సర్ చేసిన 'అణుశాస్త్రవేత్త డా ఆకునూరి రామయ్య' అనే కరదీపిక (బుక్‌లెట్) 16–10–1918న శ్రీ మైనేని దంపతుల ఆధ్వర్యంలో టెన్నెస్సి రాష్ట్రం నాష్ విల్‌లో డా. రామయ్యగారి స్వగృహంలోనూ, 17–10–19న అలబామా రాష్ట్రం మైనేనివారి హాంట్స్ విల్ దగ్గరున్న మాడిసన్‌లోనూ, 30–3–19 సరసభారతి శ్రీ వికారి ఉగాది వేడుకలో ఉయ్యూరులో రామయ్యగారి బంధు మిత్రుల సమక్షంలో మూడవసారి శాసనమండలి సభ్యులు శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించి రికార్డ్ సృష్టించారు.❁



## 5) ప్రయోగాత్మక కాంతిశాస్త్ర పరిశోధనపిత కీ.శే. శ్రీ పుచ్చా వెంకటేశ్వర్లు

**కుటుంబ నేపథ్యం**

శ్రీ పుచ్చా వెంకటేశ్వర్లు 25–10–1921న ఆంధ్రప్రదేశ్లోని గుంటూరుజిల్లా దంతలూరు గ్రామంలో జన్మించారు. తలిదండ్రులు శ్రీ పుచ్చా చంద్రమౌళిశాస్త్రి, శ్రీమతి బాలాత్రిపురసుందరి. అయిదుగురు సంతానంలో కడగొట్టు ఏకైక మగపిల్లాడు. ఆయన వంశపూర్వీకులందరూ వేదశాస్త్ర పారంగతులైన విద్యావేత్తలైనందుకు శ్రీ వెంకటేశ్వర్లుగారు గర్వపడేవారు. పదేళ్ళ బాల్యంలోనే తల్లిని పోగొట్టుకున్న అభాగ్యుడు. బిఎస్సి డిగ్రీ వరకు గుంటూరులోనే చదివి, తరువాత బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరి 1944లో ఎం. ఎస్. సి. డిగ్రీ, 1947లో డి. ఎస్. సి. సాధించి ప్రొఫెసర్ అయ్యారు. శ్రీమతి ఈమని సరస్వతిగారిని వివాహమాడి ఒక కుమార్తెకు, నలుగురు కుమారులకు జన్మనిచ్చారు. ఇద్దరు కుమారులు అమెరికాలో ప్రొఫెసర్లు. మిగిలిన ముగ్గురు అక్కడే కన్సల్టింగ్ఫర్మ్‌కు అధినేతలు.

**విద్య – శాస్త్రసేవలు**

ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు బెనారస్ హిందూ యూనివర్సిటిలో స్వర్గీయ ఆర్. కె.

అసుందితో కలిసి రిసెర్చ్ చేసి 1947లో డి.ఎస్. సి. డిగ్రీ పొంది, రిఫ్రెరేడ్పేపర్లను డిగ్రీలోనే చర్చి రాసినది, హాలోజెన్ల ఎలక్ట్రానిక్స్పెక్ట్రాపై రాసినది కాక, మరొక 9 తను ప్రత్యేకంగా వ్రాసిన వాటిని కలిపి మొత్తం 11 రిఫ్రెరేడ్పేపర్లు రాసి ప్రచురించారు. వీటిలో దాదాపు సగం ఆయన వ్యక్తిగతమైనవిగానే ఉన్నట్లు, తరువాత జీవితంలో యూరప్, అమెరికా, కెనడాలలో ప్రముఖ లాబరేటరీలలో పోస్ట్-గ్రాడ్యుయేట్ అసోసియేట్గా ఉన్నప్పుడు కూడా ఇలాగే కొనసాగించారు. యవ్వనం నుంచే ధైర్యసాహసాలతో తాను వినూత్న విశిష్ట, సాహసోపేత కార్యాలను చేయగలననే ఆత్మస్థైర్యం ఉన్నవారు. దీనికి గొప్ప ఉదాహరణే ఆయన బెనారస్లో డిగ్రీ పొందిన వెంటనే నీల్స్బోర్లాబరేటరి న్యూక్లియర్ఫిజిక్స్లో పనిచేయటానికి తీసుకొన్న సాహసోపేత నిర్ణయం. ఇక్కడ 'లోరిజల్యూషన్ప్రిజం స్పెక్ట్రోగ్రాఫ్'లను మాత్రమే ఉపయోగించి మాలిక్యులర్స్పెక్ట్రోస్కోపి పరిశోధన చేశారు. నిజంగా ఈ రెండిటికి సంబంధమే లేదు, పోలికా లేదు, ప్రయోగ సాంకేతికతలో, సైద్ధాంతికపరంగా కూడా ఇవి పూర్తిగా భిన్న స్వభావం కలవి కూడా. తర్వాత తన బుద్ధిసూక్ష్మతను ఉపయోగించి మైక్రోవేవ్స్పెక్ట్రోస్కోపి పోస్ట్డాక్యుయేషన్కు సర్వసర్థమైన అత్యంత నాణ్యమైన కెనడాలోని యెన్. ఆర్. సి.లో ఉన్న గెర్హార్డ్హెర్జ్బర్గ్, చికాగోయూనివర్సిటిలో నిరాబర్ట్మల్లికేన్, డ్యూక్యూనివర్సిటిలోని వాల్టర్గార్డికేంద్రాలను, ఇన్ఫ్రారెడ్స్పెక్ట్రోస్కోపికి ఎం. ఐ. టి.లోని రిచార్డ్లార్డ్విద్యా కేంద్రాలను ఎంపిక చేసుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీతలైన ముగ్గురిపేరిట ఉన్న ఈ విద్యాలయాలలో విద్య కొనసాగించటం వలన వెంకటేశ్వర్లుగారికి, వారిలోని పట్టుదల, కృషి, ముందుచూపు, నిరంతర శ్రమ ప్రేరణగా నిలిచి జీవితాంతం ముందుకు నడిపించాయి.

**బోధన -పరిశోధన**

శాస్త్రీయ రంగంలో శ్రీ వెంకటేశ్వర్లుగారి అమూల్యసేవ 1954 -1997 కాలంలో మూడు గొప్ప విద్యా కేంద్రాలు 1) ఆలిఘర్ముస్లిం యూనివర్సిటి, 2) కాన్పూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్టెక్నాలజీ, 3) అమెరికాలో హంట్స్విల్లో ఉన్న అలబామా అగ్రికల్చర్ అండ్మెకానికల్యూనివర్సిటీల ఏర్పాటుతో విస్తృతమై, విశ్వవ్యాప్తమై, చిరస్మరణీయమైంది. ఈ మూడిటిలో 50 మందికి పైగా పి.హెచ్. డి.లకు అత్యున్నత శిక్షణనిచ్చారు. జీవితమంతా ఏదో ఒక వినూత్న ప్రయోగ, పరిశోధనలతో గడిపిన ఆలోచనాపరమైన మేధస్సు ఆయనది. ఇదివరకు చేసిన ఆప్టికల్, ఇన్ఫ్రారెడ్, మైక్రోవేవ్స్పెక్ట్రోస్కోపిపై పరిశోధనలతో పాటు పూర్తిగా నూతన రంగాలైన న్యూక్లియర్మాగ్నెటి క్రెసొనెన్స్, సాలిడ్స్టేట్స్పెక్ట్రోస్కోపి, లేజర్స్, లేజర్ ఇంఫ్యూజ్డ్ఫ్లోరొసెన్స్స్పెక్ట్రోస్కోపి, అన్కన్వర్షన్స్టడీస్, ఇంటర్ఫెరోమెట్రి, ఆప్టికల్ఫేజ్కాంజుగేషన్, హోలోగ్రాఫిక్గ్రేటింగ్స్, నాన్లీనియర్ అండ్ఫైబర్ ఆప్టిక్స్, మైక్రోస్పెరికల్లేజర్స్, పౌడర్లేజర్స్మరియు ప్లానార్వేవ్గైడ్స్లోను

విస్తృత పరిశోధనలు జరిపిన నిత్యాన్వేషి శ్రీవెంకటేశ్వర్లు. అన్ని సైంటిఫిక్జర్నల్స్లో ఆయన రాసిన 200కు పైగా వ్యాసాలు ప్రచురితమై, ఆయన కీర్తి ఖండాంతర వ్యాప్తి చెందింది. పైన పేర్కొనబడిన మూడు విద్యాకేంద్రాలలో ఆయన మార్గదర్శక మహత్తర సేవ, తోడ్పాటు అనితర సాధ్యం. ఆయన ప్రతిభకు గుర్తుగా ఇండియన్ అకాడెమీ ఆఫ్సైన్సెస్, ఇండియ న్నేషనల్సైన్స్ అకాడెమీలకు ఫెలోగా ఎన్నుకోబడ్డారు. రామన్సెంటినరి అవార్డ్ అందుకున్నారు. అమెరికన్ ఫిజికల్సొసైటీ, ఆప్టికల్సొసైటీ ఆఫ్ అమెరికాలలో ఆయనకు సభ్యత్వమిచ్చి గౌరవించారు. 1997 ఏప్రిల్ 8న 56 ఏళ్ళకే ఈ మహా మేధావి ఆంధ్ర శాస్త్రవేత్త మరణించటం బాధాకరం. ఆయన పరిశోధనా ఫలాలనే ఇప్పుడు మనం హాయిగా అనుభవిస్తున్నాం. కాని మన దేశప్రజలకు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు వారి పరిశోధనల వెనుక ఉన్న మహత్తర కృషి తెలియనే తెలియదు. ప్రచారానికి కాక ప్రయోగాలకే కట్టుబడిన మహోన్నత వ్యక్తిత్వం వారిది. ఇంతటి మహా శాస్త్రవేత్తకు భారత ప్రభుత్వం కాని ఆంధ్ర ప్రభుత్వం కాని ఏ పురస్కారమూ ఇవ్వకపోవటం విడ్డూరం. మీడియా కూడా ఉపేక్ష వహించింది. వీరికే కాదు, డా. కోలాచల సీతారామయ్యగారిని, డా. ఆకునూరి వెంకటరామయ్యగారినీ కూడా మన ప్రభుత్వాలు గుర్తించకపోవటం బాధాకరం.

ఆధారం- ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణగారు నాకు అభిమానంతో పంపిన- శ్రీ దాసరి రామచంద్రరావుగారి ఆంగ్ల రచన- “PUTCHA VENKATESWARLU (1921-1997) Elected Fellow 1970”. ఆధారంగా నేను రాసిన పుస్తకం “ప్రయోగాత్మక కాంతిశాస్త్ర పరిశోధన పిత డా.పుచ్చా వెంకటేశ్వర్లు❁



## 6) లైట్ కాంబట్ఎయిర్క్రాఫ్ట్, సూపర్సానిక్ రూపశిల్పి డా. శ్రీ కోట హరినారాయణ

ఒరిస్సా రాష్ట్రం బరంపురంలో తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో శ్రీ కోట హరినారాయణ 1943లో జన్మించారు. బెనారస్హిందూయూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రులై, బెంగుళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్సైన్సెస్లో చేరి ఇంజనీరింగ్లో పోస్ట్గ్రాడ్యుయేట్ అయ్యారు. బొంబాయి ఐ.ఐ. టి.లో పి.హెచ్.డి. చేశారు. ఉన్నత విద్యనంతా మన దేశంలోనే పూర్తి చేసి దేశీయంగా ఎదిగిన ఉత్తమశ్రేణి

శాస్త్రవేత్త శ్రీ హరినారాయణగారు.


దేనికీ విదేశాలపై ఆధారపడరాదన్న నిశ్చల మనోరథమున్నవారు. 1967లో హిందూస్థాన్ ఏరో నాటికల్లో ఉద్యోగంలో చేరారు. 1970 రక్షణ పరిశోధన సంస్థ డి. ఆర్. డి. వో.కు బదిలీ అయ్యి, సుమారు 12 ఏళ్ళు అనేక కీలక పదవులలో రాణిస్తూ తనకిష్టమైన పరిశోధనలు చేస్తూ ఎదిగారు. 1982లో మహారాష్ట్రలోని నాసిక్లో ఉన్న హిందూస్థాన్ ఏరోనాటికల్ (హెచ్.ఏ.ఎల్)లో చీఫ్డిజైనర్గా గురుతర బాధ్యతలు చేబట్టారు. మిగ్-21 విమాన ఆయుర్దాయాన్ని పెంచటంలో సఫలీకృతులయ్యారు. అంతేకాక దాని సామర్థ్యాన్ని పెంచి, బరువు తగ్గించటంలో విజయం సాధించారు. దీనివల్ల మన దేశం మిగ్-21 విమానాల విడిభాగాల ఉత్పత్తి చేసే సామర్థ్యం సాధించి ప్రగతిపథంలో దూసుకువెళ్ళింది.

డా. నారాయణ 1985లో బెంగుళూరు ఏరోనాటికల్డెవలప్ ఎస్టాబ్లిష్మెంట్లో డైరెక్టర్ అయ్యారు. అప్పటికే ఆయన లైట్ ఎయిర్క్రాఫ్టనిర్మాణంలో బహు పరిశోధనలు చేసి దాన్ని ఎల్. ఎ. సి. ప్రాజెక్ట్నిర్మాణాన్ని సాకారం చేశారు. తన శక్తియుక్తులు సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలబోసి 'లైట్కాంబట్ ఏర్క్రాఫ్ట్' అంటే LCA అనగా తేలికపాటి యుద్ధ విమానం తయారుచేసే ప్రోగ్రాం డైరెక్టర్ అయ్యారు. ఎల్. సి.ఎ.విమానం తయారుచేసి విజయవంతంగా ఫ్లైట్పరీక్షలు నిర్వహించారు. పరిమిత ఉత్పత్తికి ప్రభుత్వం అనుమతించింది. హరినారాయణగారి మేధో వికసనం వలన భారతదేశం తేలికపాటి యుద్ధ విమాన ఉత్పత్తిలో ప్రపంచ దేశాల స్థాయిన నిలబడింది. 'హాట్స్ ఆఫ్ట నారాయణ్జీ'. ఈ ఘనత ఆయన సాధించినట్లు మనకు తెలియనే తెలియదు. LCA విజయంతో ప్రముఖ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన హరిగారు దేశ గౌరవ ప్రతిష్టలకు అత్యున్నత స్థానం సాధించి పెట్టారు. ఆధునిక కాలంలో విజయాలకు యుద్ధ విమానాలే కీలకపాత్ర పోషిస్తాయని ఆయన నమ్మకం. నెహ్రూ కాలంలో మన దేశం చైనా యుద్ధంలో దారుణంగా ఓడిపోవటానికి కారణం శత్రువుపై ప్రయోగించే అత్యాధునిక ఆయుధ సామగ్రి మనకు లేకపోవటమే. తర్వాత పాకిస్తాన్పై యుద్ధ విజయానికి మన యుద్ధ విమానాలే కీలకమయ్యాయి. వీటిని ఇతర దేశాలనుంచి కొని తెచ్చుకొంటే తడిసి మోపెడౌతుంది కనుక స్వదేశీ యుద్ధ విమానాలకే మొగ్గు చూపారు. అన్నిరకాల యుద్ధ విమానాల తయారీకి నడుం కట్టారు. దీనికి తగినట్లుగా స్పందించి కేంద్రం వెయ్యి కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

మొట్టమొదట బెంగుళూరు HALలో ఏటా 8 LCAల ఉత్పత్తికి ప్రణాళిక సిద్ధం చేసింది. నౌకాదళ తీర సంరక్షణలో కీలకం కనుక దానికి ఉపయోగపడేట్లు ఒకే ఇంజన్ ఉన్న LCAలను కూడా తయారీ చేసింది. వీటికి 'తేజస్' అని పేరు పెట్టారు. ప్రపంచంలోనే ఇలాంటి వాటి తయారీలో భారతదేశమే ముందుంది. దీనికి

ముఖ్యకారణం తెలుగుబిడ్డ డా.కోట హరినారాయణగారు అని మనం గర్వపడాలి. తేలిక యుద్ధ విమానాల తయారీలో 300 పరిశ్రమలు, 40 విద్యా సంస్థలు, ఎన్నో పరిశోధనా సంస్థల భాగస్వామ్యముంది. దాదాపు మూడు దశాబ్దాల వరకు LCAకు దీటైన యుద్ధ విమానం రాదు, రాలేదు, రాబోదు అని హరినారాయణ పాంచజన్యం పూరించి చెప్పినట్లు చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రతిభ, పోరాట పటిమ, నైపుణ్యం దృష్ట్యా ప్రపంచంలో దీన్ని 'బీటౌట్' చేసే 'కాంబట్ప్లేన్' లేదని అభిజ్ఞులంటారు. ఈ విజయం అంతసులువుగా లభించలేదు. అమెరికా పెట్టె ఎన్నో ఆంక్షలు, రూపకల్పనలో అడ్డంకులు అధిగమించి దీక్ష, దక్షత, ముందుచూపు, లక్ష్యసాధన, అంకితభావంతో విజయశిఖరాలకు చేరారు. అందుకే వీరికి 2002లో కేంద్రప్రభుత్వం పద్మశ్రీ పురస్కారమిచ్చి గౌరవించింది.

దీనికిముందే డా. హరిగారికి DRDO వారి టెక్నాలజీ నేతృత్వ బహుమానం, డా. యలవర్తి నాయుడమ్మ అవార్డ్, శాస్త్ర సాంకేతిక రంగ రూపకల్పనకు ఇచ్చే జి. డి. మోడీ.అవార్డ్ (2006) మొదలైన పురస్కారాలెన్నో పొందారు. ఏరో నాటికల్ ఇండియాలో దాని అధ్యక్షులుగా సుదీర్ఘకాలం సేవచేసి, 2002లో అబ్దుల్కలాం గారి లాగా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. హైదరాబాద్లో సెంట్రల్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్గా విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దుతూ, వారిని భవిషత్ శాస్త్రవేత్తలుగా మలిచే ప్రయత్నం చేశారు. లాక్ (LCA) రూపశిల్పి అయిన డా. హరినారాయణ గారిని 'లాక్మాన్'గా సంబోధిస్తారు. కలాం గారిని 'మిసైల్మాన్' అన్నట్లే. ఇది కూడా సార్థకం అయింది. నారాయణగారి పరిశోధనలు LCAకు మాత్రమే పరిమితం కాలేదు. ఏవియోనిక్స్, ఫ్లైబైవైర్ఫ్లైట్కంట్రోల్మొదలైన అత్యాధునిక ఏరో నాటికల్ టెక్నాలజీ అభివృద్ధికి కూడా అనితర సాధ్యమైన కృషి చేశారు. భారతదేశపు మొదటి సూపర్సానిక్ఫైటర్ ఏర్క్రాఫ్ట్సృష్టికర్త, యుద్ధ విమాన నిర్మాణంలో భారత్ను అగ్రదేశాల సరసన కూర్చోబెట్టిన ప్రతిభామూర్తి డా.కోట హరినారాయణ గారు. శ్రీ మన్నారాయణుడైన శ్రీహరికి సుదర్శన చక్రం అలంకారం శత్రుసంహార ఆయుధం అయినట్లు, డా.హరినారాయగారికి మిగ్, లాక్సూపర్సానిక్లు కీర్తికి అలంకారాలు, భారతదేశ భద్రతకు దివ్యాస్త్రాలు.❀



## 7) చర్మ విజ్ఞానశాస్త్ర నిపుణులు

## డా.యలవర్తి నాయుడమ్మ

10-9-1922 గుంటూరుజిల్లా తెనాలి తాలూకా యలవర్రులో రైతు కుటుంబంలో జన్మించి నయలవర్తి నాయుడమ్మ, అక్కడే ప్రాథమిక విద్య నేర్చి, గుంటూరు ఏ.

సి. కాలేజిలో ఇంటర్ చదివి, 1943లో బెనారసిందూయూనివర్సిటిలో బి. ఎస్. సి. డిగ్రీ పొంది, మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్లెదర్టెక్నాలజీలో చేరి, సునుశిత మేదావి అవటంతో ఆ సంస్థ ఆయన్ను లెదర్టెక్నాలజిలో పరిశోధనల కోసం బ్రిటన్పంపింది. అక్కడి అధ్యయనం పూర్తయ్యాక అమెరికాలో లీ హైయూనివర్సిటిలో అంతర్జాతీయ చర్మశుద్ధి అంశంపై డాక్టరేట్ అయ్యారు. అక్కడే చర్మశుద్ధిపై వివిధ పరిశోధనలు చేసి 1943లో మద్రాస్ వచ్చి ఇన్స్టిట్యూట్ఆఫ్లెదర్టెక్నాలజీలో సైంటిస్ట్గా చేరి, రెండేళ్ళు పని చేసివ మళ్ళీ అమెరికా వెళ్లి లోగడ తాను చేసిన పరిశోధనలకు మెరుగులు దిద్దారు. 1951లో ఇండియా వచ్చి సెంట్రల్లెదర్రిసెర్చ్యూనివర్సిటిలో సైంటిస్ట్ అయ్యారు. ఎన్నో ప్రణాళికలు రూపొందించి చర్మకార పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషిచేసి, కేంద్ర చర్మ పరిశోధకాభివృద్ధికి సంస్థను సాటిలేని మేటి సంస్థగా తీర్చిదిద్దారు. 1956లో దీనికి డైరెక్టర్ అయ్యారు. జాతీయస్థాయిలో ఈ సంస్థ ఎదిగి పారిశ్రామిక, గ్రామీణాభివృద్ధి సంస్థగా గణనీయైమైన సేవలందించింది. ప్రొఫెసర్ నాయుడమ్మ ఖ్యాతి దేశ విదేశాలలో మారుమోగింది.

నాయుడమ్మ సామర్థ్యానికి తగిన హోదాలెన్నో పొందారు. కౌన్సిల్ ఆఫ్సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్రిసెర్చ్సంస్థకు 19 71 -77 వరకు డైరెక్టర్ జనరల్ అయ్యారు. 1981లో ఢిల్లీ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్గా, మద్రాస్ యూనివర్సిటి ఆనరరి ప్రొఫెసర్గా, సెంట్రల్లెదర్రిసెర్చ్ ఇన్స్టిట్యూట్కు డిస్టింగ్విష్డ్సైంటిస్టా సేవలందించారు. చర్మ పరిశోధనలోనే కాకుండా ఖనిజాలు వృక్షాలు ఆల్డేహైడ్స్మొదలైనవాటి కలయిక, నిర్మాణ శైలిలలోనూ విశేష పరిశోధనలుగావించారు, ఇవన్నీ తోళ్ళను పదును చేయటానికి కొత్త ఏజెంట్సా పనికొస్తాయని రుజువుచేసి అంతర్జాతీయ గుర్తింపు పొందారు. 'జన్మచేత రైతును, వృత్తి చేత అస్పృశ్యుడను' అని డా. నాయుడమ్మ తనపై తాను జోక్వేసుకొన్నారు. ఆయన వలన మన చర్మకార వస్తువులకు అంతర్జాతీయ ప్రమాణం, నాణ్యత గిరాకీ హెచ్చింది.

అలీన దేశాలకు, ఇతరదేశాలకు మధ్య స్నేహవారధిగా నాయుడమ్మ విఖ్యాతి గాంచారు. మద్రాస్ CRRIలో వివిధ ప్రయోగాలకు కావలసిన లేబరేటరీల రూపకల్పనకు ప్రణాళికలు తయారుచేసి, డిజైన్ల రూపకల్పన చేశారు. ఆ సంస్థ పేరు చెబితే ఎవరికైనా నాయుడమ్మ గుర్తు కొస్తారు. దాని సర్వతోముఖాభివృద్ధికి అహరహం శ్రమించిన విజ్ఞాని. అత్యాధునిక శైలిలో తోళ్ళ పదును, శుద్ధికి పైలట్ప్లాంట్లను మొదటిసారిగా జాతీయస్థాయిలో నెలకొల్పటంలో దోహదపడ్డారు. సమాచారం అందరికి అందుబాటులో ఉండాలని భావించి 'లెదర్సైన్స్' పత్రిక స్థాపించి సంపాదకులైనారు.

నాయుడమ్మగారి సునిశిత మేధాశక్తి గుర్తించిన ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆయనను రాష్ట్రప్రభుత్వ గౌరవ సలహాదారుగా నియమించి గౌరవించారు. తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా అయననే కొనసాగించారు. తమిళనాడు

ప్రభుత్వానికీ గౌరవ సలహాదారయ్యారు. 1977 ఇండియ న్నేషనల్సైన్స్ అకాడెమి, ఇండియన్ అకాడెమి ఆఫ్సైన్సెస్, ఇండియన్స్టాండర్డ్ ఇన్స్టిట్యూట్ సంస్థల ఫెలోషిప్ పొంది, పరిశోధనలో సాటి లేనివారనిపించుకొన్నారు. మన దేశంలోనే విదేశాలలోని సంస్థలూ ఆయనకు విశేష గౌరవాన్నిచ్చాయి. అమెరికన్లెదర్కేమిస్ట్స్ అసోసియేషన్, ఇంటర్నేషనల్యూనియన్ ఆఫ్లెదర్ట్రేడ్కెమిస్ట్స్మొదలైన సంస్థలు గౌరవ సభ్యుని చేసి గౌరవించాయి. అసోసియేషన్ ఆఫ్ అమెరికన్కెమికల్సొసైటీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్కెమిస్ట్సుకు అధ్యక్షులు. అంతర్జాతీయంగా ఇంతటి ఘనకీర్తి సాధించినా, సభలు, సమావేశాలలో 'నా పేరు నాయుడమ్మ అంటారండీ' అని అత్యంత వినయంగా కొత్తవారితో పరిచయం చేసుకొనేవారు. నిరాడంబరత, వినయ విధేయతలు సునిసిత మేధాశక్తి ఆయన ప్రత్యేకతలు. ఐరాస సలహాదారుగా పలు ఆఫ్రికా దేశాలలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన నాయుడమ్మ శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకుని దేశానికి, మరీ ముఖ్యంగా తెలుగుజాతికీ ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టారు.

మన రాష్ట్రప్రభుత్వ సలహాదారుగా ఉన్నప్పుడు సైన్స్, టెక్నాలజీలను ఉపయోగించి వెనుకబడిన జిల్లాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయటానికి కృషిచేసి సత్ఫలితాలు సాధించారు. 1965లో గుజరాత్లోని వడోదరలో ఉన్న ఎం.ఎస్. యూనివర్సిటి వారు డాక్టర్కే.జినాయక్గోల్డ్మెడల్ ఇచ్చి సత్కరించింది. 1971లో కేంద్రప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారం అందజేసింది. ఇంగ్లీష్లో రమణీయంగా, తెలుగులో కమ్మగా తియ్యగా మాట్లాడటం ఆయన ప్రత్యేకత. నాయుడమ్మగారికి కళాపిపాస బాగా ఉండేది. ఎన్టి రామారావు హీరోగా ఎస్.డి.లాల్ డైరెక్టర్గా తీసిన 'రాజపుత్ర రహస్యం' జానపద చిత్రానికి నాయుడమ్మగారు నిర్మాత. ఇందులో "మనిషి ఏ ప్రాంతంలో పెరిగితే ఆ భాష మాత్రమే మాట్లాడుతాడు" అనే వైజ్ఞానిక సత్యాన్ని ఆవిష్కరించారు. అలాగే దీనిలో హీరో చిన్నతనంలో అడవి జంతువుల సహవాసంలో పెరిగినప్పుడు కేవలం సైగలే చేస్తూంటాడు. తరువాత జనారణ్యంలోకి వచ్చాక మాటలు నేర్చుకొంటాడు. 1985 జూన్ 23 మాంట్రియాల్లో జరిగే సదస్సులో పాల్గొని ఇండియా రావటానికి లండన్ 'కనిష్క' విమానం ఎక్కగా అది పేలిపోయి డా.నాయుడమ్మ దుర్మరణం పాలయ్యారు. ఆయనతోపాటు 331 మంది నిర్దాక్షిణ్యంగా చంపి వేసింది ఒక నరహంతకుల ముఠా అని విచారణ చేసిన దర్యాప్తు సంస్థ 2005 మార్చి మూడవవారంలో తీర్పునిచ్చింది. ఈ తీర్పు చరిత్రలోనే అసమర్థపు, నిరాశాజనక దర్యాప్తుగా ప్రసిద్ధి చెందింది. నాయుడమ్మగారి కుమారుడు శ్రీ రతీష్ నాయుడమ్మ ఈ తీర్పుపట్ల ఆవేదన వ్యక్తపరచారు. కనిష్క పేల్చివేతలో ముద్దాయిలను నిర్దోషులుగా బ్రిటిష్కొలంబియా సుప్రీంకోర్ట్న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అన్యాయం అని లోకమంతా కోడై కూసింది. భారతప్రభుత్వమూ ఉదాసీనతగా వ్యవహరించింది. కిరాతక, అమానుషచర్యకు ఎందరో

బలయ్యారు. భారతదేశం, ఆంధ్రరాష్ట్రం ఒక అంతర్జాతీయ మేధావి సైంటిస్టు విలువైన జీవితాన్ని కోల్పోయింది.

2006 జూన్ 23 హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడెమి ఆధ్వర్యంలో జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ హాల్లో ప్రొఫెసర్ నాయుడమ్మ స్మారక సభ జరిగింది. శాస్త్ర రంగంలో విశేష కృషిచేసి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్కెమికల్టెక్నాలజీ మాజీ డైరెక్టర్, జి త్యాగరాజన్కు 'నాయుడమ్మ స్మారక స్వర్ణపతకం' బహూకరించారు. నాటి ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య, నాయుడమ్మగారు సాధించిన విషయాలపై కేంద్రం ఒక డాక్యుమెంటరి ఫిలిం రూపొందించాలని కోరారు.

డా. యలవర్తి నాయుడమ్మ మెమోరియల్ అవార్డ్ తెనాలిలో 1986లో ప్రఖ్యాత శాస్త్రవేత్త డా.వైనాయుడమ్మ సంస్మరణార్థం స్థాపించిన అవార్డును సైన్స్, టెక్నాలజీ, రంగాలలో అపూర్వ ప్రతిభను చూపినవారికి ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ఈ అవార్డ పొందిన ప్రముఖులు టి.రామస్వామి, ఎ శివతానుపిళ్ళై, నోరి దత్తాత్రేయుడు, శామ్పిట్రోడా, జి. మాధవన్నయర్, కోట హరినారాయణ, వి.కె. ఆత్రె, ఆర్. చిదంబరం, ఆర్.ఎ.మశేల్కర్జె.ఎస్. బజాజ్, కె. కస్తూరిరంగన్, వెర్ఘీస్కురిఎన్, ఎస్.జెడ్. ఖసిం, ఎం.జి. కె.మీనన్మరియు ఎం.ఎస్.స్వామినాథన్వి.కె. సరస్వత్ (2009) తదితరులు. 2005లో యూనివర్సిటి ఆఫ్కొలరాడో ఫెలో ప్రొఫెసర్బెర్నార్డ్ అమడైకు, 2006లో భారత టెలికాం విప్లవ శిల్పి శ్యాంపెట్రోడాకు అందజేశారు.

"సామాన్య మానవుని కోసం విజ్ఞాన శాస్త్రం" అనే ఉత్తమ సదాశయాన్ని ఆచరణలోకి తెచ్చిన ఉదాత్తుడైన నాయుడమ్మ గొప్ప వైజ్ఞానికుడు, విద్యావేత్త, చదువులు ముగించుకొని ఉద్యోగాలలో ప్రవేశించిన తర్వాత కాస్త మంచి జీతమే వస్తుందనుకోగానే సంవత్సరములో ఒక నెల జీతం అందుబాటులో ఉన్న పేద విద్యార్థులకు కేటాయించారు. ఈ సహాయమును దానంగా పరిగణించనూ లేదు. తాను సహకరిస్తున్నట్లుగా అన్యులెవరికీ తెలియకుండా గుప్తంగా అందిస్తూ వచ్చారు.



## 8) అణు ఇంధన కల్పన పిత
## డా.శ్రీ నిడమర్తి కొండలరావు

పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రు గ్రామంలో డా.శ్రీ నిడమర్తి కొండలరావు 15-7-1824 జన్మించారు. తండ్రి మంగయ్యగారు. బెనారస్హిందూ యూనివర్సిటిలో మెటలర్జీలో ఇంజనీరింగ్ చదివి పాసై, పశ్చిమ జర్మనిలని

ఆషెం యూనివర్సిటిలో చదివి 1955లో మెటలర్జీలో డాక్టర్ ఇంజనీర్ (డి.ఇంగ్) డిగ్రీ పొందారు. ఖనిజాల నుంచి లోహాలను తయారుచేసే విధానం కరతలామలకం చేసుకున్నారు. అంటే లోహ సంగ్రహణ శాస్త్రవేత్తగా ప్రసిద్ధి చెందారు. బొంబాయిలోని దేవీ దయాళ్మెటల్ ఇండస్ట్రీస్‌లో 1948 నుండి ఒక సంవత్సరం పని చేశారు. బొంబాయిలోనే ఇండియన్స్మెల్టింగ్ అండ్రిఫైనింగ్ కంపెనీలో 1949 నుండి 1953 వరకు నాలుగేళ్ళు పని చేశారు.

బొంబాయి నుంచి కలకత్తా వెళ్లి హిందూస్థాన్ మోటర్స్‌లో శాస్త్రవేత్తగా 1955 నుండి ఒక ఏడాది ఉన్నారు. మళ్ళీ బొంబాయి వచ్చి 'ఫాదర్ ఆఫ్ ఇండియన్యూక్లియర్ సైన్స్' అయిన డా.హోమీజహంగీర్భాభా చేత స్వయంగా సెలెక్ట్ కాబడి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో అటామిక్ ఫ్యూయల్ డివిజన్ హెడ్‌గా పని చేశారు. దీన్నిబట్టి రావుగారి సర్వ సమర్ధత ఏమిటో అర్ధమౌతుంది. ట్రాంబేలోని CIRUS అణురియాక్టర్స్థాపన అంతా కొండలరావు గారి ఆలోచన అమలుతోనే జరిగింది. ఇది న్యూక్లియర్ ఎనర్జికి కావలసిన ఇంధన మూలకాల సప్లైకి బాగా ఉపయోగపడింది. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చీఫ్ ఎక్సిక్యూటివ్‌గా 1972లో ఉన్నారు. కోటాలోని రావత్భటారియాక్టర్ 'RAPSI' కూడా రావుగారి నేతృత్వంలోనే ఏర్పడింది. దీనికే మొట్టమొదటి ఆఫ్ చార్జి ఫ్యూయేల్ అందించారు. ఈ ఇంధనం తాము తయారుచేసిన ఇంధనం కంటే చాలా మెరుగైనది అని కెనడియన్ సైంటిస్టు ధృవీకరించారు. ఇదంతా రావుగారి మేధో విలసనమే. టంగ్ స్టన్ లోహపు పొడి తయారీ రంగంలో విశేష కృషి, పరిశోధనలు చేశారు. టాక్సేషన్ ఎలక్ట్రాలిక్ కెపాసిటర్స్, ఫాబ్రికేషన్ అండ్ వెల్డింగ్ ఆఫ్ అల్యుమినం, సిలికాన్–నికెల్ ఎల్లాయ్ ట్యూబ్స్ మెటలర్జికల్ ప్రాబ్లెమ్స్ ఇన్ న్యూక్లియర్ మెటల్ మొదలైన అతి ముఖ్యమైన అంశాలపై విలువైన పరిశోధనలు అవిశ్రాంతంగా నిర్వహించారు. ఆయన పరిశోధనా ఫలితాలను అనేక జాతీయ, అంతర్జాతీయ పత్రికలు ప్రచురించి గౌరవించాయి.

హైదరాబాద్‌లో న్యూ క్లియర్ఫ్యుయల్కాంప్లెక్స్ (NFC) ఏర్పరచటానికి ముఖ్యకారకులైన రావుగారు 1978 నుంచి 1984లో రిటైర్ అయ్యేదాకా అక్కడే పని చేశారు. 'ఫ్యుయల్ఫాబ్రికేషన్టెక్నాలజీ'లో ఆయన లోతులు తరచి, అందులో ఎన్నో ఆవిష్కరణలు జరిపారు. రావుగారి కృషి ఫలితంగా భారతదేశం న్యూ క్లియర్ఫ్యుయల్లో స్వయం సమృద్ధి సాధించి, ఈ విషయంలో, ప్రపంచదేశాలో సరిసమానమైన స్థాయి పొందింది. ఇదంతా కొండలరావుగారి పుణ్యమే అని విజ్ఞులు భావిస్తున్నారు. భాభా 'అణుశాస్త్రపిత', అయితే కొండలరావుగారు 'అణు ఇంధన కల్పన పిత' వ్యూహాత్మక, వాణిజ్యపరమైన అనేక పదార్ధాల సీమ్లెస్ట్యూబ్ను NFC తయారుచేసి అంతర్జాతీయ ప్రామాణికతతో దూసుకుపోతోంది. ఇది రావుగారి అవిశ్రాంత కృషి మహత్యమే.

కొండలరావుగారు ఇండియన్ అకాడెమి ఆఫ్సైన్సెస్, ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్సైన్సెస్, మహారాష్ట్ర అకాడెమీ ఆఫ్ సైన్స్ మొదలైన ప్రేస్టేజియస్ సంస్థల నుండి తమ ప్రతిభకు తగిన ఫెలోషిప్లు పొందారు. చాలా సంస్థలు వారికి గౌరవ సభ్యత్వమిచ్చి వారి అనుభవాలను వినియోగించుకున్నాయి. అనేక సైంటిఫిక్, ఇంజనీరింగ్ సంస్థలు రావుగారి సేవలను అనేక విధాలుగా సద్వినియోగం చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్సైన్సెస్, దిపౌడర్మెటలర్జీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్వాక్యూం సొసైటీలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్, ఇండియన్ సొసైటీ ఫర్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్స్కు చైర్మన్గా వ్యవహరించారు. విధు స్టీల్స్ లిమిటెడ్, నాగార్జున సిమెంట్స్, గోల్కొండ అబ్రేసివ్ లిమిటెడ్, ఓడింమెటల్ పౌడర్స్ లిమిటెడ్, నాగార్జున స్టీల్స్, రాశి సిమెంట్, ఎ.పి స్టీల్ లిమిటెడ్, ఎనర్జీ ట్యూబ్స్ లిమిటెడ్, ఆయిల్కంట్రీ ట్యూబ్యులర్స్, బ్రాస్కో మొదలైన సంస్థలలో కీలక బాధ్యత వహించారు.

రావుగారు నేషనల్ మెటలర్జి స్టేట్ అవార్డ్ 1968లోను డిస్టింగ్విష్డ్ ఆల్మనస్ అవార్డు బెనారస్ హిందూ యూనివర్సిటీ అవార్డు పొందిన ఘనత ఆయనది. తెలుగు వెలుగు అవార్డ్ పొందారు. ప్రస్తుతం హైదరాబాద్ నాచారంలో స్నేహపురిలో స్థిరపడ్డారు. మెటలర్జిస్ట్, న్యూక్లియర్ సైంటిస్ట్గా విఖ్యాతులైన శ్రీ నిడమర్తి కొండలరావుగారు పదేళ్ళ క్రితం అక్టోబర్ 22 చనిపోయారని ఇప్పుడే వారబ్బాయికి ఫోన్చేస్తే తెలియజేశారు. రావుగారికి భార్య, ముగ్గురు అబ్బాయిలు ఉన్నారు.❁



## 9) బ్లాక్ & వైట్ టి.వి. సోలార్సెల్ రూపకర్త యు.వి.వర్లు

కృష్ణాజిల్లా ఘంటసాల గ్రామంలో 16-12-1927న జన్మించిన శ్రీ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు 'యు.వి.వర్లు.గా సుప్రసిద్ధులు. ఘంటసాలలో సెకండరి విద్య పూర్తి చేసి, బందరు హిందూ కాలేజిలోబి. ఎస్. సి. డిగ్రీపొంది, మద్రాస్ ఐ. ఐ. టి.లో చేరి, ఈనాడు బి. టెక్.తో సమానమైన 'డి. ఎం.,ఐ. టి.ఆనర్సిగ్రీ డిస్టింక్షన్తో సాధించారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వర్లుగారు ఇంతటి ఉన్నత విద్య అభ్యసించారు అంటే ఆయన ఎన్ని కష్టాలు కన్నీళ్లు అనుభవించారో, తాను అనుకున్నది ఎలా సాధించగలిగారో మనకు అర్ధమౌతోంది. కృషి ఉంటే మనిషి ఋషి అవుతాడు అనటానికి ఈయనే సాక్ష్యం.

1954లో బాంబేలో ట్రాంబే టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్సెంటర్లో వర్లు అసిస్టెంట్సైంటిస్ట్గా చేరారు. తనకిష్టమైన పరిశోధనపై దృష్టిపెట్టి

న్యూక్లియర్సాధన సంపత్తిపై అధ్యయనం చేశారు. 1955లో కేంద్రప్రభుత్వ నిర్వహణలో ఉన్న అటామిక్ ఎనర్జీ శాఖలో చేరారు. తారాపూం్అణు విద్యుత్కేంద్రంలో చేరి, అనేక అణుశక్తి పరిశోధనలలో పాల్గొన్నారు. అత్యుత్తమ శిక్షణ కోసం జపాన్, అమెరికా, జపాన్దేశాలలో పర్యటించారు. భారత తొలి అణురియాక్టర్ 'అప్సర' రూపకల్పనలో భాగస్వాములైన ముగ్గురు అత్యున్నత సాంకేతిక నిపుణులలో వర్లు గారు కూడా ఒకరు అవటం విశేషం. 1957–58లో అమెరికా, ఇంగ్లాండ్లలో అణుశక్తిపై గాఢమైన అధ్యయనం చేసిన ఫలితాలు అణురియాక్టర్ రూపకల్పనకు బాగా తోడ్పడాయి. 'జర్లీనా' అణురియాక్టర్తయారీ బృందానికి వర్లు సారధ్యం వహించారు. తారాపూర్కేంద్రంలో 12 ఏళ్ళపాటు సేవలందించారు. ఈ కాలంలో రెండు విభాగాల ఏర్పాటుకూ చాల దోహదపడ్డారు. 1965 నుండి ఆయన ఆలోచనలన్నీ అణు ఉత్పత్తి రంగంపై కేంద్రీకరించారు. కార్బన్ఫిలిమ్స్, రెసిస్టర్స్ ఉత్పత్తిలో వాటిని దేశీయ పరిజ్ఞానంతో తయారుచేయటానికి ప్రాథమిక స్థాయి ప్రాజెక్టు పొందించారు.

1967లో స్వరాష్ట్రానికి తిరిగివచ్చి హైదరాబాద్లో ఇ. సి. ఎల్.లో నియమింపబడ్డారు. ఈ సంస్థను బొంబాయి నుంచి ఇక్కడికి తరలించటానికి వర్లు విశేష కృషి చేశారు. రెసిస్టర్స్కెపాసిటర్స్విభాల పర్యవేక్షణ చేశారు. ఎలెక్ట్రానిక్ రంగంలో నిరంతర కృషి కొనసాగిస్తూనే ఉన్నారు. తన అనుభవాన్ని ఆచరణలో పెట్టి ఇక్కడ నాలుగు ప్రత్యేక విభాగాలను నెలకొల్పి వాటి అధిపతి అయ్యారు. అప్పుడు డా.ఎ.ఎస్. రావు దీనికి చైర్మన్. ఆయన ప్రోత్సాహంతో వర్లు ఎలెక్ట్రానిక్సాంకేతిక రంగంలో అవిశ్రాంత కృషి సల్పారు. కేవలం ఏడేళ్ళ వ్యవధిలో వీరి రెసిస్టర్స్కెపాసిటర్స్ కోటి రూపాయల ఉత్పత్తి సాధించి కేంద్రప్రభుత్వ బంగారు పతాకాన్ని ఈ విభాగం పొందటం వర్లుగారి అమోఘ కృషి ఫలితమే. ఆయన పనిచేసిన కాలం సంస్థకూ స్వర్ణయుగమే అయింది.

అమెరికాలో అంతరిక్ష పరిశోధనా సంస్థలో శాటిలైట్వ్యవస్థను అధ్యయనం చేసిన వర్లుగారికి ఇ.సి.ఐ.ఎల్,లో టి.వి. సాంకేతిక అభివృద్ధి చేయటం నల్లేరుపై బండీ అయింది. ఇక్కడ ప్రత్యేక టి. వి. విభాగం నెలకొల్పారు. ఆంధ్రరాష్ట్రంలో మొదటిశ్రేణి బ్లాక్ అండ్వైట్టి. వి.లను రూపొందించిన ఘనత ఉప్పలపాటి వెంకటేశ్వర్లుగారిదే. ఇది ఎలెక్ట్రానిక్ రంగంలో విప్లవం సృష్టించి, అద్భుతాలు సాధించి సంస్థకు భారీ లాభాలు తెచ్చి పెట్టింది. తర్వాత ఉత్తరప్రదేశ్సెంట్రల్ ఎలెక్ట్రానిక్స్లిమిటెడ్కు మేనేజింగ్ డైరెక్టర్ అయ్యారు. ఇందులో నూతన పరిశోధనలు నిరంతరం చేస్తూ, 'సోలార్సెల్స్' ఉత్పత్తిపై దృష్టి పెట్టారు. ఈరోజు సౌరశక్తి రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న ఆరు దేశాలలో భారతదేశం ఒకటి అవటం వర్లుగారి దూరదృష్టికి గొప్ప నిదర్శనం.

న్యూక్లియర్ ఇంజనీరింగ్లో 1957లో బ్రిటన్, 1958లో అమెరికాలో అత్యుత్తమ శిక్షణ పొందిన వర్లుగారు 1963లో ఇటలీలో 'బేర్ సంస్థ' తరఫున ఒక ఇంజనీరింగ్ప్ర దర్శన నిర్వహించి భారతదేశ కీర్తి ప్రతిష్టలకు పతాకమై నిలిచారు. అధ్యయనం, శిక్షణ కోసం అనేక దేశాలు పర్యటించి ఎప్పటికప్పుడు తమ నైపుణ్యానికి సమర్ధతకు మెరుగులు దిద్దుకున్నారు. 1974లో ఎలక్ట్రానిక్స్ఫిర్మన్తో పాటు విదేశాలు పర్యటించి విశేష అనుభవం గడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున విదేశాలతో అనేక ఒప్పందాలను కుదర్చటానికి, భారత్లో నూతన వ్యవస్థలను నెలకొల్పటానికి వర్లుగారు చేసిన కృషి అద్వితీయం.


1984 నుండి 89 వరకు అయిదేళ్ళు ఎలెక్ట్రానిక్స్కార్పోరేషన్చైర్మన్గా ఉన్న వర్లుగారు 100 కోట్ల పెట్టుబడితో, 100 ఎలెక్ట్రానిక్ పరిశ్రమలను స్థాపించటంలో ఘనత పొందారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులున్న సంస్థలలో ఉత్పత్తి 30 కోట్ల నుంచి, 400 కోట్లకు భారీగా పెరగటంలో రావుగారి అనన్య సదృశ కృషి ఉంది. 1989-90లో ఉత్పత్తి గరిష్టంగా 500 కోట్లకు పెరగటం విశేషం.

బ్లాక్అండ్ వైట్ టెలివిజన్ల రూపకల్పనకు విశేష కృషి చేసిన వర్లు కలర్ టి.వి.ట్యూబ్ల ఉత్పత్తికి అనుమతి సంపాదించటానికి విశ్వప్రయత్నం చేశారు. కాని అనుమతి పొందలేకపోవటం ఆయనను తీవ్రంగా కలచి వేసింది. 1986లోనే జపాన్, జర్మని, అమెరికా దేశాల పర్యటనలో కలర్ట్యూబ్ల ఉత్పత్తికి అనుమతుల కోసం ఒప్పందాలు సాధించారు. అయినా ఇప్పుడు పరాజయం పొందారు. సాంకేతిక శాస్త్రవేత్తగా, అణురియాక్టర్ల రూపకర్తగా, అనేక కీలకరంగాలలో బహుముఖ ప్రజ్ఞ చూపిన వర్లుగారికి ఏ డాక్టరేట్ లేదు అంటే అవాక్కౌతాం. అయినా ఐ.ఐ.టి. డాక్టరేట్ విద్యార్థులకు ఇన్విజిలేటర్గా ఉన్నారు.

తమ కృషికి తగిన పలు పురస్కారాలు వర్లు పొందారు. 1986లో డా.యలవర్తి నాయుడమ్మ అవార్డ్, రఘుపతి వెంకటరత్నం అవార్డ్ అందుకున్నారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యావ్యాప్తి కోసం 'వర్లు ఎడ్యుకేషన్ ఫౌండేషన్' సంస్థ స్థాపించి స్వగ్రామం ఘంటశాలలో సాంకేతిక శిక్షణా సంస్థ, సాంకేతిక విద్యాబోధనా సంస్థలను గ్రామస్తుల సహకారంతో ఏర్పాటుచేసి సామాజికవేత్తగా మానవతామూర్తిగా కూడా వెలుగొందారు. విజయవాడకు దగ్గరలో ఉన్న నిడమానూరు గ్రామంలో 'ఇన్కాప్' సంస్థను ఏర్పరచి, చైర్మన్గా ఉన్నారు. ఎపెక్స్బోరం ఆఫ్ ఐ.ఇ.టి.ఇ.కు 2003-04 కాలంలో 'వైస్ప్రెసిడెంట్కంచైర్మన్'గా ఉన్నారు. 1996లో ఆయన పేరుమీద ఎండోమెంట్లెక్చర్ను ప్రారంభించి ఇప్పటికి 9 ఉపన్యాసాలు హైదరాబాద్ ఐ. ఇ. టి. ఇ.లో జరిపించారు. 12 ప్రముఖ సంస్థలకు చైర్మన్గా ఉన్నారు. అనేక కమిటీలు, పానల్స్కు చైర్మన్గా వ్యవహరించారు. ఎలెక్ట్రానిక్స్, ఎనర్జీ సబ్జెక్టలపై 12 టెక్నికల్పేపర్లు, 20 పాలసి పేపర్లు

రచించి ప్రచురించారు.

పదవీ విరమణ తర్వాత హైదరాబాద్లోని 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్' సంస్థ కార్యకలాపాలను తీర్చిదిద్దారు. హైదరాబాద్కాప్రా మునిసిపాలిటిలోని 'అణుపురం' అని పిలువబడే డా.ఎ.ఎస్.రావు నగర్లో శేష జీవితాన్ని గడిపారు. 2-10-2004 శనివారం శ్రీవర్లుగారు 77వ ఏట పరమపదించారు.❀



## 10) ఇండియన్ 'హానిమన్' హోమియో డాక్టర్ ఎం.గురురాజు

హోమియో వైద్యాన్ని జర్మన్ఫిజిషియన్సామ్యూల్ హానిమన్కనిపెట్టి సంప్రదాయేతర వైద్యవిధానంలో ఆయుర్వేదం తర్వాత అంతటి ప్రాముఖ్యతను తెచ్చాడు. ఇండియాలో, ఆంధ్రాలో ముఖ్యంగా కృష్ణాజిల్లాకు హోమియో వైద్యంలో విప్లవాత్మక అభివృద్ధి చెందించి 'ఇండియన్హానిమన్' అనిపించుకున్నవారు డా.ఎం.గురురాజు. కృష్ణాజిల్లా గుడివాడ దగ్గర 28-6-1897 జన్మించారు. స్కూల్ టీచరుగా ఉద్యోగం ప్రారంభించారు. తర్వాత మద్రాస్ మెడికల్ కాలేజిలో అల్లోపతి వైద్యం చదివి 1922లో డిగ్రీ తీసుకున్నారు. ఎం.బి.బి.ఎస్.ను ఆరోజుల్లో అల్లోపతి అనేవారు. 1824లో గుడివాడలోనే డాక్టర్గా ప్రాక్టీస్ ప్రారంభించారు. అప్పటికి గుడివాడ తాలూకా మొత్తంమీద గురురాజుగారు ఒక్కరే డాక్టరీ చదివి డిగ్రీ తీసుకున్నవారు. అందువల్ల ప్రాక్టీస్ బాగా ఉండేది. మంచి పలుకుబడి పేరు ప్రఖ్యాతులు లభించాయి. 1932లో స్వాతంత్రోద్యమంలో పాల్గొని శాసనోల్లంఘన చేసి అరెస్ట్ అయి జైలుశిక్ష అనుభవించిన దేశభక్తులాయన. జైలులో ఉండగానే ఆయనకు హోమియో వైద్యంపై మక్కువ కలిగి, దానికి సంబంధిన ఇంగ్లీష్ గ్రంథాలు అధ్యయనం చేశారు. దీనితో ఆయన జీవితం గొప్ప మలుపు తిరిగింది.

హోమియో వైద్యం అంటే రోగ లక్షణాలకు పూర్తిగా చికిత్స చేయటం. ఇది ఒక విలక్షణమైన చికిత్సా విధానంగా గురురాజుగారి మనసును బాగా ఆకర్షించింది. జైలులో ఉండగానే హోమియో వైద్యబీజాలు మనసులోపడి, నాటుకొని మహావృక్షమై, హోమియో వైద్య ప్రచారంలో హానిమాన్లాగా ఉండాలని నిశ్చయించుకొన్నారు. జైలు నుండి విడుదల కాగానే అల్లోపతికి స్వస్తి చెప్పి పూర్తిగా హోమియో వైద్యానికే అంకితమయ్యారు. హోమియో మందులు పరమ ప్రామాణీకమైనవని, వాటిలో దివ్యత్వం ఉందని పూర్తిగా నమ్మారు. హోమియో వైద్యంలోను ఘనకీర్తి గడించారు. 1936లో


ప్రసిద్ధ హోమియో వైద్యులవద్ద శిక్షణ పొంది క్వాలిఫై డ్డాక్టర్ అనిపించుకున్నారు. అంతటితో ఆగిపోకుండా దానిపై తీవ్ర అధ్యయనం, పరిశోధనలు చేశారు. ప్రముఖ హోమియో డాక్టర్లు హానిమాన్, కెంట్ల చికిత్సా విధానాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని, అదేమార్గంలో చాలాకాలం పరిశోధనలు సలిపారు గురురాజుగారు. దీనితో కొత్త ఔషధ మిశ్రమాలను ఆవిష్కరించారు. అమెరికా వెళ్లి హోమియోపతిలో పోస్ట్రాడ్యుయేషన్ ట్రెయినింగ్ పొందారు. అక్కడ ప్రసిద్ధ హోమియో వైద్యులు, స్టాల్వర్ట్స్ అని పిలువబడిన డాక్టర్వుడ్బరి, డా.రాబర్ట్స్, స్పాల్డింగ్ ఎలిజబెత్‌బ్యార్డ్లతో పనిచేసే గౌరవం లభించింది.

హోమియో వైద్యం చేస్తూనే దాని ప్రచారానికీ తగిన సమయం కేటాయించారు. నాటువైద్యుల కబంధ హస్తాల నుండి రోగుల చెర విడిపించారు. దీనికి విపరీతంగా కష్టపడాల్సి వచ్చింది. తన వద్దకు చికిత్సకు వచ్చేవారిని ఆత్మీయంగా పలకరిస్తూ రోగలక్షణాలు పూర్తిగా తెలుసుకొంటూ వారికి అత్యంత ఆప్తుడను అనే నమ్మకం కలిగించేవారు. అందువలన రోగులకు ఆయనపై సంపూర్ణ విశ్వాసం, నమ్మకం కలిగి హోమియోకు గొప్ప ప్రచారం జరిగింది. 1951లో లక్నోలో జరిగిన రెండవ అఖిల భారత హోమియోపతి క్యాంగ్రెస్కు అధ్యక్షులయ్యారు. హోమియో వైద్యానికి ఒక కళాశాల ఉంటే బాగుంటుంది అనే ఆలోచన వచ్చింది. 1954లో తన ఇంటివద్దనే 'ఆంధ్రా ప్రోవిన్షియల్‌హోమియోపతిక్మెడికల్కాలేజి అండ్‌హాస్పిటల్' స్థాపించారు. 1958లో దీన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. 1954లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఎక్స్పర్ట్‌హోమియోపతి కమిటీ ఏర్పరచి రాజుగారిని సభ్యులను చేసింది. 1958లో రాజుగారిని కేంద్రప్రభుత్వం హోమియోపతిక్ అడ్వైజరీ కమిటీలో సభ్యుని చేసి గౌరవించింది. కేంద్రప్రభుత్వపు 'అడ్‌హాక్సిలబస్కమిటీ, ఫార్మోకోపియా కమిటీలలో గౌరవంగా సభ్యులయ్యారు. ఇవన్నీ రాజుగారి సమర్ధతకు హోమియోలో విద్వత్తుకు, కృషి, సామర్ధ్యాలకు గుర్తింపు. 1956 నుంచి 'ఆంధ్రా బోర్డ్ ఫర్ హోమియోపతి'లో సభ్యులు.

రెండవ ప్రపంచయుద్ధం పూర్తయిన కాలంలో ఒక సందిగ్ధవాతావరణం ప్రపంచమంతా వ్యాపించి ఉంది. గుడివాడలోనూ అదే పరిస్థితి ఉండేది. అదే సమయంలో కలరా, మసూచి, క్షయవ్యాధులు ప్రబలి ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయి. వీటి చికిత్సకు, మందులకు చాలా డబ్బు ఖర్చు పెట్టాల్సివచ్చేది. సంపన్నులకు మాత్రమే అల్లోపతి చికిత్స అందుబాటులో ఉండేది. పేద, నిరుపేదలకు దేవుడే దిక్కు అన్నట్లు ఉండేది. పేదలకు ఈ ఆపద సమయంలో వెన్నుదన్నుగా నిలిచి, అతి తక్కువ ఖరీదైన మందులతో వైద్యం చేస్తూ రోగాలను పారదోలుతూ వారికి ఊరట కలిగించి తమపాలిటి దేవుడు గురురాజుగారు అనిపించారు ఆయన. హోమియో వైద్యం సైడ్

ఎఫెక్టు లేని వైద్య విధానంగా ప్రజలలో గొప్ప నమ్మకం కలిగించారు. ఎలాంటి జబ్బునైనా దీనితో నయం చేయవచ్చుననే ధీమా వారిలో కలిగింది.

ఇదే సమయంలో కేంద్రప్రభుత్వం కూడా హోమియో వైద్యం బాగా ప్రచారం పొంది ప్రజలకు ఉపయోగపడాలని భావించి జాతీయ స్థాయిలో 'హోమియోపతి కాంగ్రెస్'ను ఏర్పరచింది. ఈ సభకు గురురాజుగారు అధ్యక్షత వహించి, హోమియో వైద్య విధానం ఎంత బాగా ప్రజలకు ఉపయోగపడుతుందో సాధికారికంగా తెలియజేశారు. దీనికి ప్రభుత్వమూ ఒప్పుకున్నది. అందుకోసం చెయ్యాల్సిన చట్టాన్ని రూపొందించటంలో డా. గురురాజుగారి పాత్ర చిరస్మరణీయం. విస్తృతస్థాయిలో దేశవ్యాప్తంగా హోమియోపతిని అభివృద్ధి చేయటానికి రాజుగారు అహరహం శ్రమించారు. స్వంత ధనం దీనికోసం చాలా ఖర్చుచేశారు. ధనం, మనం, అంకితభావంతో దేశవ్యాప్తంగా హోమియోకు గొప్ప వైభవం తెచ్చారు. ఆయన కృషి ఫలించి రాజుగారికీ అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. ప్రజాజీవితంలోనూ రాజుగారు బాగా రాణించారు. ప్రజావైద్యులనిపించుకొన్నారు. కనుకనే గుడివాడ మునిసిపల్ ఛైర్మన్‌గా రాజుగారు రెండుసార్లు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ అసోసియేషన్‌ప్రెసిడెంట్‌గా సేవలందించారు. 1968 అక్టోబర్ 25న 'ఇండియన్హానిమన్గా గురురాజు'గారు 71వ ఏట మరణించారు. రాజుగారి మరణానంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడివాడలో ఉన్న హోమియో కాలేజికి ఆయన గౌరవార్థం 'డాక్టరు గురురాజు గవర్నమెంట్ హోమియోపతి కాలేజ్ అండ్ హాస్పిటల్ గుడివాడ''గా నామకరణం చేసి గురురాజు గారి సేవలను చిరస్మరణీయం చేసింది. నిజంగా గురురాజు 'హోమియో గురువులలో రాజు'. ❁



## 11) ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త పద్మవిభూషణ్ సి.ఆర్.రావు

చల్యంపూడి రాధాకృష్ణారావుగారు అందరికీ సి. ఆర్. రావుగారుగా పరిచయం. 1920 సెప్టెంబర్ 10న కర్నాటక బళ్లారిజిల్లా 'హడగల్లి'లో జన్మించిన అచ్చమైన తెలుగువారు. పదిమంది సంతానంలో ఎనిమిదవవారు. తండ్రి పోలీస్ ఇన్స్పెక్టర్కనుక ఆయన బదిలీ అయినప్పుడల్లా వేర్వేరు చోట్ల చదవాల్సి వచ్చింది. గూడూరు, కృష్ణాజిల్లా నూజివీడు, నందిగామలలో చదివి, విశాఖపట్నంలో స్కూల్ఫైనల్నుంచి డిగ్రీ వరకు స్కాలర్షిప్లతో చదివారు. అన్ని తరగతులలో ఫస్ట్రాంక్విద్యార్థి. బి. ఏ. ఆనర్స్లోసి గణితంలో, ఎం.ఏ.డిగ్రీ

పొందారు. ఇరవై ఏళ్ళ నాటికే ఇవన్నీ సాధించిన మేధావి రావుగారు.

కలకత్తా వెళ్లి ఇండియన్స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్లో ఎం.ఏ. స్టాటిస్టిక్స్మొదటిబాచ్లో చేరి, ఇప్పుడూ యూనివర్సిటి మొదటి రాంక్తో స్వర్ణపతకం సాధించారు. రావుగారు సాధించినన్ని మార్కులు ఇప్పటివరకు ఇంకెవ్వరికీ రాలేదట. అదొక అరుదైన రికార్డ్. అక్కడే నెలకు 75 రూపాయల జీతంతో లెక్చరరుగా చేరి ఉద్యోగం చేస్తూనే పరిశోధనలు చేశారు. దీనివలన కేంబ్రిడ్జి యూనివర్సిటిలో పరిశోధనలు కొనసాగించే అరుదైన అవకాశం పొందిన అదృష్టవంతులు. అత్యున్నత స్థాయిలో ఉన్న వీరి పరిశోధనాంశాలను లండన్లోని కేంబ్రిడ్జి యూనివర్సిటి ప్రెస్తమ అదృష్టంగా భావించి ఆయన గ్రంథరచనలను ముద్రించారు. అప్పటికి రావుగారి వయసు 26 అంటే ముక్కుమీద వేలు వేసుకోవాల్సిందే. ఇంగ్లాండ్నుంచి ఇండియా తిరిగివచ్చి కలకత్తాలో మాతృసంస్థలోనే మళ్ళీ ఉద్యోగించారు. కేంద్రప్రభుత్వం ఈ సంస్థకు రెండు పంచవర్ష ప్రణాళికల రూపకల్పన బాధ్యత అప్పగించింది. వీటిలో డా. సి.ఆర్. రావుగారి తోడ్పాటు అనితర సాధ్యంగా ఉంది. దేశస్థాయిలో అపారిశ్రామిక అభివృద్ధికి పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. నాటి ప్రధాని నెహ్రూ అంగీకరించారు. ఆంధ్రా యూనివర్సిటి, రావుగారికి అప్పుడు ఇస్తున్న జీతానికి 5 రెట్లు ఎక్కువ జీతం ఇస్తామని ఆఫర్చేసినా, అంగీకరించక ప్రొఫెసర్గా గణాంకశాఖ హెడ్గా కూరుకుపోవటం కంటే తన పరిశోధనలకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు.

కలకత్తా యూనివర్సిటిలో నలభైఏళ్ళు ఉండి, తన పరిశోధనలు నిరంతరం కొనసాగించి మనసులో ఉన్న అభిప్రాయాన్ని ఆచరణలో పెట్టారు. వేలమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది మార్గదర్శనం చేసిన విద్యావేత్త రావుగారు. అత్యుత్తమ శాస్త్రవేత్తలకు అందజేసే 'శాంతిస్వరూపభట్నగరు పురస్కారం'ను ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా అందుకున్న అత్యున్నత ఉత్తమశ్రేణి గణాంక సైంటిస్ట్ ఆయన. దీనికి అందజేసిన ప్రైజ్మనీని అదే వేదికపై ప్రధానికి దేశరక్షణనిధికి సమర్పించిన వదాన్యులు. అమెరికాలో ప్రతి ఏడాదీ అత్యత్తమస్థాయి శాస్త్రవేత్తలకు అందించే 'నేషనల్మెడల్ఆఫ్సైన్స్' అవార్డు అమెరికాలో, అమెరికా ప్రెసిడెంట్జార్జిబుష్ చేతులమీదుగా అందుకున్న మేధావి.

'రష్యా సైన్స్ అకాడెమీ' తన 200 సంవత్సరాల వేడుకలో ఆహ్వానింపబడిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న 200 మంది శాస్త్రవేత్తలలో రావుగారు ఉండటం ఆయనకే కాక మన దేశానికీ గర్వకారణం. ఈ కార్యక్రమ ప్రారంభంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళి అర్పించే, స్మృతిచిహ్నంపై పుష్పగుచ్ఛాన్ని సమర్పించే అరుదైన అవకాసం మొదటగా రావుగారికే దక్కింది. గత దశాబ్దకాలంలో ప్రపంచవ్యాప్తంగా విశేషకృషి చేసిన 70 మందిశాస్త్రవేత్తలజీవితచరిత్రలను,ఫోటోలనుప్రచురించిన

'అమెరికన్పబ్లికేషన్'లో రావుగారు స్థానం పొందటం అపురూపమైన ప్రపంచవ్యాప్త సత్కారం, గుర్తింపు. గణాంకశాస్త్ర అభివృద్ధికోసం హైదరాబాద్‌లో ఒక సంస్థ ఏర్పాటుచేయాలని రావుగారి సంకల్పం. మన రాష్ట్రప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీలో స్థలం కూడా కేటాయించింది. ఆరు దశాబ్దాల అవిశ్రాంత కృషిలో ఉన్నా నవయవ్వనంతో తొణికిసలాడే ఉత్సాహంతో ఆయన కనిపిస్తారు.

లండన్లోని 1662లో స్థాపింపబడి, అత్యంత ప్రాచీనమైంది, ప్రపంచవ్యాప్త ప్రతిష్ఠాత్మకమైన 'రాయల్సొసైటీ ఆఫ్సైన్సెస్'కు 'ఫెలో'గా ఎన్నికైన ప్రథమ ఆంధ్రుడు రావుగారే. చాలామందికి ఆయన అసలుసిసలైన తెలుగువారని ఇప్పటికీ తెలియదు. భారతప్రభుత్వం 'పద్మవిభూషణ్' పురస్కారం అందజేసి గౌరవించింది. 350 పరిశోధనా పత్రాలు రాశారు. 14 గ్రంథాలు రచించారు. ఇవన్నీ ప్రపంచవ్యాప్తంగా వివిధభాషలలోకి అనువాదం పొందాయి. 19 దేశాల నుండి 38 డాక్టరేట్లు అందుకున్న అరుదైన ప్రతిభాశాలి. గణాంకశాస్త్రంలో 50 మంది పరిశోధకులకు మార్గదర్శకం చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా 'టాప్ టెన్ సైంటిస్ట్'లలో ఒకరుగా రావుగారు గుర్తింపు పొందారు. సహస్ర చంద్రదర్శనం చేసుకున్న రావుగారు మన తెలుగువారు కావటంమన అదృష్టం.

అమెరికాలో పెన్సిల్వేనియస్టేట్యూనివర్సిటి ఎమిరిటప్రొఫెసర్గా, బఫెల్లో యూనివర్సిటి రిసెర్చ్ప్రొఫెసర్గా, ఉన్నారు. అమెరికా దేశపు 'నేషనల్మెడల్ ఆఫ్సైన్స్ అందుకున్న ఘనులు. అమెరికన్స్టాటిస్టికల్ అసోసియేషన్ రావు గురించి "a living legend whose work has influenced not just statistics, but has had far reaching implications for fields as varied as economics, genetics, anthropology, geology, national planning, demography, biometry, and medicine" అని అభివర్ణించింది. లాభాపేక్షలేని 'ఇండియన్‌నార్త్ అసోసియేషన్'కు సీనియర్స్టాటిస్టిక్స్ అడ్వైజర్, సీనియర్పాలసీమేకర్గా ఉన్నారు. పిట్స్బర్గ్యూనివర్సిటి ప్రొఫెసర్గా, పెన్సిల్వేనియాస్టేట్యూనివర్సిటిలో మల్టివేరియేట్ అనాలిసిస్సెంటర్డైరెక్టర్గా అక్కడి స్టాటిస్టీషియన్ డా. పరుచూరి రామకృష్ణయ్యగారి ఆహ్వానంపై పని చేశారు. 2010లో దేశంలో అత్యున్నతమైన 'ఇండియా సైన్స్ అవార్డ్' పొందారు. 'ఇంటర్నేషనల్ ఎన్సైక్లోపీడియా ఆఫ్స్టాటిస్టికల్సైన్స్'కు సహకరించినందుకు, మియోడ్రాగ్లోవ్రిక్, షియోమోసావిలోస్కిలతో పాటు రావుగారు 2013లో నోబెల్శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. 1914 జులై 26 నఖర్గపూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్టెక్నాలజీ 38వ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. ఇంటర్నేషనల్స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ప్రెసిడెంట్గా, అమెరికాలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్మాదమాటికల్స్టాటిస్టిక్స్, ఇంటర్నేషనల్బయోమెట్రిక్సొసైటీలకు రావు అధ్యక్షులు. 'ఇండియా నేషనల్ ఇన్స్టిట్యూట్

ఆఫ్స్టాలిటి అండ్రిలయబిలిటి హాల్ఆఫ్ఫేం'లో స్థానం పొందారు. 1991లో 'ది జర్నల్ ఆఫ్క్వాంటిటేటివ్ ఎకనమిక్స్' రావుగారిపై గౌరవ ప్రత్యేక సంచిక ప్రచురించింది. ఆ సంచికలో రావుగారి గురించి "Dr Rao is a very distinguished scientist and a highly eminent statistician of our time. His contributions to statistical theory and applications are well known, and many of his results, which bear his name, are included in the curriculum of courses in statistics at bachelor's and master's level all over the world. He is an inspiring teacher and has guided the research work of numerous students in all areas of statistics. His early work had greatly influenced the course of statistical research during the last four decades. One of the purposes of this special issue is to recognise Dr Rao's own contributions to econometrics and acknowledge his major role in the development of econometric research in India" అని రాసింది.

రావుగారు 'ఎస్టిమేషన్థీరీ, స్టాటిస్టికల్ ఇన్ఫరెన్స్ అండ్లీ నియర్మోడల్స్. మల్టివేరియేట్ అనాలిసిస్, కాంబినెటోరియల్డిజైన్, ఆర్థోగనల్ ఎర్రెస్లలో ప్రత్యేక పరిశోధనలు చేశారు. 6 ప్రసిద్ధ అవార్డు మెడల్స్ పొందారు. పద్మభూషణ్, పద్మవిభూషణ్‌లతో సహా 10 జాతీయ, అంతర్జాతీయ గౌరవాలు అందుకున్నారు. 97 ఏళ్ళ వయసులో ఉన్నరావుగారు అరుదైన స్టాటిస్టిక్శాస్త్రవేత్త. శతాధిక ఆయుష్మాన్భవతి.❁



## 12) ఔషధమొక్కల శాస్త్రవేత్త
## డా.శ్రీ కొప్పుల హేమాద్రి

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు లో జన్మించిన శ్రీ కొప్పుల హేమాద్రి అనకాపల్లి ఎమ్.ఎ.ఎల్కాలేజీలో కెమిస్ట్రీలో బిఎస్సి చదివి పాసై, బాంబే యూనివర్సిటీ నుండి బి.ఎస్.సి. ఆనర్సొందారు. పూనాలోని బొటాని కల్సర్వే ఆఫ్ ఇండియా పరిశోధకులుగా చేరారు. మొక్కలలోని జాతులు వైవిధ్యాల గురించి తీవ్రమైన అధ్యయనం చేశారు. ఎం.ఎస్సి చదువుతూనే పరిశోధనా పత్రాలు సమర్పించేందుకు శివాజీ మహారాజ్జన్మించిన "ఫ్లోరాఆఫ్జన్నర్" ప్రాంతంలో మొక్కలలో వివిధ జాతులపై పరిశోధన చేశారు. సహ్యాద్రి కొండల నడుమ దట్టమైన అటవీప్రాంతమే ఫ్లోరాఆఫ్జన్నర్. అక్కడ

అణు అణువూ గాలించి 14 కొత్త మొక్కలను కనిపెట్టారు. వీటి గురించి అప్పటికి ఎవరికీ ఏమీ తెలియదు. అందుకోసం ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆ మొక్కల వినియోగం ప్రయోజనాలను తెలుసుకొన్నారు. తన పరిశోధన సారాంశాన్ని 'బొటానికల్సర్వే ఆఫ్ ఇండియా' డైరెక్టర్కు పరిశీలన కోసం పంపారు. ఆయన దానికి కొద్దిమార్పులు సూచించి పి.హెచ్.డి.కి పంపమని సలహా ఇచ్చారు. వెంటనే హాలండ్లోని 'రిజ్కేర్బేరియం'కు పంపారు. దాని డైరెక్టర్దీన్ని బాగా పరిశీలించి, హేమాద్రిగారికి పి.హెచ్.డి.కి బదులు 'డాక్టర్ ఆఫ్సైన్స్' పట్టా ప్రదానం చేశాడు. ఈ ప్రోత్సాహంతో ప్రామాణిక పద్ధతులలో పరిశోధనలు చేసి కొత్త మొక్కలు ఎక్కడున్నా 'కొప్పు పట్టి లాగి', 40 మొక్కలను నూతనంగా కనుక్కొని వైద్యరంగానికి అందజేశారు కొప్పుల హేమాద్రిగారు.


బొటానికల్సర్వే ఆఫ్ ఇండియాలో సుమారు 9 సంవత్సరాలు పనిచేసి తన పరిశోధనా ఫలాలను పక్వానికి తెచ్చారు. ఔషధ మొక్కలపై వీరికున్న అవగాహనకు ప్రోత్సాహకరంగా కేంద్రీయ ప్రభుత్వ ఆయుర్వేద సంస్థలో సర్వేఅధికారిగా నియమింపబడ్డారు. అప్పటికి ఆయుర్వేద గ్రంథాలలో మందుల మొక్కల పేర్లు అన్నీ తప్పుల తడకగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వెంటనే పనికి పూనుకొని వాటిని వర్గీకరించి అసలైన సరైన పేర్లు పెట్టారు. దీనిపై 35 ఏళ్ళు తీవ్ర కృషి చేశారు. మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, కర్నాటకలలో కూడా పర్యటించి, పరిశీలించి, పరిశోధించి చరిత్రగర్భంలో దాగి ఉన్న 24 మొక్కలను కొత్తగా పరిచయం చేశారు.

మన రాష్ట్రంలోని ఉభయగోదావరి, విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలో తిరిగి, ఆ ప్రాంతాలలో ఉన్న ఔషధమొక్కలను గుర్తించి, సేకరించి, గిరిజన సంప్రదాయ వైద్యం గురించి పూర్తిగా అధ్యయనమూ చేశారు. తర్వాత వీటిని గ్రంథస్థం చేశారు. కడపజిల్లాలోనివేంపల్లికొండలమీద"రక్తమండలం"పేరుతోనూ, అనంతపురంజిల్లా మడకశిర ప్రాంతంలోని బంగారు నాయకుని కొండపై ఉన్న 'మునిరెట' పేరుతోనూ, మహబూబ్నగర్ జిల్లాలో 'కొండముచ్చు మూత్రం'గా వివిధ పేర్లతో ఆటవికులు పిలిచేదాన్ని 'గోమూత్ర శిలాజిత్'గా హేమాద్రిగారు గుర్తించి, సంప్రదాయ వైద్యరంగానికి యెనలేని సేవలు చేశారు.

హేమాద్రిగారు 15 వైద్య గ్రంథాలు రచించారు. 'ఆంధ్రప్రదేశ్లో మందుమొక్కలు', 'ఔషధీవృక్ష శాస్త్రం' గ్రంథాలను తెలుగు అకాడెమి ప్రచురించి బి.ఎస్.సి.ఆయుర్వేద విద్యార్థులకు పాఠ్యగ్రంథాలను చేసింది. మన రాష్ట్రంలో లభించే ఔషధమొక్కలపై హేమాద్రిగారు చాలా పుస్తకాలు రాశారు. వారి రచన 'గిరిజన మూలికా వైద్యం' బహుళ ప్రచారంలో ఉంది. ఆయుర్వేద గ్రంథాలను అక్షరక్రమంలో

పేర్లు పెట్టి సరిచేసిన ఘనత కొప్పులవారిది. కొప్పులవారి శేముషికి దర్పణం 'గిరిజన వైద్య సర్వస్వం' అనే ఉద్గ్రంథం. మెడికోబొటానికల్ ఎక్స్ప్లోరేషన్, శాస్త్రవేత్తలను ఆకర్షిస్తున్న గిరిజన వైద్యం, గ్రాసెస్ ఆఫ్నన్నార్ అండ్ ఇట్సురౌండింగ్స్, దిఫ్లోరా ఆఫ్నన్నార్ అండ్ ఇట్సురౌండింగ్రంథాలు 'కొప్పుల' సిగలో అనర్ఘ రత్నాలు.

జీవిత కాలమంతా వృక్షశాస్త్రానికే అంకితం చేసిన శ్రీ కొప్పుల హేమాద్రిగారు 72 పరిశోధనా పత్రాలు రాసి ప్రచురించారు. ఆయనలో గొప్ప కవి కూడా ఉన్నారు. చక్కని కవితలతో అలరిస్తారు కూడా. జనరంజకమైన కాల్పనిక కథలూ రాశారు. ప్రస్తుతం విజయవాడలో స్థిర నివాసంగా ఉన్నారు.❁



## 13) అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్త, ప్రముఖ సైన్స్ రచయిత డా. మహీధర నళినీ మోహనరావు

తూర్పుగోదావరిజిల్లా ముంగండలో సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో డా.మహీధర నళినీ మోహనరావు 1933లో ఆగస్ట్‌లో జన్మించారు. ఇక్కడే రసగంగాధరం అనే అలంకారశాస్త్రం రాసిన జగన్నాధపండితరాయలు జన్మించాడు. మహీధర కుటుంబం ముగ్గురు స్వాతంత్ర సమరయోధులను అందించింది. తండ్రి మహీధర రామమోహనరావు ప్రముఖ రచయిత, నవలాకారుడు స్వాతంత్ర్యోద్యమ సమరయోధుడు. ఈయన రాసిన 'కత్తులవంతెన' నవల బాగా ప్రచారం పొందింది. 'కొల్లాయిగట్టితేనేమి' నవలకు 1960లో తెలుగు సాహిత్య అకాడెమి పురస్కారం వచ్చింది. 'కత్తులవంతెన' ప్రముఖ కవి 'మో' అని పిలువబడే శ్రీ వేగుంట మోహన ప్రసాద్‌తో కలిసి దీన్ని 'స్వరాజ్యం'గా ఆంగ్లీకరించారు. 1936లో విశ్వసాహిత్యమాలస్థాపించి 1964 వరకు అనేక పుస్తకాలు ప్రచురించారు. ముంగండ అగ్రహారం సంప్రదాయానికి నిలయమైనా, మహీధర కుటుంబం వామపక్ష భావాలున్నవారు. ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికల సంపాదకుడిగా చేశారు. తండ్రి సూర్యనారాయణగారు బ్రహ్మసమాజ అభిమానులు కావటంతో కొడుకుకు రాజారామమోహనరాయ్ పేరుపెట్టుకున్నారు. ఈ కుటుంబలో మహీధర జగన్మోహనరావు కూడా ప్రముఖ రచయిత. లెనిన్ జీవిత కథలు మధ్యయుగాల మహాచరిత్ర పుస్తకాలు రాశారు.

నళినీమోహన్ ప్రాధమిక విద్య విజయవాడ సి.వి.ఆర్.స్కూల్లోలో నేర్చి, 15వ ఏటనే కవిత్వం రాయటం మొదలుపెట్టారు. 1953-55లో ఉస్మానియా యూనివర్సిటి

నుంచి భౌతిక శాస్త్రంలో ఎం.ఎస్. సి. పాసయ్యారు. తర్వాత మాస్కో వెళ్లి 1960–63లో– మాస్కో లుముంబా యూనివర్సిటిలలో చదివి డాక్టరేట్ పొందారు. స్వీడన్ వెళ్లి ఆయనోస్ఫెరిక్ అబ్జర్వేటరీలోనూ, బల్గేరియా దేశపు అకాడెమీ ఆఫ్లాబరేటరిలోనూ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉంటూనే తనకభిమానమైన అంతరిక్ష పరిశోధనలు చేశారు.

ఇండియా తిరిగివచ్చి న్యూఢిల్లీ నేషనల్ఫిజికల్లాబ్ డైరెక్టర్ అయ్యారు. రోదసీ శాస్త్రవేత్తగా నళినీమోహన్ 16 రాకెట్రప్రయోగాలలో పాల్గొన్నారు. శాస్త్ర పరిశోధనలు ప్రయోగాలు చేస్తూనే తెలుగులో వైజ్ఞానిక రచనలు చేసి పాప్యులర్ సైన్స్ ఆర్టికల్స్ రాశారు. ఇది తెలుగువారికి వరమై అప్పటివరకు ఎవరికీ అందుబాటులో లేని వైజ్ఞానిక విషయాలు కరతలామలకమయ్యాయి. దీనికి రావుగారికి మనం కృతజ్ఞులమై ఉండాలి. తెలుగు బాలల కోసం బాలసాహిత్యాన్నీ రాశారు. అందులో చొప్పదంటు ప్రశ్నలు, పిడుగు కథ, క్షేత్రవీధులలో మొదలైన 16 పుస్తకాలున్నాయి. నిత్య, అనుక్షణ పరిశోధనలో మునిగితేలుతూ కూడా వీటిని రాయటం మెచ్చదగిన విషయం. ఇవేకాక యువత కోసం 35 పుస్తకాలు రాసిన సైన్స్ పాపులర్ రచయితసైంటిస్ట్ నళినీమోహన్. వీటిలో కాలెండర్ కథ, గ్రహణాలకథ, విద్యుత్కథ మొదలైనవి ఉన్నాయి. భారతీయ దార్శనికులు, ప్రాచీన శాస్త్రజ్ఞుల భావాలకు గౌరవం కలిపిస్తూ, ఎన్నో ఆధునిక విషయాలు వివరించి యువతకు స్ఫూర్తి కలిగించారు. ఒకరకంగా అంతరిక్షంలో విహరిస్తున్న సైన్సు్ను భూమార్గం పట్టించారు. మూఢవిశ్వాసాలను శాస్త్రీయ దృక్పథంతో విమర్శించారు. నళినీమోహన్ రచించిన 'వనసీమలలో పండితరాయల భావతరంగాలు' పండితుల ప్రశంసలను అందుకొన్నది. తెలుగుభాషపై ఉన్నమక్కువ, అభిమానం, గౌరవాలతో ఆయన 35కి పైగా సైన్స్ గ్రంథాలు, 176 బాలసాహిత్య రచనలు చేశారు. మంచి కవి కూడా అవటంతో కవితా సంకలనాలు వెలువరించారు. కావ్యాలు వ్యాససంపుటాలు రాసి ప్రచురించిన శాస్త్ర కవి. అప్పటివరకు సైన్సు పుస్తకాలు రష్యానుంచి దిగుమతి అయి అర్థం పర్థంలేని తెలుగు అనువాదాలతో తెలుగువాడి బుర్రలను తినేశాయి. దానికి ఫుల్స్టాప్పెట్టి దేశీయమైన తెలుగుతో సైన్సుకు పరిపుష్టి కలిగించారు నళినీమోహన్. రష్యా అనువాద జడివాన నుంచి అచ్చమైన తెలుగు రచన గొడుగుతో కాపాడిన శాస్త్రీయ భాషా ఉద్యమకారుడు నళినీమోహన్ గొప్ప సంస్కృత పండితుడు కూడా.

రావుగారి విజ్ఞాన శాస్త్ర కృషిని మెచ్చి 1968లో దువ్వూరి రామిరెడ్డి స్మారక ప్రతిష్ఠాత్మక 'విజ్ఞాన బహుమతి' మొట్టమొదటిసారిగా అందజేశారు. తర్వాత ఇందిరాగాంధీ విజ్ఞాన బహుమతి పొందారు. తెలుగులో ఇంత విస్తృతంగా సైన్స్గ్రంథాలు రాసినవారు లేరు. శాస్త్రీయ విజ్ఞానాన్ని తెలుగునాట వ్యాపింపజేసిన ప్రాతస్మరణీయులు నళినీమోహన్. ఆకర్షణీయమైన శైలి అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు సైంటిఫిక్భావాలను స్పష్టంగా విడమర్చి చెప్పే విధానం గొప్ప ఆకర్షణగా నిలిచి ఆయన్ను

అందరికీ దగ్గర చేశాయి. గణితంలో గమ్మత్తులను కూడా సరదాగా అరచేతిలో ఉసిరికాయను చేశారు. పత్రికలలో ఆయన రాసిన వ్యాసాలకు లెక్కేలేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన రచనాశిల్పి ఆయన. ఆ ఘనతరావు గారిదే. అనితర సాధ్య కృషి ఇది. మహీధర గేయ కథలు, ప్రపంచానికి ఆఖరిఘడియలు, మెదడుకి పదును ఆయన రచనలలో ఆణిముత్యాలు.

పదవీ విరమణ చేశాక ఆల్జీమర్స్ అనే మతిమరుపు వ్యాధికి గురైన నళినీకాంతరావు, హైదరాబాద్ సరూర్‌నగర్ వృద్ధాశ్రమంలో చికిత్స పొందుతూ 72వ ఏట 21-10-2005న మరణించారు. ఆయనకు ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు. ❀



## 14) కేన్సర్ మహమ్మారి సంహారి డా. శ్రీ నోరి దత్తాత్రేయుడు

కృష్ణాజిల్లా ఉయ్యూరుకు దగ్గరలోని మంటాడ గ్రామంలో డా. శ్రీ నోరి దత్తా త్రేయుడుగారు 21-10-1947న స్వతంత్ర భారతదేశంలో జన్మించారు. తండ్రి శ్రీ నోరి సత్యనారాయణ గారు టీచర్. తల్లిగారు శ్రీమతి కనకదుర్గ. చాలా పేద కుటుంబం నోరి వారిది. దత్తాత్రేయుడుగారికి అయిదుగురు అన్నదమ్ములు, అయిదుగురు అక్క చెల్లెళ్ళు. అందరిలో చిన్నవాడు దత్తాత్రేయుడు. 5వ ఏటనే తండ్రిని కోల్పోయిన నిర్భాగ్యుడు. మచిలీపట్నంలో తల్లి సంరక్షణలో 7వ తరగతి వరకు చదివారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రీ యూనివర్సిటీ, బి.ఎస్సి పూర్తి చేసి, కర్నూలు మెడికల్ కాలేజిలో 1965 నుండి 71 వరకు చదివి, ఉస్మానియా యూనివర్సిటి నుంచి పోస్ట్ గ్రద్యుయేట్ మెడికల్ డిగ్రీ పొందారు. 1976లో ఎం.డి.అయ్యారు. పెద్దతల్లి శ్రీమతి జొన్నలగడ్డ సుందరమ్మగారు దొడ్డ ఇల్లాలు. నెల నెలా ఆమె పంపే డబ్బుతోనే నోరివారు చదువంతా పూర్తి చేశారు. పెద్దమ్మ పంపిన డబ్బుకు సార్ధకత చేకూర్చారు. సుందరమ్మగారి చేతి చలవ మహా గొప్పది. ఆమె వల్లనే ప్రపంచానికి ఒక సమర్ధుడైన కాన్సర్ వైద్యధివైద్యుడు లభించాడు.

ఫిబ్రవరి 1972- ఫిబ్రవరి 73 వరకు దత్తాత్రేయుడుగారు హైదరాబాద్ గాంధి హాస్పిటల్లో పని చేశారు. 1973 నుంచి 1976 వరకు ఉస్మానియా యూనివర్సిటి అనుబంధ 'రేడియం ఇన్స్టిట్యూట్ అండ్కాన్సర్‌హాస్పిటల్'లో రెసిడెంట్ కాంట్రాక్టర్‌గా ఉన్నారు. ఆయనకు మొదటి నుంచి కాన్సర్వ్యాధి నివారణోపాయం కనిపెట్టాలన్న తపన ఉండేది.

ఇది అమెరికాలోనే సాధ్యం అని గ్రహించారు.

అమెరికా వెళ్లి కేన్సర్ వ్యాధిపై సుదీర్ఘ పరిశోధనలు చేశారు. న్యూయార్క్లోని మెమోరియల్స్లోన్-కెట్టేరింగ్క్యాన్సర్సెంటర్లో అధ్యయనం కొనసాగించారు. బ్రాకీథెరపి విభాగానికి అధ్యక్షులై, పరిశోధనలు చేశారు. కార్నెల్నగరంలో రేడియేషన్ ఆంకాలజీ చైర్మన్గా ఉంటున్నారు. వీరి భార్య శ్రీమతి సుభద్ర కూడా డాక్టర్. వీరి కుమారుడు సంతోష్ న్యాయవాది. అమ్మాయి డాక్టర్.

ఆధునిక కాలంలో కేన్సర్ వ్యాధి వ్యాప్తికి వాతావరణంలో వస్తున్న మార్పులు, ముఖ్య కారణాలని డా.నోరి పరిశోధనలలో తేలింది. దీనిపై విస్తృత అధ్యనం చేయాల్సిన అవసరం ఉందని భావించి న్యూయార్క్ప్రెస్బిటేరియన్హాస్పిటల్-విల్కార్నెల్మెడికల్ సెంటర్లో తీవ్ర పరిశోధనలు చేసి ఆ వ్యాధి నివారణకు 27 ఆరోగ్య రక్షణ సౌకర్యాలు కలిగించి, అమెరికా దేశంలో కాన్సర్బాధితులపాటి ప్రత్యక్షదైవం అనిపించారు. అన్ని వసతులు సౌకర్యాలు ఉన్న సమగ్రకాన్సర్చికిత్సాలయాలను 10 కేంద్రాలలో నెలకొల్పారు. న్యుయార్కాస్పిటల్మెడికల్సెంటర్ ఆఫ్క్వీన్స్లో రేడియేషన్ ఆంకాలజీ ప్రొఫెసర్, చైర్మన్గా చేశారు. క్వీన్స్కు ఆంకాలజీ డైరెక్టర్గా కూడా వ్యవహరిస్తున్నారు.

గైనలాజికల్, డెంటిట్యూరినరి, థోరాసిక్ అండెడ్అండ్నెక్స్క్యామర్స్మొదలైన వాటిపై అధికస్థాయి బ్రాకీ దెరపిలో కొత్త చికిత్సా పద్ధతులు, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ఆవిష్కరించిన ఘనత నోరివారిదే. 2002 జులైలో అమెరికా వైద్యరంగంలో ఒక భారీస్థాయి సర్వే జరిపారు. సుమారు రెండున్నర లక్షల ప్రముఖ వైద్యుల కుటుంబాల వద్దకు వెళ్లి, వాళ్ల ఇళ్ళల్లో, ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఏ డాక్టర్ను సంప్రదిస్తారని అడిగితే, వారందరూ కాన్సర్విషయంలో అందులోనూ ముఖ్యంగా మహిళల కాన్సర్విషయంలో డా.నోరి దత్తాత్రేయుడు గారినే సంప్రదిస్తాం అని నిర్ద్వంద్వంగా తెలిపారు. అంటే అమెరికాలో అత్యున్నత కేన్సర్ వైద్యులు నోరివారేనని చాటి చెప్పారన్న మాట. మహిళల కాన్సర్ నివారణకు ప్రపంచంలోనే 'టాప్డాక్టర్'గా డా.నోరివారికి సుస్థిర స్థానం లభించింది. నోరివారి వైద్యసేవానిరతి గుర్తించిన అనేక దేశాలు సంస్థలు, ప్రముఖులు వారిని ఆహ్వానించి సత్కరించి గౌరవించి ప్రాణరక్షకునిగా ప్రాణదాతగా కీర్తించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్వర్ణపతకం అందించి సన్మానించింది. వీరి వద్ద శిక్షణ పొందిన 300 మందికి పైగా కాన్సర్ నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ముఖ్య పదవులలో రాణిస్తున్నారు. వీరందరికీ స్ఫూర్తి ప్రదాత డా.నోరి. కాన్సర్రాకుండా పేగుల లోపల ఉండే సున్నితమైన పొరను కాపాడేది 'పసుపు' అని స్పష్టంగా చెప్పారు డా.నోరి. వంటనూనెను అనేకసార్లు కాచి వాడటం ప్రమాదకరం అని హెచ్చరించారు . మన సంప్రదాయ వైద్యవిధానాలలో ఉన్న మేలును కూడా గుర్తించారాయన. 50 ఏళ్ళుగా అమెరికాలో కాన్సర్వ్యాధి నిపుణులుగా సేవలందిస్తున్న దత్తాత్రేయుడుగారికి

అమెరికన్క్యాన్సర్సొసైటీ 'ట్రిబ్యూట్టు లైఫ్' అనే గౌరవాన్ని బహూకరించి సత్కరించింది. భారత ప్రభుత్వం 1915లో 'పద్మశ్రీ'తో సరిపుచ్చింది.

బసవతారక క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణము అప్పటి ముఖ్యమంత్రి యన్.టి. రామారావుగారి సహాయ సహకారాలతో జరిగినది. ఎన్టీ రామారావు భార్య బసవతారకంకి క్యాన్సర్సోకడంతో ఆమెను అమెరికాలో ఉన్న దత్తాత్రేయుడు దగ్గరకు తీసుకొచ్చారు. చికిత్స జరిగి బాగుఅయిన కొన్నాళ్ళు బ్రతికింది. అంతకుముందే దత్తాత్రేయుడికి ఆంధ్రప్రదేశ్లో ఒక క్యాన్సర్ ఆసుపత్రి స్థాపించాలనే ఉద్దేశము ఉండడం, దానికితోడు ముఖ్యమంత్రి అడగడం జరిగిన పిమ్మట ప్రభుత్వము 7 ఎకరాల భూమిని హైదరాబాద్లో ఇవ్వడము, కొంతమంది అమెరికా తెలుగువారి చందాలతోను, ప్రభుత్వ ఆర్థిక సాయముతో 200 పడకల ఆసుపత్రితో అన్ని నూతన వైద్యపరికరాలతో 'బసవతారక ఇండో–అమెరికన్ కాన్సర్ఇన్స్టిట్యూట్' నిర్మాణము జరిగి ఫెలోషిప్ కోర్సులను కూడా ప్రారంభించడం జరిగింది.

ఉచితంగా ఇక్కడ ఈ వ్యాధికి చికిత్స చేయటం విశేషం. తరచుగా ఇక్కడికి వచ్చి డా.నోరి చికిత్సలు చేస్తూ ఉంటారు. స్త్రీలకూ కాన్సర్ రాకుండా ఉండటానికి ఎన్నో మెళకువలు చెప్పి చైతన్యవంతులను చేస్తున్నారు. పురుషకాన్సర్పై కూడా విస్తృత అధ్యయనం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సైన్సుజర్నల్స్లో వారు లెక్కకుమించిన ఆర్టికల్స్ రచించి మార్గదర్శనం చేశారు. 2006 జులైలో ప్రతిష్ఠాత్మకమైన 'కనాలి మెడికల్ లిమిటెడ్ సంస్థ' నిర్వహించిన సర్వేలో, మొత్తం లక్షమంది కాన్సర్ నిపుణులలో డా.నోరి దత్తాత్రేయుడుగారు ప్రప్రథమంగా నిలిచి చరిత్ర సృష్టించారు. అనేక కోణాలలో జరిగిన సర్వేలో కూడా ఈయనే అమెరికా అత్యుత్తమ డాక్టర్గా ఎంపికయ్యారు. వీరు కాన్సర్ వ్యాధిపై 4 గ్రంథాలు, 200కు పైగా పరిశోధనా వ్యాసాలూ రాశారు. వీటిలో ఒక గ్రంథం 'యాన్ అట్లాస్ ఆఫ్ బ్రాకి థెరపి' 2006 ఆగస్ట్లో హైదరాబాద్లో ఆవిష్కరణ పొందింది. 2007 మార్చి 4న వీరికి ప్రతిష్ఠాత్మక 'డా. యలవర్తి నాయుడమ్మ అవార్డ్'నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్కరించింది. కాన్సర్ అంటేనే 'మరణశాసనం' అనే భయాన్ని పోగొట్టి, అసంభవమైన కేసుల్లో కూడా 'కాన్సర్? నోఫియర్' అని ఊరడిస్తూ, మరణాన్ని వాయిదా వేయించే అత్యంత సమర్థులు డా.నోరి దత్తాత్రేయుడుగారు ఆంధ్రులు, కృష్ణాజిల్లావారు కావటం మనకు గర్వకారణం.

తాము సంపాదించినదంతా "ఆరోగ్య సంపద పెంచటం అభివృద్ధి చేయటం"లకే ఖర్చుచేసిన వితరణశీలి డా.నోరి. 'బ్రాకీథెరపి' వైద్యప్రక్రియతో కాన్సన్ రాక్షస సంహారం చేస్తున్న అపర దత్తాత్రేయుడు డా.నోరి దత్తాత్రేయుడుగారు. 'లాంగ్లివ్డానోరి' వైద్యో నారాయణో నోరి దత్తాత్రేయః"

**గౌరవాలు – పురస్కారాలు**

1962లో ప్రీ-యూనివర్సిటీలో చదివేటపుడు, 1965లో బి.యస్.సి చదివేటపుడు, ఉస్మానియా ఎం.డి. చేసినపుడు అత్యధిక మార్కులు రావడంతో మెరిట్స్కాలర్షిప్ ఇచ్చారు.

1984లో అమెరికన్ క్యాన్సర్సొసైటీవారు క్లినికల్ఫెలోషిప్ఫ్యాకల్టీ అవార్డ్ ఇచ్చారు. 1990లోఅమెరికన్ కాలేజీ ఆఫ్రేడియేషన్ ఫెలోషిప్కు ఎంపికయ్యారు. 1994లో అలుమిని సొసైటీ, మెమోరియల్స్లాన్-కెటరింగ్క్యాన్సర్సెంటర్డిస్టింగ్విష్డ్ అలునినస్ అవార్డ్ అందుకున్నారు.

2000లో ఇప్పటివరకు కాస్టల్ అండ్కానల్లే పబ్లికేషం వారి అమెరికా బెస్ట్డాక్టర్, లేడి స్లోంజర్నల్నిర్వహించే సర్వేలో మహిళల క్యాన్సర్ నివారణలో ఉత్తమ డాక్టర్గా ఎంపికయ్యారు.

1995 లోఇండియన్ మెడికల్అసోసియేషన్ గోల్డ్మెడల్అందుకున్నారు.

2003 లోఅమెరికన్ కాలేజిఆఫ్రేడియేషన్ అంకాలజీఫెలోషిప్అందుకున్నారు. ❀

## 15) ఆచార్యులకే ఆచార్యుడైన ప్రకృతి జన్యురసాయన శాస్త్రవేత్త – ప్రొఫెసర్ శ్రీ లక్కరాజు రామచంద్రరావు

12-2-1916 పశ్చిమ గోదావరి జిల్లా రావిపాడు గ్రామంలో శ్రీ లక్కరాజు రామచంద్రరావు జన్మించారు. తండ్రి శ్రీ వెంకటరామయ్య. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదివి బి.ఎస్.సి.ఆనర్స్, ఎం.ఎస్.సి.పాసైనారు. 1939లో ఇక్కడే రసాయనికశాస్త్ర డిమాన్స్ట్రేటర్గా ఉద్యోగం ప్రారంభించారు. 1943లో మైక్రో అనలిస్ట్గాపదోన్నతి పొందారు. 1946లో డి.ఎస్.సి.డిగ్రీ పొంది లెక్చరర్ అయి యూనివర్సిటీలోనే రిటైరయ్యారు.

కొన్ని మొక్కలలో వర్ణ ద్రవ్యాల రసాయనిక పరిశీలనం (కెమికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సం ప్లాంట్క లిరం గ్మాటర్స్) పై పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలలో చాలా ఫ్లావోన్లను, ఫ్లావనోల్లను గుర్తించారు. ఇవి మొక్కలలో సాఫ్ట్ ఆక్సిడైజేషన్పొందుతున్నట్లు కనుగొన్నారు. ఆల్కలైన్పొటాషియంపెర్సల్ఫేట్ద్రావణంలో ఫ్లావోన్లను కొద్దిగా వేడి చేయటంతో అనేక ఫ్లావోనోల్కాం పౌండ్సుయారు చేయవచ్చునని నిర్ధారణకు వచ్చారు. సీమబంతిపూల (టాజిక్టస్పాట్యుల) నుంచి వేరుచేసిన ఫ్లావోనోల్పాట్యులెటాన్యొక్క అణు నిర్మాణంను నిర్ధారించటానికి చేసిన పరిశోధనలే ఇవన్నీ. ఈ పూలలో పాట్యులెటిన్యొక్క 7 గ్లైకోసైడ్గాపాట్యులెటిన్ను శాస్త్రజ్ఞులు గుర్తించారు. దీనితో ఆంధ్రా యూనివర్సిటిలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో విస్తృత పరిశోధనలు అవకాశం కలిగింది.

రావుగారు ఈ యూనివర్సిటిలో 1953– నుంచి పదేళ్ళు 1963 వరకు రీడర్‌గా ఉన్న కాలంలోనే ఈ పరిశోధనలు ఊపందుకున్నాయి. ఎనలిటికల్, ఇంజనీరింగ్, ఆర్గానిక్, ఫిజికల్, న్యూక్లియర్కెమిస్ట్రి శాఖలను రావుగారే అభివృద్ధి చేశారు. ఎంతోమంది పరిశోధక విద్యార్ధులకు స్ఫూర్తిగా నిలిచి, అత్యుత్తమ స్థాయి పరిశోధనలకు మార్గదర్శకం చేసి వారిని తీర్చిదిద్దిన ఆచార్యులుగా ఘనకీర్తి పొందారు రామచంద్ర రావు గారు. 1968 నుంచి 78 వరకు దశాబ్దకాలం రసాయన శాఖ అధిపతిగా ఉన్నారు. తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజి ప్రిన్సిపాల్‌గా సేవలందించి రిటైరయ్యారు. వీరి పర్యవేక్షణలో 14 మంది పరిశోధనలు చేసి డాక్టరేట్ పొంది ఆయన కీర్తిని ద్విగుణీకృతం చేశారు. రావుగారు రాసిన 175 పరిశోధనా పత్రాలు జాతీయ, అంతర్జాతీయ సైన్సుర్నల్స్‌లో వెలువడి ఆయన సామర్ధ్యానికి ప్రతీకలుగా నిలిచాయి. విదేశీ యూనివర్సిటీలు వారికి గౌరవ పదవులిచ్చి గౌరవించాయి. చాల దేశాలలో పర్యటించి అక్కడి యూనివర్సిటీలలో తన పరిశోధనలపై ప్రసంగించి విద్యార్ధి, అధ్యాపకులకు ప్రేరణ, స్ఫూర్తి కలిగించారు. 1977లో కృష్ణాజిల్లా నూజివీడులోని ఆంధ్ర యూనివర్సిటి పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరుకు రావుగారు స్పెషల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. తర్వాత ఎమిరిట ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఇక్కడ కూడా పరిశోధక విద్యార్ధులకు అండ దండగా ఉండి వారికి మార్గ దర్శనం చేశారు. వారి 'ఎక్ట్రామ్యూరల్రిసర్చ్‌కమిటీ' సభ్యులుగా ఉంటూ, విజ్ఞానశాస్త్ర విషయాలు సామాన్యులకు సరళభాషలో అందించటానికి గొప్పకృషి చేశారు. ప్రకృతి జన్యురసాయనిక పరిశోధనలో నలభైఏళ్ళు పనిచేసి పండిపోయిన ఆచార్యులు రావుగారు. వారి పరిశోధనా ఫలితాలు అమూల్యమైనవిగా గుర్తింపు పొందాయి. సువిఖ్యాతులైన ప్రొఫెసర్ శ్రీ లక్కరాజు రామచంద్రరావు గారిని 'ఆచార్యులకేఆచార్యులు' అని కీర్తించారు. డా.సి. వి. రామన్ శిష్యరికం, డా. సూరి భగవంతం సాన్నిహిత్యం రావుగారికి రసాయనిక శాస్త్రంలో నూతన ఆవిష్కరణలకు ఎంతగానో తోడ్పడ్డాయి.❀



## 16) హైదరాబాద్ ఇ.సి.ఐ.ఎల్. నిర్మాణ శాస్త్రవేత్త డా. ఏ.ఎస్.రావు

ఇ.సి.ఐ.ఎల్.అంటే ఎలెక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా. హైదరాబద్‌లో దీని నిర్మాణ రూపశిల్పి డా.ఏ.ఎస్.రావు అని అందరూ పిలిచే డా. శ్రీ అయ్యగారి సాంబశివరావుగారు. ఆయన కృషికి, సేవకు కృతజ్ఞతగా వెలసినదే హైదరాబాద్‌లోని ఏ. ఎస్. రావు నగర్.

రావుగారు 20-9-1914న పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు గ్రామంలో జన్మించారు. తండ్రి శ్రీ అయ్యగారి వెంకటాచలం. బెనారస్‌హిందూయూనివర్సిటిలో బి.ఎస్.సి.,ఎం.ఎస్.సి. 1937 నుండి చదివి ఉత్తీర్ణులై, 1947లో అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రస్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివి డిగ్రీ పొందారు. ఇండియా వచ్చి 1940 నుంచి ఎనిమిదేళ్ళు బెనారస్‌హిందూయూనివర్సిటి లెక్చరర్‌గా పనిచేశారు. తర్వాత బొంబాయిలోని టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ఫండమెంటల్ రిసెర్చ్ రీడర్‌గా 1948 నుంచి 54 వరకు ఆరేళ్ళు చేశారు. ట్రాంబే.లోని అటామిక్ ఎనర్జి ఎస్టాబ్లిష్మెంట్కు 1954లో డైరెక్టర్ అయ్యారు. తర్వాత భాభా అటామిక్రిసెర్చ్సెంటర్కు 1967లో డైరెక్టర్ అయ్యారు.. ఆ తర్వాత హైదరాబాద్ ఎలక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా 1967 నుండి 1978 వరకు 11 ఏళ్ళు పనిచేసి సంస్థ అభివృద్ధికి యెనలేని కృషిచేశారు.

ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్ సైన్సెస్ సంస్థల ఫెలోషిప్ అందుకుని పరిశోధనలు చేసిన సమర్థులు రావుగారు. ఆయన టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్రిసెర్చ్‌లో అయిదేళ్ళు తీవ్ర పరిశోధనలు చేసి హైఆల్టిట్యూడ్ల వద్ద కాస్మిక్కిరణాల అత్యధిక కొలతలను కనిపెట్టారు. ట్రాంబేలోని రెండు రియాక్టర్లైన 'అప్సర, జర్లినా' నిర్మాణం, డిజైనింగ్, పర్యవేక్షణ చేసి అవి సమర్థవంతంగా పనిచేయటానికి శక్తియుక్తులను ధారపోసినవారు సైంటిస్ట్ రావుగారు. వాటి నియంత్రణ విధానాల రూపశిల్పిగా మంచి పేరు సంపాదించుకొన్నారు. న్యూక్లియర్విస్ఫోటనాల ప్రభావం వలన పర్యావరణం అణుధార్మికతతో కాలుష్యం కాకుండా దేశవ్యాప్తంగా నెట్వర్క్మానిటరింగ్స్టేషన్లు ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదే. వీటిలో 1600కు పైగా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

డా. హోమీజే భాభాకు అణుశక్తిని మానవ సంక్షేమ సౌభాగ్యాలకు వినియోగించాలనే ప్రగాఢమైన కోరిక ఉండేది. దీన్ని అమలు చేయటానికి ఒక ప్రణాళిక రచించి, అందుకోసం ఒక కమిటీ ఏర్పాటుచేసి మన దేశంలోనూ ఇతర దేశాలలోను ఉన్న శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను ప్రావీణ్యం ప్రాతిపదికపై ఎంపికచేసి సభ్యులను చేశారు. ఆ కమిటీకి ఎంపికైన తొలి భారతీయ శాస్త్రవేత్త శ్రీ ఏ. ఎస్. రావుగారు. 1955లో సృష్టించిన 'అప్సరస' న్యూక్లియర్రియాక్టర్డిజైన్ చేసిన కీర్తి రావు గారిదే. భాభా, నెహ్రూలతో రావుగారికి అత్యంత సాన్నిహిత్యం ఉండేది. అందువలన డజనుకు పైగా నోబెల్ ప్రైజు అందుకున్న శాస్త్రవేత్తలతో రావుగారికి పరిచయ భాగ్యం కలిగింది.

1955లో జెనీవాలో జరిగిన 'ఆటంఫర్పీస్' (శాంతి కోసం అణువు) అనే అంతర్జాతీయ సదస్సులో రావుగారు పాల్గొని ప్రపంచ శాంతిని న్యూక్లియర్శక్తితో సాధించ

వచ్చునని సందిగ్ధరహితంగా స్పష్టంగా సూటిగా చెప్పి ప్రశంసలందుకొన్నారు. సర్సి. వి. రామన్స్వయంగా 'అప్సర' రియాక్టర్ను చూసి, పరీక్షించి రావుగారి వెన్నుతట్టి ప్రశంసలతో, అభినందనలతో ముంచెత్తారు. రావుగారు అణు ఇంధన (న్యూక్లియర్ఫ్యుయల్ ) విభాగంలో డైరెక్టర్ ఆర్రేడియేషన్ప్రొటెక్షన్ సలహాదారుగా మానవ విలువలకు, శాంతి పరిరక్షణకు సేవలు అందించి, సైంటిస్ట్వృత్తికి సార్థకత తెచ్చారు. 'అణుమహర్షి'గా అంతర్జాతీయ కీర్తి పొందిన 'అణుశాస్త్ర'వేత్త రావుగారు.

బెంగుళూరు భారత్ ఎలెక్ట్రానిక్స్లిమిటెడ్ఫ్యాక్టరీ డైరెక్టర్గా 1958 నుండి 64 వరకు ఆరేళ్ళు మహత్తర సేవ చేశారు. హైదరాబాద్ ఇ.సి.ఎల్.కు మేనేజింగ్ డైరెక్టర్గా 1967-68లో పనిచేసి, రిటైరయ్యారు. తర్వాతకూడా కేరళరాష్ట్ర డెవలప్మెంట్కార్పోరేషన్ డైరెక్టర్గా నియమింపబడి అక్కడా తన నిరుపమాన కౌశలాన్ని ప్రదర్శించారు. ఎందరెందరో దిగ్గంతులవంటి వారితో అత్యంత సాన్నిహిత్యం, పరిచయాలు ఉన్నా ఎన్నడూ తన స్వీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోని 'సైంటిస్ట్ ఋషి' రావుగారు. బహు నిరాడంబర జీవితం గడిపిన మాననీయులాయన. తనకున్న విజ్ఞానం, విచక్షణ, కృషి, లక్ష్యశుద్ధి, ముందుచూపు, అంకితభావాలతో వేలాదిమంది శాస్త్ర సాంకేతికవేత్తలకు ఉపాధి కలిగించి, భారత దేశపు రోగతికి తోడ్పడిన అణకువ కల 'అణుశాస్త్రవేత్త'.

రావుగారి పరిశోధనలకు, సేవలకు ఎన్నెన్నో అవార్డులు రివార్డు అందుకున్నారు. ఆయనకు జాతీయ ఎలెక్ట్రానిక్ కమీషన్లో గౌరవ సభ్యత్వమిచ్చి గౌరవించారు. పద్మశ్రీని 1960లో, 1972లో పద్మభూషణ్ పురస్కారాన్ని భారతప్రభుత్వం అందజేసింది. 1965లో శాంతి స్వరూప్భట్నగర్ప్రైజ్పొందారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డి.ఎస్. సి.ప్రదానం చేసి సత్కరించింది. 1976లో ఫిక్కి అవార్డ్, 1977లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ అవార్డ్, నేషనల్డిజైన్ అవార్డులు పొందారు. టెక్నాలజీ దిగుమతి లేకుండా స్వావలంబన విధానంతో భారతదేశం అభివృద్ధి చెందాలని రావుగారి సంకల్పం. తన పరిశోధనల ద్వారా వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు అనన్య సాధ్యమైన కృషి చేశారు. అణుశక్తిని ఔషధ, వ్యవసాయరంగాలలో ఉపయోగించటానికి ఆచరణాత్మక కృషి చేసిన మొట్టమొదటి శాస్త్రవేత్త రావుగారు. హైదరాబాద్లో ఎలెక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా 1-4-1967లో స్థాపించిన దూరదృష్టి ఉన్న సైంటిస్ట్ ఆయన. స్థానికంగానే టెక్నాలజీ రూపకల్పన చేసి తయారుచేయటానికే దీన్ని ఏర్పాటు చేసి 1978 వరకు దీనికి వ్యవస్థాపక అధ్యక్షులుగా సేవలందించి, విస్తృతపరచి దాన్ని ప్రజోపకారంగా మలచిన ప్రజ్ఞ ఆయనది. కంప్యూటర్లు, వాటి విడిభాగాలను ఇక్కడే తయారు చేయించారు. ఇ.సి.ఐ.ఎల్.ను పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసే సంస్థగా మారటానికి, ప్రపంచంలోనే ప్రఖ్యాత సంస్థగా ఎదగటానికి రూపురేఖలు తీర్చిదిద్దిన శాస్త్ర సాంకేతిక శిల్పి రావూజీ. ఆయన కృషి ఫలితమే దేశంలోని భాభా అణు పరిశోధన కేంద్రంలోని హెల్త్ఫిజిక్స్డివిజన్,

రియాక్టర్కంట్రోల్డివిజన్, డిపార్ట్మెంట్ ఆఫ్రేడియేషన్ప్రొటెక్షన్లు ఏర్పడి విస్తృత సేవలందిస్తున్నాయి.

రావుగారి ప్రతిభా సామర్ధ్యాలను తెలియజేస్తూ 'దమాన్విత్ఎవిజన్' గ్రంథం ఆయన పేరు మీదనే 1999లో వెలువడింది. "ప్రతి సూక్ష్మ విషయాన్నీ ఒక విశ్వవిద్యాలయంలాగా ఆలోచించే దార్శనికుడైన మేధావి సైంటిస్ట్" అంటారు ఆయనను. భారతదేశ సాంకేతిక స్వావలంబనకు ఆద్యులైన ఎ.ఎస్.రావు అనబడే డా. శ్రీ అయ్యగారి సాంబశివరావుగారు తెలుగువారు అవటం మనకు గర్వకారణం, అదృష్టం కూడా. రావుగారు 31-10-2003న హైదరాబాద్లో 89వ ఏట మరణించారు. ఇ.సి.ఎల్. దగ్గరున్న కాలనీకి డా. ఏ.ఎస్.రావు నగర్ అనే పేరు ఆయన జీవించి ఉన్నప్పుడే పెట్టి ప్రాత స్మరణీయుని చేశారు.

హైదరాబాద్ ఇ.సి.ఐ.ఎ.లో ఎందరెందరో శాస్త్ర సాంకేతిక నిపుణులు పని చేశారు. వేద గణితంలో స్పెషలిస్ట్. శ్రీ రేమెళ్ళ అవధానిగారు ఇందులో పని చేశారు. ఇక్కడే సంస్కృతం, తెలుగులను కంప్యూటర్లో వాడే విధానాన్ని తమ బృందమే ఆవిష్కరించిందని శ్రీ అవధాని తెలియజేశారు. నాకు మోపిదేవి హైస్కూల్లో శిష్యుడు, నాకు అత్యంత ఆత్మీయ ఆదర్శ ప్రధానోపాధ్యాయులు శ్రీ పసుమర్తి సీతారామ శర్మగారి తమ్ముడు చిపసుమర్తి భగవంతం ఇక్కడే పని చేస్తున్నట్లు పదినెలల క్రితం ఫోన్లో మాట్లాడుతూ చెప్పాడు. రావుగారి వటవృక్షం నీడన ఎందరో మేదావులున్నారని అర్ధమవుతోంది.❀



## 17) విఖ్యాత తెలుగు సైంటిస్ట్ అయిన తండ్రీ తనయులు శ్రీ సూరి భగవంతం, శ్రీ బాలకృష్ణ

భారతదేశ రక్షణశాఖ సలహాదారుగా, ప్రధాని నెహ్రూకు శాస్త్రీయ అంతరంగిక సలహాదారుగా ఉన్న ఆంధ్రా శాస్త్రవేత్త సూరిభగవంతంగారి గురించి మనలో చాలామందికి తెలియదు అంటే ఆశ్చర్యమేమీలేదు. ఆయన సత్యసాయిబాబావారి ఆంతరంగిక శిష్యుడు అంటే ఎక్కువ మందికి తెలుసు. "ఆచట పుట్టిన చివురుకొమ్మైన చేవ" అన్నట్లు ఆయన కుమారుడు సూరి బాలకృష్ణ భూభౌతిక శాస్త్రవేత్త అంటే అస్సలు ఎవరికీ తెలిసి ఉండదన్నది యదార్థం. ఇద్దరూ కృష్ణాజిల్లా వారవటం జిల్లాకు, మనకు గర్వకారణం.

**శ్రీ సూరి భగవంతం**

భగవంతంగారు ప్రముఖ సైంటిస్ట్, భారతరత్న నోబెల్ పురస్కారలెనిన్పీ ప్రైజ్ గ్రహీత, సి. వి. రామన్ శిష్యులు. శాస్త్రీయ దృక్పథం, ప్రయోగ నైపుణ్యాలే ఆయనను రామన్‌కు సన్నిహితుని చేశాయి. మద్రాస్ యూనివర్సిటి నుంచి ఎం.ఎస్. సి. పొంది, అందులోనే భౌతికశాస్త్ర లెక్చరరగా చేరి ప్రొఫెసర్‌గా, డిపార్ట్మెంట్ అధిపతిగా చకచకా 28 ఏళ్ళ వయసుకే ఎదిగారు. అదే యూనివర్సిటి ఆయనకు డి.ఎస్సి.ప్రదానం చేసింది. 1948 వరకు ఇక్కడే పని చేశారు. 1948-49లో లండన్లో 'ఇండియన్సైంటిఫిక్లైజాన్ ఆఫీసర్' అయ్యారు అంటే సైంటిఫిక్ అడ్వైజర్ అన్నమాట. బ్రిటన్, యూరప్ దేశాలు రష్యాలలో పర్యటించి యూనివర్సిటీలలో ఉపన్యాసాలిచ్చారు. అప్పటి లండన్హైకమిషనర్వి.కె. కృష్ణమీనన్తో పరిచయం పెంచుకొని, ఇండియా వచ్చి, ఉస్మానియా యూనివర్సిటిలో ఫిజిక్స్ప్రొఫెసర్, లాబ్డైరెక్టర్, వైస్చాన్సలర్ అయ్యారు.

1957లో బెంగుళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్సైన్స్డైరెక్టర్ అయి, నాలుగేళ్ళు పని చేశాక ఈయన ప్రతిభ గుర్తించి మీనన్ ఈయన్ను కేంద్రప్రభుత్వ రక్షణమంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వైజర్ బాధ్యత అప్పగించాడు, ఈ పదవిలో ఉంటూ నేడిఫెన్సిరిసెర్చ్ అండ్డెవలప్మెంట్ ఆర్గనైజేషన్కు డైరెక్టర్ జనరల్‌గా కూడా వ్యవహరించారు. దేశరక్షణ వ్యవస్థకు దీన్ని అత్యంత శక్తివంతమైనదిగా తీర్చిదిద్దారు. అప్పుడే భారతదేశం మిస్సైల్స్, ఏయిరోఇంజెన్స్, ఎయిర్క్రాఫ్ట్స్, టాంకులు అనబడే కాంబట్వెహికల్స్, ఎలెక్ట్రానిక్వార్ఫేర్సిస్టమ్స్, హైఎక్స్ప్లోజివ్స్, అండర్వాటర్మెషిన్స్మొదలైనవి 9 ఏళ్ళ కాలపరిమితిలో అందుబాటులోకి తెచ్చారు. వీటి అభివృద్ధికి విశాఖ, లే, తేజ్పూర్మొదలైన చోట్ల లాబ్స్ ఏర్పాటు చేయించారు. డి.ఆర్.డి. వో. అభివృద్ధి అంతా భగవంతంగారి కృషియే. రక్షణ సామగ్రిని దేశీయంగా నిర్మించి విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా చేసిన అసలైన సైంటిఫిక్ సలహాదారు ఆయన.

ఒకరకంగా భారతరక్షణ వ్యవస్థకు భగవంతుని వంటివారు భగవంతంగారు. ఇండియన్సైన్స్కాంగ్రె స్భౌతిక శాస్త్ర విభాగానికి 1946లో అధ్యక్షులయ్యారు. రామన్ ఎఫెక్ట్పై అనేక కోణాలలో అధ్యయనం చేసిన సైంటిస్టుభగవంతం మూడు ఉద్గ్రంధాలు రాశారు. అందులో 1961లో వచ్చిన 'క్రిస్టల్ సెమెట్రి అండ్ఫిజికల్ప్రాపర్టీస్'కు మంచి పేరుంది. ఇదికాక గ్రూప్థీరీ, రామన్ ఎఫెక్ట్గ్రంధాలు కూడా అత్యంత ప్రామాణికమైనవే. రామన్ ఎఫెక్ట్పై ప్రామాణికత, సాధికారత ఉన్నవారు భగవంతం. 300లకు పైగా పరిశోధనా పత్రాలు రాసిన మేధావి. ఆయన రచనలు పలుభాషలలోకి అనువాదం పొందాయి. అనేక సైంటిఫిక్, ప్రొఫెషనల్ సంస్థలకు ఫెలోగా ఎన్నికయ్యారు. తెలుగు, సంస్కృతాలలోనూ ఆయన పాండిత్యం అమోఘం. మంచివక్త. హాస్యం, చతురత కలబోసి మాట్లాడే నైపుణ్యం ఆయనది. సూరి భగవంతంగారు 6-2-1989న 80వ

ఏట మరణించారు. ఆయన జననం 14-10-1909 కృష్ణాజిల్లా గుడివాడలో.

**శ్రీ సూరి బాలకృష్ణ**

శ్రీ సూరి భగవంతంగారబ్బాయి శ్రీ సూరి బాలకృష్ణ గుంటూరులో 3-8-1941 జన్మించారు. 1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఏం.ఎస్సి. సాధించారు. 1955లో ఉస్మానియా యూనివర్సిటి నుండి పి.హెచ్డి అందుకున్నారు. 1952 నుంచే భూవిజ్ఞానం భూభౌతిక శాస్త్రాలలో విశేష పరిశోధనలు చేశారు. భూజల అన్వేషనపై గొప్ప కృషి సల్పిన శాస్త్రవేత్త బాలకృష్ణ. ఉస్మానియా యూనివర్సిటిలో 1953లో రిసెర్చ్ స్కాలర్గా చేరి, జియాలజీ అధిపతి అయి 1961 నుండి 64 వరకు పని చేశారు. ఇదే విభాగానికి రీడర్గా 1957 నుండి నాలుగేళ్ళు పని చేసి, 1962లో హెడ్ 1964లో గౌరవ ప్రొఫెసర్, 1965లో అసిస్టెంట్ డైరెక్టర్ అయ్యారు. ప్రతి శాఖలో నూతన ప్రతిభను చాటారు.

హైదరాబాద్లోని నేషనల్జియోఫిజికల్రిసెర్చ్ ఇన్స్టిట్యూట్కు అసిస్టెంట్డైరెక్టర్గా యాక్టింగ్డైరెక్టర్గా 1979 నుంచి 81 వరకు సేవలందించారు. ఇండియన్జియో ఫిజికల్ యూనియన్కు కార్యదర్శిగా ఉంటూ ఫెలోషిప్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్సైన్సెస్ఫెలోశిప్కూడా పొందారు. జియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ఫౌండర్ఫెలో శ్రీ బాలకృష్ణ ఇండియన్ అకాడెమీ ఆఫ్సైన్సెస్ అధ్యక్షునిగా కూడా పని చేశారు.

న్యుఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్సైన్సెస్లో రిసెర్చ్ఫెలోగా 1954లో చేరారు. 1956-57 కాలంలో హార్వర్డ్ యూనివర్సిటిలో పోస్ట్గ్రాడ్యుయల్ రిసెర్చ్ఫెలోగా గుర్తింపు పొందారు. జపాన్ ప్రభుత్వ గౌరవ పురస్కారంతోపాటు, జపాన్జియోలాజికల్సొసైటీ ఫెలోషిప్ను అందుకున్న జియాలజీ ఘనాపాఠీ బాలకృష్ణ.

పర్వతాలు, శిలలస్థితి స్థాపకత్వం (ఎలాస్టిసిటి) మీదా, భూసంబంధ లక్షణాలున్న వాటి అనుబంధాలపైనా పరిశోధించి సాధికారిక పత్రాలు రాశారు. అనేక దేశాలు పర్యటించి ఉపన్యాసాలిచ్చి, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని విలువైన 125 ప్రామాణిక పరిశోధనా పత్రాలు సమర్పించారు. భూప్రకంపనాలు, భూకంపాలు, భూఅయస్కాంత క్షేత్రాలు, గురుత్వాకర్షణక్షేత్రాలు, వాటి పనితీరులపై సునిశిత పరిశోధన చేసిన పరిశోధనా పరమేష్టి ఆయన. భూవిజ్ఞాన శాస్త్రంలో సాటిలేని విజ్ఞాన ఖనిగా, పాలనాదక్షునిగా, క్రమశిక్షణ గల నాయకునిగా అంతర్జాతీయ గుర్తింపుపొందిన మేధావి సైంటిస్ట్ సూరి రామకృష్ణ తండ్రి భగవంతం గారికి తగ్గ తనయుడు అనిపించారు.

బాలకృష్ణగారి శాస్త్రీయ కృషికి 1967లో కృష్ణన్గోల్డ్మెడల్, 1979లో ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్సైన్సెస్ అవార్డ్పొందారు. హైదరాబాద్లో ఉప్పల్రోడ్డులో ఉన్న యెన్. జి. ఆర్.ఐ. సంస్థలో స్థిరపడ్డారు బాలకృష్ణ. ఆయనకు ఇప్పుడు 77 ఏళ్ళ వయసు.

అంతకుమించి వివరాలు తెలియలేదు. గూగుల్లో అసలు ఆయన గురించే లేకపోవటం దురదృష్టం.

విఖ్యాత సైంటిస్ట్ తెలుగు తండ్రీ తనయులు శ్రీ సూరి భగవంతం, శ్రీ బాలకృష్ణ అని రాసిన వ్యాసంలో శ్రీ సూరి బాలకృష్ణగారి చివరి రోజులు గురించి తెలియక రాయలేదని చెప్పాను. ఈ ఉదయం వారి బంధువులు హైదరాబాద్ వాసి శ్రీ సూరి ఆంగీరస శర్మగారికి ఫోన్చేసి వివరాలు అడిగాను. బాలకృష్ణగారు భగవంతంగారు జీవించి ఉండగానే మరణించారని చెప్పారు. భగవంతంగారికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె అనీ, ప్రస్తుతం తనకు తెలిసినదాన్నిబట్టి రెండవ కుమారుడు శ్రీ రామకృష్ణశర్మగారు ఒక్కరే జీవించి ఉన్నారని, మిగిలినవారంతా గతించారని తెలిపారు. ఆంగీరస శర్మగారికి ధన్యవాదాలు.❀



## 18) సాంకేతిక శాస్త్రవేత్త చంద్రుపట్ల తిరుపతిరెడ్డి

శ్రీ చంద్రుపట్ల తిరుపతిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పొంది, బొంబాయిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యు ఫాక్చరింగ్లో మాస్టర్స్ డిగ్రీ సంపాదించి, మొదటగా హిందూస్థాన్ మెషిన్ టూల్స్లో ఉద్యోగంలో చేరి, ఐఐటి ఫాకల్టీలో పని చేశారు.

అమెరికా వెళ్లి ఆస్టిన్లో ఉన్న టెక్సాస్ యూనివర్సిటీ నుండి పిహెచ్.డి అందుకొన్నారు. తర్వాత తనకు అభిమానమైన మెకానికల్ ఇంజనీరింగ్లో పరిశోధనలు నిర్వహించారు. ఇంజనీరింగ్ కోర్సుకు మూడు పాఠ్యగ్రంథాలు రాశారు. ఇవి పరమ ప్రామాణికంగా ఉండటం వలన అనేక విదేశీ భాషలలోకి అనువాదం పొంది ప్రాచుర్యం పొందాయి. ఇంజనీరింగ్లో రెడ్డిగారు ఆవిష్కరించిన రెండు కొత్త పరికరాలకు పేటెంట్లు పొందారు. ఆయన ప్రతిభను గుర్తించి అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్, అమెరికన్ సొసైటీ ఆఫ్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్, సొసైటీ ఆఫ్ మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్స్ మొదలైన ప్రామాణిక సంస్థలు ఆయనకు గౌరవ సభ్యత్వమిచ్చి ఘనంగా సత్కరించాయి.

తిరుపతి రెడ్డిగారు న్యుజెర్సీలోని రోవాన్ యూనివర్సిటిలో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్గా చాలాకాలం పని చేశారు. ఈ యూనివర్సిటిలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి దిశా, దశ కల్పించిన ఘనత రెడ్డిగారిదే. ఈ యూనివర్సిటీలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రొఫెసర్స్ ఎందరో ఉన్నారు. కాని 2006 సెప్టెంబర్లో

మహా ప్రతిష్ఠాత్మకమైన 'లింద్ బ్యాంక్ ఎక్స్‌లెన్సి' అవార్డ్‌ను తిరుపతి రెడ్డిగారికి అందించి అరుదైన గౌరవం కల్పించారు. శాస్త్ర బోధనలో అత్యంత నిపుణులకు మాత్రమే ఈ అవార్డ్‌ను 'క్రిస్టియన్ ఆర్.మేరి ఆఫ్ లింద్ బ్యాంక్ ఫౌండేషన్' వారు అందించే ప్రతిష్ఠాత్మకమైన పురస్కారం ఇది. సుమారు 40 సంవత్సరాలు రోవాన్ యూనివర్సిటీ సుదీర్ఘ సేవలు అందించి, బహుముఖ వ్యాప్తికి తోడ్పడి తనకు, తన ఇంజనీరింగ్ విభాగానికి కీర్తి ప్రతిష్టలు సాధించిపెట్టిన ఆంధ్ర సాంకేతిక దిగ్గజం రెడ్డిగారు.

రెడ్డి గారు రాసిన 'యాన్ ఇంట్ర డక్షన్ టు ఫైనిట్ ఎలిమెంట్స్' గ్రంథం 2006 నాటికే మూడుసార్లు పునర్ముద్రణ భాగ్యం పొందింది అంటే దాని విలువ ఏమిటో అర్ధమౌతుంది. ఇది స్పానిష్, కొరియా భాషలలోకీ మరికొన్ని విదేశీ భాషలలోకి అనువాదం పొందింది. రెడ్డిగారి మరో దొడ్డ రచన 'క్వాలిటి అండ్ రిలియబిలిటి' గ్రంథం 2007లో ప్రచురితమైంది.

సాంకేతికంగా గానే కాక సాహిత్య రంగంలోనూ ఆయన ప్రతిభ విశేషమైనదే. తన అనుభవాలకు కవితా రూపమిచ్చి 'మనోగతం' కవితా సంపుటి వెలువరించారు. వీరి సాహితీ సేవకు గుర్తింపుగా 'డెట్రాయిట్ తెలుగు అసోసియేషన్' సాహితీ పురస్కారం అందించి సత్కరించింది. వంశీ ఇంటర్నేషనల్ దాశరధి కృష్ణమాచార్యుల అవార్డ్‌లను 2004లో, తానా ఇంజనీరింగ్ అవార్డ్ 2005లోనూ అందుకొన్న ప్రతిభామూర్తి. సిలికాన్ లోయ లోతులు తరచి, కంప్యూటర్ యవనికనూ శోధించి, శాస్త సాంకేతిక శాఖలకు మెరుగులు దిద్ది, సాహితీ జగత్తులోనూ విహరించిన బహుముఖ ప్రతిభాశాలి శ్రీ చంద్రుపట్ల తిరుపతి రెడ్డిగారు.❀



## 19) స్ట్రక్చరల్ ఇంజినీర్ పట్నాయకుని ఇందుభూషణ్

విజయనగరం జిల్లా పార్వతీపురానికి సమీప గ్రామం నిడుగల్లులో పట్నాయకుని ఇందుభూషణ్ జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ డిగ్రీ పొంది, కాన్పూర్ ఐ ఐ టి నుంచి ఎం.టెక్ అందుకున్న ఘనులు. 1970లో ఆస్ట్రేలియా చేరి అక్కడే ఉండిపోయి మాతృభాష తెలుగుకు అవిరళ కృషి చేశారు.

ఆస్ట్రేలియాలోని స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా, మెల్ బోర్న్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోను పనిచేసి అనేక పరిశోధనలో నిమగ్నమయ్యారు. స్ట్రక్చరల్

ఇంజనీరింగ్ విభాగానికి కొత్త ఊపిరులూదారు. తన పరిశోధనలు నూతన ఆవిష్కరణలు చేస్తూనే మాతృభాష తెలుగుపై ప్రేమాభిమానాలు పెల్లుబికి 1991లో తెలుగు అసోసియేషన్ స్థాపించారు. ఆస్ట్రేలియాలో జన్మించిన తెలుగు పిల్లలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని తెలుగు విద్యాబోధనకు నడుం కట్టారు. ఆస్ట్రేలియాలోని 'ఎథినిక్ రేడియో సర్వీస్'లో రోజూ ఒక గంటసేపు తెలుగు కార్యక్రమాలు ప్రసారం చేయించే కార్యక్రమం చేబట్టి దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. మెల్ బోర్న్‌లో ఉన్న 400 తెలుగు కుటుంబాలకు, ఇతర ఆస్ట్రేలియన్లకు తెలుగు నేర్పడంలో తన శాస్త్ర సాంకేతికతను అద్భుతంగా విని యోగిస్తున్నారు.

తెలుగువారి అభివృద్ధి కోసం ఆస్ట్రేలియాలో 'తెలుగు విద్యాలయం' నెలకొల్పిన మార్గదర్శి, క్రాంతదర్శి ఇంజనీరింగ్ విద్యాభూషణ్‌గారు. దౌన్ అండర్ ప్రాంతంలో ఉంటూ తెలుగుభాషా మాధుర్యాన్ని పంచుతున్న పట్నాయకుని ఇందుభూషణ్‌గారికి జేజేలు. ❀



## 20) హైబ్రిడ్ ఇంజన్ రూపశిల్పి కర్రి విశ్వనాథ్

కర్రి విశ్వనాథ్ అనకాపల్లిలో జన్మించి, హైదరాబాద్ ఉస్మానియాలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఆస్ట్రేలియా వెళ్లి పిహెచ్ డి, ఎంఏఐ ఎస్ టిఇడి, ఎంఏ ఐ ఏ ఎఫ్ సి, ఏం ఎస్ ఏ ఏం యి, ఏం ఐ ఐ వంటి అనేక డిగ్రీలు ఆర్జించారు. ఉస్మానియాలో చదువుతూనే ఇంజనీరింగ్ రంగంలో పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు.

'ఇంటలిజేంట్ కార్ ప్రోగ్రాం'లో కర్రి ఆలోచనలు కొత్త ప్రక్రియలకు దారి చూపటంతో ఆయన పేరు ప్రఖ్యాతులు బాగా ప్రచారం పొంది, అంతర్జాతీయ పరిశోధకులుగా గుర్తింపు పొందారు. ఇంధన సమస్యలు తీర్చటానికి 'దీజెల్–హైడ్రోజెన్' మిశ్రమం తయారు చేశారు. పర్యావరణాన్ని రక్షిస్తూ అత్యంత శక్తివంతంగా పని చేసే 'హైబ్రిడ్ ఇంజన్' నిర్మాణ బృంద నాయకులుగా, రూపశిల్పిగా విఖ్యాతులయ్యారు. ఈ ఇంజన్ వలన ఇంధన వినియోగం 70 శాతం తగ్గి, ఇంజన్ సామర్థ్యం 20 శాతం పెరిగి వాడకందారుల పాలిటి కల్పవృక్షమే అయింది. ఈ పరిశోధన 'హైబ్రిడ్ ఎకానమి'కి నాంది పలికింది.

కేవలం ఒక స్పూన్ డీజెల్ ఉపయోగించి ఇంజన్‌ను హైడ్రోజెన్‌తో నడిపిస్తే

దాని శక్తి సామర్థ్యం 20 శాతం పెరుగుతుందని శ్రీ కర్రి ప్రయోగపూర్వాకం రుజువు చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచేశారు. హైడ్రోజెన్‌లో డీజల్ కలపటం అనేది అంతర్జాతీయంగా నూతన విషయంగా ఖ్యాతి పొంది విశ్వనాథ విజయానికి ప్రపంచం శిరసువంచింది. ఇది 'పునర్వినియోగ ఇంధన పరిశోధన'కు మార్గదర్శనం చేసి 'డాక్టర్ వి.పి.గా జగత్ ప్రసిద్ధులయ్యారు. 'కర్రి సృష్టి' ఇంధన 'వర్రీ'లను దూరం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో 'ప్రగతి చోదక చక్రంగా', 'హైడ్రోజెన్ –డీజెల్' ఇంజన్ సృష్టికర్త 40 ఏళ్ళ వయసు మాత్రమే ఉన్న ఆంధ్ర శాస్త్రవేత్త శ్రీ కర్రి విశ్వనాథ్‌కు దక్కటం మనకు గర్వకారణం. పర్యావరణం కాపాడటంలో ఇంజన్ సామర్థ్యం పెంచటంలో ఈ కృషి అత్యంత విలువైనది మన దేశానికి మన రాష్ట్రానికి కీర్తి కారణమైనది.❋



## 21) బందరులో 'ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ' స్థాపకులు అయ్యగారి రామమూర్తి

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం దగ్గర పాలగుమ్మిలో 20-10-1895న జన్మించిన శ్రీ అయ్యగారి రామమూర్తి రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ పట్టభద్రులు. తరువాత కృష్ణాజిల్లా మచిలీపట్నం, పశ్చిమగోదావరి జిల్లా ఉండిలలో సైన్స్ టీచర్‌గా పని చేశారు. సైన్స్‌ను డ్రై సబ్జెక్ట్‌గా కాకుండా తగిన పరికరాలను ఇన్నోవేటివ్‌గా తయారు చేసి వాటితో బోధించి సబ్జెక్ట్‌పై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించేవారు.

1924, 25 రెండేళ్ళు బందరు హిందూ హైస్కూల్ సైన్స్ మేస్టర్‌గా పని చేశారు. విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానంపై అభిరుచి, ఆసక్తి అనురక్తి కలిగించారు. ప్రయోగశాలలో ఉన్న పరికరాలతో ప్రయోగాలు చేసి చూపిస్తూ వారితోనూ చేయిస్తూ గొప్ప స్ఫూర్తి కలిగించారు. ఆనాడు ఏమాత్రమూ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేదు. కాని ఆసక్తికల అయ్యవారు అయ్యగారి రామమూర్తి అనేక విద్యుత్ పరికరాలను అందుబాటులో ఉన్న పదార్థాలను పయోగించి తయారు చేసి అందరికీ ఆశ్చర్యం కలిగించారు. అనేక అధ్యయనాలు, పరిశోధనలు చేసి బందరులాంటి పట్టణంలో సైన్స్ పరికరాల ఉత్పత్తి చేసే కంపెనీ ఉంటె బాగుంటుంది అనే ఆలోచనకు వచ్చారు. అప్పటికే పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆయన దానికి 1926లో

రాజీనామా చేసి బందరులోనే 'ఆంధ్రా సైంటిఫిక్ కంపెని' స్థాపించారు. ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రప్రథమంగా సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్ కంపెనీ 'మచిలీ బందరు'లో ఏర్పడింది అంటే ఆయన ముందు చూపు అర్థమౌతోంది. కొద్ది స్థలంలో మాత్రమే రూపుదిద్దుకొన్న ఈ కంపెనీ తర్వాత సువిశాలమైన ప్రాంగణం లో అన్ని హంగులతో నిర్మితమై అందరి అవసరాలు తీర్చింది. ఇక్కడ తయారైన విద్యుత్ పరికాల కోసం విదేశాల నుండి కూడా ఆర్డర్స్ వచ్చేవి అంటే అంతటి డిమాండ్ ఉండేదన్నమాట.

క్రమంగా దీన్ని ప్రభుత్వం తీసుకొనగా, యుద్ధ పరికరాలకు కావలసిన యంత్ర సామగ్రిని కూడా సమకూర్చే సమర్థమైన సంస్థగా ఎదిగింది. సామాన్య సైన్స్ టీచర్ రామమూర్తిగారి దార్శనికతకు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ అద్దం పడుతుంది. ఫిజికల్ బాలన్స్‌లు కెమికల్ బాలెన్స్‌లు స్ప్రింగ్ బాలెన్స్‌లు లెన్సులు మిర్రర్లు, ఇంక్లైండ్ ప్లేన్లు బున్సెన్ బర్నర్స్ విద్యుత్ పరికరాలు, కెమికల్స్, బ్యూరేట్స్ పిపెట్స్ క్లానికల్ ఫ్లాస్కు, రౌండ్ బాట్టండ్ ఫ్లాస్కు శోధనాళికలు అనబడే అన్ని రకాల టెస్ట్ ట్యూబ్స్ వగైరా సైంటిఫిక్ ఎక్విప్మెంట్ అంతా అన్ని స్కూల్స్, కాలేజీ వాళ్ళు ఇక్కడే కొనేవారు. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని సందర్శించటానికి స్కూల్, కాలేజీ విద్యార్థులు తండోప తండాలుగా వచ్చేవారు. తరవాత కొంతకాలం మూతపడినట్లు జ్ఞాపకం. అప్పుడే బెజవాడలో వివిధ పేర్లతో సైన్స్ ఎక్విప్‌మెంట్ కంపెనీలు వచ్చాయి. కాంగ్రెస్ ఆఫీస్ దగ్గరున్న కంపెనీలో ఎక్కువగా కొనేవాళ్ళం.

రామమూర్తిగారు సైంటిఫిక్ కంపెనీతో ఆగలేదు. ఆయన ఆలోచనలను వివిధ విషయాలపై కేంద్రీకరించారు. బందరులోని చిలకలపూడిలో రసాయనాలు అంటే కెమికల్స్ తయారు చేసే 'నేషనల్ కెమికల్స్' సంస్థను కూడా స్థాపించి నడిపారు. దీని తర్వాత బందరులో 'ఆంధ్రా గ్లాస్ ప్రాజెక్ట్' సంస్థను నెలకొల్పటానికి దీర్ఘకాల ప్రణాళిక సిద్ధం చేసి సూత్రప్రాయంగా ప్రారంభించారు. ఈ రెండు కంపెనీలు ప్రారంభ దశలో ఉండగానే దురదృష్టవశాత్తు అయ్యగారి రామమూర్తిగారు అస్తమించారు. వీరి మృతితో అవి మూతపడ్డాయి.

రామమూర్తిగారి మేధస్సు అద్వితీయం ఎ.ప్పటికప్పుడు నూతన పరికరాలను తయారు చేయటం ఆయనకు హాబీ, వ్యసనం. సముద్ర వాతావరణమున్న బందరులో 'సోడా యాష్ ఫాక్టరీ' నిర్మించాల్సిన అవసరం ఉందని అన్ని వివరాలతో ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి, తానొక్కడి వలన అది సాధ్యం కాదని, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఏర్పాటు చేయాలని ఎంతో ఆశతో కేంద్రానికి పంపారు. అది బుట్ట దాఖలై ఆయనకు, అందరికి నిరాశ మిగిల్చింది. బందరులో ఒకప్పుడు గొప్ప ఓడ రేవు ఉండేదని ఇక్కడి నుంచే దక్కామజ్లిస్ మొదలైన సున్నితమైన వస్త్రాలు విదేశాలకు ఎగుమతి అయ్యేవని కనుక మళ్ళీ ఇక్కడ పోర్ట్ నిర్మించాలని నిర్మాణాత్మక సలహాలు విధి విధానాలు వ్రాత

పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తే అదీ ప్రభుత్వానికి బధిర శంఖారావమే అయింది. అనేక మంది ముఖ్యమంత్రులు హడావిడిగా శంఖుస్థాపన చేయటం వారు పదవి నుంచి దిగాక పోర్ట్ ఎవరికీ పట్టని విషయమే అయింది. ఈ మధ్య చంద్రబాబు కూడా పోర్ట్‌కు శ్రీకారం చుట్టినా, ఆయన పాలనకు స్వస్తి జరిగింది. మళ్ళీ బందరు పోర్టు తంతు మామూలే అయింది.

ఆనాటి భారత ఉపరాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ బందరు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీకి 1953 జనవరి 4న జరిగిన రజతోత్సవాలకు హాజరై శ్రీ అయ్యగారి రామమూర్తిగారి అవిరళ కృషిని అవిశ్రాంత పరిశోధనలకు ముగ్ధులై ప్రశంసల వర్షం కరిపించి ఆ మహనీయుని సేవలను ప్రజల ముందుంచి, ఆహూతులకు ఉత్తేజం కలిగించగా వారి హర్షధ్వానాలతో ప్రాంగణం మారు మ్రోగింది. అయ్యగారి రామమూర్తి అమర్ రహే.❁



## 22) 'అర్జునటాంక్' రూపశిల్పి దొనకొండ హనుమన్న


అనంతపురం జిల్లా తిమ్మనచర్ల గ్రామంలో జన్మించిన దొనకొండ హనుమన్న అనంతపురంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, వరంగల్ రిజినల్ ఇంజనీరింగ్ కాలేజిలో మెషీన్ టూల్ డిజైనింగ్‌లో ఎం. టెక్. అయ్యారు. మొదట పూనాలోని ఒక విదేశీ కంపెనీలో ఇంజనీర్‌గా ఉద్యోగం ప్రారంభించి, అనేక పరీక్షలు రాసి పూనా దగ్గర అహ్మద్ నగర్‌లోని కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖకు చెందిన 'కంట్రోలరేట్ ఆఫ్ ఇన్స్పెక్షన్ ఆఫ్ వెహికల్స్' విభాగంలో గ్రేడ్ టు సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా నియమితులై పని చేశారు. వెహికల్ ఇంజనీరింగ్‌లో గొప్ప పరిశోధన అధ్యయనం చేసి ప్రవీణులయ్యారు.

సైనికులు కొనుగోలు చేసే వాహనాలు, వాటిపని తీరు, నైపుణ్యాలను క్షుణ్ణంగా పరీక్షించారు. నాలుగేళ్ల ఈ పరీక్షానుభవం పరిశోధనలకు దారి చూపింది. ఈ అనుభవంతో మద్రాస్‌లోని సీనియర్ సైంటిఫిక్ గ్రేడ్ వన్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు చేబట్టారు. అప్పుడు తయారౌతున్న 'వైజయంతి టాంక్'ను పర్యవేక్షించి కొన్ని మార్పులు చేశారు. 1980 డిసెంబర్‌లో 'కాంటాక్ట్ వెహికల్ రీ సెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో 'గ్రేడ్ సి' శాస్త్రవేత్తగా చేరారు. ఇదొక సువర్ణ అవకాశంగా మారింది. తన సునిసిత మేధవలన చకచకా గ్రేడ్‌లను అధిగమించి హనుమన్న తన అవక్ర విక్రమాన్ని ప్రదర్శించి 'స్పెషల్ గ్రేడ్ శాస్త్రవేత్త'గా గుర్తింపు పొందారు. ఇది అత్యంత కష్టతరమైన

ప్రాసెస్ ఆయినా అవలీలగా సాధించారు. అంకితభావంతో ఆయన చేసిన అవిరళ కృషికి తగిన గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 'విశిష్ట శాస్త్రవేత్త' పురస్కారం అందించి గౌరవించి సత్కరించింది. ఆ సంస్థలో ఉన్న 51 ఉపశాఖలలో మొత్తం 6 వేల మంది శాస్త్రవేత్తలు ఉండగా, కేవలం 20 మందికి మాత్రమే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డ్ లభించటం విశేషం. అందులో ఆంధ్రులైన హనుమన్నగారికి రావటం మరింత విశేషం.

అప్పడే భారత ప్రభుత్వం శత్రు విచ్ఛేదక మల్టి పర్పస్ స్పెషల్ యుద్ధటాంక్ 'అర్జున' నిర్మించే ప్రయత్నంలో రూపకల్పన చేస్తూ ఆ ప్రాజెక్ట్ ముఖ్య బాధ్యతను హనుమన్న గారికి అప్పగించింది. దీని నిర్మాణంలో అనితరసాధ్య ప్రతిభను, అంకితభావాన్ని ప్రదర్శించి దిగ్విజయంగా పూర్తి చేసి తన సమర్ధతను, టాంక్ సమర్ధతను చాటి, అపూర్వ సత్కారం అందుకొన్న శాస్త్ర సాంకేతిక శాస్త్రవేత్త హనుమన్నగారు. అత్యుత్తమ టాంక్‌గా అర్జున టాంక్ గుర్తింపబడి భారత ప్రభుత్వ యుద్ధటాంక్‌లలో మణిరత్నమే అయి, అపూర్వ విజయాలు సాధించిపెట్టింది. ఈ విజయవంతమైన ప్రాజెక్ట్ తర్వాత మరొక 124 టాంక్‌ల నిర్మాణానికి అనుమతి పొందటం మరో విశేషం.

35 ఏళ్ళు సుదీర్ఘ పర్యవేక్షణ నిరంతర పరిశోధన అనంతరం హనుమన్నగారు చాలా ఆలస్యంగా 52వ ఏట పిహెచ్ డి అందుకొన్నారు. వీరి కృషికి లెక్కలేనన్ని అవార్డ్‌లు రివార్డ్‌లు లభించాయి. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో అపూర్వమైన అర్జున ట్యాంక్ రూపకల్పన చేసి నిర్మించి భారతదేశ యుద్ధ పరికరాలలో విశిష్టమైన అర్జున టాంక్‌ను చేర్చారు. ఆనాటి క్రీడి అయిన అర్జున పరాక్రమంతో, ఈనాటి అర్జున టాంక్ వీర విహారం చేస్తూ రూపశిల్పి దొనకొండ హనుమన్న అకుంఠిత దీక్షకు సేవతత్పరతకు శోభాయమానమై నిలిచింది.❀



## 23) ఎలెక్ట్రానిక్ దిగ్గజాలైన ప్రవాసాంధ్రులు - ప్రభాకర్, అప్పారావు

బండారు ప్రభాకర్, ఎం.అప్పారావులు ప్రవాస ఆంధ్రులు. ఎలెక్ట్రానిక్స్ దిగ్గజాలు. ఇద్దరూ కలిసి ట్రాన్సిస్టర్ రూపకల్పన చేసి చరిత్ర సృష్టించారు. ప్రభాకర్ విజయవాడకు చెందినవాడు. హైదరాబాద్ వెళ్లి ఒక పబ్లిక్ స్కూల్‌లో చదివి ఖర్గపూర్ ఐ ఐ టి లో చదువు అయ్యాక అమెరికాలోని కాలిఫోర్నియాకుయూని వర్సిటిలో పదార్ధ విజ్ఞాన శాస్త్రంలో పిహెచ్ డి సాధించాడు. అదే యూనివర్సిటీలో పని చేస్తూ y

ఆకారంలో ఉండే నానో ట్యూబుల విద్యుత్ ధర్మాలను గుర్తించే అనేక పరిశోధనలు చేశాడు. ఆ పరిశోధనా ఫలితంగా కొత్త సాధనాలు రూపొందించాడు.

ఎం.అప్పారావు కూడా ఆంధ్రుడే. ఇక్కడ చదువు పూర్తి చేసి ముంబై యూనివర్సిటిలో ఉన్నత విద్య తర్వాత అమెరికా వెళ్లి కెంటకి యూనివర్సిటి నుంచి పిహెచ డి పొందాడు. మాసా చూసేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సాలిడ్ స్టేట్ ఫిజిక్స్‌లో ప్రొఫెసర్‌గా చేరి పని చేస్తున్నాడు. సౌత్ కారోలీనాలోని ఈ క్లెమెన్స్ యూనివర్సిటిలో ఎన్నో పరిశోధనలు చేశాడు.

కాలిఫోర్నియాలోని ప్రభాకర్, సౌత్ కరోలీనాలోని అప్పారావు కలిసి ఒక గ్రాడ్యుయేట్ విద్యార్థిని సాయంగా పెట్టుకొని 'నానో టెక్నాలజీ'లో గొప్ప కృషి, పరిశోధన చేశారు. ప్రపంచంలోనే అతి చిన్నదైన ట్రాన్సిస్టర్‌ని నానో ట్యూబ్‌లతో తయారు చేసి ప్రపంచాన్ని నివ్వెరపోయేట్లు చేశారు. నానో ట్యూబులు వెంట్రుక కన్నా సన్నంగా ఉంటాయి. దీని నిర్మాణంతో 'అల్ట్రా మినియేచర్ ఎలక్ట్రానిక్' పరికరాల తయారీకి మార్గం సుగమమైంది. వై ఆకార నానో ట్యూబులతో తయారైన ఈ బుల్లి ట్రాన్సిస్టర్‌కు సంబంధించిన వివరాలు విశేషాలను ఈ జంట శాస్త్ర వేత్తలు 2005 సెప్టెంబర్ 'నేచర్ మెటీరియల్స్' మాసపత్రికలో ప్రచురించారు.

సాధారణంగా ట్రాన్సిస్టర్ సైజు తగ్గినకొద్దీ వాటిలో వాడే చిప్స్ సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. కానీ నానో టెక్నాలజీతో తయారైన ఈ ట్రాన్సిస్టర్ అనూహ్య రూపంలో అతి సూక్ష్మంగా ఉండటమే కాక అత్యంత సమర్ధవంతంగా పని చేసింది. ఈ జంట ప్రవాసాంధ్ర శాస్త్రవేత్తలు 'ఐరన్ – టైటానియం' రేణువుల కోసం ప్రత్యేక తరహా రసాయనాలు వాడి, వినూత్న నానో ట్రాన్సిస్టర్లు తయారు చేసి, ప్రపంచంలో ఎలెక్ట్రానిక్స్ దశను, దిశనూ మార్చి అభివృద్ధిలో మార్గదర్శకులయ్యారు. వీరిద్దరూ ఆంధ్రులవటం మనకు గర్వకారణం.❀



## 24) చిప్ మేకర్ – మండవ సురేంద్రబాబు

ఆంధ్రరాష్ట్రంలో 1960లో పుట్టిన మండవ సురేంద్ర బాబు తిరుచ్చి రీజినల్ ఇంజనీరింగ్ కాలేజిలో ఇంజనీరింగ్ పట్టభద్రులై, చండీగడ్‌లోని సెమి కండక్టర్ కాంప్లెక్స్‌లో ఉద్యోగంలో 1983లో చేరి మూడేళ్ళు పనిచేస్తూ పరిశోధన రంగంలో అడుగుపెట్టారు. సెమి కండక్టర్ పరిశోధనలో 17 ఏళ్ళ విశేష అనుభవం పొంది సిర్రజ్ లాజిక్ సంస్థలో ఇంటిగ్రేటెడ్ చీఫ్ డిజైనింగ్ పని చేస్తూ, డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ తయారీ విభాగ మేనేజర్ అయ్యారు. జిలాగ్ సంస్థలో ఆయన చేసిన పరిశోధనలకు

మూడు పేటెంట్‌లు పొందారు.

కెనడాలో పిహెచ్ డి పొంది, అట్టావాలో బెల్ నార్తాన్ రిసెర్చ్ సంస్థలో చీఫ్ రిసెర్చ్ ఆఫీసర్ పదవి పొంది కెనడాలోని మాట్రాక్స్ సంస్థ నుండి 'చిప్ మేకర్' మొదలైన గౌరవ పురస్కారాలెన్నో అందుకొని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞునిగా గుర్తింపును అందుకొన్నారు.

1997లో సిర్రజ్ లాజిక్స్ సంస్థను వదిలి, మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి 'సెంన్టిల్లం' సంస్థను స్థాపించారు. ఈ కొత్త సంస్థ 2000 మే నాటికి పబ్లిక్ ఇస్యూలో మంచి పేరు పొందింది. బ్రాడ్ బాండ్‌లో సురేంద్రబాబు గారికి, ఆయన సంస్థ సెంటిల్లంకు గొప్ప పేరు ప్రఖ్యాతులు లభించాయి.❋



## 25) ఉయ్యూరు కెసీపి షుగర్ ఫ్యాక్టరీ నిర్మాత వెలగపూడి రామకృష్ణ

శ్రీ వెలగపూడి రామకృష్ణ 1896లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా నగరం మండలంలోని బెల్లంవారి పాలెంలో 1896లో జన్మించారు. వీరి పూర్వీకులు ప్రకాశం జిల్లా తేళ్ళపాడు గ్రామస్థులు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బిఎసి, ఎం ఏ. లు చదివారు. ఇండియాకు తిరిగివచ్చాక దక్షిణ భారత దేశంలోనే పేరుపొందిన ఐ ఏ ఎస్ ఆఫీసర్‌గా కీర్తి పొందారు.

కృష్ణాజిల్లా గుడివాడ దగ్గర సిద్ధాంతంలో వేలాది ఎకరాల భూస్వామి, ఉయ్యూరు లోనూ భూములున్న శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య అనే సంపన్న వ్యవసాయదారుడు 1932లో ఉయ్యూరులో సుగర్ ఫాక్టరీ నిర్మించారు. ఆయన నిర్వహణలో ఫాక్టరీ నడిచినా టెక్నికల్ అనుభవం లేనందున కుంటినడకే నడిచింది. రైతులకు, ఆయనకూ కూడా నిరాశే మిగిల్చింది. రామకృష్ణగారు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు రాష్ట్రం పారిశ్రామిక రంగంలో పురోగమించాలన్న తలంపుతో ఉయ్యూరులో తనభార్య శ్రీమతి దుర్గాంబ తండ్రి అంటే తన మామగారు స్థాపించిన షుగర్ ఫాక్టరీ అనుకొన్న లక్ష్యాలను సాధించటంలో విఫలమై వెనకడుగులో ఉండగా వెలగపూడి రామకృష్ణగారు ఉయ్యూరు షుగర్ ఫాక్టరీని మామగారి కోరికపై నిర్వహణ బాధ్యతలు 1941లో చేబట్టి కెసీపి లిమిటెడ్‌గా నామకరణం చేశారు. లాభాలలో నడిపించి ఆసియా ఖండంలోనే అతి పెద్ద షుగర్ ఫాక్టరీగా తీర్చిదిద్దారు. ఈవిధంగా రామకృష్ణగారు మద్రాస్ రాష్ట్రంలో తొలి పారిశ్రామికవేత్తగా గుర్తింపుపొందారు. ఫాక్టరీ సామర్ధ్యాన్ని 600 T.C.Dకి పెంచారు. ప్రస్తుతం కెపాసిటి న 7,500 T.C.Dకే పెరిగింది. ఇలా

దినదినంగా గణనీయమైన అభివృద్ధి సాధించింది కేసిపి, చెరుకు రైతులలో విశ్వాసం పెంచి చెరుకు నాటటానికి తగిన ప్రోత్సాహకాలు రైతులకు అందించారు.

వెలగపూడివారి ప్రోత్సాహంతోనే తణుకులో సర్వారాయ షుగర్ ఫాక్టరీ, ఆంధ్రా సుగర్స్, డెక్కన్ సుగర్స్ చక్కర పరిశ్రమలు ఏర్పడి వాణిజ్యరంగంలో కొత్త పుంతలు తొక్కాయి. మద్రాస్‌లో సెంట్రల్ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. కేసిపి సిమెంట్ ఫాక్టరీ మాచర్లలో నెలకొల్పారు. షుగర్‌లో ఎంత పేరుందో కేసిపి సిమెంట్‌కూ అంత నాణ్యతా గిరాకీ ఉంది. ఇతర దేశాలలో షుగర్ ఫాక్టరీలను కూడా ఉయ్యూరు కేసిపి నిర్మించి గొప్ప పేరు సంపాదించింది.

కృష్ణా కమ్మర్షియల్ ప్రొడక్ట్స్ అంటే కె.సి.పి.పంచదార ఉత్పత్తిలో ప్రముఖ స్థానం పొందింది. ఇక్కడి షుగర్ క్రిస్టల్స్ నాణ్యత మరే పంచదారకూ లేదు. దీనికి అనుబంధంగా సోడా గాస్, రెక్టిఫైడ్ స్పిరిట్, ఉత్పత్తిలోనూ పేరు పొందింది. ఉయ్యూరు సోడా వాటర్ తాగినవారికి ఇంకెక్కడి సోడా నచ్చనే నచ్చదు. కన్ఫెక్షనరి అంటే 'పంచదార బిళ్ళలు' కూడా ప్రసిద్ధి చెందాయి. కొంతకాలం తర్వాత బిళ్ళలవీటి ఉత్పత్తి ఆగిపోయింది. ప్రస్తుతం అసిటిక్ యాసిడ్ ప్లాంట్ గణనీయమైన లాభాలు గడిస్తోంది.

రామకృష్ణగారి మరణం తర్వాత రామకృష్ణగారి ఇద్దరు కుమారులు శ్రీ మారుతీ రావు శ్రీ లక్ష్మణదత్, కుమార్తె శ్రీమతి రాజేశ్వరి, ఫాక్టరీలను సమర్ధవంతంగా నడిపారు. తర్వాత అన్నదమ్ముల వాటాలలో ఉయ్యూరు చల్లపల్లి, షుగర్ ఫాక్టరీలు శ్రీ మారుతీ రావుగారికి మాచార్ల సిమెంట్ ఫాక్టరీ మద్రాస్ సెంట్రల్ వర్క్‌షాప్ శ్రీ దత్తుగారికి లభించాయి. మారుతీరావుగారు గొప్ప టెక్నీషియన్. మాన్ పవర్ తగ్గించి ఫాక్టరీని ఆధునికత జోడించి సమర్ధంగా నడిపారు. రైతులు డబ్బుకోసం ఫాక్టరీ చుట్టూ తిరుగ కుండా బాంకులలో రైతుల పెర అకౌంట్‌లు తెరిపించి సరాసరి నగదు ఆ అకౌంట్‌లలో జమ అయ్యేట్లు చేశారు. ఇది రైతులకు వరప్రదాయిని అయింది. ఉయ్యూరులో ఒక పారిశ్రామిక విప్లవమే వచ్చినట్లైంది. మారుతీరావు గారి మరణం తర్వాత ఉయ్యూరు కేసిపి బాధ్యతలు ఆయన భార్య శ్రీమతి ఇర్మ్‌గార్డ్ చేబట్టారు. శ్రీ దత్తు ఫిక్కీ అధ్యక్షులయ్యారు. దత్తుగారి భార్య ముక్త్యాలరాజా కుమార్తె శ్రీమతి ఇందిరాదత్తు, ప్రపంచ తెలుగు ఫెడరేషన్ అధ్యక్షురాలు. వెలగపూడి రామకృష్ణగారమ్మాయి శ్రీమతి రాజేశ్వరీ రామకృష్ణన్ జయపూర్ చక్కర కర్మాగారానికి మేనేజింగ్ డైరెక్టర్. వీరి కుమారుడు శ్రీ ఆర్ ప్రభు తమిళనాడు ఊటీ (నీలగిరి) పార్లమెంటరీ స్థానానికి 5 సార్లు ఎన్నికై, ఒకసారి కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు.

వెలగపూడి రామకృష్ణగారు జయపురం సంస్థానానికి దివాన్‌గా పని చేశారు. మద్రాస్ ప్రభుత్వంలో అభివృద్ధి కమిషనర్‌గా సేవలందించారు. జిల్లా కలేక్టర్‌గా, లేబర్ కమీషనర్‌గా, పరిశ్రమల కమీషనర్‌గా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజాసేవలో

పునీతులయ్యారు.

వదాన్యులైన రామకృష్ణగారు జన్మించిన చోట ఆయన బహుముఖీన సేవలకు గుర్తింపుగా 'నగరం'లో 'వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజి' ఏర్పాటైంది. తెనాలిలో వివిఎస్ ఆర్, అండ్ యెన్ వి ఆర్ కాలేజి స్థాపించారు. విజయవాడలో వెలగపూడి రామకృష్ణ సిద్ధార్ధ ఇంజనీరింగ్ కాలేజి స్థాపన జరిగింది. మద్రాస్‌లో ఆంధ్రా చేంబర్ ఆఫ్ కామర్స్ ఆయన పేరిట నిర్మించారు. ఇంతటి పారిశ్రామిక దిగ్గజం శ్రీ వెలగపూడి రామకృష్ణ గారు 72వ 1968 ఏప్రిల్ 18న మరణించారు.

తణుకుకు చెందిన పండిత శ్రీ పెనుమెచ్చ సత్యనారాయణరాజుగారు 'తెలుగు రాజు కృతులు' కావ్యాన్ని మంజరీ ద్విపదలో మనోహరంగా రాసి తన మిత్రుడు వెలగపూడి రామకృష్ణగారి 58వ జన్మ దినోత్సవం సందర్భంగా 'రామకృష్ణము' పేరుతో పద్యాలు రాసి అంకితమిచ్చారు. దీనికి ప్రముఖ శాస్త్రవేత్త రక్షణశాఖకు సలహాదారు, ఉస్మానియా యూనివర్సిటి వైస్ చాన్సలర్ రాజుగారికి తన చిన్నతనంలో శిష్యుడు, రాజా విక్రమ దేవవర్మగారి సౌజన్యంతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేసిన డా. శ్రీ సూరి భగవంతంగారు, ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ముందుమాటలు రాశారు. రామకృష్ణగారిపై రాజుగారు రాసిన కొన్ని పద్యాలు రుచి చూద్దాం.

"గోదావరీ తీర కేదారములుపోవ – ఇంద్రావతీ భూములిచ్చినావు
"కాకరపర్రు"లో నున్న గృహంబు ను వీడ – కోటపాడు న ఇల్లు కూర్చినావు"
యుద్ధకాలమునందు ఉద్యోగ మొనగూర్చి – దోసిళ్ళతో సొమ్ము పోసినావు
నరసిన నా తల నరసి సోడా గ్యాసు – నేజెన్సి యిచ్చి పోషించు చుంటి
విన్ని యుపకారములు చేయుచున్న కతన – నస్మదీయాంధ్ర కృతి కన్య నాత్మసఖుడ
వైన నీ కిచ్చినాడ నేనంకితముగ – ప్రేమతో శ్రీ వెల్లపూడి రామకృష్ణ
"ఆరాధనంబుతో నీరాజనంబిచ్చి – యావేదనంబును నందజేసి
విజయంపు శ్రీతోడ రుజుభావమందించి – చంపకమాలినీ చరితమొసగి
పండిత రాట్చాటుభావాల గైసేసి – సరస రసాలంపు జవుల జూపి
భీమేశు శతకంబు నామెత గావించి – విక్రమ శతకంబు విశద పరచి
ప్రేమతోడ జ్ఞానాంజలి పెట్టి దీని – 'రామ కృష్ణము' గావించి రామకృష్ణ
దేశదేశాల నీ కీర్తి తేజరిల్ల – నంకితము జేయుచుంటి నీకందుకొనుము"
"పుత్రుని రామకృష్ణ" యని ముద్దిడు కొంచును నీదు పేరుతో
బుత్రిక తెల్గురాట్కృతి ని మోదముతో నిడి నీకు, జన్మ తా
పత్రయ మీగ గంటి, భవ బంధములన్నియు ద్రెంచుకొంటి,స'
న్మిత్రమ! రామ కృష్ణ కనుమీ! ధనధాన్య చిరాయుతున్నతుల్"

"ఏబది యెన్మిదైన భవదీయ జయంతికి సంకితంబుగా – నేబడది యైదు వత్సరము
లించ జనించిన నా" కుమారికన్"
కూబర వృత్త రీత గుణ గుంఫిత రత్న మయూఖ దీపికన్ – నీ బహుమాన హస్తమున
నేనిడితిన్ గొను రామ కృష్ణుడా"
"ఢిల్లీ కోటలుదాటి నీదు గుణ మల్లీ వల్లికల్ హిందూ భూ – వాల్లభ్యధ్వజ దండమండన
కళాపాండిత్య మార్జించు టల్
సల్లాపామృత, రామ కృష్ణ! సతిగా సౌహిత్య సాహిత్య సం – పల్లావణ్య వతిన్ కృతీంది
నిడితిన్ బాణిం గ్రహింపం గదే"
"దుర్గాంబా" దరహాస చంద్రికలలో దూగాడుచున్ గూడ శ్రీ – స్వర్గంగా లహరీ ప్రభావ
కవితా భామా రమా కేళిమై దుర్గా గంగలతోడి ఈశుడటు సంతోషంబు రేకెత్తగన్ –
దిర్గన్ వచ్చును "రామకృష్ణ "గైకొ నీ తెల్గు రాట్పు త్రికన్"
ఇతి శివం – పండిత పెను మెచ్చ సత్యనారాయణ.

ఇలా రామకృష్ణగారు ఇన్ని మంచిపనులు చేశారని, ఆయనకు ఒక కృతి అంకితమివ్వబడిందనీ ఈనాటి వరకు నాకే కాదు ఇక్కడి వారెవరికీ తెలియదు. రాజుగారి కావ్యాన్ని మా అబ్బాయి శర్మ లింక్ ద్వారా నిన్న పంపాకే నాకు తెలిసింది.

**ఆధారం–** తెలుగు వీకీపీడియా కొంత నాకు తెలిసిందీ, మిగిలినది రాజుగారి కావ్యం.

శ్రీ వెలగపూడి రామకృష్ణగారి ప్రజాసేవ, ఉన్నతోద్యోగ కీర్తి, సాహితీ సేవలను తెలుసుకొందాం. ఇంగ్లాండ్–జర్మని యుద్ధంలో ఆయన 'నేషనల్ సర్వీస్ లేబర్ ట్రిబ్యునల్'కు ఉన్నతాదికారియై, దక్షిణ భారతంలో వేలాది సెంటర్లు స్థాపించి వివిధ శాఖలలో అనేక రకాలుగా యుద్ధ యంత్రాలను అత్యుత్తమ నాణ్యతతో నిర్మించటానికి తన పేరు మీద అనేకమంది పనివాళ్ళను నియమించి, వారిని సమర్థులను చేసి ప్రజల చేత, బ్రిటిష్ రాజు చేత ప్రశంసలు పొంది K.C.I అనే బిరుదునందుకున్నారు. కొంతకాలం ఇంగ్లాండ్ వెళ్లి అతిది మర్యాదలు పొంది, ఇండియాకు తిరిగి వచ్చి ఉయ్యూరు షుగర్ ఫాక్టరీలో స్పిరిట్ ఆల్కహాల్, కార్బన్ డై ఆక్సైడ్ గాస్, పిప్పరమెంటు తయారు చేసే యంత్రాలను నెలకొల్పి, సిమెంట్ తయారీకి యంత్రాలను స్థాపించి, కొన్ని వర్క్ షాపులను ఏర్పాటు చేశారు. జర్మనీ మొదలైన దేశాలకు దీటుగా అంతకంటే నాణ్యమైన యంత్రాలను తన కర్మాగారాలలో తయారు చేయించి, ఆంధ్ర దేశాన్ని సకల సౌభాగ్య సంపన్నవంతంగా వర్ధిల్లజేయించారు. తానూ అపర కుబేరుడుగా ఎదిగారు. యాచకులకు పని కల్పించారు. కూడు గుడ్డ నివాసం ఏర్పాటు చేశారు.


రాష్ట్రం విద్యారంగంలో అభివృద్ధి చెందాలన్న తపన ఉన్న రామకృష్ణ తెనాలి కాలేజీకి తన తండ్రిగారి పేర ఒక లక్షా యాభై వేల రూపాయలు అందించారు. తన పెంపుడు తండ్రి పేరు కూడా శాశ్వతంగా నిలిచిపోవాలని ఉయ్యూరులో పుల్లేరు కాలువకు

అవతలి ఒడ్డున 'లక్ష్మణ నగర్' పేరిట కార్మికులకు నివాస యోగ్యంగా ఒక కాలనీని లక్షలాది రూపాయలు వెచ్చించి కట్టించి, ఆనాటి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వివి గిరి గారిచే ప్రారంభోత్సవం జరిపించారు. తన మామగారు శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య గారి పేరు మీద ఉయ్యూరులో పాలిటెక్నిక్ కాలేజీని ఐ.టి.ఐ.ని స్థాపించి వేలాది విద్యార్థులు సివిల్ మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్స్ అవటానికి దారి చూపారు. ఐ టి ఐ కోర్స్ పాసైతే ఉద్యోగం గ్యారంటీ ఆ రోజుల్లో. దీని ప్రవేశానికి విద్యార్హత కూడా పెద్దగా ఉండేది కాదు. ఈ ప్రాంతానికే కాక రాష్ట్రంలోని పలుప్రాంతాల వారికి ఈ రెండు కాలేజీలు కల్పతరువులైనాయి.

రామకృష్ణగారు కవి పండిత పక్షపాతి. దేశంలోని లబ్ధ ప్రతిష్టులైన కవి పండితులను కళాకారులను ఆహ్వానించి ఘనంగా సత్కరించేవారు. కవిరాజులకు కనకాభి షేకమూ చేసిన సౌజన్యమూర్తి. అందరిని ఆదరించి ఆత్మబంధువు అనిపించారు. తన బావగారు శ్రీ మైనేని సీతారామారావు గారిని తన కార్యదర్శిగా చేసుకొని సమర్ధంగా అన్నీ నిర్వహించారు.

పండిత శ్రీ పెనుమెచ్చ సత్యనారాయణ రాజు గారు తన కావ్యాన్ని తన మిత్రులు శ్రీ వెలగపూడి రామక్రిష్ణగారికి అంకితమిస్తూ చివరలో చెప్పిన పద్యంతో స్వస్తి పలుకుతున్నాను-

''త్రుటిత దురితయాత్రా! దుర్గమాంబా కళత్రా-స్ఫటిక శుచి చరిత్రా!శాంతమాంబా సుపుత్రా
కుటిల జన లవిత్రా! కోవిదస్తోత్రపాత్రా! తటిదమలిన గాత్రా! ధర్మ విస్తార నేత్రా!"❋



## 26) టెలికాం పితామహ
## డా. త్రిపురనేని హనుమాన్ చౌదరి

కృష్ణాజిల్లా అంగలూరు గ్రామంలో 18-10-1931న జన్మించిన త్రిపురనేని హనుమాన్ చౌదరి హైదరాబాద్‌లో స్థిరపడినా తన స్వగ్రామాన్ని మరచిపోలేదు. కామ్రేడ్ చౌదరిగా ప్రసిద్ధుడైన త్రిపురనేని హనుమాన్ చౌదరి టెలికమ్యూనికేషన్ రంగంలో ముఖ్యమయిన కృషి చేసారు. ఈయన టెలీకం పరిశ్రమలో భీష్మ పితామహులు. టెలికం పరిశోధకులు.

పూణెలో (1974-75), ఆంధ్రప్రదేశ్లో (1978-83) టెలీఫోన్ శాఖ ప్రధానాధికారిగా ఉంటూ దేశవ్యాపితంగా ఎస్.టీ.డీ, ఐ.ఎస్.డీల వ్యవస్థకు అంకురార్పణ చేశారు. ఈయన కృషి ఫలితంగా ఈ రోజున దేశంలో ఒక కోటి ఇరవై ఐదు లక్షలకుపైగా

ఎస్.టి.డి, ఐఎస్డి, ఈ-మెయిల్, వీడియోకాన్ఫరెన్సు, ఐఎస్డీఎన్లైన్లు విస్తృతమయ్యాయి. "నాట్" గురించి పార్లమెంటు సభ్యులకు, వివిధ రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్ర మంత్రులకు అవగాహన కల్పించారు. విదేశీ సంచార్ నిగంలిమిటెడ్ దొట్ట తొలి చైర్మన్‌గా, మేనేజింగ్ డైరక్టరుగా దేశవ్యాప్తంగా టెలీకమ్యూనికేషన్ల శకానికి నాంది పలికారు.

1989లో టెలీకమ్యూనికేషన్స్ మేనేజిమెంటు అండ్పడీస్సెంటరు నెలకొల్పారు. నేషనల్టెలీకాంపాలసీ ఎన్.టీ.పీకి సంబందించిన డ్రాఫ్టు పాలసీని 1989లో రూపొందించారు. సెంటరు తరపున ఒక హౌస్జర్నల్ను నెలకొల్పిడానికి ఎడిటర్‌గా కొంతకాలం వ్యవహరించారు. ఇండియన్టెలిగ్రా ఫ్యాక్ట్ 1885ను సవరించి దానికి ప్రత్యామ్నాయంగా టెలికం లాకు రూపకల్పన చేసి 1992లో ప్రవేశపెట్టేందుకు కృషి జరిపారు.

టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) బిల్లు డ్రాఫ్టింగ్చేసిన ఈయన ప్రైవేటు రంగంలో టెలికం పరిశ్రమ ఆవిర్భావానికి కీలకపాత్ర పోషించి, దేశీయ టెలికం వ్యవస్థకు నూతన శకం ఆవిర్భవింపజేశారు. జాతీయ, అంతర్జాతీయ టెలికం సదస్సులు అనేకంలో పాల్గొని టెలికం పరిశ్రమను ప్రపంచ వ్యాప్తంగానూ తన పోకడలను అంకితం చేశారు. ఇంటర్నేషనల్ టెలికం యూనియన్ (జెనీవా)కు గౌరవసభ్యులు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఏషియన్ టెలికం మహాసభలో (సింగపూర్, హాంకాంగ్, జెనీవాలలో 2001,02,03లలో) పాల్గొని మన దేశపు టెలికం రంగపు కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. దాదాపు 20 దేశాలలో జరిగిన టెలికం సదస్సులలో ప్రధాన వక్తగా పాల్గొని, ఎప్పటికప్పుడు టెలికం అభివృద్ధి పథకాలను సూచించారు.

ఇంటెల్సాట్ (వాషింగ్టన్), ఇన్మార్సాట్ (లండన్)లకు గవర్నర్‌గా వ్యవహరించారు. గయానా, యెమెన్మొదలైన వర్ధమాన దేశాలకు ప్రణాళికలను రచించి తెలికం ఇంటర్నేషనల్ టీంకు నేతృత్వం వహించారు. 1995లో దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి, 2000లోనే పాప్రభుత్వానికి టెలికం సలహాదారుగా దిశా నిర్దేశం చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వంహయాం (1997-04)లో రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్డెవలప్మెంట్కార్పొరేషన్కు చైర్మన్‌గా ఉన్నారు. భారతీయ విద్యా భవన్‌కు (హైదరాబాదు శాఖ) ఛైర్మన్‌గా, 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్స్ ఇంజనీర్స్'కు జాతీయస్థాయిలో అధ్యక్షునిగా, న్యూయార్క్ సంస్థకు గౌరవ సభ్యులుగా పని చేసారు. సిటి ఎమ్ఎస్కు డైరక్టరుగా పని చేశారు.

**రచించిన గ్రంథములు**

India, understrain, India, U.P

India Explorations, In True Conscience.

**అవార్డులు**

ఎల్. వి. రామయ్య అవార్డు గ్రహీత. 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారమిచ్చి గౌరవించింది.

హోమియోపతి వైద్యం లోతులు తరచి ఈనాడు పత్రికలో చాలాకాలం ధారావాహికంగా ఆ వైద్య విధానం గురించి రాసి పుస్తకరూపంలో ప్రచురించారు. హోమియోకిట్రూ పొందించారు. తెలుగు విద్యార్థి మాసపత్రికలో జాబులు జవాబులు శీర్షిక నిర్వహిస్తున్నారు. జాతీయ మేధావుల సంస్థగా 'ప్రజ్ఞాభారతి' స్థాపించి, చైర్మన్‌గా ఉంటూ జాతి భవిష్యత్తుకు దిశా నిర్దేశనం చేస్తున్నారు. 89 ఏళ్ళ వయసులో కూడా చాలా చలాకీగా టివి కార్యక్రమాలలో గోష్టులలో, చర్చా వేదికలలో పాల్గొంటున్న అనుక్షణ క్రియాశీలి హనుమాన్ చౌదరి.❋



## 27) ప్రోపిలిన్ గ్లైకాల్ తయారుచేసిన కెమికల్ ఇంజనీర్ దాసరి మోహనప్రసాద్

1980లో విశాఖలో జన్మించిన దాసరి మోహన ప్రసాద్ ఆంధ్రా యూనివర్సిటి నుంచి ఇంజనీరింగ్ పట్టభద్రులై, అమెరికా వెళ్లి కెమికల్ ఇంజనీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి పిహెచ్ డి అయ్యాడు. అహోరాత్రాలుగా మూడున్నర ఏళ్ళు పరిశోధన చేసి నూతన ఆవిష్కరణలు చేశాడు.

అందులో ముఖ్యమైనది గ్లిజరిన్ నుంచి ప్రోపిలిన్ గ్లైకాల్ తయారు చేసే ప్రక్రియ ముఖ్యమైనది. దీనితో ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తల సరసన చేరాడు. అమెరికాలో గ్లిజరిన్ ఉత్పత్తి అత్యధికంగా ఉన్నా వాడకం బాగా తక్కువై నిల్వలు ఎక్కువైపోయాయి. ఆయన దృష్టి దీనిపై పడి, పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించకుండా గ్లిజరిన్ నుంచి ప్రోపిలిన్ గ్లైకాల్ తయారు చేసి తర్వాత భారీగా ఉత్పత్తికి తోడ్పడ్డాడు. దీని కెమికల్ ఫార్ములా – C3H8O%2 అమెరికా ప్రభుత్వం ఈ ఆవిష్కరణకు దాసరి పసాద్ గారికి పలురకాల అవార్డ్లు రివార్డ్లు అందించి గౌరవించి పేటెంట్‌ను మంజూరు చేసింది.

దాసరి సాధించిన ప్రోపిలిన్ గ్లైకాల్‌కు అమెరికాలోనే కాక అనేక దేశాలలో గొప్ప డిమాండ్ ఉంది. విమాన పైభాగాలపై మంచు పేరుకు పోకుండా అప్పటిదాకా

ఇథలిన్ గ్లైకాల్ వాడేవారు. కాని ఇందులో పర్యావరణానికి హాని కలిగించే విష పదార్థాలున్నట్లు గుర్తించారు. దాసరిప్రసాద్ తయారు చేసిన ప్రోపిలిన్ గ్లైకాల్‌లో విష పదార్థాలు లేకపోవటంతో ఇప్పుడు దీనినే వాడుతూ పర్యావరణ రక్షణ కల్పిస్తున్నారు. అంతేకాక ఇది జీవ సంబంధ ఉత్పత్తి. సోయాబీన్ ఆయిల్‌ను దీనికి ఉపయోగిస్తున్నారు అంటే ఆర్గానిక్ ప్రొడక్షన్ కనుక ఏ ఇబ్బందులు ఉండవు. దాసరి మేధాశక్తిని గుర్తించి 'ది ప్రేసి డేన్షియల్ గ్రీన్ కెమిస్ట్రి అవార్డ్' అందజేశారు.

ప్రోపిలిన్ గ్లైకాల్‌ను వాహనాల బ్రేక్ ఫ్లూయిడ్‌లలో, సౌందర్య సాధనాలలో, ఆహార ఉత్పత్తులలో, లిక్విడ్ సోప్ తయారీలో కూడా వాడుతున్నారు. శీతలీ కరణాన్ని (ఫ్రీజింగ్) నివారించటానికి 'యాంటి ఫ్రీజర్'గా భారీ ఎత్తున ఉపయోగిస్తున్నారు. అనేక రకాల పోలిమేర్స్ తయారీలో, బిల్డింగ్ మెటీరియల్స్‌లో, లేజర్ ప్రింటింగ్‌లో టోనర్‌గా, ఫార్మకాలజీలో, చర్మవ్యాదులకు పయోగించే ఆయింట్‌మెంట్‌లలో ఎక్కువగా ప్రోపిలిన్ గ్లైకాల్ వాడకం ఉన్నది.❁

## 28) 'సుగర్ కేన్ టెస్టింగ్ రిఫ్రాక్టో మీటర్' సృష్టికర్త భాగవతుల విశ్వనాథ్

భారతీయ వ్యవసాయరంగంలో అత్యుత్తమ శాస్త్రవేత్త శ్రీ భాగవతుల విశ్వనాథ్ 1-1-1889న విశాఖపట్నంలో జన్మించారు. తండ్రి జోగారావు. 14వ ఏట మెట్రిక్ పరీక్షలో లెక్కల్లో ఒకే ఒక్క మార్కు తక్కువై తప్పారు. సైన్స్‌లో 80 మార్కులొచ్చాయి. పరిశోధనపై ఆసక్తితో జపాన్ వెళ్లి ఒక ఏడాది పరిశోధన విషయాలపై అవగాహన పెంచుకొన్నారు.

ఇండియాకు తిరిగొచ్చి, కలకత్తాలో ప్రముఖ రసాయనిక శాస్త్రవేత్త డా. ప్రఫుల్ల చంద్ర రే(పి.సి.రే.) గారిని చేరి ఉత్తమ శిక్షణ పొందారు. జపాన్ అనుభవం తోమాంగనీస్ మొదలైన ఖనిజ విశ్లేషణలో ఘనాపాఠీ అయ్యారు. ఖనిజాల ఎగుమతులను అధ్యయనం చేసి, దానికి సంబంధించిన వ్యాపార సంస్థను నెలకొల్పి సాగక దెబ్బతిన్నారు. తర్వాత మద్రాస్ ప్రభుత్వ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్‌లో కెమికల్ అసిస్టెంట్ ఉద్యోగానికి దరఖాస్తు చేయగా, తగిన విద్యార్హతలు లేకపోయినా, రసాయనిక శాస్త్రంలో చేసిన కృషిని తెలుసుకొని నిబంధనలు సడలించి ఉద్యోగం ఇచ్చారు. ఇక్కడితో ఆయన పరిశోధన దిశ కొత్త మలుపు తిరిగింది. నిరంతర పరిశోధన చేస్తూ, మొదటి ప్రపంచ యుద్ధంలో డెప్యుటేషన్‌పై ఇరాక్ సందర్శించారు. తిరిగొచ్చి మళ్ళీ ఉద్యోగంలో చేరగానే ప్రభుత్వ వ్యవసాయ శాఖలో రసాయనిక శాస్త్రవేత్తగా నియమింప బడ్డారు. ఇక్కడ పని చేస్తూ భూసార పరిరక్షణపై గణనీయ పరిశోధనలు చేశారు. ఢిల్లీలోని అగ్రికల్చరల్

రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎర్త్ సైన్సెస్ విభాగ హెడ్ అయ్యారు. ఇక్కడ 1934 నుండి 11 ఏళ్ళు 1944 వరకు ఉండి, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ పదవి పొందిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందారు. తొలి తెలుగువాడూ అయినందున మనకూ గర్వ కారణమే. రిటైర్ అయ్యాక దేశంలోని అనేక ప్రాంతాలలోని వ్యవసాయ రంగాలలో అత్యున్నత పదవులలో రాణించారు.

తర్వాత 1944–47 కాలంలో ఉమ్మడి మద్రాస్ స్టేట్ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా, బెనారస్ హిందూ యూనివర్సిటీ అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్‌గా, అగ్రికల్చరల్ కాలేజి ప్రిన్సిపాల్‌గా, రాజస్థాన్ ప్రభుత్వ వ్యవసాయశాఖ డైరెక్టర్ సలహాదారుగా సేవలందించారు విశ్వనాథ్. దేశంలోనే ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. కేంద్రంలో కె.ఎం. మున్షీ మంత్రిగా ఉన్నకాలంలో ప్రారంభమైన 'వనమహోత్సవాలు' కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న అనేక ప్రణాళిక కమీషన్‌లలో, సలహా సంఘాలలో గౌరవ సభ్యులుగా ఉన్నారు. భూ వినియోగం మొదలైన అంశాలపై పలు మార్గదర్శక సూచనలు చేశారు. 24వ ఇండియన్ కాంగ్రెస్ వ్యవసాయ విభాగానికి అధ్యక్షత వహించి, వ్యవసాయ శాస్త్రవేత్తలకు మార్గదర్శనం చేశారు. జర్మనీ ప్రభుత్వం కూడా వీరి నుండి వ్యవసాయ అభివృద్ధికి సూచనలు తీసుకొన్నది.

తన సమర్థతకు తగిన ఉన్నత పదవులెన్నో భాగవతులవారికి దక్కాయి. ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ శాఖలోని బోర్డ్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్‌కి గౌరవ రీజినల్ అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమీషనర్‌గా, కార్యదర్శిగా 1950–51 కాలంలో పని చేశారు. ప్లానింగ్ కమిషన్‌లో అగ్రికల్చరల్ ప్రోగ్రాంకు గోరవ సలహాదారుగా, 1951–52లో, ఇండియన్ కౌన్సిలాఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ వారి సాయిల్ సైన్స్ కమిటీకి అధ్యక్షులుగా 1952 నుంచి 56 వరకు నాలుగేళ్ళు ఉన్నారు. భూసార పరిరక్షణలో, వ్యవసాయంపై శోధన రంగంలో అవిశ్రాంత కృషికి చాలా సంస్థలు వీరిని ప్రోత్సహించాయి. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమి, ఇండియన్ అకాడేమి ఆఫ్ సైన్స్ మొదలైన సంస్థలలో ఫౌండేషన్ ఫెలోగా ఉంటూ పరిశోధనలు చేశారు.

సాయిల్ సైన్స్, ఫెర్టిలైజర్ ప్లాంట్, యానిమల్ న్యూట్రిషన్, షుగర్ కేన్ రిసెర్చ్ రంగాలలోనూ విశేష పరిశోధనలూ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులను, వ్యర్థ పదార్థాలను ఆర్థికంగా ఎలా సద్వినియోగ పరచాలో అద్వితీయంగా వివరించారు. తగిన శాస్త్రవేత్తలతో కలిసి దేశంలోనే మొదటిసారిగా 'సాయిల్ మ్యాప్ ఆఫ్ ఇండియా' తయారుచేసి కీర్తి శిఖరాలను అధిరోహించారు. చెరకు అధిక దిగుబడి ఉత్పత్తికి విశేష పరిశోధనలు చేశారు. చెరుకు గానుగ ఆడటానికి పక్వ స్థితిలో ఉన్నదో లేదో పరీక్షించే 'షుగర్ కేన్ రిఫ్రాక్టో మీటర్' తయారు చేసి విప్లవాత్మక మార్పుకు నాంది పలికారు.

జొన్న పంట దిగుబడి పెరగటానికి, సింథటిక్ రబ్బర్ ఉత్పాదనలో భాగవతుల వారి కృషి అద్వితేయమైనది. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, భూసారం పెంచి ఇతోధికంగా పంట దిగుబడి సాధించటానికి రైతులకు అనేక నూతన విషయాలను సూచించి ఆచరింపజేసి అధిక దిగుబడిలో ఇండియా'అగ్ర భాగాన నిలిచింది. భాగవతుల వారికి బ్రిటిష్ ప్రభుత్వం 1935లో 'కింగ్స్ సిల్వర్ జూబిలీ మెడల్' 1936లో 'కింగ్స్ మెడల్' అందజేసింది. ఆంధ్రా యూనివర్సిటి 'డాక్టర్ ఆఫ్ సైన్స్ అవరిస్ కాజ్' గౌరవ డిగ్రీ అందించింది. కేంద్ర ప్రభుత్వం రావు బహదూర్, C.I.E గౌరవ పురస్కారాలిచ్చింది.

భాగవతులవారు "The Effect of Manufacturing crop of negative and Re productivecapacity of the seed" పరిశోధన వ్యాసం మంచి పేరు తెచ్చింది. ఇది జర్మని భాషలోకి అనువాదం పొందింది జొన్న, వరిలపై కూడా రచనలు చేశారు. విజయనగరంలో ఒక రసాయనిక పరిశ్రమ స్థాపించారు. ఇలాంటి పరిశోధక వ్యాసాలు 100కు పైగా రాశారు. దేశానికి పూర్తిగా అంకితమైన వీరు ఆంధ్ర రాష్ట్రంలోనూ సేవలందిస్తూ, బాపట్ల అగ్రికల్చరల్ కాలేజి స్థాపనలో ఎంతో సహాయం చేశారు. ఇన్ని విధాలుగా భారత వ్యవసాయ రంగంలో తనదైన ముద్ర వేసిన వీరికి చరిత్రలో తగిన స్థానం లభించకపోవటం ఆశ్చర్యంగా ఉంది. శ్రీ భాగవతుల విశ్వనాథ్ ఢిల్లీలో 75 ఏట 1-2-1964న మరణించారు.❋



## 29) 'హేమ' వర్జీనియా పొగాకు వంగడ రూపకర్త డా.వెలువలి వెంకట రమణారావు

తూర్పు గోదావరి జగన్నాధ పురంలో 13-10-1935 న జన్మించిన వెలువలి వెంకట రమణారావు ఆంధ్రా యూనివర్సిటి నుంచి వృక్షశాస్త్ర పట్టభద్రులు. 1973లో గుజరాత్‌లో 'ప్లాంట్ బ్రీడింగ్'పై ప్రత్యేక పరిశోధన చేసి, ఫస్ట్‌క్లాస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ అందుకొన్నారు.

రాజమండ్రిలోని సెంట్రల్ టొబాకో రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లో, టెక్నికల్ శాఖలో అసిస్టెంట్ సైంటిస్ట్‌గా 1955లో చేరారు. పనిచేసిన 41 సంవత్సరాలలో 7 సార్లు పదోన్నతి పొంది ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా, శాఖాధిపతిగా ఎదిగారు. పొగాకు రంగంలో అవిశ్రాంత కృషి చేసి 1996 అక్టోబర్‌లో పదవీ విరమణ చేశారు. తర్వాత గుజరాత్ అగ్రికల్చరల్ యూనివర్సిటిలో ఇన్విజిలేటర్‌గా, జాతీయ అంతర్జాతీయ వైజ్ఞానిక పత్రికా


సంపాదకులుగా ఉన్నారు.

రమణారావుగారు 1968లో రాజమండ్రి నుంచి, మేలురకం వర్జీనియా పొగాకు విత్తనాలను కర్ణాటకలోని 'బైలె కుప్పె' గ్రామానికి తీసుకువెళ్లి సాగుచేసి నాణ్యత పెంచారు. దీనితో కర్నాటక రైతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మేలు రకపు సిగరెట్ పొగాకు ఉత్పత్తిలో అగ్రగాములై మన దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని అత్యధికంగా సాధించి పెట్టారు. పొగాకుకు వచ్చే బూడిదరంగు తెగులు నివారణకు జపాన్ నుంచి తెప్పించిన రెండు జన్యువులను మన పొగాకులో ప్రవేశపెట్టి విజయం సాధించారు. అలాగే 'సీతాఫలం' తెగులు నివారణకు 'వేమర్ -50' అనే విత్తనంలోని జన్యువును ప్రయోగించి, అనేక మేలుజాతి వంగడాలను రూపొందించారు.

1969లో మనరాష్ట్రం తరపున ఒరిస్సా వెళ్లి అక్కడ వర్జీనియా పొగాకు సాగుకు శ్రీకారం చుట్టారు. అక్కడి రైతులు ఈ పొగాకును అత్యధికంగా పండించి ఇబ్బడిముబ్బడి లాభాలు పొందారు. మన రాష్ట్రానికీ, కర్ణాటక రాష్ట్రానికీ కలిపి 10 రకాల మేలుజాతి వంగడాలు రూపొందించిన ఘనత వెలువలి వారిదే. వీరు జాతీయ అంతర్జాతీయ సైన్స్ మేగజైన్‌లలో 32 పరిశోధనాపత్రాలు రాసి ప్రచురించారు. 2005 మార్చిలో రష్యాలోని అజార్ బైజాన్ సందర్శించి, వర్జీనియా పొగాకు ఉత్పత్తి పెంపుదలకు, మార్కెటింగ్‌కు అవకాశాలను విశ్లేషించారు.

రమణారావుగారి ప్రతిభకు తగిన గౌరవ పురస్కారాలు లభించాయి. రాజమండ్రి లోని 'ది ఇండియన్ సొసైటీ ఆఫ్ టుబాకో సైన్స్' 1955లో ఫెలోషిప్ ఇచ్చి గౌరవించింది. ఈ సంస్థ కార్యదర్శిగా ఉన్న 1990-1993 కాలంలో రాజమండ్రిలో పొగాకు సదస్సు నిర్వహించారు. వేపచెట్టు గుణాలు, విశేష ప్రయోజనాలు తెలియజేయటానికి బెంగుళూరులో 'వరల్డ్ నీమ్ కాన్ఫరెన్స్' నిర్వహించారు. 1976 నుంచి 'ఇండియన్ సొసైటీ ఆఫ్ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్' సంస్థలో సభ్యులుగా ఉన్నారు.

వ్యవసాయ సైన్స్‌తో పాటు రావుగారికి చిత్రలేఖనం పైనా విశేష అభిరుచి ఉంది. ఇందులో చేసిన కృషికి దామెర్ల రామారావు ఆర్ట్ స్కూల్ వారు వెండి పతకం బహూకరించారు. లలిత సంగీతంలోనూ ప్రావీణ్యం ఉన్న వీరికి ఆంధ్రా యూనివర్సిటి వెండి కప్పు, వెండి పతకం అందజేశారు. ఢిల్లీలోని కృషి అను సంధాన పరిషత్ వారు స్కాలర్ షిప్ ఇచ్చారు. 1971లో గుజరాత్‌లోని ఆనంద్ అగ్రికల్చరల్ కాలేజిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి పొందారు. 'హెమ' అనే మేలురకం వర్జీనియా పొగాకు వంగడం రూపకల్పన చేసినందుకు 'డా.జి.ఎస్.మూర్తి అవార్డ్'ను రావుగారు 1992లో అందుకొన్నారు. పొగాకు వ్యవసాయంలో ఇంతటి అద్భుత కృషి చేసిన వెంకట రమణారావు గారి గురించి మనకెవ్వరికీ పెద్దగా తెలియక పోవటం ఆశ్చర్యమే.❁



## 30) తమలపాకు తోటల పెంపకంలో విప్లవం సృష్టించిన చలసాని సుబ్బారావు

కృష్ణాజిల్లా భట్లపెనుమర్రులో జన్మించిన చలసాని సుబ్బారావు, అదే జిల్లా పెనమలూరు మండలం కానూరులో స్థిరపడ్డారు. విద్యాగంధం లేకపోయినా తనదైన మార్గంలో అధ్యయనం చేసి అఖండ విజయాలు సాధించి రైతులకు స్ఫూర్తి ప్రదాత అయ్యారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులలో అధిక దిగుబడి సాధించి రికార్డ్ సృష్టించారు.

1945–46లో తమలపాకుల తోటలను పెంచటం ప్రారంభించి, తుఫాన్ వలన తీవ్ర నష్టాలు పొందారు. పోగొట్టుకున్నదాన్ని పోగొట్టుకొన్న చోటే సాధించాలన్న సంకల్ప బలంతో, పెంపకం, యాజమాన్యంలలో ఉన్న లోపాలను అధ్యయనం చేసి పూర్తి జాగ్రత్తలు తీసుకొని మళ్ళీ తమలపాకు తోటలు పెంచి గణనీయమైన దిగుబడులు సాధించి, ఎగుమతులు కూడా చేబట్టి 'తమలపాకు రారాజు' అనిపించుకొన్నారు.

అంతేకాదు సీజన్‌తో నిమిత్తం లేకుండా అన్ని రోజుల్లో అన్ని రకాల కూరగాయలు అత్యధిక దిగుబడులతో పండించి ఆశ్చర్యపరచారు. తక్కువ ఖర్చు అధిక దిగుబడి ఆయన స్లోగన్ ధ్యేయం కూడా. తన పరిశోధనలన్నిటినీ వ్యవసాయ క్షేత్రంలోనే చేసి, భూమినీ, వాతావరణాన్ని పరిశోధక గ్రంథాలుగా భావించి పరిశోధనలు చేసిన లాబ్‌లో కాలుపెట్టని భూమి పుత్రుడైన శాస్త్రవేత్త. సృజనాత్మక కృషితో ఆదర్శ రైతుగా గుర్తింపబడి జాతీయ స్థాయికి ఎదిగారు.

చెరుకు ఉత్పత్తిలోనూ విప్లవ మార్గాలను అనుసరించి అధిక దిగుబడులు సాధించిన యదార్ధ కృషీవలుడు సుబ్బారావుగారు. 1992లో హెక్టార్‌కు 133.37 టన్నుల చెరుకు పండించి అవార్డ్ పొందారు. వరిలోనూ అద్వితీయ కృషి చేసి అదే ఏడాది ఎకరానికి 39 బస్తాల రికార్డ్ దిగుబడి సాధించారు. బాస్మతి రకం వరిని కూడా ఎకరానికి 35 బస్తాలు పండించిన రైతు వీరుడాయన.

ఏ పంట సాగు చేసినా దాని అంతు చూసి అత్యధిక దిగుబడి సాధించటం ఆయనకు నల్లేరుపై బండి నడక అయింది. ఆయన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించటానికి, సలహాలు పొందటానికి రాష్ట్రం నలుమూలల నుండి వ్యవసాయదారులు వచ్చేవారు. 1980లో జిల్లా ఆదర్శ రైతు అవార్డ్, 1990లో ఆంధ్రప్రదేశ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బంగారు పతకం, కేంద్ర ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ వారి ఆదర్శ రైతు పురస్కారం, 1994లో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ అవార్డ్ అందుకొన్నారు. విజయవాడ వ్యవసాయ మార్కెట్, 'ఉత్తమ కర్షక' అవార్డ్, కృష్ణాజిల్లా

కిసాన్ మేళా, కృష్ణా పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శన అవార్డ్ మొదలైనవెన్నో ఆయన్ను వరించాయి. భూసారం కాపాడటం నీటి పొదుపు, కంపోస్ట్ ఎరువు వాడకం మొదలైన మెలకువలతో ఇన్ని అద్భుత విజయాలు సాధించారు ఆదర్శ రైతు పెద్ద చలసాని సుబ్బారావు గారు. ❁



## 31) నూనెగింజలలో వంధ్యత్వ సమస్య పరిష్కరించిన శ్రీమతి మూల్పూరి సుజాత

కెమికల్ టెక్నాలజీ పరిశోధన సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మూల్పూరి జనార్ధనరావు దంపతులకు కృష్ణాజిల్లా ఉయ్యూరు దగ్గర వల్లూరుపాలెంలో 19-10-1961 జన్మించిన శ్రీమతి మూల్పూరి సుజాత హైదరాబాద్ యూనివర్సిటీలో ప్లాంట్ సైన్సెస్‌లో ఎం. ఎస్.సి. చేసి అత్యున్నత గ్రేడ్ సాధించి బంగారు పతకం అందుకొన్నారు. 1996లో పి.హెచ్.డి.పొందారు. ఐ ఏ ఎస్‌తో సమానమైన అగ్రికల్చరల్ రిసెర్చ్ సర్వీస్ పరీక్ష రాసి ఐసి ఎ ఆర్ అనుబంధ సంస్థ అయిన నూనె గింజల పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తగా చేరి చమురు గింజలపై ప్రత్యేక పరిశోధనలు చేశారు.

బయో టెక్నాలజీ, టిస్స్యు కల్చర్, . జెనెటిక్స్ శాస్త్రాల ద్వారా వీటి అధ్యయనం చేసి, నూనె గింజలలోని వంధ్యత్వ సమస్య పరిష్కారానికి విపరీతమైన కృషి చేశారు. పొద్దు తిరుగుడు, గడ్డిపూలు, కుసుమ నూనె గింజలపై పత్యేక పరిశోధనలు చేసి 'స్టేబుల్ మేల్ స్టెరిలిటి సిస్టం'ను అభివృద్ధి చేశారున. ఈ పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించి విశేష కీర్తి లభించింది. జెనెటిక్ ఇంజనీరింగ్ ద్వారా నూనె గింజలలో 'ఇన్ సెక్ట్ రెసిస్టన్స్' అంటే చీడ పీడలను తట్టుకొనే శక్తిని అభివృద్ధి చేసి, రైతులకు గొప్ప మేలు చేకూర్చారు.

సుజాతగారి పరిశోధనా కృషికి 'యునెస్కో బయో టెక్నాలజీ యాక్షన్ ఫెలోషిప్', నెదర్లాండ్ ప్రభుత్వ ఫెలోషిప్‌లు లభించాయి.. పరిశోధనల కోసం ఇంగ్లాండ్, అమెరికా నెదర్ లాన్స్, ఇజ్రాయిల్ మొదలైన దేశాలలో పర్యటించి అక్కడి వ్యవసాయ విశ్వ విద్యాలయాలను చూశారు. భారత్-నెదర్లాండ్ దేశాలు నూనె గింజలపై బయో టెక్నాలజీ రంగంలో చేస్తున్న కృషిలో ముఖ్య భూమిక పోషించారు. భారత్-సెర్బియా దేశాల మధ్య వైజ్ఞానిక సహకార ఒప్పందంలో భాగంగా నొవిసాద్ నగరంలో జరిగిన ప్రత్యేక

వైజ్ఞానిక సదస్సుకు ఆహ్వానం అందుకొని హాజరయ్యారు. పొద్దు తిరుగుడు విత్తనాలపై పరిశోధనకు ఆప్రభుత్వానికి చేయూతనిచ్చారు. విలువైన రిసెర్చ్ పేపర్స్ స్వయంగా, ఇతర శాస్త్రవేత్తలతో కలిసి రాసి ప్రచురించారు.

శాస్త్ర వేత్తలు ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు కష్ట నష్టాలు తెలుసుకొంటూ, వారికి లాభసాటి వ్యవసాయానికి తోడ్పడాలని ఆమె సూచించేవారు. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఐన I.C.A.R లో చేసిన పరిశోధన విజయాలకు ప్రతిష్టాత్మకమైన 'పంజాబ్ రావు దేశముఖ్ మహిళా శాస్త్ర వేత్త అవార్డ్' శ్రీమతి మూల్పూరి సుజాతగారికి 2004లో లభించి, 16-7-2005న అందుకొన్నారు. ఈ అవార్డ్ పొందిన మొదటి ఆంధ్ర మహిళా శాస్త్రవేత్త కావటం ఆంధ్రులకు గర్వకారణం.❀



## 32) క్వాసే క్రిస్టలైన్ మిశ్రమ ధాతువు రూపకర్త డా. పచ్చా రామచంద్రరావు

కృష్ణాజిల్లా కౌతవరంలో 1942మార్చి 21న నారాయణస్వామి దంపతులకు జన్మించిన డా.పచ్చా రామచంద్రరావు ఉస్మానియా యూనివర్సిటి నుంచి 1959లో బిఎస్ సి, 1961లో ఏం ఎస్ సి డిగ్రీలు పొందారు. బెంగుళూర్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో 1963లో బి. ఇ.పాసై, బెనరస్ హిందూ యూనివర్సిటిలో మెటలర్జి ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ తీసుకొని, 1968 పి.హెచ్. డి.అయ్యారు. ఇక్కడే 1964లో లెక్చరర్‌గా చేరి, రీడర్‌గా ప్రొఫెసర్‌గా పదోన్నతులు అందుకొన్నారు. శ్రీమతి సుదారావును వివాహమాడారు. ఆమె వారణాసిలో ఆంధ్రాబాంక్ ఉద్యోగిని.

అఖండ మేధావిగా అప్పటికే గుర్తింపు పొందిన రావుగారు లోహాల త్వరిత ఘనీభవ స్థితి దశలను సిద్ధాంతపరంగా, ప్రయోగాత్మకంగా నిరూపించి విలువైన సమాచారాన్ని సంపాదించారు. స్థిరమైన లోహపు ఉత్పత్తుల నమూనా తయారీ, స్వాభావిక లక్షణాల కూర్పు సంసిద్ధ పరచటం మొదలైన వినూత్న టెక్నిక్‌లను అభివృద్ధి చేశారు. మొదటగా 'క్వాసే క్రిస్ట లైన్' మిశ్ర దాతు రూపకల్పన చేసి పేరు పొందారు. తన పరిశోధనా ఫలితాలను దేశ విదేశీయ పత్రికలలో ప్రచురించారు. అనేక అంతర్జాతీయ, దేశీయ ప్రతిష్టాత్మక సంస్థలు ఆయనకు గౌరవ సభ్యత్వాలు, గౌరవ పదవులను ఇచ్చి

గౌరవించాయి. 'మెటీరియల్స్ రిసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా'లో గౌరవ సభ్యత్వం పొందారు. కలకత్తాలోని 'ఇండియన్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ మెటల్స్, ఎలెక్ట్రాన్ మైక్రోస్కోప్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్ (బెంగుళూరు) మొదలైన ప్రఖ్యాత సంస్థలలో ఆయనకు జీవిత సభ్యత్వం ఉన్నది. డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (D.I.A.T) వైస్ చాన్సలర్ అయ్యారు. హైదరాబాద్‌లోని ఇంటర్ నేషనల్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ సెంటర్ ఫర్పౌడర్ మెటలర్జీ అండ్ న్యు మెటీరియల్స్‌లో రాజా రామన్న ఫెలోషిప్ పొందారు.

1979లో నేషనల్ మెటలర్జిస్ట్స్ అవార్డ్, 1985లో శాంతి స్వరూప్ భట్నగర్ పురస్కారం, మాలవీయ మెమోరియల్ ట్రస్ట్ వారి సీనియర్ అకాడెమి అవార్డ్ రావు గారిని వరించాయి. ఇప్పటికీ బెనారస్ హిందూ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ మెటీరియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలలో నిరంతర పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. తన పరిశోధన ఫలితాలకు 16 పేటెంట్లు పొందిన మహా శాస్త్రవేత్త రావు గారు. 1993లో గోవాలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు ప్లాటినం జూబిలీ లెక్చరర్‌గా ఉన్నారు.❀



## 33) క్లోజ్ ప్యాక్డ్ స్ట్రక్చర్ రూపకర్త పద్మభూషణ్ పల్లె రామారావు

30-6-1937న కర్నూలులో కేశవరావు దంపతులకు పుట్టిన డా. పల్లె రామారావు 1956లో మద్రాస్ యూనివర్సిటి నుంచి బిఎస్‌సి, ఆనర్స్, ఆంధ్రా యూనివర్సిటి నుంచి 1957లో ఎం.ఏ. డిగ్రీలు అందుకొన్నారు. 1964లో బెనారస్ యూనివర్సిటి నుంచి పిహెచ్.డి పొందారు. అమెరికా వెళ్లి, పెన్సిల్వేనియా యూనివర్సిటిలో 1991లో డాక్టోరల్ రిసెర్చ్ చేశారు.


బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో మెటలర్జీ రిసెర్చ్ అసిస్టెంట్‌గా 1960లో చేరి, రెండేళ్ళు పనిచేసి, బెనారస్ హిందూ యూనివర్సిటి మెటలర్జికల్ ఇంజనీరింగ్ శాఖలో లెక్చరర్‌గా పనిచేసి 1967లో రీడర్, 1975లో ప్రొఫెసర్ అయి అయిదేళ్ళు పని చేశారు. 1982లో హైదరాబాద్‌లోని డిఫెన్స్ మెటలర్జికల్ రిసెర్చ్ లాబ్‌కు డైరెక్టర్ ఐ, 9 ఏళ్ళు పనిచేశారు. ఖనిజాల నుంచి లోహాలను

తయారు చేసే విధానాలను ఆధునిక పరచే ప్రయోగాలు పరిశోధనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగానూ సేవలందించారు.

లోహ సంగ్రహణ శాస్త్రం–మెటలర్జీ లో విస్తృత పరిశోధనలు చేసిన రామారావు గారు లోహాలు ఏర్పడేప్పుడు వచ్చే బీటలు, సాగుడు, పాకటంవంటి లోపాలను గుర్తించి నివారించటానికి ఎక్స్ రే ప్రక్రియను సమర్థంగా ఉపయోగించారు. లోహాలు, లోహ మిశ్రమాలలో ఉన్న అతి సూక్ష్మ నిర్మాణాలపైనా, అడ్వాన్స్ ఇంజనీరింగ్ అభివృద్ధి విషయం లోనూ అవిరామ పరిశోధనలు చేసి గొప్ప శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. 'క్లోజ్ పాక్డ్ స్ట్రక్చర్స్' (D.H.C.P.,F.E.C.-Double hexagonal Close Pcked Face Central Cubic) రూపకల్పనలో విశేష కృషి చేసి, పరిశోధన పత్రాలు వెలువరించారు. 'ట్రాన్సాక్షన్ ఆఫ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్' పత్రికకు 1987 నుంచి ప్రధాన సంపాదకులుగా పల్లె వారున్నారు. 'బులెటిన్ ఆఫ్ మెటీరియాల్ సైన్సెస్' పత్రికు అసోసియేట్ ఎడిటర్, చైర్మన్ రావుగారు. 'మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్' పత్రిక అసోసియేట్ ఎడిటర్ కూడా. జర్నల్ ఆఫ్ ప్రెషర్ వెసల్స్ అండ్ పైపింగ్, హై టెంపరేచర్ టెక్నాలజీ, ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫాటిగ్యు, సాధన మొదలైన పత్రికల పరిశోధక సంపాదక మండలి సభ్యులు.

రావుగారి కృషికి తగినట్లు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమి, ఇండియన్ అకాడెమి ఆఫ్ సైన్సెస్, ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్ సైన్సెస్, ఇండియన్ నేషనల్ అకాడెమి ఆఫ్ ఇంజనీరింగ్ సంస్థల నుంచి ఫెలోషిప్ అందుకొని, పరిశోధనలో తనకు తానె సాటి అనిపించుకొన్న మేధావి మెటల్లర్జికల్ ఇంజనీరింగ్‌లో చేసిన విశేష కృషికి ఎన్నో పురస్కారాలు అందుకొన్నారు. 1964లో పాండ్యా మెమోరియల్ మెడల్, 1971లో కామని గోల్డ్ మెడల్, 1973లో నేషనల్ మెటల్లరిస్ట్ దే అవార్డ్, 1979 శాంతి స్వరూప్ భాట్నగర్ అవార్డ్, హోమి జహంగీర్ భాభా అవార్డ్, 1986లో నేషనల్ లెక్చరర్ అవార్డ్, వాస్విక్ అవార్డ్, 1989లో మెటీరియల్సైన్స్ తరఫున I.N.S.A ప్రైజ్ పొందిన అరుదైన లోహ సంగ్రహణ శాస్త్రవేత్త రామారావు.

భారత ప్రభుత్వం రామారావుగారి అవిశ్రాంత పరిశోధనా దీక్షను గుర్తించి 1989 పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్ పురస్కారాలు అందించి సత్కరించింది. కేంద్ర ప్రభుత్వంలో ఏషియన్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శిగా, శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శిగా ఉన్నారు. పదవీ విరమణ తర్వాత, అటామిక్ ఎనర్జీరెగ్యులేటరి బోర్డ్ అధ్యక్షులుగా 1995 నుంచి 1998 వరకు మూడేళ్ళు సేవలందించారు. 1999 ఆగస్ట్‌లో హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులయ్యారు. జీవిత చరమాంకం స్వస్థలం కర్నూలులో గడిపారు. ❀



## 34) అరటిమట్టల నుంచి పొటాషియం పెర్మాంగనేట్ తయారు చేయించిన ఆర్థికవేత్త కాళీపట్నపు కొండయ్య

ప్రముఖ ఆర్ధికవేత్త, మేధావి శ్రీ కాళీపట్నం కొండయ్య 1900లో గోదావరి జిల్లాలో జన్మించారు. విజ్ఞాన ఆర్ధిక చరిత్ర శాస్త్రాలలో సాటిలేని వాడు అనిపించు కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనటం వలన వీటికి పూర్తిగా న్యాయం చేయలేక పోయారు. ఆర్ధిక రంగంపై విపులమైన అధ్యయనం చేశారు. రూపాయి మారకం రేటు ఒక షిల్లింగ్ నాలుగు పెన్నీలు ఉండాలా, లేక ఒకషిల్లింగ్ ఆరు పెన్నీలు ఉండాలా అనే సమస్యను ఆంధ్ర ప్రాంతంలో ఆయన ఒక్కరే పూర్తిగా అవగాహన చేసుకొని జాతీయ దృష్టితో వివరించిన మేధావి.

ప్రముఖ పదార్ధ విజ్ఞాన శాస్త్రవేత్త జేమ్స్ జీన్స్ రచించిన 'యూనివర్స్ అరౌండ్ అజ్' గ్రంథంలోని ముఖ్యాంశాలను 'విశ్వరూపం' పేరిట అనువదించి తెలుగు విద్యార్థులకు మహోపకారం చేశారు. అప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గాఉన్న రాధాకృష్ణన్ వీరి కృషిని మిక్కిలి ప్రశంసించి ప్రోత్సహించారు. 'విజ్ఞానం' పేర ఒక మాసపత్రిక కొంతకాలం నడిపారు.

పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో 'కెమికల్స్ లిమిటెడ్' రసాయన పరిశ్రమ నెలకొల్పి, అరటి చెట్ల మట్టల నుంచి 'పొటాషియం పెర్మంగనేట్' తయారు చేయించారు. దీనిపై విస్తృత పరిశోధనలు ప్రయోగాలు చేసి విజయం సాధించారు. కవి కోకిల దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన శాస్త్రవేత్తల కోసం ఏర్పాటు చేసిన నగదు పురస్కారం మొట్ట మొదటిసారిగా కొండయ్యగారికే ప్రదానం చేశారు. కొండయ్యగారు బెనారస్ హిందూ యూనివర్సిటిలో పరిశోధన చేస్తూ లెక్చరర్‌గా కొంతకాలం పని చేశారు. నిడదవోలులో పరిశ్రమ స్థాపన కోసం 1941లో రాజీనామా చేస్తే వైస్ చాన్సలర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇష్టపడక కొంతకాలం ఆపేసి నిర్ణయం మార్చుకోమని అర్ధించారు కూడా. కానీ పదవిని త్యజించి తాను అనుకొన్న పరిశ్రమ స్థాపించి కోస్తా జిల్లాలకు మార్గదర్శి అయ్యారు. కొంతకాలానికి ఆర్ధికంగా నష్టపోయి మూసేశారు. పరిశ్రమ దెబ్బతినటానికి కారణాలు వివిధ కోణాలలో విశ్లేషించారు.


భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నా పేరు కోసం వెంపర్లాడ లేదు. 'ముస్లిం దేశాలలో విజ్ఞాన వికాసం' అనే వీరి రచన పరమ ప్రామాణికంగా ఉండి, ఇప్పటికీ కాలదోషం పట్టలేదు. కొండయ్యగారి మరో రచన 'ఆఫ్రికా పంపకం'కు డాక్టర్ పట్టాభి సీతారామయ్య ఉపోద్ఘాతం రాశారు. 1946లో మద్రాస్ యూనివర్సిటి స్నాతకోత్సవంలో

ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు కొండయ్యగారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. స్ఫూర్తి మంతుడు, కీర్తిమంతుడు శ్రీ కాళీపట్నం కొండయ్య 1966లో 66వ ఏట మృతి చెందారు.❁



## 35) అమెరికాలో బాంక్ ఏర్పరచిన తొలి ఆంధ్రుడు జాస్తి సతీష్

శ్రీ జాస్తి సతీష్ గుంటూరులో 1959లో జాస్తి వెంకటేశ్వర్లు దంపతులకు జన్మించి, ఉన్నత విద్యలో రాణించి 1975లో అమెరికా వెళ్లి 'వేన్ స్టేట్ యూనివర్సిటి'లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి 1984లో బి.ఎస్. డిగ్రీ పొందారు. ఫెడరల్ రిజర్వ్ బాంక్‌లో ఫైనాంషియల్ సిస్టమ్స్ అనలిస్ట్‌గా ఉద్యోగం చేసి 'బాంక్ ప్రెసిడెంట్' అవార్డ్ పొందారు. 1988లో ప్రైవేట్ రంగంలో ప్రవేశించి 'నేషనల్ బాంక్ ఆఫ్ డెట్రాయిట్'లో ఇన్వెస్ట్మెంట్ బాంకర్ అయ్యారు. బాంక్ యాజమాన్య సౌజన్యంతో ఎం. బి. ఏ. చేసి, తన బాంక్‌ను మరో బాంక్‌ను మరో బాంక్ స్వాధీనం చేసుకోగా కొంతకాలం పనిచేసి, తర్వాత స్టాండర్డ్ ఫెడరల్ బాంక్‌లో చేరి బ్యాంకుల స్థాపనలో పరిశోధనలు చేశారు. అమెరికాలో భారతీయుల యాజమాన్యంలో ఉన్న అన్ని బాంకుల విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 'కీ బాంక్'లో కూడా పనిచేసి నైపుణ్యం సాధించారు. 2005లో కొత్త బాంక్ స్థాపనకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. మిచిగాన్ రాష్ట్రంలోని ఓక్ లాండ్ కౌంటి పరిధిలో ఉన్న 'నోవీ' నగరంలోఅమెరికా ప్రభుత్వ అనుమతితో 'లోటస్ బాంక్'ను 2007 జూన్‌లో స్థాపించారు. ఒక ప్రవాస ఆంధ్రుడు విదేశాలలో ఒక బ్యాంక్‌ను స్థాపించటం ఇదే మొదలు. 16వ ఏటనే అమెరికా వెళ్లి స్థిరపడి, ఆంధ్రుడిగా మొట్టమొదటి బ్యాంక్ స్థాపించిన ఘనత శ్రీ జాస్తి సతీష్‌కు దక్కింది.❁




## 36) తెలుగు-ఇంగ్లీష్, ఇంగ్లిష్-తెలుగు నిఘంటు నిర్మాత పావులూరి శంకర నారాయణ



నలభై ఏభై ఏళ్ళక్రితం శంకర నారాయణ డిక్షనరీ లేని ఇల్లు

ఆంధ్రదేశంలో ఉండేది కాదు. విద్యార్ధులకు కల్పవృక్షంగా ఉండేది. దీని నిర్మాత శంకరనారాయణ అని అందరికీ తెలుసుకాని, ఆయన ప్రముఖ గణిత శాస్త్రవేత్త, తొలి తెలుగు గణితశాస్త్ర గ్రంథ రచయిత పావులూరి మల్లన్న వంశీయుడని చాలా మందికి తెలియదు. 1860లో పావులూరి శంకరనారాయణ గోదావరి జిల్లాలో జన్మించారు. గణిత శాస్త్రంలో ఎం. ఏ.పాసై, కొంతకాలం శ్రీకాకుళంలో లెక్కల మేస్టారుగా ఉన్నారు. తర్వాత మద్రాస్ చేరి, సాహిత్యంపై అభిరుచితో M.R.A.S డిగ్రీ పొందిన తొలి తెలుగువాడుగా రికార్డ్ సృష్టించారు. మద్రాస్ ప్రెసిడెన్సి కాలేజిలో లెక్కల లెక్చరర్‌గా, మద్రాస్ యూనివర్సిటీలో పరీక్షాధికారిగా ఉద్యోగించారు. ఈకాలంలోనే తెలుగు–ఇంగ్లిష్ నిఘంటువును తయారు చేసి వెలువరించారు. తమిళభాషలోనూ అపార పాండిత్యం ఉండటం చేత తమిళ–ఇంగ్లిష్, ఇంగ్లిష్–తమిళ డిక్షనరీ కూర్చారు.

పాఠశాల బాలబాలికల కోసం ప్రణాలికా బద్ధంగా తయారు చేసుకొన్న తెలుగు –ఇంగ్లిష్ పదాల సంపుటి ఒక బృహత్ నిఘంటు అవతారం దాల్చి 1897లో ప్రచురణ పొందింది. వెంటనే ఇంగ్లిష్–తెలుగు నిఘంటువు కూడా రూపొందించి అచ్చు వేశారు. ఈ రెండు నిఘంటువులు చాలాసార్లు పునర్ముద్రణ భాగ్యానికి నోచుకొన్నాయి, కాలక్రమంలో శరీర శాస్త్ర, సామాన్య శాస్త్రాలకు చెందిన పదాలను కూడా చేర్చి అనుబంధంగా ప్రచురించారు. బ్రౌన్ నిఘంటువుల తర్వాత శంకరనారాయణ డిక్షనరీలకే అత్యధిక ప్రాచుర్యం లభించింది.

ఇంగ్లీష్ భాషలో చెప్పే భావాలన్నిటినీ తెలుగులో కూడా తప్పకుండా చెప్పవచ్చు అని నిరూపించిన తొలి నైఘంటికుడు 'పాలూరి శంకరనారాయణ'. తాను పావులూరి మల్లన వంశస్తుడనని చెప్పుకోవటం వలన పాలూరి కాస్తా పావులూరిగా మారి ఆయనకు ఒక విశేషణం అయింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు ప్రజ కూడా ఇంగ్లీష్‌లో ఆలోచించి ఇంగ్లిష్‌లోనే తమభావాలను ప్రకటించాల్సి వచ్చేది. భావావేశం కార్యదీక్ష స్ఫూర్తి, ప్రేరణ మొదలైన అంశాలతో నిమిత్తం లేని ఆంగ్లపదాలకు తెలుగు భావార్థాల అవసరం ఎక్కువైంది. అదే సమయంలో సిపి బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవాలనుకొన్న ఆంగ్లేయులకు తెలుగు నిఘంటువు కూర్చాడు. తర్వాత కొంత రూపాంతరాలు చెంది శంకరనారాయణగారి నిఘంటువులు వచ్చి అందరి కోరికా తీర్చి కరతలామలకాలని పించుకొన్నాయి.

ఒకరకంగా చెప్పాలంటే సంస్కృతానికి పాణిని, గ్రీకు భాషకు డయోనిసియస్, లాటిన్‌కు డోనాటనస్ ఆరబిక్‌కు ఆల్‌ఖలీల్ చేసిన సేవలు యెంత గొప్పవో శంకర నారాయణగారు ఇంగ్లిష్, తెలుగులకు అంతటి ఉత్కృష్ట సేవలు చేశారని విజ్ఞుల అభిప్రాయం. ఈయనకు ఖగోళ శాస్త్రంలోనూ లోతైన అవగాహన ఉన్నది. ఏది ఏమైనా శంకరనారాయణగారు తెలుగువారికి చిరస్మరణీయులు. ❁



# 37) మహోన్నత భాషా శాస్త్రవేత్త డా.కోరాడ మహాదేవశాస్త్రి

కృష్ణాజిల్లా మచిలీపట్నంలో 29-12-1921న జన్మించిన కోరాడ మహాదేవ శాస్త్రి, మద్రాస్ పచ్చయప్ప కాలేజిలో బి.ఎ. ఆనర్స్ చదివి, సిమ్లా యూనివర్సిటి రిసెర్చ్ సెంటర్‌లో 1944 నుండి రెండేళ్ళు పనిచేశారు. ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చేమ్బర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రిలో ఎకనామిక్స్ రిసెర్చ్ అసిస్టెంట్‌గా చేరి 'ఇండస్ట్రియల్ ప్రాఫిట్స్ ఆఫ్ ఇండియా' గ్రంథం రాశారు.

భాషా శాస్త్రంపై మక్కువ ఉన్న శాస్త్రిగారు 'హిస్టారికల్ గ్రామర్ ఆఫ్ తెలుగు' అనే అంశంపై పరిశోధించి పి.హెచ్. డి.పొంది, డిలిట్ కూడా అయ్యారు. 1965-68 కాలంలో అనంతపురం పిజి సెంటర్ హెడ్‌గా, స్పెషలాఫీసర్‌గా ఉన్నారు. తెలుగు భాషా స్వరూపాన్ని వివరిస్తూ విదేశీయుల కోసం 'డిస్క్రిప్టివ్ గ్రామర్ అండ్ హ్యాండ్ బుక్ ఆఫ్ మోడరన్ తెలుగు' రాసి మహోపకారం చేశారు. బాలప్రౌఢ వ్యాకరణ దీపిక, ఆంధ్ర వాఙ్మయ పరిచయం మున్నగు ప్రసిద్ధ గ్రంథాలు రచించారు. 'తెలుగుకు సరైన భాషా చరిత్ర లేదు' అని వాపోయేవారు. 2005లో 'దేశీయ పద వ్యుత్పత్తి నిఘంటువు' రూపొందించగా ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురించింది. జర్మనీలో తెలుగు నేర్చుకోనే వారికి శిక్షణ ఇచ్చిన భాషా శాస్త్రవేత్త కోరాడవారు.

అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్‌గా సేవలందించి పదవీ విరమణ చేశారు. సునీతి కుమార్ చటర్జీ, మీనాక్షి సుందరం పిళ్లే, క్షితీష్ చంద్రచటర్జీ వంటి ఉద్దండుల వద్ద శిక్షణ పొందిన మహాదేవ శాస్త్రిగారు అంతటి వారుగా ఎదిగారు. 1971లో ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్ ఏర్పడటానికి తీవ్ర కృషి చేసిన ముగ్గురిలో శాస్త్రిగారు ప్రథములు. ఎకనామిక్స్, కంపారటివ్ ఫైలాలజి, తెలుగులలో 3 పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు పొందారు శాస్త్రిగారు. 1976-78 కాలంలో శాస్త్రిగారు జర్మనీలోని కోల్న్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండాలజీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. శాస్త్రిగారు అనేక జాతీయ అంతర్జాతీయ మేగజైన్లలో చాలా విషయాలపై విపులమైన పరిశోధన వ్యాసాలూ రాశారు. బ్రౌన్ పురస్కారం అందుకొన్నారు.

శాస్త్రిగారి భార్య శ్రీమతి సరస్వతి సుగుణ వివేక వినయాలు మూర్తీభవించిన ఆదర్శ భారత గృహిణి-ఈ దంపతులకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె. 11-10-2016న 96 ఏళ్ళ వయసులో నడిచే సరస్వతి స్వరూపం శ్రీ కోరాడ మహాదేవ శాస్త్రిగారు శివమహాదేవ సన్నిధి చేరారు.❀



# 38) శాసన లిపి పరిశోధన పరబ్రహ్మ

## డా.పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి

పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి తెలుగువారు గర్వించదగిన ప్రఖ్యాత చారిత్రక, పురావస్తు పరిశోధకుడు. కాకతీయుల చరిత్రపై అనేక అధ్యయనాలు చేసి పలు గ్రంథాలను రచించారు. ప్రాచీనాంధ్ర దేశచరిత్ర- గ్రామీణ జీవనం ఈయన వ్రాసిన గ్రంథమే. పివి పరబ్రహ్మశాస్త్రిగా సుపరిచితులు.

**జీవిత విశేషాలు**

పీవీ పరబ్రహ్మ శాస్త్రి గుంటూరుజిల్లా దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామంలో పుచ్చా వెంకటేశ్వర్లు, రుక్మిణమ్మ దంపతులకు 1921 జూన్‌లో జన్మించారు. 1938లో ఓల్డ్ ఆంధ్ర ప్రెసిడెన్సీలో పాఠశాల విద్యను, 1948లో బీఎస్సీ డిగ్రీని పూర్తి చేశారు. పిఠాపురంలో వ్యాకరణ, తర్క, వేదాల్లో నిష్ణాతులైన వారణాసి సుబ్రమణ్యశాస్త్రి దగ్గర శిష్యరికం చేశారు. 1948లో పోలీస్యాక్షన్తర్వాత వరంగల్ జిల్లా జనగాంకు వచ్చి అక్కడ తెలుగుమీడియం హైస్కూల్లో హెడ్మాస్టర్‌గా చేరారు. మూడేళ్ల తర్వాత హైదరాబాదుకు వచ్చి కేశవ మెమోరియల్ హైస్కూల్లో గణితం, సైన్స్ ఉపాధ్యాయుడిగా సేవలందించారు. 1955లో బెనారస్‌హిందూ యూనివర్శిటీ నుంచి సంస్కృతంలో డిగ్రీ పొందారు. 1959లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్మ్యూజియంలో ఎపిగ్రఫీ అసిస్టెంట్ ఉద్యోగంలో చేరారు. పురావస్తుశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్‌గా వివిధ హోదాలలో పనిచేసిన ఆయన 1981 పదవీ విరమణ పొందారు. ఆయన ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖలో 25 సంవత్సరాలపాటు సేవలందించారు. ఆయన 2 వేలకు పైగా శాసనాలను పరిష్కరించారు. శాసన గ్రంథాల రచనతోపాటు చరిత్ర రచన చేసిన ఆయన భారత చరిత్రకారులకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఖమ్మంజిల్లా బయ్యారం చెరువు వద్ద లభించిన కాకతీయ శాసనాన్ని పరిష్కరించి, కాకతీయ చక్రవర్తుల వంశక్రమణికను పునర్నిర్మించారు. వరంగల్లో లభించిన శాసనం ఆధారంగా రాయగజకేసరి బిరుదు కాకతీయ చక్రవర్తులలో రాణీరుద్రమదేవికే వర్తిస్తుందని తేల్చిచెప్పారు. గణపతిదేవుడు వేయించిన బయ్యారం చెరువు శాసనం కాకతీయ చరిత్రకు ఒక ముఖ్యమైన ఆధారం. కాకతీయులు ఎలా అవిర్భవించారు, పశ్చిమ చాళుక్యుల సామంతులుగా ఎలా హనుమకొండలో స్థిరపడ్డారనే విషయాన్ని ఈ శాసనం చెప్తుంది. వెయ్యి స్తంభాల గుడి శాసనంలో రెండోప్రోలరాజు అతడి కుమారుడు రుద్రదేవునికి సంబంధించిన సమాచారాన్ని అంతకుముందు శాసన పరిశోధకులు సరిగా

వ్యాఖ్యానించలేదని ఆయన భావించారు. పీవీ శాస్త్రి ఆ శాసనాన్ని పరిష్కరించి కాకతీయ రుద్రదేవుడు క్రీ.శ. 1163లో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించడానికి దారి తీసిన పరిస్థితులను వివరించగలిగారు. పరబ్రహ్మశాస్త్రి తెలంగాణ చరిత్రకు ఇచ్చిన అత్యంత ముఖ్యమైన కానుక రుద్రమదేవి మరణానికి సంబంధించిన శాసనాన్ని పరిష్కరించడం. నల్గొండజిల్లా చందుపట్ల శాసనాన్ని బట్టి రుద్రమదేవి క్రీ.శ. 1290 నవంబరులో మరణించారని ప్రకటించారు. కాయస్త అంబదేవుని తిరుగుబాటును అణచడానికి స్వయంగా రుద్రమదేవి కదన రంగానికి వెళ్లింది. ఆ యుద్ధంలోనే 80 ఏళ్ల వయసులో ఆమె మరణించిందని చెప్పారు. కాకతీయులపై పరిశోధనకు కర్నాటకలోని ధార్వాడ్వర్శిటీ డాక్టరేట్ను ప్రదానం చేసింది.

**పరిశోధన**

కాకతీయుల గురించి, శాతవాహనుల గురించి లోతైన, నికార్సయిన అధ్యయనం చేసిన ఏకైక పరిశోధకుడు పరబ్రహ్మశాస్త్రి. వెలుగు చూడని కాకతీయ వైభవానికి సంబంధించి కొన్ని అంశాలను గుర్తించి అజ్ఞాతంగా ఉన్న శాసనాలను వెలికితీసి ప్రామాణిక గ్రంథాలను రచించారు. తెలంగాణకు గర్వకారణంగా ఉన్న చరిత్రను విశ్వవిఖ్యాతం చేసిన పండితులలో ఈయన అగ్రగణ్యుడు. గ్రామాలకు వెళ్లి అసలు చరిత్ర ప్రజల జీవన విధానంలోనే ఉందని గుర్తించి అదే తపనతో ఆ సమాచారాన్ని ఒడిసి పట్టుకుని ఏ హంగులూ లేని కాలంలో అద్భుతమైన యజ్ఞం చేశారు. శాసనాలు అన్నీ చదవగలిగిన ఏకైక వ్యక్తి ఈయన ఒక్కరేనని అనేకమందితో గుర్తింపబడ్డారు. చరిత్రనేగాక, లిపి పరిణామాన్ని కూడా వివరించి పండితులను మెప్పించిన మేధావి పరబ్రహ్మశాస్త్రి.

శాతవాహన వంశపాలన గురించి కాలక్రమణికను నిర్ధారించిన ఘనత పరబ్రహ్మ శాస్త్రిగారిదే. ఈ సందర్భంగా ఆయన “I fully claim credit for it. A smal token --trade lisence with anainskription of the picture and the period of Roman King Tibariousonone side and of Satavahana ruler Hku Sri on the other clinched the issue. Icould establish the period of Siri Satavahana, Satakarni 1, Simukha and the others there on” అని విజయగర్వంగా చెప్పారు.

బ్రాహ్మి, సంస్కృతం, తెలుగు కన్నడ శాసన లిపులను పరిష్కరించిన సంస్కృత పిహెచ్డి, చరిత్ర డాక్టరేట్శాస్త్రిగారు. 12వ శతాబ్దం వరకు తెలుగు, కన్నడాలకు ఒకే లిపిని పరిశోధించారు. గుంటూరుజిల్లా భట్టిప్రోలులో భద్రపరచిన బుద్ధుని అవశేషాలున్న 'క్రిస్టల్కేస్కేట్స్'పై ఉన్న లిపిని కూడా పరిశోధించి ఎన్నో కొత్తవిషయాలు వెలుగులోకి తెచ్చారు. బాహ్మిలిపి నుంచి తెలుగులిపి పరిణామం చెందిన విధానాన్ని విపులంగా

వివరించారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి ప్రాంతంలో విష్ణుకుండినుల పాలననాటి శాసనాలను వెలుగులోకి తెచ్చిన ఘనాపాఠీ పరబ్రహ్మశాస్త్రిగారు.

**సన్మానము**


2007లో రాష్ట్రప్రభుత్వం ఉగాది పురస్కారమందించి గౌరవించి సత్కరించింది. తెలంగాణ ప్రభుత్వ సారథ్యంలో 2014 అక్టోబరు 21 మంగళవారం ఈయనకు కిన్నెర ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూతి రామమోహనరావు చేతులమీదుగా ఘన సన్మానం జరిగింది. నిరంతర అన్వేషి, నిత్యశ్రామికుడు, విజ్ఞానఖని డాక్టరు పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూతి రామమోహనరావు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రామమోహనరావు మాట్లాడుతూ పరబ్రహ్మశాస్త్రి విజ్ఞానానికి ప్రతీక అన్నారు. పదవీవిరమణ చేసిన తర్వాత కూడా ప్రధాన స్రవంతిలో ఉంటూ శాస్త్రీయ పరిశోధన చేయడం అంత తేలిక కాదని, ప్రామాణికంగా నలుగురూ ఒప్పుకునే స్థితిలో పరిశోధనలు చేయడం, ఇంకా నిత్యాభ్యాసాన్ని కొనసాగించడం గొప్ప లక్షణమని అన్నారు. చరిత్ర కాలగర్భంలో కలిసిపోకుండా వెల్లడించి రాబోయే తరాలకు జ్ఞానాన్ని క్రోడీకరించి అందించడం తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని అన్నారు. చరిత్రపై పరిశోధనలు అంతతేలికైన విషయం కాదని, ఎంతో నిబద్ధత, జ్ఞానం ఉండాలని చెప్పారు. ఎంతో ఉన్నతమైన విలువలున్నవారు చాలామంది సమాజంలో ఉన్నారని, అలాంటివారిలో ప్రముఖుడైన పరబ్రహ్మశాస్త్రిని సత్కరించడం తెలంగాణ ప్రభుత్వం చేసిన మహత్తర కార్యమని న్యాయమూర్తి ప్రశంసించారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే సమాజానికి సేవచేసిన వారికి ఈ చిరు సత్కారం ఏర్పాటు చేయడం ఎంతో ఔచిత్యంగా ఉందని అన్నారు. వీరు తన జీవితకాలమంతా శాసన పరిశోధనలో గడిపి ఆంధ్ర చరిత్ర రచనకు ఆకరాలు అందించిన పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రి గారికి జయనామ సంవత్సర బ్రౌను పురస్కారాన్ని ప్రకటించారు. శాసనాధారాలతో కాకతీయ వంశానుక్రమణిక, నాణాల పరిశీలనతో శాతవాహన శక కాలనిర్ణయం చేసి పరిశోధకుల మెప్పు పొందారు. సంస్కృతం మీదగల పట్టుతో ఎన్నో బ్రాహ్మీలిపి శాసనాలను అవలీలగా పరిష్కరించారు. పన్నెండు గ్రంథాలు రచించారు. ఇటీవల వచ్చిన, శాసనాల్లో ఉన్న అన్నమాచార్యుల కీర్తనల పుస్తకానికి సహసంపాదకత్వం వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వము ఈయనకు లక్షరూపాయల చెక్కును బహూకరించింది. శాసన లిపి పరబ్రహ్మశాస్త్రిగారిపై కేంద్రప్రభుత్వం చిన్న చూపే చూసింది. తగిన గౌరవ పురస్కారాలందించకపోవటం పెద్ద తప్పిదమే. అనంతరం తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు చెబుతూ పరబ్రహ్మశాస్త్రి మాట్లాడారు.

హైదరాబాద్ చరిత్రకు కుతుబ్షాహీలను ఆధారంగా తీసుకుంటామని, వాస్తవానికి అంతకంటే ముందే విష్ణుకుండినుల మూలపురుషుడు మాధవవర్మకు సంబంధించిన శాసనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. మాధవవర్మకు సంబంధించిన శాసనాలను ఆధారంగా తీసుకుని హైదరాబాద్ చరిత్రచెప్పే ప్రయత్నం నేటి పరిశోధకులు చేయాలని సూచించారు. శాసనాలు రాజకీయచరిత్రకు సంబంధించి మాత్రమే కాకుండా అనేక ఆచారాలు, వ్యవహారాలకు కూడా ఆధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కొండపర్తి గ్రామంలో లభించిన శాసనంలో తమలపాకులు పుచ్చుకోవడం అనే ప్రస్తావన ఉందని, ఎలాంటి న్యాయవ్యవస్థలు లేని సమాజంలో తమలపాకులు పుచ్చుకోవడమే కట్టుబాటుగా ఉండేదని ఈ శాసనం రుజువు చేసిందని అన్నారు.

వీరు పన్నెండు గ్రంథాలు రచించారు. ఇటీవల వచ్చిన, శాసనాల్లో ఉన్న అన్నమాచార్యుల కీర్తనల పుస్తకానికి సహాసంపాదకత్వం వహించారు. సంస్కృతం, తెలుగుభాషల్లో సమాన ప్రతిభాసంపత్తులను సొంతం చేసుకున్న ఆయన ఎన్నో శాసనాలను, నాణాలను పరిశీలించి తెలంగాణ చరిత్రపై కొత్త వెలుగులు ప్రసరింపజేశారు. ఆయన రాసిన కాకతీయాస్ ఆఫ్ వరంగల్ గ్రంథం ఓరుగల్లు పాలకుల చరిత్రకు ప్రామాణికంగా నిలిచింది.

**వ్యక్తిగత జీవితం**

శాస్త్రిగారి భార్య పుచ్చా మహాలక్ష్మి, కుమారుడు పీవీ రామ్, ముగ్గురు కుమార్తెలు జయలక్ష్మి, సరస్వతి, మీనా ఉన్నారు. బ్రెయిన్ హెమరేజ్‌కు గురై హాస్పిటల్లో చికిత్స పొందుతూ–95 ఏళ్ళ వయసులో శాసన లిపి పరిశోధన పరబ్రహ్మ శ్రీ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రిగారు 2016, జూలై 27 సాయంత్రం 5.30 గంటలకు తుదిశ్వాస విడిచి పరబ్రహ్మంలో ఐక్యమయ్యారు.❁



## 39) ప్రామాణిక చరిత్ర పరిశోధకులు–భారత చరిత్ర భాస్కర శ్రీ కోట వెంకటాచలం

చరిత్ర అంటే బ్రిటిష్ వారు చెప్పింది, రాసిందే చరిత్ర అని చాలా కాలం మనం నమ్మాం. చదివాం గుడ్డిగా. కాని అసలైన చరిత్ర అది కాదు అని ఖండించి, సహేతుకంగా రుజూవు చేసి, పాశ్చాత్య చరిత్ర పరిశోధకులనూ మెప్పించి అనేక చరిత్ర గ్రంథాలు రాసి ప్రచురించి ఒకరకంగా చరిత్ర రచనలో విప్లవం సృష్టించిన వారు శ్రీ కోట

వెంకటాచలంగారు. కృష్ణాజిల్లా మేడూరు దగ్గర మధునాపురం అగ్రహారంలో 21-4-1885న శ్రీ కోట వెంకటాచలంగారు జన్మించారు. బందరు నోబుల్ కాలేజిలో చదివి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. బందరులో జాతీయ కళాశాల స్థాపనకు, అభివృద్ధికి విశేష కృషి చేశారు.

1924లో బెజవాడలో స్థిర నివాసం ఏర్పరచుకొని జీవితమంతా యదార్ధ భారతదేశ, ఆంధ్రదేశ చరిత్ర రచనకు అంకితభావంతో కృషి చేశారు. ప్రాచీన హిందూ వైజ్ఞానిక సామాజిక శాస్త్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. నలభై ఏళ్ళు ఇలా చరిత్ర పరిశోధనలో నిమగ్నమై అసలు సిసలు దేశీయ చరిత్ర, ఆంధ్రుల చరిత్ర రాసి కళ్ళు తిరిగే యదార్థాలను బయటపెట్టి చారిత్రిక పరిశోధకులకు మైండ్ బ్లాంక్ చేశారు. 1947లో 'ఆర్ష విజ్ఞాన గ్రంథమాల' స్థాపించి, పదేళ్ళ కాలంలో 12 అద్భుత గ్రంథాలు రాసి ప్రచురించారు. అందులో ముఖ్యమైనవి- మానవ సృష్టి విజ్ఞానం, బ్రహ్మాండ సృష్టి విజ్ఞానం, ఆంధ్రులెవరు? జంబూద్వీపం, కలి శక విజ్ఞానం మొదలైనవి తెలుగులో రచించారు. దేశమంతా తిరిగి ఉపన్యాసాలిచ్చి చారిత్రిక సత్యాలకు పట్టాభిషేకం జరిపించారు. 1951లో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సభలో కోటవారు "Xandrames, Sandrocottus and Sandrocyptus"లపై సాధికార పరిశోధన పత్రం రాసి సమర్పించి బ్రహ్మాండమైన ప్రసంగం చేసి ప్రశంసలు పొందారు. 1956లో ఏర్పడిన మొదటి సంస్కృత కమిషన్‌కు రెస్పాండర్‌గా ఉన్నారు.

ఆంగ్లంలో 1- The history of Vikramaditya and Shalivahana 2-The plot of Indian Chronology, 3-Chronology of Kasmir History 4-Chronology of Nepal history 5-Abe of Buddha 5-Milinda yuga Purana 6-Indian Eras మొదలైన ఆథేన్టిక్ గ్రంథాలు రాశారు. ఆంధ్ర, ఆంగ్లాలలో 23 గ్రంథాలు రాశారు. సృష్టి క్రమాన్ని ఆది నుంచి రాసిన చరిత్ర ఘనాపాఠీ కోటవారు. ప్రతి రచనా తులనాత్మకంగా పరిశీలించి పరిశోధించి పాశ్చాత్యుల అభూత కల్పనలను చీల్చి చెండాడిన చరిత్ర భార్గవ రాముడాయన. చరిత్ర గర్భంలో మరుగుపడిపోయిన అనేక అంశాలను తన కలం 'కోల'తో పైకెత్తి తీసి ఉద్ధరించిన అపర అతారమూర్తి శ్రీ వెంకటాచలం గారు. ఆయన చరిత్ర అధ్యయన పరిశోధన, పరిశీలనాలకు తలలు పండిన చారిత్రక పరిశోధకులు కాదనలేక తలలు వంచి ఉండిపోయారు. పాశ్చాత్య చరిత్రకారులతో ఆంగ్లంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి తనభావాలను వివరించేవారు. హేతుబద్ధమైన ప్రణాళికా బద్ధమైన రచనలే చేశారు కాని తానుపట్టిన కుందేలుకు మూడు కాళ్ళేఅన్నట్లు ఎప్పుడూ ప్రవర్తించలేదు. అందుకే ఆయన చెప్పింది వేదవాక్కుగా శిరోదార్యమై 'భారత చరిత్ర భాస్కర' 'విమర్శకాగ్రేసర' 'పాకయాజి' బిరుదులు సార్ధకమైనాయి. "Indian History in general and ' Andhra History in particular even very recently hve been sub-

ject to many manipulations. The entire Chronlogy in fact may be off. But Pandit Venkatachalam was the only voice decrying the propaganda that was being sowed during colonial rule. Kavi samratVishvanadha also raised his hands to support him%" అని అందుకే అన్నారు. విశ్వనాధ కోటవారి పుస్తకాలకు ముందుమాటలు రాసి విలువ పెంచారు.

1957లో వెంకటాచలం గారు 'అభినవ విరూపాక్ష పీఠం'కు పీఠాధిపతులై 'అద్వయానంద శంకర భారతీ స్వామి'గా ఆశ్రమనామ దారి అయ్యారు. చల్లా సుబ్బారాయుడు గారు అసలు తండ్రి. కోట నిత్యానందంగారు పెంపుడు తండ్రి. పట్టువదలని రచనా విక్రమార్కులై జీవిత చరమాంకంలో కూడా 'మహాభారత యుద్ధకాలం', 'శంకర పీఠముల చరిత్ర' ప్రామాణికంగా 1958–60 కాలంలో రాశారు. 15-11-1959న 74 ఏళ్ళ వయసులో చరిత్ర భాస్కర శ్రీ కోట వెంకటాచలంగారు మరణించి చరిత్ర పురుషులయ్యారు.

కోటవారి చరిత్ర ప్రకారం బుద్ధునికాలం క్రీ.పూ.1887 కాగా పాశ్చాత్యులు క్రీ.పూ 6వ శతాబ్దం అన్నారు. క్రీ.పూ 1534కు చెందిన చంద్ర గుప్తమౌర్యుని కాలాన్ని క్రీ.పూ 327కు మార్చారు. ఆదిశంకరాచార్యుల కాలం క్రీ.పూ 509 ఐతే పాశ్చాత్యులు దాన్ని క్రీ.పూ. 788కి మార్చారు. క్రీ.పూ 327 అయిన గుప్తుల యుగాన్ని క్రీస్తు తర్వాత యుగంగా తప్పుడు ఆలోచనలతో మార్చారు. ఉజ్జయిని రాజు విక్రమాదిత్యుడు, శాలివాహనుడు, అగ్నివంశ రాజులను పాశ్చాత్యులు చరిత్రలో చేర్చలేదు. ఇన్ని తప్పుల తడకలతో మనకు హిస్టరీ చెప్పారు. ప్రశ్నించకుండా ఇంతదాకా మనం దూడూ బసవన్నల లాగా నేర్చుకొన్నాం. ఈ చీకటికి వెలుగునిచ్చారు చరిత్ర భాస్కరులు వెంకటాచలంగారు.

ఆర్యుల దురాక్రమణ సిద్ధాంతాన్ని ఖండించి 'అవుట్ ఆఫ్ ఇండియా సిద్ధాంతం' ప్రతిపాదించి మ్లేచ్చరాజులు అందులో ముఖ్యంగా యవన రాజులు వైదిక కర్మలను అడ్డుకొని అక్కడినుంచి భారత వర్షంలోని వాయవ్యభాగానికి తరిమేశారని అన్నారు. అదే ఇప్పటి ఆఫ్ఘనిస్తాన్. అక్కడి నుంచి పడమరకు వెళ్లి గ్రీసులోని తూర్పు, దక్షిణ ప్రాంతాలను ఆక్రమించి ఉండిపోయారు. దీనినే ఇప్పుడు 'అయోనా' అని అంటున్నారు. ఇది యవన శబ్దానికి అపభ్రంశమైన పదం. అలా భారత విజ్ఞానం తూర్పు దేశాల నుంచి పడమటి దేశాలకు వ్యాపించిందని నొక్కి వక్కాణించారు. దీనికి ఉదాహరణలుగా గ్రీకు, భారతీయ విధానాలు నమ్మకాలు ఒకేలాగా ఉండటమే అన్నారు.

ప్రామాణిక భారతీయ చరిత్ర రచనకు కోట వారు ఋగ్వేదం, సూర్య సిద్ధాంతం, బ్రహ్మాండ విష్ణు భవిష్యత్, భాగవత పురాణాలు, కల్హణుని రాజతరంగిణి, నేపాల్ రాజవంశావలి, అనేకానేక బౌద్ధగ్రంథాలు అవలోకనం చేశారు. బాలగంగాధర తిలక్ రాసిన 'ఆర్కిటిక్ హోమ్' గ్రంథాన్ని కూడా సహేతుకంగా ఖండించారు కోటవారు.

ఇంత గొప్ప చరిత్ర పైశోధకుడైన ఆంధ్రతేజం చరిత్ర భాస్కర శ్రీ కోట వెంకటాచలంగారికి విజయవాడలో కనీసం ఒక శిలావిగ్రహమైనా స్థాపించాలని అనేకసార్లు నేను అందరికి విజ్ఞప్తి చేసినా ఎవ్వరికీ పట్టకపోవటం విచారకరం. వీరి కుమారులు డా. కోట నిత్యానంద శాస్త్రిగారు 90 ఏళ్ళకు పైబడినవారు, నాకు చాలా ఆత్మీయులు. విజయవాడలో ప్రముఖ వైద్యులు, బహుఆధ్యాత్మిక చారిత్రిక గ్రంథకర్త. వీరికి సరసభారతి రెండవ సమావేశంలోనే మా తలిదండ్రుల పేరిట సాహితీ పురస్కారం అందజేసి వారి జనకులు వెంకటాచలంగారిని సత్కరించినట్లుగా సంతృప్తి చెందాము. వీరితోపాటు అవధాన సరస్వతి డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌గారికి కూడా పురస్కారం అందజేశాము.

చాలాకాలం తర్వాత ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ కోటవారి విలువైన సేవలు గుర్తించి సుమారు ఏడు లేక ఎనిమిది ఏళ్ళక్రితం హైదరాబాద్‌లో సభ జరిపి కోటవారు చరిత్ర పరిశోధనకు చేసిన సేవలను ప్రస్తుతించి సావనీర్ ప్రచురించి వారి కుమారులు నిత్యానంద శాస్త్రిగారికి పురస్కారం అందించింది.❀



## 40) పురాలిపి శాస్త్రవేత్త, పరిశోధక శిఖామణి శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ (శాసనాల శర్మ)

’ “డిగ్రీలు లేని పాడు కాలాన పుట్టావు” అని విశ్వనాథవారి సానుభూతి పొంది ఆయన కృతిని అంకితం పుచ్చుకొన్న శాసన పరిశోధకులు పురా లిపి శాస్త్రవేత్త విజ్ఞాన సర్వస్వం ద్వారా వెలుగులోకి వచ్చిన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు మండలం ‘మినిమించిలి పాలెం’లో డిసెంబరు 9వ తేదిన శ్రీమతినాగమ్మ, భద్రయ్యగార్లకు 1891లో జన్మించారు. ఈయన గృహనామమైన మల్లంపల్లి అనే గ్రామం తెలంగాణలోని ‘పాలకూరు’కి ‘బమ్మెర’కు సమీపముననున్న గ్రామం. కాకతీయ పతనానంతరం శర్మగారి పూర్వీకులు అక్కడ నుంచి గోదావరి మండలానికి తరలివచ్చారని తెలుస్తుంది. సోమశేఖరశర్మ డిగ్రీలు లేని పండితుడే అయినా నాటికీ నేటికీ ఆంధ్ర చరిత్రకారుల్లో అగ్రతాంబూలానికి అర్హత సాధించిన పరిశోధక శిఖామణి. సాహిత్యరంగంలోను, రాజకీయరంగంలోను ప్రసిద్ధిగాంచాడు. బిపిచంద్రపాల్ ప్రసంగాల ప్రభావం ఈయన మీద ఉండటం వల్ల రాజమహేంద్రవరంలో విద్యార్థులు వందేమాతర ఉద్యమం చేపట్టారు. అక్కడే ‘దేశమాత’

పత్రికలో చేరి చారిత్రక అంశాలపై అభిరుచి పెంచుకొన్నారు.

**జీవిత విశేషాలు**

అప్పటి సాంస్కృతిక కేంద్రమైన రాజమండ్రిలో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడై పాత్రికేయునిగా తన సారస్వత జీవితం ప్రారంభించారు. కథలు, నాటకాలు, నవలలు, పద్యాలు వివిధ పత్రికలలో ప్రచురించారు. తరువాత శర్మ కార్యాచరణ స్థానం అప్పటి రాష్ట్ర రాజధాని మద్రాసు నగరానికి మారింది. ఆ రోజులలో చరిత్ర చతురాననుడుగా ప్రసిద్ధి చెందిన చిలుకూరి వీరభద్రరావుతో శర్మకు పరిచయమైంది. ఆయనకు సాయంగా ప్రాచీన కావ్యాలకు, శాసనాలకు ప్రతులు వ్రాశారు. చిలుకూరి వారి 'ఆంధ్రదేశచరిత్ర' చిత్తుప్రతికి శుద్ధప్రతి రాసిన ఘనత శర్మగారిది. తన అభిరుచికి తగ్గట్లు తనను తాను మలచుకొన్న కర్మిష్టి శర్మగారు. 'ఆంధ్రాభ్యుదయ గ్రంథమాల' స్థాపించి ఆంధ్రవీరులు, ప్రాచీన విద్యాపీఠాలు, ప్రాచీన ఆంధ్ర నౌకాజీవనం మొదలైన పరిశోధన గ్రంథాలు రాసి ప్రచురించారు. ఆనాటి భారతి మాసపత్రిక శర్మగారి రచనలేకుండా వెలువడేది కాదు అంటే అతిశయోక్తి కాదు. పత్రికకు, వారికి ఉన్న అనుబంధం అలాంటిది. వారి రచన అంటే పరమ ప్రమాణం అని యాజమాన్యం నమ్మి ప్రచురించేది. మద్రాస్‌లోని 'ఓరియెంటల్ ఇన్‌స్టిట్యూట్ వరంగల్'లోనూ విలువైన తెలుగు, ఇంగ్లీష్ వ్యాసాలు రాశారు.

అనంతరం విజ్ఞాన సర్వస్వం కృషిలో కొమర్రాజు వెంకటలక్ష్మణరావు, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, ఆచంటలక్ష్మీపతి, మరియు రాయప్రోలు సుబ్బారావు వంటి వారులకు తోడు నిలచి ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం నిర్మాతలలో ఒకడైనారు. అప్పటికి ఆంధ్రదేశంలో చరిత్ర పరిశోధన ప్రాథమిక దశలోనే ఉండేది. చరిత్ర రచనలకు మౌలిక ఆధారాలైన శాసనాలను రక్షించి, వెలుగులోకి తెచ్చి విశ్లేషించే బృహత్తర బాధ్యతను శర్మ తలకెత్తుకొన్నారు. ఒంటరిగాను, మిత్రుడు నేలటూరి వెంకట రమణయ్యతో కలిసీ నెల్లూరుజిల్లాలోను, రాయలసీమ ప్రాంతంలోనూ అన్వేషణా యాత్రలు సాగించారు. వీరిని 'శాసనాలశర్మ' అని ప్రజలు సాదరంగా గౌరవించేవారు. ఈ అన్వేషణ ఫలితంగా అశోకుని ఎర్రగుడిపాడు శాసనం, పల్లవ, తెలుగుచోడ, రెడ్డి, విజయనగర రాజుల కాలం నాటి ఇతర శాసనాలు వెలుగులోకి వచ్చాయి.

తాము సేకరించిన శాసనాలను విశ్లేషించి వివిధ అంశాలను వివరిస్తూ ఎపిగ్రాఫియా ఇండియా, భారతి, శారద, ఆంధ్రపత్రిక వంటి పత్రికలలో వ్యాసాలు వ్రాశారు. ఘంటసాల ప్రాకృత శాసనాల గురించి శర్మ వ్రాసిన వ్యాసం ఆయన మరణానంతరం ప్రచురితమయ్యింది. శాసనాలలిపిని పరిశోధించడంలోనూ అఖిల భారత పరిగణన పొందిన ఆంధ్ర చరిత్రకారుడు శర్మగారు మాత్రమే అనవచ్చును. ఏ

సమస్యనైనా భిన్న దృక్కోణాల నుండి పరిశీలించి సమన్వయ శాస్త్రీయ దృష్టితో చర్చించిన తరువాతనే నిర్ణయాలు వెల్లడించేవారు. అహదహనకర శాసనంలోని ఒక అక్షరాన్ని శర్మ 'అ'గా గుర్తించగా వేటూరి ప్రభాకర శాస్త్రి దానిని 'షజ' ('ష' క్రింద 'జ' వత్తు) అని అన్నారు. ఈ విషయమై వారిద్దరికీ ఆసక్తికరమైన వాదోపవాదాలు నడచాయి. అయితే ఎంతటి పాండిత్యమూ, పట్టుదలా ఉన్నా తన నిర్ణయాన్ని పునఃపరిశీలించి సరిదిద్దుకోవడానికీ, ఎదుటివారి సూచనలను గౌరవించడానికీ ఆయన సిద్ధంగా ఉండేవారు.

**శాసన పరిశోధనలు**

లిపిశాస్త్రంలోనే గాక ఆంధ్ర వాస్తుశిల్ప స్వభావ నిరూపణలో, ప్రతిమా స్వరూప నిర్ణయంలో శర్మ నిష్ణాతులు. అమరావతీ స్తూపము అన్న ఆయన రచన ఇందుకు తార్కాణము. మొగల్‌రాజపురంలోని దుర్గగుహలో మూలవిరాట్స్థానంలో అస్పష్టంగా ఉన్న కుడ్యశిల్పాన్ని గుర్తించి అది అర్ధనారీశ్వరమూర్తి అని సహేతుకంగా నిరూపించారు. సోమశేఖరశర్మ తన అధ్యయనాన్ని ఎక్కువగా మధ్య ఆంధ్రయుగ చరిత్రపై సాగించారు. సమస్యాభూయిష్టమైన వేంగిచాళుక్యుల కాలనిర్ణయంపై కూలంకషంగా కృషి చేశారు. కాకతీయులు అన్నా, తెలంగాణమన్నా శర్మకు ప్రత్యేక అభిమానం. ఆ ప్రాంతం రాజవంశాలకు సంబంధించి 80కి పైగా శాసనాలను లఘు వ్యాఖ్యలతో ప్రచురించారు. తన మిత్రుడు నేలటూరు వెంకటరమణయ్యతో కలిసి ఆచార్య యజ్దానీ సంపాదకత్వంలో వెలువడిన 'Early History of Deccan'లో సమగ్రమైన కాకతీయుల చరిత్రను వ్రాశారు. కాకతీయుల తరువాత సాగిన అంధకారయుగం అనుకొనే సమయం గురించి పరిశోధించారు. క్రీ.శ. 1323-1336 కాలంలో ముసునూరు కాపయ నాయకుడు, ముసునూరు ప్రోలయ నాయకుడు తురుష్క పాలకులతో స్వాతంత్ర్య పోరాటం సాగించడం, కాపయ నాయకుడు ఓరుగల్లును ఆక్రమించడం గురించి శర్మ తన Forgotten Chapter of Andhra Historyలో వివరించారు. ఈ 'ముసునూరు యుగం' రాజకీయంగా సువర్ణ ఘట్టమని శర్మగారు నిరూపించారు.

అయితే సోమశేఖరశర్మ పరిశోధనలలో అగ్రస్థానం వహించే రచన The History of Reddi Kingdom and Kondaveedu and Rajahmundry. అసంఖ్యాకమైన శాసనాలనూ, కవులకావ్యాలనూ, ముస్లించరిత్రకారుల రచనలనూ పరిశోధించి, నమ్మదగిన సమాచారాన్ని నిగ్గుదేల్చి తయారుచేసిన ఉత్తమ రచన ఇది. ఆంధ్రదేశానికి చెందిన విజయనగర, వెలమ, బహమనీ, ముసునూరు రాజ్యాల చరిత్రనూ, ఆ రాజ్యాల మధ్య సంబంధాలనూ వివరించే ఆంధ్రచరిత్ర ఇది.

శాసనములను ప్రకటించుటలో, ముఖ్యముగా వారి నిదానము, పాఠ నిర్ణయము, సంపూర్ణమైన చక్కని వ్యాఖ్య ప్రతి శాసన పరిశోధకుడును నేర్వవలసి ఉంది.

తొందరపాటు అనున ఎరుగరు. పాఠ నిర్ణయమున అక్షర విషయమున చిన్న మార్పును సుచించినవారినైనా పెద్దగా ప్రశంసించుట వారి కలవాటు. కేవలము 'భారతి'లో వారు ప్రకటించిన శాసనములు సుమారు 30; ఎపిగ్రాఫియా ఇండికాలోనివి 4- ఆంధ్రపత్రిక రజితోత్సవ సంపుటములు, తెలంగాణా శాసనములు ప్రకటించియున్నారు. ఆంధ్రదేశమునకు సంబందించిన ముఖ్యశాసనములు కొన్ని ఆంగ్లములో ఇత్రరత్రా ప్రకటించినప్పుడు వాటిని ఆయా వ్యాసకర్తల పేరనే మరల భారతిలో చక్కగా సంస్కరించి ఆంధ్రావనికి అందజేయుచుండెడివారు. శాసన పరిశోధనలో ప్రకటించిన శాసనముల సంఖ్య ముఖ్యము కాదు. వాని పాఠ నిర్ణయము, వ్యాఖ్య ముఖ్యముగ గమనించదగినవి. శర్మగారు వ్యాఖ్యలే అందుకుని దర్శనాలు.

ఆంధ్రదేశములోని మౌర్య అశోకుని బ్రాహ్మీ శిలాశాసనము మొదలుకొని ఇకక్ష్వాక, శాలంకాయన, విష్ణుకుండిన, పల్లవ, తూర్పుచాళుక్య, గాంగవంశ, కాకతీయ, మునుసూరి, రెడ్డి, విజయనగర రాజుల శాసనలిపులన్నింటినీ వారు చక్కగా చదివి పరిష్కరించారు. భారతిలో ప్రకటించిన అశోకుని రాయలసీమ, శాలంకాయన నందివర్మ పెదవేగి, వినయాదిత్యుని కర్నూలు, అరికేసరి కొల్లిపర్రు, దేవేంద్రవర్మ కంబికాయ, హస్తివర్మనర్సింగపల్లి, మునునూరి ప్రోలనాయకుని విలస శాసనములు ఆయా రాజవంశముల చరిత్రకు చాలా ముఖ్యమైనవి. ఈ శాసనముల ఆధారంగా వారనేక చక్కని చారిత్రక లఘు వ్యాసములు భారతిలో రచించారు. అందుకడపటి పల్లనుల కాలనిర్ణయము, వేంగిచాళుక్యులు, వాతాపి చాళుక్యులు, కళింగ కదంబులు, త్రిలోచన పల్లవుడు, వడ్డవారము, బౌద్ధమత పరిణామము, పాల్కురికిరికి సోమన, జక్కన కవుల కాలనిర్ణయము, కులములు కులసంఖ్య, చారిత్రక శతకములు, తంజావూరి మహారాష్ట్రభూపతులు -ఆంధ్రసాహిత్యము, యూరోపియనులు-ఆంధ్రభాషాచరిత్ర సేవ మున్నగు వానిలో ఆంధ్ర దేశ సంస్కృతికి సంబందించిన వివిధ రంగములలోని విజ్ఞాన విశేషములు కరతలామలకముగావించారు. యూనివర్సిటీ డిగ్రీలకు మించిన యోగ్యతా పత్రాలను అందుకొన్న విజ్ఞానఖని సోమశేఖరశర్మగారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో దశాబ్ద కాలం హిస్టరీ లెక్చరర్‌గా చరిత్ర, శాసన పరిశోధనలపై విద్యార్థులకు బోధించి అవగాహన కల్పించారు. రెండవసారి కూడా ఆంధ్రా యూనివర్సిటీలో 1957-63 కాలంలో పనిచేసి విద్యార్థులను చరిత్ర పరిశోధకులుగా తీర్చిదిద్దారు.

"తెలుగు విజ్ఞాన సర్వస్వం'లో మల్లమపల్లివారు 'తెలుగు సంస్కృతి' సంపుటానికి సంపాదకత్వం వహించి, తానూ అమూల్యమైన వ్యాసాలూ రాశారు.

'భారతీయ లిపిశాస్త్రము', 'ఆంధ్రదేశమున మాండలికుల పరిపాలన' అను రెండు గ్రంథములు శర్మగారి రచించాలని అనుకొన్నారు, కాని మల్లంపల్లి సోమశేఖరశర్మ 1963 జనవరి 7వ తేది 72వ ఏట విశాఖపట్నంలో మరణించారు. అందువల్ల

ఆంధ్రులకు అవి లభించె అదృష్టము పోయింది.

**సోమశేఖరశర్మ రచనలు**

అమరావతి స్థూపము, ఇతరవ్యాసములు - 1932

కొన్ని చారిత్రిక వ్యాసాలు 'ఆంధ్రభారతి' వెబ్‌సైటులో చూడవచ్చును

నా నెల్లూరుజిల్లా పర్యటన - శాసనాన్వేషణా యాత్రలలో ఎదుర్కొన్న సమస్యలు, కష్ట నష్టాలు, ప్రజల నమ్మకాలు గురించి.

Corpus of inscriptions in the Telangana District part IV (Archaeo logical series- ఆంధ్రప్రదేశ్రభుత్వప్రచురణ (1973)

సోమశేఖరశర్మ విరచితము - ఆంధ్రవీరులు - 1920

రాగతరంగిణి - విచారకరమైన చిన్న కథ - 1916 - మనోరమప్రెస్

విజయ తోరణము - రేడియో నాటికలు

❋ ఆంధ్ర సంస్కృతి తరంగిణి (Archaeological series) - 1976 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ

❋ ఆంధ్రదేశచరిత్ర సంగ్రహము - ప్రచురణ: ఆధునిక వాఙ్మయ కుటీరము, 22 దివాన్రామ్ అయ్యంగార్ రోడ్డు, మద్రాసు-7, 1948, 128 పేజీలు - వెల రూ. 1-8

రెడ్డిరాజ్యాలచరిత్ర ('హిస్టరీఆఫ్రెడ్డీకింగ్‌డమ్స్' ఆంగ్ల రచనకు ఆర్. వెంకటేశ్వర రావు తెలుగు అనువాదం)

బౌద్ధయుగము అంశంపై ఆయన రాసిన వ్యాసాలను చారిత్రక వ్యాసములు[2] పుస్తకం రూపంలో 1944లో ప్రచురించారు.

శర్మగారి పరిశోధనా వ్యాసాలు అత్యంత విలువను సంతరించుకొన్నాయి. ఇంతటి మహోన్నతమూర్తికి డిగ్రీలు లేకపోవటం విశేషం. ఏ పురస్కారాలు లేకపోవటం శోచనీయం. నేను 1963-64లో రాజమండ్రి ట్రెయినింగ్ కాలేజిలో బిఎడ్. చేస్తుండగా శర్మగారి మేనకోడళ్ళు శ్రీమతి ఇవటూరి వరలక్ష్మి, శ్రీమతి ఇవటూరి శివలక్ష్మి నాకు క్లాస్మేట్లు. శర్మగారు చనిపోయి కొన్ని నెలలే అయినందున ఆ సోదరీమణులు మేనమామగారిని పదే పదే గుర్తుచేసుకొని దుఃఖించేవారు. వారిద్దరి సౌజన్యం మరువరానిదిగా ఉండేది. ❋

## 41) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, న్యాయవాది శ్రీ దిగవల్లి వెంకటశివరావు

దిగవల్లి వేంకటశివరావుగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరిజిల్లా



కాకినాడలో ఫిబ్రవరి 14 1898న నియోగి బ్రాహ్మణులైన వెంకటరత్నం, సూర్యమాణిక్యాంబ దంపతులకు జన్మించారు. శివరావుగారు కాలికట్లో ఫస్టుఫారం చదువుతూ వుండగా వారి బావగారికి బదలీ కావడంవల్ల ఫస్టుఫారం బెంగళూరులో తిరిగి చదవటం ప్రారంభించారు. కాని మళ్ళీ బదిలీ అవుటం వల్ల 1910లో రాజమండ్రి వచ్చేసి అక్కడ మళ్లీ ఫస్టుఫారం చేరి అక్కడ నుండి ఎస్.ఎస్.ఎల్.సి దాకా వీరెశలింగం పాఠశాలలో చదివారు. 1916లో మద్రాసు ప్రసిడెన్సీ కళాశాలలో ఇంటర్మీడియట్, బి.ఎ ( 1918 -1920) తరువాత న్యాయ కళాశాలలో బి.యల్ (1920-1922) మద్రాసులోనే పూర్తిచేసి 1922 నుండి విజయవాడలో ప్రముఖ న్యాయవాదిగా ప్రసిద్ధి చెందారు. వారు న్యాయశాస్త్ర చదువులో జేరేటప్పటికే గాంధీగారు నిరాకరణోద్యమం మొదలైయుండుటయూ దేశ స్వాతంత్ర్య యోధన వారి మనస్సులో బలమైన ఆందోళన కలుగజేసినట్లునూ అతికష్టము మీద వారు న్యాయశాస్త్ర చదువు బి.యల్పూర్తి చేయట జరిగినట్లువారు 1966లో తనకు జరిగిన సన్మాన సభలో చెప్పారు.

**వంశచరిత్ర-పుట్టుపూర్వోత్తరాలు**

దిగవల్లి అనే గ్రామం కృష్ణాజల్లాలో నూజివీడు తాలూకాలో ఉన్నది. శివరావుగారి పితామహుడు దిగవల్లి తిమ్మరాజుగారి పూర్వులు దిగవల్లి దగ్గిర కొయ్యూరు గ్రామంలో వుండి, బొమ్మలూరు రమణక్కపేటలో భూములు కలిగనవారు. వారి వంశీయులు సంప్రతీకరణాలు. అంటే చుట్టుప్రక్కల గ్రామకరణ సమూహమునకు పెద్దకరణంగా మిరాస్మీ అనే హక్కు కలిగి గ్రామంలో జరిగే కార్యకలాపైలావజ్మల్ అనబడే ఫీజు వసూలు చేసుకునే హక్కుగల కరణాలు. తిమ్మరాజుగారి జీవితకాలం 1794 - 1856. వారు చిన్ననాటనే 1807 సంవత్సర ప్రాంతంల్లో కొయ్యూరు గ్రామం వదలి ఏలూరులో కొంతకాలం వుండి ఇంగ్లీషు, పార్సీ భాషలు చదువుకుని అక్కడనుండి ఉద్యోగాన్వేషణలో రాజమండ్రీకి చేరి ఇంగ్లీషువారి ఈస్టు ఇండియా కంపెనీ ప్రభుత్వంలో మొట్టమొదలుగా 1811లో రాజమండ్రి డిస్ట్రిక్టు కోర్టులో 'ఇంగ్లీషు రికార్డు కీపర్'కు అసిస్టెంటుగా ప్రవేశించి తరువాత 1820లో కాకినాడలో కలెక్టరు కార్యాలయంలో ఇంగ్లీషు రికార్డు కీపర్‌గా చేశారు. ఆ తరువాత పిఠాపురంలో శిరస్తదారుగా నియమింపబడ్డారు. వారికి కలేక్టరు రాబర్ట సన్‌గారు 1922లో నివాసగృహ నిమిత్తము 8640 చదరవు గజముల స్తళమును కాకినాడలో రాబర్టసన్పేటలో ఇచ్చినట్లు గోదావరిజిల్లా రికార్డులలో ఉంది. ఆ స్థలములో తిమ్మరాజుగారు రెండు మండువాల పెద్ద ఇంటిని

నిర్మించుకున్నారు. తిమ్మరాజుగారు 1828లో కాకినాడలో శ్రీ భీమేశ్వరాలయ గోపురం, 1931లో ఆ గుడి పూర్తిగా కట్టించినట్టుగా ఆ గుడిలోని శిలాశాసనం వల్ల తెలుస్తున్నది. 1850లో తిమ్మరాజుగారు కంపెనీ ప్రభుత్వంలో హుజూర్సిరస్తాదారుగా నెలకి రూ 250 జీతంపై పని చేస్తున్నారు. వారు చేసిన పెద్ద ఉద్యోగాల కారణంగా రాజమండ్రీ జిల్లా (తదుపరి గోదావరిజిల్లా)లో ప్రభుత్వపు రికార్డులలో తిమ్మరాజుగారిని గూర్చిన రికార్డు వుంది. పిఠాపురం జమీందారైన రావు సూర్యారావుగారు 1850లో చనిపోగా తిమ్మరాజుగారిని కంపెనీ ప్రభుత్వం వారు పిఠాపురం సంస్థానంకి కోర్ట్ ఆఫ్వార్డ్సు (Court of Wards) మేనేజరుగా నియమించారు. ఆ విధంగా వారు 1850లో రెండు ఉద్యోగాలు నిర్వహించారు. 1834లో వారు జొన్నలగడ్డ కొండయ్య కొత్తపల్లి అమల్దార్ల అన్యాక్రాంత లావాదేవిల వ్యవహారంలో తిమ్మరాజుగారు విచారణ జరిపి కలెక్టరుకు పంపిన రిపోర్టు (అప్పటి రాజమండ్రీ జిల్లా) గోదావరిజిల్లా రికార్డులో చేర్చబడియున్నది. ధవళేశ్వరం ఆనకట్ట కట్టే రోజుల్లో తిమ్మరాజుగారి పనిలో లోపం కలిగనదని ఆనకట్ట నిర్మాణ కమీషనర్ వారికి ఒక అణా జుల్మానా విధించగా తిమ్మారాజుగారి అపీలుపై జిల్లాకలెక్టరు విచారణ జరిపించి వారు నిజాయతిపరులని, తెలుసుకుని జుల్మానారద్దు చేసినట్లుగా జిల్లారికార్డులో వున్న సంగతి శివరావుగారు బయటకు తీసి వారి కథలు గాథలు పుస్తకంలో వ్రాశారు. తిమ్మరాజుగారి పనిచేసిన పదవులు కీలకమగుటవల్ల గోదావరిజిల్లా రికార్డులలో వారి ద్వారా జరిగిన ప్రభుత్వ వ్యవహారాలలో వారి గురించి ప్రత్యక్షాధారాలు కనబడతాయని శివరావుగారు చరిత్ర పరిశోధనా దృష్టితో రికార్డులన్నీ వెదకి వారి తాతగారికి సంబంధించిన అనేక సంఘటనలు సేకరించి వారి దైనిక చర్యలు, వారి కాలంనాటి విషయాలెన్నో డైరీలో వ్రాశారు. తిమ్మరాజుగారు 1856లో మరణించారు. తిమ్మరాజుగారు 1811 ఉద్యోగంలో చేరే నాటికి కాకినాడ, రాజమండ్రీ, మొగలుతుర్రు డివజన్సు కలిపి మచిలీపట్టణం కలెక్టరు క్రింద వుదేవి. గోదావరిజిల్లా అనేది లేదు. 1820లో రాజమండ్రీ జిల్లా అనేది వచ్చింది. ఆ జిల్లాకలెక్టరు ప్రధాన కార్యాలయాలు కాకినాడలోనుండేవి. ఆ సంవత్సరం నుండే వారిని జిల్లాకలెక్టరు కార్యాలయంలో ఇంగ్లీషు రికార్డు కీపరుగా నియమించారు.

దిగవల్లి తిమ్మరాజుగారి పెద్దకుమారు వెంకటశివరావుగారు (1829– 1890) మన శివరావుగారికి పెదతండ్రి. వారు పిఠాపురం దివాన్‌గా చేశారు. రెండవ కుమారుడు వెంకటరత్నంగారు (1850 –1908) మన శివరావుగారి తండ్రి. వారు తహసిల్దారుగా గోదావరిజల్లాలో అనేకచోట్ల పని చేసి కొవ్వూరులో సబ్మేజస్ట్రేటుగా 1905లో రిటైరైనారు. వారి రెండవ భార్య సంతానం మన శివరావుగారు, వారి అక్కగారు సీతాబాయమ్మగారు (బొడ్డపాటి పూర్ణయ్యగారి భార్య). శివరావుగారి తండ్రి మొదటి భార్య సంతానం ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు. శివరావుగారు 14/02/1898 తేదీన కాకినాడలో

వారి స్వగృహమందు జన్మిచారు. తండ్రిగారు తన ఆదాయమునకు మించిన ఖర్చులతో అనేక సంతర్పణలు, సమారాధనలు, దేవకళ్యాణాలు, దానధర్మాలు, బ్రాహ్మణ సత్కరణలతో క్రమ క్రమంగా ఆస్తినంత తాకట్టుపెట్టి అప్పులపాలై 1908లో పరమదించారు. అప్పటికి శివరావుగారు 10 ఏండ్లప్రాయం. ఆప్పటిదాక శివరావుగారికి విద్యాభ్యాసమే లేదు. శివరావుగారి సవతి అన్నగారు వీరికన్నా 25 ఏండ్లు పెద్ద (వారు ఉయ్యూరు జమీందారుకు 1918–1922 మధ్య దివాన్‌గా చేశారు). కాని దురద్రుష్టవశాత్తూ అన్నగారికి వారు తమ్ముడైన శివరావుగారి మీద అప్పట్లో దయకలుగ లేదు. అందువల్ల ఏడాదిక్రితమే పెళ్ళి అయిన అక్కగారి పెనిమిటి క్యాలికట్లో టెలిగ్రాఫి మాస్టరుగా నున్న బొడ్డపాటి పూర్ణయ్యగారు శివరావుగారిని వారి తల్లినీ ఆదరించి క్యాలికట్ (కేరళ రాష్ట్రం) తీసుకుని వెళ్ళారు.

**వ్యక్తిగత జీవితం**

ఆయన తల్లిగారు ద్రాక్షారామం వాస్తవ్యులు ఆలమూరు సూరయ్యగారి కుమార్తె. శివరావుగారి సతీమణి విశాఖపట్టణంకు వాస్తవ్యులు బుద్ధిరాజు మూర్తిరాజుగారి కుమార్తె కమల. శివరావుగారు వృత్తిరీత్యా 1922 నుండి విజయవాడలో ప్రఖ్యాత న్యాయవాది. అంతేకాక వారు చరిత్ర పరిశోధకుడుగా గ్రంథకర్తగా ప్రసిద్ధి. గాంధీవాది. గాందీ ప్రవేశపెట్టిన అనేక సత్యాగ్రహ ఉద్యమములో వారి సేవ విశేషమైనది. జైలుకు వెళ్ళటానికి ఏ రోజుకా రోజు సంసిధులైయ్యుండి కూడా బ్రిటిష్ ప్రభుత్వం చేసే అన్యాయమును ప్రజలకు కాంగ్రెస్సు కార్యకర్తలకు తెలిసేటట్టు ఉధృతముగా అనేక రచనలు కాంగ్రెస్సువాదిగాను వ్యక్తిగతముగాను చేశారు. నిశతమైన న్యాయవాదిగా వృత్తిరీత్యా వారు ప్రముఖులైనప్పటికినీ వారు కేవలం వృత్తికే అంకితం అయి ధనసంపాదనే లక్ష్యం చేసుకోలేదు. విద్యార్థిగా చదువుకుంటున్న రోజల నుంచే దేశచరిత్ర, స్వతంత్ర ఉద్యమాలకు తోట్పడుటకు దోహదంమైన వారి ఉపాధ్యాయుల ప్రసంగాలు, రచనలు, వారిపై ప్రభావం చూపటం వల్లంవారు వృత్తిలో ప్రవేశిస్తూనే ఆ కాలంనాటి కాంగ్రెస్సు రాజకీయల్లో పాలు పంచుకుంటూ ఇంకో ప్రక్క ఏమాత్రం సమయం వృధా చేయకుండా వారు సాహిత్య కృషిలో మునిగి తేలుతూ వుండేవారు. చరిత్రకు సంబంధించి ఇంకా వెలుగు చూడని క్రొత్త విషయాలు చదవాలి, వ్రాయాలి అనేది ఆయనకు లక్ష్యంగా వుండేది. అనేక పుస్తకాలు చదివి చారిత్రాత్మకమైన అనేక అపురూపమైన వ్యాసములు, పుస్తకములు వ్రాశారు. వారు నీతి నిజాయితీకి మరో పేరు. అవినీతి ఆటగోడుతనం సహించేవారు కాదు. కల్లా కపటం వారి దరిదాపుల్లోకి రావటానికి సాహసించేవి కావు. 1930–1947 మధ్యకాలంలో గాంధీగారి స్వాతంత్ర్యోద్యమం పిలుపులో వారు సాహిత్య, రాజకీయ, న్యాయవాద పరిజ్ఞానంతో చేసిన కృషి అపారం. ఉపన్యాసాలు

ఇవ్వటం ఉపన్యాసాలకి వెళ్ళటం వారు అరుదుగా చేసేవారు. స్వాతంత్ర్య సమరయోధులుగా ఎటువంటి గౌరవాలు సన్మానాలు స్వీకరించేవారు కాదు. తను వృత్తిరీత్య న్యాయవాదినని, జైలుకు పోలేదని కారణాలు చెప్పి నిరాకరించేవారు. వినపట్టం కొంచంగా తక్కువ కావటంతోనే 1965లోనే కోర్టుకు వెళ్లడం మానేశారు. అప్పటికి వారికి చాల పెద్ద పెద్ద కేసులు విచారణకుండేవి. ఆత్మగౌరవం వారికి సంధి పడరాని విషయం. కోర్టు మానేసినప్పటికీ వారి సలహా కోసం కక్షిదారులు వస్తూ వుండేవారు. అలాగ వారు న్యాయసలహాలు ఇస్తూ 1980 దాకా విజయవాడలోనే వుండేవారు. వారి సతీమణి కమల 1978లో పరమదించారు. 1980లో 83 ఏండ్లు పైబడ్డ తరువాత శివరావుగారు హైదరాబాదులో వారి కుమార్ల వద్ద వుండేవారు. వారు సాహిత్య కృషి మాత్రం మానకుండా జీవితాంతం చదవుతూ వ్రాస్తూ వుండి చివరకు 95 పైబడిన తరువాత 03-10-1992న భోపాల్నగరంలో "a narrative of the campaign in India which terminated the war with Tippusultan in 1792" అనే పుస్తకం చదువూతూనే వారి కుమారుని వద్ద చివరిశ్వాస వదిలారు. వారి సాహిత్య కృషే వారి జీవితచరిత్రలో చాల పెద్ద పర్వం. వారు దాదాపుగా 40 పుస్తకాలు, 400 వ్యాసాలు వాశారు. వారు వ్రాసిన వ్యాసాలు అనేక పత్రికల్లో ప్రకటితమయ్యేవి. అనేక చారిత్రక విషయములు ఎక్కడెక్కడ నుంచో త్రవ్వి బహువిధకృషితో వాటిని తెలుగువారి కోసం సరళమైన తెలుగులో మంచిశైలిలో వెలుగులోకి తీసుకుచ్చారు. శివరావుగారు తన సమకాలికులు, మిత్రులకంటే దీర్ఘకాలం జీవించారు. వారి జ్ఞాపకశక్తి అపారం. కచ్చితమైన తారీఖులు పేర్లు సంఖ్యలు వారికి కొట్టినపిండి. వారి చేతివ్రేళ్ళ మీద వుండేవి. కట్టల కట్టలుగా వ్రాసుకునియున్న నోట్సుల్లోంచి ఏ విషయంపైన కావలసినా చాల సునాయాసంగా బయటకు తీయగలిగేవారు. మొదటినుంచీ పుస్తకం చదువుతున్నప్పుడే నోట్సు వ్రాసుకోటం వారికి చిరకాలపు అలవాటు. ఆవిధంగా వారు చరిత్ర పరిశోధన చేసి వ్రాసి పెట్టుకున్న అనేక నోట్సుల కట్టలు చాల విలువైన ఖజానాలాంటివి. చరిత్ర పరిశోధకులకు చాల ఉపయోగపడగలవి ఇంకా ఉన్నాయి. వారి అముద్రిత గ్రంథములు, వ్యాసములు కూడా చాల వున్నవి. ముఖ్యంగా కథలు గాథలు 5 మరియ 6 భాగములు చాలవిలువైనవి. వెంటనే ముద్రింపతగినవి. వారు చేసిన సాహిత్యకృషి వారి పుస్తకాలు వ్యాసాలు చెప్పగలవు. న్యాయవాది వృత్తి, సాహిత్యకృషి, స్వాతంత్ర్యోద్యమములో జైలుకి వెళ్ళటం అనివార్యమైన స్థితిలో కూడా వారు వివిధ రకాలుగా చేసిన కృషి విషేంచి చెప్పదగినవి. వాటిల్లో కొన్ని క్లుప్తంగా-

1. ఆంధ్ర మద్రాసుప్రావిన్సులపై విపులమైన సమాచారము గాంధీగారి హయాంలో కాంగ్రెసు అధిష్ఠానానికి పంపిచారు
2. స్వాతంత్ర్యోద్యమములో కాంగ్రెసు కార్యకర్తలకు బోధపడేటట్లు కీలక రాజకీయ

విషయములు, ప్రజా ప్రభుత్వ విధానములు, బ్రిటిషవారు మన దేశంలో చేస్తున్న పక్షపాతపుపరిపాలన, వారు మన ప్రజలను మన దేశ నిధులను ఏవిధంగా దోచుకుంటున్నదీ మొదలగు విషయముల గురించి అనేక కరపత్రములు వ్రాశారు.

3. కాంగ్రెస్ జాతీయనాయకుల వద్దనుండి ఇంగ్లీషులో వచ్చిన కీలక సమాచార కార్యాచరణ విషయాలను తెలుగులోకి, ఆంధ్ర ప్రాంతపు కాంగ్రెస్సు నాయకులు తెలుగులో వ్రాసినది ఇంగ్లీషులోకి తర్జుమాలు.
4. కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యాచరణకు in charge for publicityగా పనిచేశారు.
5. సహకార సంస్థోద్యమంలో వారు కృష్ణాజిల్లా సహకార సంస్థకు డైరక్టరుగాను బెజవాడ సహకార భాండారు కార్యదర్శిగాను పని చేశారు.
6. న్యాయవాదిగా వారి సేవలను కాంగ్రెస్ నాయకుల గుడా. ఘంటసాల సీతారామశర్మ, ఎన్.జి.రంగా (ఆచార్యరంగా) గార్లకి వచ్చిన కేసులలో న్యాయవాదిగా వారి తరపున పనిచేశారు.
7. ఇండియలీగ్కమిషన్కు, ఖోసలాకమిషన్ (కృష్ణారివర్)కూ తను వ్రాసిన మేమోరాండ సమర్పించారు.
8. ప్రజాసేవ సంస్థల్లో, న్యాయాలయాలలో ఇబ్బంది ఎదుర్కొన్న సందర్భములలో అధికారులతో స్పందించి నివారణకు చర్యలు చేపట్టారు.
9. కేవలం తన పుస్తకాలే కాకుండా గొప్పపండితులైన వేలూరి శివరామ శాస్త్రిగారు, భావకవి బసవరాజు అప్పారావుగార్ల పుస్తకాలు ముద్రంప చేశారు.
10. తన మిత్రులైన వారి కోరికపై వారి పుస్తకాల సవరణలకు సహాయపడ్డారు.
11. ఆంధ్ర ప్రభుత్వము వారు వారి జ్ఞాపకాలను రికార్డు చేసారు. ఆవిధంగా వారు చేసిన కృషి వివరాలు వారి సాహిత్యకృషితో జత పర్చటమైనది.

"Family History and diary of chronological events" అని పేరుతో ఒక పెద్ద డైరీలో 1815 నుండి వారు తన సొంత విషయాల్తోపాటుగా ఆ కాలం నాటి గోదావరి ప్రోవిన్సు, పిఠాపురం జమీందారీ ఎస్టేటు పరిసర ప్రాంతాలకు సంబంధించినవి కూడా వ్రాశారు. ఎందువలనంటే వారి పితామహులైన దిగవల్లి తిమ్మరాజుగారు ఆ కాలంలో రాజమండ్రి–కాకినాడ– పిఠాపురం (ఆనాటి రాజమండ్రీ జిల్లా)లో కంపెనీ ప్రభుత్వమువారి ఉన్నతోద్యోగి (1820లో ఇంగ్లీషు రికార్డు కీపర్ తరువాత 1850లో హుజూర్సిరస్తదారు). వారి పితామహుని కాలంనాటివి గోదావరిజిల్లాకి, పిఠాపురం జమీందారీకి సంబంధించిన ప్రభుత్వ రికార్డులు, రెవెన్యూ రికార్డులు నుంచి శివరావుగారు బహుముఖ కృషితో సంపాదించి వ్రాశారు. వారి తండ్రిగారి కాలం 1850 –1908 మరియు తన జీవితకాలం 1898–1992 మధ్యకాలంలోని సంఘటనలు శివరావుగారి డైరీలో వ్రాశారు.

1923 నుండి 1947 మధ్యకాలంలో కృష్ణాజిల్లాలో ముఖ్యంగా బెజవాడలో గాంధీమహాత్ముని సహాయ నిరాకరణోద్యమము ఉప్పు సత్యాగ్రహము మొదలగు స్వాతంత్ర్య పోరాటమునకు సంబంధించిన ఉద్యమాల సంఘటనలు చాలా విపులంగా వ్రాసుకున్నారు. అంతేకాక తన డైరీలో 'Reminiscences' అని పేరుతో వారికి ప్రీతికరమైన విషయాలపై విశదంగా అనుభవాలు జ్ఞాపకాలు వ్రాశారు. ఉదాహరణకు వారి రాజమండ్రీలో 1910–1916 మధ్య అనుభవాలు, మద్రాసులో 1916 – 1922 ప్రెసిడెన్సీ కాలేజీ, విక్టోర్యాహాస్టలు జ్ఞాపకాలు వ్రాసుకున్నారు. వారి సమకాలీకులు విక్టోర్యాహాస్టల్లోనున్న ఇంజనీరింగ్, వైద్య, సాహిత్యము, న్యాయవిభాగపు విద్యార్థులు తెలుగువారు వారి వారి జీవిత కాలాంతరమూ శివరావుగారితో ఉత్తర ప్రత్యుత్తరాలు, రాకపోకలు వుండేవి. అటువంటివారి కొందరి పేర్లు చెప్పక తప్పదు: అడవిబాపిరాజు, వెలిదండ్ల హనుమంతరావు L.M&S, డా. చాగంటి సూర్యనారాయణ MBBS, డా. దండు సుబ్బారెడ్డి M.D, యల్లాప్రగడసుబ్బారావు L.M&S.,ఆనీ. ఈ (U.S.A), గోవిందరాజుల వెంకట సుబ్బారావు, డా. అమంచర్ల శేషాచలపతిరావు, కె.ఎల్.రావు (కానూరి లక్ష్మణరావు) M.Sc., ఆనీ.D. (కేంద్రమంత్రిగా చేశారు) టి. యస్అవినాశలింగం (మద్రాసు రాష్ట్రమంత్రిగా చేశారు), యమ్. భక్తవత్సలం (మద్రాసు రాష్ట్రముఖ్యమంత్రిగా చేశారు) కోకా సుబ్బారావు (భారత ప్రధన న్యాయమూర్తిగా చేశారు) పోతాప్రగడ శ్రీరామారావు, (తణుకులో న్యాయవాదిగా చేశారు)

**సాహిత్య కృషి**

వృత్తిరీత్యా శివరావుగారు న్యాయవాదైనా వారు సాహిత్యాభిలాషి. వారి జీవితం సాహిత్యకృషికే అంకితం. శివరావుగారి సాహిత్యాభిరుచి చిన్ననాటి నుండే. పద్నాల్గెండ్ల ప్రాయంలో రెండవ ఫారంలో చదువుతుండగా 1912లో వీరేశలింగంగారి సతీమణిగారి స్మారకోత్సవం శివరావుగారి ప్రార్థన భక్తచింతామణి పద్యాలుతోటి ప్రారంభం అయింది. అప్పట్నుండీ రాజమహేంద్రవరంలో సారస్వత సభలలో బాలుడైన శివరావుగారు చదవే భక్తచింతామణి పద్యాల ప్రార్థనతో ప్రారంభించటం పరిపాటి. వారు. 3 వ ఫారం చదువతున్నప్పుడు చిలకమర్తివారి రామచంద్ర విజయమును పూర్తిగా వ్రాసినందుకు వారి క్లాస్మాస్టారు భక్తచింతామణి (3వ సంకలనం) పుస్తకమును బహుకరించారు. ఆరేళ్ల తరువాత, 1919లో భక్తచింతామణి రచించిన వడాది సుబ్బారాయుడుగారే స్వయంగా వారి చేతిదస్కత్తుతో భక్త చితామణి 8వ సంకలనమును శివరావుగారికి బహుకరించారు. 1913లో ఆంధ్రభాషాభివర్ధిని (చిలకమర్తివారు స్థాపించిన సారస్వతసభ)లో సభ్యులుగా చేరారు. 1914లో శివరావుగారి వ్యాసం 'స్త్రీవిద్య' ఆలమూరు వెంకటరాజుగారి వ్యాసంతోపాటు గృహనిర్వాహకము అను చిన్న

పుస్తకములో ముద్రింపబడింది. 1914లో ఆంధ్రభాషాభివర్ధనీ సమాజము వార్షికోత్సనము అధ్యక్షుడుగా చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, కార్యదర్శిగా అద్దంకి సత్యనారాయణశర్మ గారు, సభ్యులుగా మైనంపాటి నరసింహరావు, అడవి బాపిరాజు, బంధా వీరనారాయణదేవు, గుడిపాటి సూర్యనారాయణ, బోడపాటి సత్యనారాయణ, ఈరంకి నరసింహము, సూరంపూడి కనకరాజు, దిగవల్లి వెంకటశివరావు, పోణంగిపల్లి సత్యనారాయణ, చింతపెంట వెంకటరమణయ్య, వాసిరెడ్డి వీరభద్రరావు, కవికొండల వెంకటరావు తదితరులు ఆ వార్షికోత్సవాల సమావేశాలకు అనేక ప్రసిద్ధ పురుషులు అధ్యక్షత వహించారు. వారిలో కొందరి పేర్లు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, శ్రీపాద కృష్ణమూర్తిగారు, చిలుకూరి వీరభద్రరావుగారు, వంగూరి సుబ్బారావుగారు, చెలికాని సుబ్బారావుగారు, నాళం కృష్ణారావుగారు, వడ్డాది సుబ్బారావుగారు, కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు. అలా 1914లో జరిగిన సమావేశంలో శివరావుగారు స్త్రీ విద్య మీద ప్రసంగించారు. ఇంకోసారి 'హిందూ మహాజనుల మత సభ, అనబడిన సమావేశంలో కందుకూరి వీరేశలింగంగారు కూడ హాజరైవున్నప్పుడు శివరావుగారు రామానుజాచారి పాత్ర వహించి తను రచించిన పద్యం చదవగా వీరేశలింగంగారు చాల ప్రసన్నులైయ్యారు. 1915-1916 సంవత్సరంలో SSLC క్లాసులో ఇంగ్లీషు పరీక్షలో ఉన్నత మార్కులుతో 4 సెక్షన్ల మీద మొదటిస్థానంలో నిలిచినందుకు వారి క్లాస్ మాస్టారు గజవల్లి రామచంద్రరావు M.A గారు Life of Gladstone by John Morley 3 volumes బహుకరించారు. రాజమండ్రీ జ్ఞాపకాల్లో వారి డైరీలో చిలకమర్తివారికీ శ్రీపాదకృష్ణమూర్తి గారికి ఒకరి మీద ఒకరు ఎద్దేవ పుర్వక వాదోపవాదాలు జరుగుతూ వుండేవని వారి డైరీలో రాజమండ్రీ జ్ఞాపకాలలో వ్రాసుకున్నారు. 1916లో మద్రాసు ప్రసిడెంసీ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతుండగా 'హత్యాఛాయ' అను నవల తెలుగులో వ్రాశారు. ఆ నవల ఆధారంగానే 1929లో నీలాపనింద అను పుస్తకము ప్రచురించారు. 1918లో ఇంటర్మైనల్యుడగా మద్రాసు రాజధాని కాలేజీ తెలుగు విద్యార్థుల ఆంధ్రభాషావర్ధని సమాజం తరపున శివరావుగారు ఆంధ్రవాణి అనేటివంటి చేతివ్రాత పత్రికకి సంపాదకులుగా వుండేవారు. ఆ పత్రికలో 'విదువము' అనే పేరుతో వ్రాసిన సంపాదకీయ ప్రచురణను చాలమంది అభినందించారు. శ్రీ నూతక్కి రామశేషయ్యగారు (తదుపరి జయపూరు దివాన్గా చేశారు) చాల అభినందించారు. బహ్మశ్రీ వావిలకొలను సుబ్బారావుగారు ఆ చేతివ్రాత పత్రిక అభిమానులు. అదేకాలంలో 1918లో శివరావుగారికి మద్రాసు సాధు సంఘంవారు శివరావుగారు వ్రాసిన 'రాజభక్తి' అను వ్యాసమునకు రజత పతాకం బహుకరించారు. ఆ పతకం మద్రాసు జిల్లాకలెక్టరుగారు ప్రోగ్రెసి వ్యూనియన్నాలు జరిగిన బహిరంగసభలో బహుకరించారు. 1919లో శివరావుగారు బి.ఏ చదువుతుండగా శ్రీకృష్ణదేవరాయలు మీద వ్రాసిన వ్యాసం ఎమ్.పి

శర్మగారు మద్రాసులో సంపాదకులుగా వున్న విద్యా విశాఖ పత్రికలో ప్రచురించబడింది. 1919–1920 సంవత్సరంలో శివరావుగారు వ్రాసిన ఆత్మవిశ్వాసము అను వ్యాసమునకు మద్రాసు రాజధాని కాలేజీవారు చిరకాలంగా ప్రతీ ఏటా 1875 నుంచీ ఇస్తూ వచ్చిన రూ.20 బౌరదల్లన్నబహుమతి 1919 సంవత్సంలో శివరావుగారికి వచ్చింది. అంతకుపూర్వం ఆబౌరదల్లన్నబహుమతిని పొందిన వారిలో 1875లో తల్లాప్రగడ సుబ్బారావు (1850–1890) (సుబ్బారావుగారు మద్రాసు థియోసఫికల్సొసైటీకి శక్రటరీ చేశారు, అనిబిశంటు కన్నా ముందు). తరువాత 1891లో వేపా రామేశం గారికి (వేపా రామేశంగారు మద్రాసు హైకోర్టు చీఫ్జస్టిస్చేశారు) పానుగంటి రామారాయణిం గారికి in 1892, పెద్దిభోట్ల వీరయ్యగారికి 1894 and దాసు విష్ణురావు గారికి 1895లోను వచ్చినట్లుగా శివరావుగారి డైరీలో వ్రాసుకున్నారు. చిన్ననాటి నుండి వారు గాంధీగారి సత్యాగ్రహ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటానికి వారి ఉపాధ్యాయుల ప్రేరేపణ వారి మనస్సుకు బాగా నాటుకున్నాయి. 1913–1914 సంవత్సరం పాఠశాల విద్యార్థిగా నుండగనే రాజమండ్రీలో వారు గాంధీగారు దక్షిణాఫ్రికాలో చేసే సత్యాగ్రహ ఉద్యమ సహాయానికి నిధులు పోగుచేశి పంపిచారు. 1920లో లా కాలేజీలో జేరేటప్పటికే గాంధీగారి సహాయ నిరాకరణోద్యమము కొనసాగుతుండటం వారి మనస్సు ఆందోళనకు గురై స్వాతంత్ర్య పోరాటంలో తనుకూడా పాలుపంచుకోవాలనే ఒక గట్టి సంకల్పం రావటం జరిగింది. వారు ఎలాగోలా కాలేజీ చదువు పూర్తిచేసుకుని బయటపడుతూనే కాంగ్రెస్ రాజకీయాల్లో తన శక్తికొలది బాధ్యతలు నిర్వహించారు. లా కాలేజీలో జేరబోయేముందు 1919 సంవత్సరం ఎండాకాలపు శలవలకి శివరావుగారు బొంబాయికి వెళ్లారు. అవి రౌలట్బిల్లు తిరస్కారానికి తీవ్ర ఆందోళన చేస్తున్న రోజులు. ఆక్కడ బోంబే క్రానికల్పత్రిక (బి.జిహర్నిమన్సంకలనం చేసే పత్రిక) సత్యాగ్రహ ఉద్యమాన్ని చాల అనుకూలంగా ప్రచురించేటటువంటి పత్రిక (ఆ కారణంగా హర్నిమన్నుకు దేశాంతర శిక్ష విధించారు deported) శివరావుగారు ఆ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు, విశేషాలు కత్తిరించి ఒక ఫైల్లో అతికించుకుని తిరుగు ప్రయాణంలో బెజవాడకు వస్తుండగా ఒక సిఐడి పోలీసు రైలుబండిలోకి వచ్చి ఆ ఫైలు తనతో అట్లా తీసుకునువెళితే తంటాల్లో పడతావని హెచ్చరించాడుట. మద్రాసులో లా చదువుతూ వుండగనే 1920 నవంబరులో లియోటాల్సాయి, రంబీంద్రనాద్ రచించిన 23 కథలు 'కోడిగృడ్డంత వడ్లగింజ, మేము మీకు పట్టముగట్టి తిమి, పధ్నాలుగేండ్ల ప్రాయము' అను 23 కథలు వారు తెలుగులో వ్రాసిన వ్యాసాలు ఆంధ్రపత్రికలో ప్రచురితమైనవి. 1891లో దాసు కేశవరావుగారు బెజవాడలో నడుపుచున్న జ్ఞానోదయము అను వారపత్రికలో 1922 ఆ ప్రాంతములో శివరావుగారు రచించిన వ్యాసములు హైందవ నాటకరంగము, హైందవ వనోద కథలు అను రెండు వ్యాసములు ప్రచురితమైనవి.

దస్త్రం:చళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు pdf

**దిగవల్లి వేంకటశివరావు చెళ్ళపిళ్ళ వేంకటశివరావుకు వ్రాసిన ఉత్తరం-**

1922 నుండి న్యాయవాది వృత్తితోపాటు సాహిత్యం, స్వాతంత్ర్యపోరాటం 1922లో న్యాయవాదివృత్తిలో ప్రవేశిస్తూనే వారు ఒకప్రక్క గాంధీగారి ఆధర్వాన జరిగే జాతీయ ఉద్యమాల ఆందోళనల దిశా నిర్దేశాల ప్రకారం కృష్ణాజిల్లాలో జరిగే ఆందోళనకు మద్దత్తుగా కృషి చేయటం ఇంకొకప్రక్క ఏమాత్రం సమయం వృధా చేయకుండా సాహిత్యకృషి చేయటం న్యాయవాది వృత్తితోపాటు గణనీయం. వారు చేసిన సాహిత్యకృషి ప్రశంసనీయము. బెజవాడలో నున్న రామమోహన లైబ్రరీలోనున్న చరిత్ర సాహిత్యం మీద వున్న అనేక పుస్తకాలు చదవటమేకాక మద్రాసులోని కొన్నెమరా లైబ్రరీ నుండి తనకు కావలసిన పుస్తకాలు ఇంటికి తెప్పించుకునే ఏర్పాటు రామమోహనలైబ్రరీవారి ద్వారా చాలా సంవత్సారలుగా శివరావుగారికి వుండేది. ఆవిధంగా వారు అనేక పుస్తకాలు మద్రాసు నుండి తెప్పించుకును బహువిధ కృషిచేసి అనేక చారిత్రాత్మక విషయాలు తెలుగువారి కోసం అనేక పుస్తకాలు వ్యాసాలు వ్రాయగలిగారు. 1922 బియల్ ఆఖరి సంవత్సరంలో వుండగనే ఆంధ్రుల సాంస్కృతిక చరిత్ర అనే వారి వ్యాసం బొంబాయిలోని తెలుగు సమాచార్ అనే పత్రికలో ప్రచురుతమైనది. పట్టా పుచ్చుకుని జూన్ 1922లో బెజవాడలో న్యాయవాది వృత్తిలో ప్రవేశించిన తరువాత శ్రీ కురుగంటి సీతారామయ్యగారు M.A (was Head Master) నడుపుచున్న విద్యార్థి అను పత్రికలో శివరావుగారి వ్యాసములు (1) భారతీయుల లలిత కళలు (2) జాతీయ విద్య ప్రచురితమైనవి. 1923-24లో 'చిన్నకథలు', 'మనదారిద్ర్యము', 'తెల్మా (నార్వే దేశపు నవలాధార కధ) అను వ్యాసములు శ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారు బెజవాడ నుండి ప్రచురించే స్వరాజ్య పత్రికలో ప్రచురించబడినవి. 1922లో ప్రెసిడెంసీ కాలేజీలో వ్రాసిన పోటీ వ్యాసము పోతన-వేమనుల వారి కాలము, కృతులునకు శివరావు గారికి 1924 పొవెల్మోరహెడ్ప్రాదేశిక భాషల బహుమతి రూ.150 ఇచ్చారు. ఈ వ్యాసమునే ఆధారంగా చేసుకుని 1924లో పోతన వేమనల యుగము అనే పుస్తకమును ప్రచురించారు. ఆ పుస్తకము వావిలకొలను సూరయ్యగారు, కొడాలి ఆంజనేయులుగారు నడిపేటటువంటి శారదా భాండారు ప్రెస్సులో ముద్రితమైనది. 1923లో కాకినాడ కాంగ్రెస్సు సదస్సుకు శివరావుగారు కూడ వాలంటరీ భాద్యతలో వెళ్లారు. 19/08/ 1922 టంగుటూరు ప్రకాశంగారు ఉత్తరం వ్రాసి వారి స్వరాజ్య పత్రికకు స్పెషల్ కరంస్పాండెంటుగా వుండమని వ్రాశారు. అందుకు అంగీకరించిన శివరావుగారు 1922 కాకినాడ కాంగ్రెస్సుకు వచ్చిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారిని ఇంటర్వ్యూచేసి స్వరాజ్యకి పంపిన రిపోర్టు ప్రచురితమైనది. 1925లో వేలూరి సత్యనారాయణగారి పుస్తకం బౌద్ధ మహాయుగంలో శివరావుగారి సాహిత్యకృషిని గూర్చి చెప్పారు. ఆదే

సంవత్సరంలో కాశీనాధుని నాగేశ్వరరావుగారు సింగరాజు వెంకటసుబ్బారావుగారింట్లో వుండగా డా. ఘంటసాల సీతారామశర్మగారు శివరావు గారికి మొదటిసారిగా కాశీనాధుని నాగేశ్వరరావుగారిని పరిచయం చేయగా వారు శివరావుగారిని తమ భారతి మాసపత్రికకు వ్యాసాలు వ్రాస్తు వుండమని అప్పట్నుంచీ భారతిని శివరావుగారికి కాంప్లిమెంటరీగా పంపించే ఏర్పాటు కూడా చేశారు. రాజమండ్రీలోని హితకారణి స్కూలుకు పూర్వవిధ్యార్థుల సంఘం కోరికపై 1925 వార్షికోత్సవంకు శివరావుగారు అధ్యక్షత వహించారు. అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రేరేపణపై శివరావుగారు 1927లో 'దక్షిణాఫ్రికా' అనే పుస్తకం ప్రచురించారు. ఆ పుస్తకమును మహామత్మాగాంధీ గారికి అంకితమివ్వడానికి గాంధీగారి అనుమతి కోరుతూ వ్రాయగా గాంధీగారు శివరావుగారికి స్వయంగా చేతో జవాబు వ్రాశిన పోస్టుకార్డులో వ్రాసిన వాక్యాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

To 26-02-1927

D.V.Siva Rao
Dist Court Vakil
BEZWADA
MADRAS PRESIDENCY

Dear Friend,

I have your letter. I have no objection to your dedicating your work to me provided that you do not state anywhere that the dedication is with my permission for I do not want to give permission about a thing I do not know as I have no opportunity of knowing; for even if you offered the manuscript to me I shall not have time to get it read to me

Yours Sincerely
M.K.Gandhi

శివరావుగారి సాహిత్య, రాజకీయ రంగాలలో అభిరుచి కలగడానికి విద్యార్థి దశనుండే వారి అధ్యాపకుల బోధనలు, గొప్ప పుస్తకాలు వారి జాతీయభావాలను చిగుర్చి స్వతంత్రపోరాటానికి దోహదం చేశాయి. 1920లో వారు లా కాలేజీలో జేరిన సంవత్సరం గాంధీగారి సహాయ నిరాకరణోద్యమం అప్పటికే జోరుగా సాగుతున్న రోజులు వారి మనసు కలవరపరచసాగింది. న్యాయవాది చదువు దైవాధీనంగా పూర్తిచేసుకుని బయటపడుతూనే స్వతంత్ర పోరాట సమరాటం అనేక విధాలుగా తను పాలు పంచారు. 1966లో వారి సన్మానసభలో మాట్లాడుతూ ఇట్లా చెప్పారు "I read Savarkar's war of Independence in 1929 and had no sleep for three nights" ఆ

విధంగా అనేక సందర్భాలలో వారి మనస్సుమీద స్వతంత్ర పోరాటానికి ప్రేరణ కలిగింది. 1927 డిశంబరు 2న బహ్మశ్రీ వేదం వెంకట రామశాస్త్రిగారు అప్పటికి బెజవాడలోనున్న ఆంధ్రవిశ్వవిద్యాలయ కాన్వోకేషనుకు వచ్చియుండగా బెజవాడ మ్యునిసిపల్ కౌన్సిల్వారు శాస్త్రిగారిని సన్మానించటానికి సభ ఏర్పాటుచేసి శివరావుగారిచే వ్రాయించిన సన్మానపత్రం శాస్త్రిగారికి ఇచ్చారు. 1929లో కో ఆపరెటివ్ సొసైటీ న్యూస్ అను పత్రికలో శివరావుగారు 'భారతదేశ దారిద్యము' అను వ్యాసము వ్రాశారు. ఆ వ్యాసమును ఆధారము చేసే 'నిర్భాగ్యభారతము' అను వ్యాసము కృష్ణాపత్రికలో ప్రచురించారు. 1930లో పశ్చమ కృష్ణాజిల్లా న్యూస్వారు శివరావుగారు రచించిన అనేక చిన్నపుస్తకములను ప్రచురించారు. పశ్చమ కృష్ణాజిల్లా మహా సంఘంవారు రాజకీయ పరిజ్ఞానము అను పేరుతో చాల చిన్నపుస్తకములను ప్రచురించారు. వాటిలో శివరావుగారు వ్రాసినవి ఆరు పుస్తకములు ప్రచురించారు. ఆంధ్ర గ్రంథాలయం వారు ముద్రించారు. అందులో మొదటిది 'సత్యాగ్రహ చరిత్ర' 12/03/1930 తేదీనాడు వెలువడింది. రెండవది 'నిర్భాగ్య భారతము' 6/04/1930 నాడు వెలువడింది. అలాగ మిగత నాలుగూ దరిద్ర నారాయణీయము, సత్యాగ్రహ భూమి, సత్యాగ్రహ విజయము, పంచాజ్ఞా యుగము ఒకదాని తరువాత ఒకటిగా వెలువడ్డాయి. ఈ 'రాజకీయ పరిజ్ఞానము' అను ప్రచురణలను బ్రిటిష్ ప్రభుత్వమువారు 1933 నవంబరులో నిషేధిచారు. 1933లో సహకార వస్తు నిలయము, అధినివేశ స్వరాజ్యము (Dominion Status ), and భారతదేశ స్థితిగతులు' అను చిన్న చిన్న పుస్తకములను ప్రచురించారు. వారి అధినివేశ స్వరాజ్యము చాల ప్రఖ్యాతి గాంచింది. 1934లో ఆచార్య ఎన్జి రంగాగారు నిడుబ్రోలులో రైతుబడి నొకదానిని స్థాపించారు. ఆ రైతుబడిలో శివరావుగారి పుస్తకాలును పాఠ్యపుస్తకాలుగా పెట్టారు. రంగాగారు శివరావుగారిని నిడుబ్రోలు వచ్చి అందులో విజ్ఞాన సాధనకై వచ్చే రైతాంగానితో సంభోదించమని ఆహ్వానించారు. కానీ శివరావుగారు వెళ్లటానికి వారి సమయం చాల లేదు. శివరావుగారు 1939 నుండీ బ్రిటిష్యుగ చరిత్రమీద పరిశోధన ప్రారంభించి తీవ్రకృషి సల్పి అనేక వ్యాసములు వ్రాయటం ప్రారంభిచారు. అలా వారు వ్రాసిన వ్యాసాలు అమృత సందేశము [immortal Message]లో ప్రచురించారు. ఆ పత్రిక బెజవాడలో సివిరెడ్డి మరియు డి. యస్శర్మగార్లు సంకలనం చేశావారు. అదే పత్రికలో శివరావుగారివి ఇంకో రెండు వ్యాసాలు– "hristianization of India" మరియు"Hindu Muslim Civilization" అనే రెండు ఆంగ్లభాషలో వ్రాసిన వ్యాసములను 1939–1940లో అమృత సందేశంలో ప్రచురించారు. ఆంధ్రమహాసభ వారు ఆంధ్రదేశచరిత్ర వ్రాయించటానికి రచయితల సంఘం ఏర్పరిచారు. అందులో శివరావుగారిని సభ్యులుగా నియమించారు. అట్లా నియమించినట్లుగా ఆంధ్రపత్రికలో వెల్లడైనది కూడా. 04/11/1943 తారీఖునాడు

చిలకమర్తివారు శివరావుగారికి జాబువ్రాస్తూ వీరి సాహిత్యకృషి ప్రశంసించారు. 13/04/1945 తేదీన శ్రీ ప్రణవానందవారు శివరావుగారికి స్వయముగా గాయత్రీ మంత్రార్థవివిరము తెలియపరిచారు. ఆ రోజులలో 1930 నుండి 1947 దాకా వారికి చాల ప్రముఖుల వుత్తరాలు వ్రాసియున్నారు. అప్పట్లో వారికన్నా చాల పెద్దవారు వ్రాసిన ఉత్తారలలో గజవల్లి రామచంద్రరావు, వడ్డాది సుబ్బారాయడు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, వావిలకొలను సుబ్బారావు, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి, మాడపాటి హనుమంతరావు, అయ్యదేవర కాళేశ్వరరావు మొదలగు ప్రముఖులు. వారి సమకాలీకులైన సాహిత్యవేత్తలు ఇంకా చాలామంది వారితో తరుచు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లుగా తెలుస్తున్నది. ఇక్కడ వారి పేర్లివ్వటం సాధ్యమైన విషయం కాదు. 1930–40 మధ్యకాలంలో వారు సహకార సంస్థలకు సంబందిచిన పని కూడా చేశారు. కృష్ణాజిల్లా సహకారబ్యాంకు, సహకార సంస్థ నిబంధనలు, ఉప ప్రబంధనలు ఏప్రిల్ 1935లోను, మరియు గోదావరిజిల్లా సహకారబ్యాంకు ఉపప్రబంధనలు 1935 మే నెలలోను, తెలుగులో వ్రాశారు. వాటినే ఆయా సంస్థలవారు రిజస్టరు చేయంచి 1935 మే నెలలో ముద్రించారు. 1935లో బెజవాడలో కృష్ణా సహకార స్టోర్సు పేరుతో వున్న సంస్థకు కార్యదర్శిగా కూడా చేశారు. చెరుకుపల్లి వెంకటప్పయ్యగారు అధ్యక్షుడుగా నుండేవారు. తరువాత ఆంధ్ర కోఆపరేటివ్ ఇన్స్యూట్యూట్‌కు డైరెక్టరుగా పనిచేశారు. 17/06/1937 శివరావుగారు “Resignation and dismissal of ministers” అని హిందూ దినపత్రికలో ఉత్తరం ప్రచురించారు. 01/02/1938న హిందూపత్రికలో శివరావుగారు సేకరించిన భారతదేశ రాజ్యాంగ విధానము (constitution)లోనున్న విషయాలు కొన్నిటిని ప్రచురించారు. సియఫ్యాంద్రూస్గారు కాంగ్రెస్ అగ్రగణ్యడుగా వ్రాశిన ‘rise and growth of Congress’ అను పుస్తకమునకు మద్రాసు &ఆంధ్ర ప్రావిన్సుల పరిస్థితులను శివరావుగారు సేకరించి వ్యాసరూపంలో వారికి పంచారు. యాంద్రూస్గారు 23/05/1939 శివారవూగారికి కృత్రజ్ఞతాపూర్వకమైన లేఖ వ్రాశారు. 09/08/1942 తేదీన క్విట్ఇండియా ఆందోళన ప్రారంభించినట్లుగా కాంగ్రెస్సు అగ్రనాయకులు ఉద్ఘోషించగానే గాంధీగారిని అరెస్టుచేసిన కోన్ని నిముషములో ఆంధ్రలో ప్రొవెన్సియల్కాంగ్రెస్సు వారు క్విట్ఇండియా వుద్యమం ప్రారంభిచటానికి ఆంధ్ర కాంగ్రెస్సు నాయకుడైన కళా వెంకట్రావుగారి 29/07/1942 తేదీన ప్రకటన కరపత్రం సరళమైన తెలుగులో రేడియోలో ప్రసార నిమిత్తము వ్రాసిపెట్టమని నూకల వీరరాఘవయ్యగారు (వారి మరో పేరు శ్రీమతే) శివరావుగారి దగ్గరకు రాగా శివరావుగారు తెలుగులో వ్రాసిన పత్రం ముద్రించి యావద్ధాంధ్ర దేశం పంచపెట్టటం క్విట్ఇండియా ఆందోళనలో జరిగిన విషయాలు. శివరావుగారు ఆంధ్రీకరించిన ఆ ప్రకటన పత్రం ఆనాటి కాంగ్రెస్సు కార్యకర్తల్లో చాలప్రఖ్యాతిగాంచింది.

1946లో మద్రాసు నుండి ప్రచురితమైయ్యే న్యూటైమ్స అనే పత్రికలో సంపాదకుడు యం.తిరుమలరావు సంపాదకుని మాటల్లో టంగుటూరి ప్రకాశంగారి జీవతచరిత్రని విషమంగా వ్యాఖ్యానించి వ్రాశారు. దానికి స్పందనముగా శివరావుగారు 12/08/ 1946 తేదిన ఆ పత్రిక సంపాదకునికి బహిరంగ లేఖ ఘాటుగా “Stop this disgraceful vilification of Prakasam”అని వ్రాసి పంపిచారు. ఆ లేఖ ముద్రించి దానిమీద బెజవాడ పౌరులు న్యాయవాదులు సంతకాలు చేసి గాంధీగారికి పంపిచారు. ఆకాశవాణి ఢిల్లీలో వారణాశి సుబ్రమణ్యంగారు ప్రోగ్రం డ్జైరెక్టరుగా ఉన్నారు. వారు ఒక ఉత్తరంలో అప్పట్లో ఆంధ్ర ప్రొవిన్సియల్కాంగ్రెస్సుకు అధ్యక్షుడుగానున్న ఆచార్య రంగాగారు టెక్నికల్టెరమ్సుట్రాన్సలేషన్నిమిత్తము కమిటీనేర్పాటుచేస్తున్నారన్నీను, దానికి శివరావుగారిని అధ్యక్షనిగా వేస్తున్నారని దానికి శివరావుగారిని వద్దనకుండా స్వీకరించమని వారణాశి సుబ్రమణ్యంగారు వ్రాశారు. 1947లో కొండా వెంకటప్పయ్యగారు తాను రచించిన వేంకటేశ్వర శతకం శివరావుగారికి బహుకరించారు. అదే సంవత్సరంలో బెజవాడ మునిసిపాలిటీ ఎన్నికలు జరిగినవి. అధ్యక్ష పదవికి డా.ఘంటసాల సీతారామశర్మగారు పోటీచేయ నిశ్చయించగా, వారికి ఎన్నికలు మానిఫస్టో శివరావుగారు తయారుచేశారు. కొమర్రాజు లక్ష్మణరావుగారు రచించిన పుస్తకం శివాజీ 3వ సంకలనం 11/09/1947 తేదీన ప్రకటితమైన పుస్తకమునకు పరిచయవాక్యాలు శివరావుగారు వ్రాశారు. అలేగే 4వసంకలనానికి కూడా డా. కొమర్రాజు అచ్చమాంబగారి తమ్ముడు కొమర్రాజు వినాయకరావుగారు కోరినమీదట మరల పరిచయ వాక్యాలు శివరావుగారే వ్రాశారు. 1955లో సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశ సమితివారు పెట్టబోయే సమితికి శివరావుగారి సలహాలు కోరారు. కంభంపాటి సత్యనారాయణగారు 1957లో విశాలాంధ్ర పబ్లిషింగ్ సంపాదకలుగానున్నప్పుడు శివరావుగారు పెట్టిన షరత్తుల ప్రకారం ఏమాత్రం మార్పులు చేయకుండా 1857 పూర్వరంగములు అను పుస్తకమును విశాలాంధ్రవారు ప్రచురించారు. 1957లోనే నవోదయా పబ్లిషింగ్ హౌసు శివరావుగారు రచించిన సన్యాసుల స్వాతంత్ర్య సమరములు, ఆదిమనవాసుల యుద్ధములు, మధుర నాయకులు అను మూడు పుస్తకములను ముద్రించుటకు నిశ్చయించి మొదటి రెండిటినీ వెంటనే ముద్రించారు. కాటూరి వెంకటేశ్వరరావుగారు అప్పట్లో (1957) కృష్ణాపత్రికకు సంపాదకుడుగానున్న కాటూరి వెంకటేశ్వరరావుగారు శివరావుగారిని తమ పత్రికకు వ్యాసములు వ్రాయమని కోరారు. శివరావుగారి సాహిత్యపరిశోధన, రచనలు క్రమ క్రమంగా 1922 నుండి శరవేగంతో వృద్ధి అవుతూ వచ్చి 1940 నుండి 1950 మధ్యలో అత్యధికంగా వున్నవని చెప్పవచ్చును. వారు వ్రాసిన వ్యాసములు పది ఇరవై కాదు, ఒకటి రెండు పత్రికల్లో అని కాదు. అనేక వ్యాసాలు, వరుసగా శీర్షికలుగా వివిధ పత్రికల్లో, బెజవాడలోని పత్రికలేకాక ఆంధ్రదేశంలో మారుమూలల నుండి ప్రచురితమైన పత్రికలవారు

శివరావుగారి వ్యాసాలు కావాలని కోరటం కొన్ని కొన్ని వ్యాసాలు అటువంటి కొన్ని చిన్న చిన్న పత్రికల కూడా పంపించి ప్రచురింటం కనబడుతున్నది. ఉదాహరణకు జ్ఞానోదయము ప్రజామిత్ర, కౌరడా, అమృత సందేశము, సమదర్శిని, గ్రంథాలయ సర్వస్వము, వసుమతి, ప్రభాతము, మాత్రుభూమి, గ్రామోద్యోగి, సహకారమిత్ర సమదర్శిని, విజయవాణి, జామీను రైతు,ఆంధ్రలాజర్నల్, సమాలోచన ఇత్యాదులు. ఇంక మద్రాసు నుండి ఆ తరువాత బెజవాడ నుండి ఇంకా తరువాత హైదరాబాదు నుండి క్రమ క్రమంగా వచ్చిన అనేకం రోజూవారి, వీక్లీ, పక్ష మాస పత్రికలు శివరావుగారి వ్యాసాలు ప్రచురించని పత్రికంటూ లేదనటం అతిశయోక్తి గదేమో. వారి వ్యాసాల సూచీ చివరలో పత్రికవారి, సంవత్సరం వారిగా సాధ్యమైనంతవరకూ తయారుచేసి చివరలో జతపరచడమైనది.

**శివరావుగారి వద్దకల అరుదైన పత్రికల ప్రచురణ ప్రతులు, పుస్తకాలు**

'మనమణిమాక్యాలు' అని 1993 ఫిబ్రవరి 15 నాటి ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలో డాక్టరు అక్కిరాజు రమాపతిరావుగారు రచించిన వ్యాసములో దిగవల్లి వేంకటశివరావుగారి వద్ద ఎన్నేన్నో అపురూపమైన అరుదైన, అలభ్యమైన పత్రికల ప్రచురణలు, పుస్తకాలు వుండేవని వ్రాశారు. 1871లో ప్రారంభిచబడిన ఆంధ్రభాషా సంజీవని, 1872లో బందరు నుండి ప్రచురించబడే పురుషార్థ ప్రదాయనీ, పురాతన కృష్ణాపత్రిక ప్రచురితమైన వ్యాసముల ప్రతులు, 18-19వ శతాబ్ధ ప్రచురితమైన కొన్ని అలభ్యమైన పుస్తకములు 1833లో ప్రచురించబడ్డ 'ఏనుగుల వీరస్వామయ్యగారి కాశీయాత్ర చరిత్ర' మొదటి సంకలనము, 1862లో ప్రచురించబడ్డ నీన నరసింహ్మగారి 'హితసూచనీ' పుస్తకము మొదలగు కొన్ని ఉదాహరణంగా చెప్పడమైనది. వారు ఏ విషయమునైన వ్రాశారంటే ములాధారము లేకుండా వుండదు.

**అలనాటి విశేషములు కలిగిన వారి చేతి వ్రాతప్రతులు**

వారివి అప్రచురిత గ్రంథములు, అప్రచురిత వ్యాసములు కాకుండా ఎన్నో అలనాటి సంగతులు కలిగిన విశేష ప్రతులు (1) 'నా జ్ఞాపకాలు' (2) 'నా జ్ఞాపకాలు-అభిప్రాయాలు' (3) '18-19 శతాబ్దపు ఆంధ్రప్రముఖులు' (4) 'chronological Notes' మొదలగునవి. వారి జ్ఞాపకాలు నోట్సులనుండి కొందరు విశేష ప్రముఖలు గురించి వ్రాసిన విశేషాలు తీసి తెలుగు వికీపీడయాలో విడివిగా వ్యాసాలు వ్రాయ తగినవి. అందులో ఒకరిద్దరు పేర్లు ఉదహరించక తప్పదు. ధర్మానంద సరస్వతి, దర్మేంద్ర సత్యార్ధి మొదలగువారు.

**దిగవల్లి- చెళ్ళపిళ్ళవారి సమకాలీక వ్యాసములు**

అనేక వ్యాసములు శివరావుగారివి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారివి కృష్ణాపత్రికలోను, ఆంధ్రపత్రికలోనూ వరుసగా ప్రచురింపడినవి. అప్పడప్పుడు ఒకేరోజున ఇద్దరి వ్యాసములు ప్రక్క ప్రక్కలనే ఒకే పత్రికలో ప్రచురించబడినవీ ఉన్నాయి. ఆంధ్రపత్రికవారు దిగవల్లి వారిని మూలస్థంభముగా భావించినట్టుగా ఆ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు శివలంక శంభుప్రసాదుగారు శివరావుగారికి వ్రాసిన ఉత్తరాల్లో ఒకదాంట్లో వ్రాశారు. దాదాపుగా రెండువందలదాకా వుంటాయి ఆంధ్రపత్రికలో శివరావుగారి వ్యాసాలు. 'సుమారు పదిసంవత్సరాలుగా శివరావుగారివి, చళ్లపిళ్ళ వారి వివ్యాసాలు ప్రచురించని పత్రికంటూ లేదని చెప్పడం అతి శయోక్తిగాదు' ఆంధ్రపత్రిక శంభూప్రసాదుగారు వారు వీరిద్దరికి చెరి వేయనూట పదహారులిచ్చినట్టుగా ప్రకాశచంద్ర శతపధిగారు శివరావుగారి గురించి వ్రాసిన వ్యాసం ఆంధ్రపత్రికలో 1986 నవంబరు 9న వ్రాశారు.

**న్యాయవాదిగా వారుచేసిన కృషి**

1947లో శివరావుగారు 31-01-1947న బెజవాడ బార్ అసోసియేషనుకు అధ్యక్షునిగా ఎన్నికైయ్యారు. న్యాయవాదిగానూ, ఆ సంస్థ అధ్యక్షునిగానూ ఆ కాలంలో వారు చేసిన పని గణనీయము. వారికృషితో కొన్ని చిరకాల సమస్యలను పరిష్కారమై ఏట్లుగా చేశారు. అప్పటివరకూ న్యాయవాదులకు బార్రూమ్లో ఎండాకాలం కూడా మంచినీళ్ళిచ్చే జీతగాణ్ణి పెట్టుకోటానికి ప్రభుత్వ అనుమతి లేకపోటంవల్ల చాల ఇక్కట్టైన పరిస్తితి వుడేది. వీరి అధ్యక్షతన మద్రాసు హైకోర్టు అనుమతికై ప్రయత్నం చేయటం చిట్టచివరకు లభించటం జరిగింది. ఆ ప్రయత్నానికి జిల్లాకోర్టు జడ్జిగారు ఆట్టే అభిరుచి చూపించలేదు. అప్పటిదాక జిల్లాకోర్టుకు కూడా ఆ వ్యవస్థ వుండేది కాదు. వీరి ప్రయత్నంతో జిల్లా కోర్టువారుకు కూడా లబ్ధి పొందారు. బెజవాడ సివిల్కోర్టుకు దగ్గరలోనున్న మునిసిపల్ ఉన్నత పాఠశాల బహిరంగ మైదానంలో ఒక మూల మునిసిపల్పాహిఖానా బహిరంగంగా కుదువబెట్టేవారు (storing of night soil). అది ఆ పాఠశాలవారికేకాక ఆవేపు నుంచి కోర్టుకు వచ్చే ప్రతివారికి చాల అసహ్యాకరమైన భరించరాని దుర్వాసన కలిగేది. కానీ అప్పటిదాకా ఎవ్వరూ ఏమీ చేయగలిగినట్లు లేదు. శివరావుగారి అధ్యక్షతన బార్ అసోసియేషన్ వారు ఈ విపరీత పద్ధతిని అరికట్టడానికి పట్టణ హెల్త్ ఆఫీసర్కి వ్రాయగా వారు అలాంటిదేమీ మునిసిపాలిటీ వారు చేయటం లేదని దబాయింపు జవాబు చెప్పగా శివరావుగారు వదిలే మనిషికానందున వారు మద్రాసులోనున్న డైరెక్టరు ఆప్పబ్లికెల్త్కు వ్రాసి తగు చర్యకై కృషిచేయగా చివరకు ఆ సమస్య తీరింది. మునిసిపాలిటీవారు ఆ ప్రదేశము చుట్టూ

గోడకట్టి తగు లోతుగా గొయ్యిలు చేసి మూసి పెట్టి వుచటం మొదలగు చర్యలు తీసుకునటవల్ల. బార్ అసోసేయేషన్‌లో ఏవిషయానైనా పరిష్కారం కేవలం గవర్నింగ్ కమిటీయే చేయాల్సి వచ్చేది. దీనికి చాలకాలం వృధాగా వేచి యుండాల్సి వచ్చేది. శివరావుగారి అధ్యక్షతన ఒక ఫోరాన్ని ఘటన చేయటం తత్కాల పరిష్కార నిర్ణయాలను తీసుకుని వాటిని గవర్నింగ్ కమిటీ తదుపరి ఆమోదించేటట్టుగా చేయటం జరిగింది. ఆ కాలంలోనే టంగుటూరి ప్రకాశంగారు విజయుడ వచ్చి సుభాష్చంద్రబోసు విగ్రహావిష్కరణ చేశారు. ఆ మీటింగులో కొన్ని వర్గములవారి ఆందోళనవల్ల పోలీసులు జోక్యం చేసుకోటం జరిగింది. ఆ సందర్భములో పోలీసులవారు లాఠీచార్జీ చేశారని ఫిర్యాదు మీద ప్రభుత్వమువారు జిల్లాకలెక్టరుచే విచారణ జరిపించారు. ఇరుపక్షములవారి కోరికపైన జిల్లాకలెక్టరు శివరావుగారినీ, వారి సహచరుడైన వెంకటప్పయ్యగారినీ విడి విడిగా పిలచి జరిగిన విషయం చెప్పమని కోరారుట. శివరావుగారి సమధర్మ నిస్పక్షపాత న్యాయ దృష్టి ఆవిధంగా అందరికీ అవగతిలోనుండేది. ఇంక జడ్జీల ప్రవర్తన వల్ల ఇటు న్యాయవాదులకు, అటు కక్షిదారులకూ గూడా కష్టతరంగానున్న పరిస్థితులో ధైర్యంగా శివరావుగారు వారితో యదురుబడి సరైనదోవ పట్టమని కోరిటంపై అధికారులకు వ్రాయటం మొదలగు చర్యలు: ఒకసారి 1947లో జేసుదాసన్ అనే ఒక జాయింట్మేజస్ట్రేట్గారు కక్షిదారులతోనూ అనభవజ్ఞులైన న్యాయవాదులతో కూడా దురుసుగా వ్యవహరించేవారు. ఆ పరిస్థితులో శివరావుగారు జిల్లాజడ్జిగారితో మాట్లాడిన పిదరజేసుదాసన్గారిని బదలీ చేయటం జరిగింది. ఇంకోసారి ఆర్సిజోషి అనే సబ్ కలెక్టరు ఐసియస్గారు తమ కోర్టును వారి కనుకూలమైన సమయాలలోను, ఇంటిదగ్గరా సాయంత్రం పోద్దుపోయినా కూడా కోర్టును నిర్వహించటం వల్ల కక్షిదారులుకు న్యాయవాదులకు చాల ఇబ్బంది గలుగతూ వుండేది. ఆ పరిస్థితుల్లో శివరావుగారు జోషీగారితో పరిస్థితి చెప్పి వారిని సరిగా నిర్ణీత సమయాల్లో కోర్టును నిర్వహించమని కోరగా ఆ జోషీగారు "నాతో ఇట్లాగ ఎవ్వరూ మాట్లాడలేదు" అన్నారుట అంతట. శివరావుగారు "ప్రతిరోజు మీదగ్గరవారికి పని వుంటుంది. అందుకని మీతో ఇలా ఎవ్వరూ మాట్లాడరు, మీ దగ్గర నాకేమీ పని లేదు" అన్నారట. అంతట జోషీగారు తమ ఇబ్బందులును గూర్చి, బయట రాజకీయ నాయకులు వీరి పనిలో జోక్యం చేసుకుంటు వత్తిడి తేవడం వంటి సాకులు చెప్పగా శివరావుగారు "మీరు చేసేది ఐసియ స్సర్వీసు, రాజకీయ నాయకులతో ఎట్లా వ్యవహరించేదీ మీకు ఇప్పటికే తెలిసి వుండాలి" అని చెప్పారట. దాంతో జోషీగారు తమ దినచర్యలో మంచి మార్పుతో వ్యవహరించారట. కానీ, జోషీగారి కష్టాలు వత్తిడిలు దృష్టిలో వుంచుకుని శివరావుగారు 20-07-1948లో హిందూ పేపరులో లేఖ వ్రాయగా కాంగ్రెస్సు నాయకులు తప్పుపట్టి కొండా వెంకటప్పయ్యగారిని పంపించి మాట్లాడించగా

శివరావుగారు వారికి జోషీగారు పడే ఇబ్బందుల గురించి చెప్పారుట. ఇంకోసారి గోనేళ్ల కృష్ణ అనే ఫస్టక్లాస్ మెజిస్ట్రేట్‌గారు కూడా చాల పొద్దుపోయినా కూడా కోర్టు నడిపిస్తుంటే పలువురు న్యాయవాదులు ఇబ్బంది గురించి శివరావుగారికి చెప్పుకోగా వారు కృష్ణాగారికి వ్రాయగా మేజస్ట్రేటుగారు వారి కోర్టును నిర్ణీత సమయాల్లో నడపటం జరిగింది. మద్రాసు హైకోర్టు వారు బెజవాడ బార్ అసోసియేషన్ వారిని కోర్టు కేసుల త్వరితగతిన విచారించటానికి మార్గాలను కోరగా బెజవాడలో అప్పట్లో అతి అనుభవజ్ఞుడై రిటైరైన పెద్దిభొట్ల వీరయ్యగారి అమూల్య సలహాలను పంపించటం జరిగింది. న్యాయవాదిగానే కాక శివరావుగారు బార్ అసోసియేషన్‌కు సాహిత్యమైన రూపు గూడా ఇచ్చారు. తిరుపతి దేవస్థానమువారికి వ్రాసి గొప్ప ఆధ్యాత్మకమైన తామ్ర శాసనములు, సంస్కృతాంధ్ర గ్రంథాలు తెప్పించి బార్ అసోసియేషన్‌లో ఉంచారు. శివరావుగారి హయములోనే భారతదేశ మొట్టమొదటి స్వాతంత్ర్య దినేత్సవం అతి వైభవంగా గడుపుకోటం జరిగింది. ఆ ఉత్సవ విందు వైభవాలలో వివిధ ఉద్యోగస్థులు పెద్దా చిన్నా అని విచక్షణ లేకుండా, అలాగే అన్ని వర్గాలవారు, హిందూ, ముస్లిం ఇసాయిల నాయకులు అన్ని రాజకీయపార్టీల కార్యకర్తలు, నాయకులు పాలుపంచుకోటం విశేషణీయమైనది. కాని ఆ రోజున జరిగిన వేడుకలో బెజవాడ న్యాయస్థాన సబ్ జడ్జిగానున్న అలీ రజాబైగ్గారు మాత్రం పాలుపంచుకోకుండా వారి ఛాంబరులోంచి బైయటక్కూడా రాకుండా వుండటం ఒక సంఘటన అని శివరావుగారు వారి జ్ఞాపకాలలో వ్రాసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్యానంతరము కూడా న్యాయస్థానములోలను ఇతర ప్రభుత్వ కార్యస్థలాలోనూ ఇంకా ఆంగ్ల రాజుల చిత్రపతాలు యధాతదంగా వుంచటం చూసి శివరావుగారు హిందూ పత్రికకు 07/08/1947 లేఖ వ్రాయటం జరిగింది. బెజవాడ బార్ అసోసియేషన్‌లో న్యాయవాదుల పేర్ల రిజస్టరును పెట్టి అందులో బెజవాడలో న్యాయవాదులందరినీ మొదటి నుండి జత చేశారు. శివరావుగారు అధ్యక్షుడుగానున్న కాలంలో జిల్లాజడ్జి పర్యవేక్షణకై వచ్చినప్పుడు పార్టీలు చేసేవారు కాదు. అది ఆ కాలంలోనున్న ఒక జిల్లాజడ్జి కె.వి.యల్ నరసింహంగారు. ఒకసారి బెజవాడ సబ్ జడ్జీలు వెంకటెశ్ అయ్యర్బి. సిహెచ్ నారాయణమూర్తిలు జిల్లా జడ్జి కిటీ పార్టీ ఇస్తు శివరావుగారిని కూడా ఆహ్వానించారు. ఆ పార్టీలో జిల్లాజడ్జి నరసింహంగారు శివరావుగారితో చాల విషయాలు మాట్లాడారు. డిసెంబరు 1947లో బార్ అసోసియోషన్ డే జరుపారు. 1951లో డా. కె.ఎల్.రావుగారి సూచన ప్రకారం విజయవాడకు వచ్చిన కృష్ణారివర్కమిషన్ఖోసలా కమిటీకి బెజవాడ బార్ అసోసియోషన్ వారు శివరావుగారి ఆధ్యక్షతన నందికొండ ప్రాజక్టు మొదలుపెట్టడానికి సమర్ధనగా ఒక మెమొరాండం సమర్పించారు. శివరావుగారు ప్లీదర్వృత్తిలో కూడా నీతి నిబంధనలతో పని చేసేవారు. ఎటువంటి గొప్పవారి వత్తిడికీ లొంగకుండా తన కక్షిదారుని పట్ల బాధ్యతతో చేసేవారు.

దానికి నిదర్శనాలు చాల ఉన్నాయి. 1960లో డా. టివి యస్ చలపతిరావుగారు ఆంధ్రపత్రికపై వేసిన కేసులో ఆంధ్రపత్రిక తరఫున శివరావుగారు పనిచేస్తున్న సమయంలో, అసెంబ్లీ ఎలక్షన్ల సమయంరాగా కాంగ్రెస్ పార్టీ వారు కె.యల్.రావుగారిని గొట్టిపాటి బ్రహ్మయ్య గారినీ శివరావుగారి దగ్గరకు పంపించి ఆ కేసు రాజీకై ప్రయత్నం చేసి చివరకు కోర్టులో చలపతిరావుగారి తరఫునుంచి ఒక రాజీ పెటిషన్పెట్టి శివరావుగారిని ప్రతివాది తరఫున సంతంకం చేయమనగా వారు తన కక్షిదారు అనుమతిలేదని అభ్యంతరం తెలిపి అలా చేయలేదు. ఆంధ్రపత్రిక అధిపతైన శివలెంక శంభుప్రసాద్గారు వప్పుకుంటేగానీ ఎంత వత్తిడి వచ్చినా ఆ కేసు రాజీ చేయలేదు.

1933లో శివరావుగారిని ఆంధ్ర కోఆపరెటివ్ ఇన్స్టిట్యూట్కి డైరక్టరుగా నియమించబడ్డారు. తరువాత 1935లో కృష్ణాజిల్లా కో ఆపరెటివ్సోర్సుకు కార్యదర్శిగాను చెరుకుపల్లి పట్టాభిరామయ్య అధ్యక్షునిగాను పనిచేశారు. న్యాయవాదిగా శివరావుగారు కోఆపరెటివ్ సొసైటీ అధ్యక్షుడుగానున్న సింగరాజు సుబ్బారావుగారి తరఫున అయ్యంకి వెంకట రమణయ్యగారికి ప్రతికూలంగా కూడా పని చేశారు. శివరావుగారు స్వాతంత్ర్య సమరయోధులైన ఘంటసాల సీతారామశర్మ, ఆచార్య ఎన్జిరంగాగారి తరఫున న్యాయవాదిగా వారి తరఫున కేసులు చేశారు. డా.శర్మగారిని ఎన్నికలు కమిషన్వారు అభ్యంతరాల కేసులో వారి తరఫున వాదన చేశారు. ఎన్జి రంగాగారు జైలు నుండి తన రీసెటల్మెంటు కేసులో 108 సిఆర్పిసి క్రింద వచ్చిన కేసులో తన తరఫున పనిచేయమని శివరావుగారిని కోరారు

న్యాయవాది వృత్తితోపాటు సాహిత్య పరిశోధన, స్వాతంత్ర్య సమరయోధన 1923 డిసెంబరు 28 తారీఖునాడు కాకినాడ కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడు డాక్టరు వెలిదండ్ల హనుమంతరావుగారు, డాక్టరు ఘంటసాల సీతారామశర్మగారు వైద్యశిబిరం నెలకొలిపి కాంగ్రెస్సు కార్యకర్తలకు సభకు వచ్చిన ఇతర ప్రజానీకానికి కావలసిన వైద్య సహాయమునిచ్చారు. ఆ కాకినాడ కాంగ్రెస్సు మహాసభ ఘనంగా జరిగింది. చెరుకుపల్లి వెంకటప్పయ్యగారు, దిగవల్లి శివరావుగారు స్వరాజ్య పత్రికా ప్రతినిధులుగా ఆరోజు సభలో పాల్గొన్నట్లు శివరావుగారి డైరీలో వ్రాశారు. 1924లో అయ్యదేవర కాళేశ్వరరావుగారు దక్షిణాఫ్రికా మీద పుస్తకము వ్రాయమని శివరావుగారిని ప్రేరణచేసి దక్షిణాఫ్రికా మీద (South Africa in the series of Story of Nations అనే) ఒక పుస్తకమునిచ్చారు. అప్పట్లో విజ్ఞాన చంద్రికామండలికి కాళేశ్వరావుగారు అధ్యక్షుడుగా నుండి శివరావుగారిని సభ్యునిగా వేశారు. 1926లో శివరావుగారి స్నేహితుడు చెరుకుపల్లి వెంకటప్పయ్య మద్రాసు నుండి ఉత్తరం పోస్టుకార్డు మీద వారి బావగారి చిరునామాకి కేరాఫ్. బి.పూర్ణయ్య టెలిగ్రాఫ్ సూపరింటెండెటు బెజవాడ అని వ్రాశారు. ఆ కార్డు సూపరింటెండెంట్ టెలిగ్రాఫ్బదులుగా సూపరింటెండెంట్పోలీసుకు బట్వాడా చేశారు.

దాంతో పాపం శివరావుగారి బావగారైన బొడ్డపాటి పూర్ణయ్యగారు ప్రభుత్వోద్యోగిగా నుండి స్వతంత్ర సమరయోధంలో పాలు పంచుకుంటున్నారనే అనుమానంతో పోలీసువారు పైఅధికారులకు తెలపగా పూర్ణయ్యగారిని సస్పెండ్ చేశారు. అటు తరువాత విచారణ జరిపి తిరిగి పదవిలోకి నియమించారు. స్వతంత్రపోరాటంలో కాంగ్రెస్సు కార్యకర్తగా శివరావుగారికి అప్పటికే గుర్తింపు జరిగిందని చెప్పవచ్చు. 1927 డిసెంబరులో ఆంధ్రా యూనివర్సిటీ కాన్వొకేషన్కి బెజవాడ వచ్చిన వేదం వెంకటరాశాస్త్రి గారిని బెజవాడ మునిసిపల్కౌన్సిల్వారులిటీ వారు సన్మానించటానికి సభ ఏర్పాటు చేసి, శివరావుగారి చేత సన్మానపత్రం వ్రాయించి శాస్త్రిగారికి సమర్పించారు. 1927 డిశంబరు 2న బెజవాడ మునిసిపాలిటీవారు బ్రహ్మశ్రీ వేదం వెంకటరామశాస్త్రి గారిని సన్మానించారు. 1929 ఫిబ్రవరిలో 'అల్లాహోఅక్బర్' అనే భోగరాజు నారాయణమూర్తి గారు రచించిన పుస్తకమునకు శివరావుగారు తొలి పలుకు వ్రాశారు. వీరు వ్రాసిన తొలిపలుకు బ్రిటిష్ ప్రభుత్వమును బ్రటిష్ ప్రభు భక్తులను చాల ఖఠినముగా విమర్శించటం వల్ల ఆ పుస్తకము ప్రభుత్వ టెక్టస్టుబుక్కు కమిటీవారిచే తిరస్కరించబడింది. అదే సంవత్సరంలో కోఆపరెటివ్న్యూస్ అనుపత్రికలో 'భారతదేశ దారిద్యము' అను వ్యాసము వ్రాశారు. ఆ వ్యాసమునే ఆధారం చేసుకుని మరల 'నిరభాగ్య భారతము' అను వ్యాసమును కృష్ణాపత్రికలో ప్రకటించారు.

**ఉప్పు సత్యాగ్రహం మరియు సహాయ నిరాకరణోద్యమము మొదలగు స్వాతంత్ర్య పోరాట ఉద్యమాలలో శివరావుగారి పాత్ర, వారికృషి**

1930 నుంచీ 1947 మధ్యకాలంలో కృష్ణాజిల్లాలో ముఖ్యంగా బెజవాడలో స్వతంత్ర పోరాటోద్యమాలలో జరిగిన అనేక సంఘటనలు, ప్రముఖుల కార్యకలపాలు శివరావుగారు తమ డైరీలో వ్రాస్తూ 1930 సంవత్సర జనవరీ మొట్టమొదటి అంశం తమ డైరీలో ఇట్లా వ్రాశారు " I was restless with the civil disobedience movement that was in the offing after declaration of Independence in Lahore Congress". పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్సు మహాసంఘము అనేక చిన్న చిన్న పుస్తకములను కాంగ్రెస్సు కార్యకర్తలకు రాజకీయ పరిజ్ఞానము అను పేరుతో ప్రచురించారు. అందులో శివరావుగారు వ్రాసిన చిన్న పుస్తకములు కూడా ఆరు పుస్తకములు ప్రచురించారు. మొట్టమొదటిది 'సత్యాగ్రహచరిత్ర' 12-03-1930లో ఆంధ్ర గ్రంథాలయంలో ముద్రించబడింది. రెండవది 'నిర్భాగ్యభారతము' 06-04-1930లో ముద్రించబడింది. ఆ తరువాత ఇంకో నాలుగు దరిద్ర నారాయణీయము, సత్యాగ్రహ భూమి, సత్యాగ్రహ విజయము, పంచాజ్ఞా యుగము అను నాలుగు పుస్తకములు కృష్ణాజిల్లా కాంగ్రెస్సు వారి ద్వారా ప్రచురించబడినవి. ఈ రాజకీయ పరిజ్ఞానము

అను కృష్ణాజిల్లా కాంగ్రెసే వారి ప్రచురణలను బ్రిటిష్ ప్రభుత్వమువారు నవంబరు 1933లో నిషేధించారు. 1930 నుంచీ కాంగ్రెస్సు కార్యకలాప్పాలలో శివరావుగారు ఈ విధంగా వెనుక నిలబడి పని చేశారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్సు పబ్లిసిటీ సమితికి శివరావుగారి అధ్యక్షతన జరిగేది. ఏ రాజనీతి పరిజ్ఞాన కరపత్రమైనా, కాంగ్రెస్ నాయకుల వ్రాతప్రతుల తర్జుమాలైనా శివరావుగారి కలంతో జరిగేది. 11/04/1930 తారీఖునాడు ఉప్పు సత్యాగ్రాహికుల మొదటి విడతగా గంపలగూడెం కుమారరాజాగారి అధ్యక్షతన బెజవాడ నుండి బందరు దగ్గరు చిన్నపురానికి బయలుదేరారు. వారితోపాటు డా. ఘంటసాల సీతారామశర్మగారు కూడా ఉన్నారు. 4/04/1930 తారీఖునాడు డా. వెలిదండ్ల హనుమంతరావుగారి అధ్యక్షతన రెండవ విడత బెజవాడ నుండి పాదగమనంతో రైల్వేస్టేషన్కు వెళ్ళి అక్కడనుండి రైలులో మచిలీపట్టణానికి వెళ్లారు. అక్కడ రాత్రి డా. పట్టాభి సీతారామయ్యగారింట బసచేసి మర్నాడు ప్రొద్దున్న ముగ్గరు డాక్టర్లు (హనుమంతరావుగారు, సీతారామయ్యగారు, శర్మగారు) కలసి 15-04-1930 తారీఖున బందరు దగ్గర చిన్నపురం చేరుకున్నారు. మొదటగా బయలుదేరిన కుమారరాజాగారు చిన్నపురంలో చేసిన ఉప్పు జమచేసుకుని బందరు పట్టుకుచ్చి బందరు బజారులలో అమ్మకం చేశారు. సత్యాగ్రహ సమర ఉగ్రతంగా జరిగే రోజుల్లో శివరావుగారు వ్రాసిన అనేక కరపత్రములు పడమర కృష్ణాజిల్లా కాంగ్రెస్సు కమిటీ వారి ప్రచురణల క్రింద కాంగెస్సు కార్యకర్తలకు బోధనానుకూలముగా ముద్రించబడేవి. వారు వ్రాసిన 'భారతీయుల దారిద్ర్యము' అనువ్యాసము సహకారము అనే పత్రికలోను, 10/03/1930 తారీఖున వారి పుస్తకము 'సత్యాగ్రహచరిత్ర' ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్లో ముద్రించబడింది. ఈ పుస్తక ఆవిష్కరణం పడమర కృష్ణాజిల్లా వారి రణభేరీతో 'శుక్ల సంవత్సరము ఫాల్గుణశు బుధవారమునాడు సత్యాగ్రహ సమర సుభముహూర్తమున దిగవల్లి వేంకటశివరావు రచించిన సత్యాగ్రహ చరిత్ర డా.ఘంటసాల సీతారామశర్మ, చెరుకుపల్లి వెంకటప్పయ్య, మంచాల సుబ్బారావుగార్లచే ప్రకటింపబడినది' అని ఉద్ఘోటించబడినది. 06/01/1930 తారీఖున వారి ఇంకో పుస్తకం 'నిర్భాగ్యభారతము' పడమర కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీవారిచే ప్రచురించబడి స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా విడుదల చేయబడింది. ఆ కాలంలోనే బెజవాడ బార్ అసోసియేషన్ వారు ఒక ప్రస్తావన చేసి స్వాతంత్ర్యోద్యమానికి సమర్ధనగా తీర్మానించారు. ఆ సందర్భములో శివరావుగారి డైరీలో ఇలా వ్రాసుకున్నారు "I was in great excitement". 1930 మార్చి నుంచీ జూన్ మధ్యకాలంలో శివరావుగారివి మరికొన్ని పుస్తకాలు కాంగ్రెస్సు కమిటీవారు ప్రచురించినవి 'ఆంధ్రపౌరుషము, కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమము, పాంచజన్యము, దరిద్ర నారాయణీయము, బార్డోలీ సత్యాగ్రహ విజయము, విదేశ వస్త్ర బహిష్కారము, బ్రిటిష్వస్తు బహిష్కారము and సత్యాగ్రహబోధిని' ఈ పుస్తకాలు

సాధారణ ప్రజానీకానికి, కాంగ్రెస్సు కార్యకర్తలకు మన దేశ ఆర్థిక రాజకీయ, రాజ్యాంగ విషయాలను సరళమైన తెలుగులో బోధించడానికి ఉద్దేశించి వ్రాయబడిన పుస్తకాలు. బ్రిటిష్‌వారు పరిపాలనలో మన దేశ ప్రజలను ఏవిధంగా ఆర్థికంగా దోచుకుంటున్నదీ ఈ పుస్తకాలలో బోధింపబడినవి. సబర్మతీలో తయారైన ఉప్పును గాంధీగారు తీసుకువచ్చిన రోజుతో జతగా బెజవాడలో శివరావుగారి పుస్తకము సత్యాగ్రహబోధిని 04-05-1930 తారీఖున వెలువడించబడింది. 08/05/1930 నాడు బెజవాడలో డా. వెలిదండ్ల హనుమంతరావుగారి ఆధ్వర్యాన్న జరిగిన ఉప్పు సత్యాగ్రహ ఉరేగింపులో శివరావుగారు కూడా వెళ్ళారు. కాంగ్రెస్సవారి అధినియమం ప్రకారం మారుమూలల గ్రామాలలోనున్న ఆర్థిక క్షీణత, అభివృద్ధిశూన్యతమొదలుగుఅంశాలవాస్తవికస్థితిని బయటకు తీసే నిమిత్తం చేయబడిన ఒక ప్రశ్నావళిని శివరావుగారు 10/05/1930 తారీఖనాడు తయారుచేయగా కాంగ్రెస్సు అగ్రనాయకులు గ్రామాలకు వెళ్లినపుడు కాంగ్రెస్సు కార్యకర్తలకు ఆ ప్రశ్నావళి పంచపెట్టి దానిని పూర్తిచేయించి తిరిగి తీసుకుచ్చి శివరావుగారికివ్వటం వారు వాటిని సంకలితం చేయించి వ్యాఖ్యానం చేసి కాంగ్రెస్సు అధిష్ఠానంకి పంపించేవారు. ఉప్పు సత్యాగ్రహ ఆందోళన కాలం 1930లో కృష్ణాజిల్లా ముఖ్యంగా బెజవాడలో జరిగనటువంటి కార్యకలాపాలు ఈ క్రింది విధంగా వివరించారు: 15/04/1930 తారీఖునాడు గంపలగూడెం కుమారరాజాగారు మరియు డా. వెలిదండ్ల హనుమంతరావుగారు రెండు విడతలుగా చిన్నపురం వెళ్ళి వారు తయారుచేసి తీసుకుచ్చిన ఉప్పును అమ్మకం చేశారు. 19/04/1930 నాడు నందిగామ బ్యాచ్ అయ్యదేవర కాళేశ్వరరావుగారి ఆధ్వర్యంలో చిన్నపురంలో ఉప్పు తయారుచేయటానికి మచిలీపట్నం వెళ్లారు. తత్ఫలితముగా 28/04/1930 నాడు కాళేశ్వరరావుగారికి కారాగార శిక్ష విధిచారు. మొదటిబ్యాచ్లో ఉప్పు చేసినవారికి అప్పటికే జైలులో నిర్బంధిచబడినవారైన కుమారాజాగారిని జైలునించి తీసుకుచ్చి కోర్టులో హాజరు పరచారు. ముద్దాయిగా వచ్చిన కుమారరాజాగారికి గౌరవ చిహ్నంగా ఆ సమయంలో కోర్టుహాలులోనున్న యావన్మంది ప్లీడర్లు (శివరావుగారు కూడ) లేచి నిలబడటంతో ఆ కోర్టులోనున్న ఆంగ్ల మాజిస్ట్రేటు నిశ్చేష్టుడై వెల వెలపోయాడు. ఆ సమయంలో కుమారరాజాగారికి శివరావుగారే అమికసేక్యూరీ. సత్యాగ్రహం ఉద్యమంలో పోలీసువారిచే అరెస్టు కాబడిన చాలమంది ప్రముఖ కాంగ్రెస్సు నాయకులను కోర్టులో హాజరుపరచినప్పుడు శివరావు గారు కోర్టువారి అనుమతితో అమికస్క్యూరి అంటే ప్రత్యర్థి తరపు వకీలు, defendant lawyerగావుండేవారు. గంపలగూడెం కుమారరాజాగారు, డా. ఘంటసాల శర్మగారు మొదలగు ప్రముఖులకు కూడా శివరావుగారే అమికస్క్యూరీగానున్నారు. శివరావుగారి మీద వచ్చిన మొదటి రాజద్రోహం కేసు నంబరు 46 of 1930 అందులో శివరావుగారు Respondent (దోషి, ప్రత్యర్థి), తనకు వకీలు తానే. 1930 సెప్టెంబరు 12వ తారీఖునాడు

సర్కిల్‌ఇన్స్పెక్టరుగారిచ్చిన వాగ్మూలం ఈ విధంగా "I am the Circle inspector of Bezawdada. I know the respondent. He took active part in civil disobedience campaign and is assisting all most all the civil resisters who were prosecuted by giving legal assistance. I also found him in Congress building whenever I went to arrest members there". ఆ వాగ్మూలాన్నిబట్టి శివరావుగారు న్యాయవాదిగా స్వాతంత్ర్య సమరయోధములో ఎంత కృషిచేసినది విశదమౌతుంది.

04/05/1930నాడు బెజవాడలోని యావన్మంది ప్లీడర్లు అప్పటి మూడురంగుల జాతీయపతాకమును పట్టుకుని రహదార్లలో ఊరేగింపుగా వెళ్లారు. 1/05/1930 నుంచీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉప్పసత్యాగ్రహ ఆందోళన కారణంగా జేలుకువెళ్ళటం వలన వారు బెజవాడ మునిసిపల్ కౌన్సిల్‌కు అధ్యక్ష పదవి పోయినది. వారి స్థానములో సీ. కోదండరెడ్డిగారిని ఎన్నకునుట జరిగింది. వీరు 01/12/1930 వరకు అధ్యక్షునిగా కొనసాగారు. డా. ఘంటసాల సీతారామశర్మగారు 1930 మే మధ్యలో పలు గ్రామాలకు పర్యటనచేసి శివరావుగారు చేసిన ప్రశ్నావళి పూర్తిచేయించి తీసుకుచ్చియిచ్చారు. అంతలో ఉప్పు సత్యాగ్రహ కార్యకలాపాలకి వారికి కూడా 18 నెలల కఠినఖారాగార శిక్ష విధించబట్టి వారు కూడా జైలుకు వెళ్లారు. వారి కేసులో శివరావుగారు అమికస్క్యూరీ (amicus curie) గానున్నారు. 21/06/1930 తేదీన బెజవాడలోని ఆంధ్రరత్న భవనాన్ని పోలిసువారు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో సెక్షన్ 144 విధించారు. మీటింగులూ ప్రసంగాలు నిషేధించారు. 1930 జూన్ నెల 6వ తారీఖునాడు రాజమండ్రీ జైలులోనున్న డాక్టరు ఘంటసాల సీతారామశర్మ, వెలిదండ్ల హనుమంతరావు, డాక్టరు రాయప్రోలు సీతారామశాస్త్రీ, వేలూరి యజ్ఞన్నారాయణశాస్త్రి, నూకల వీరరాఘవయ్య, బ్రహ్మాండం నరసింహంగార్లను రాజమండ్రీ జైలునుండి తెల్లవారామున పాసింజరు రైలుబండిలో వెల్లూరుకు విజయవాడ మీదుగా తీసుకువెళ్లారు. విజయవాడ రైల్వేస్టేషన్లో వారిని చూడ్డానికి వచ్చిన దిగవల్లి శివరావుగారు ఇతర మిత్రులును పోలీసువారి నిఘాలో బహుక్లుప్తంగా మాట్లాడనిచ్చారు. అప్పడు రైలుబండిలో ఖైదీలుగానున్నవారిలో కొందరు శివరావుగారికి చిన్న చిన్న చీటీలు మీద సమాచారం వ్రాసి పోలీసులు చూడకుండా అందిచారు. డా. శర్మగారి చిన్న ఉత్తరం ఆ రోజు శివరావుగారికిచ్చిన దాంట్లో వారిని వెలిదండ్ల హనుమంతరావు గారినీ ఆ రోజు తెల్లవారామున పోలీసు సార్జంటు కృూరంగా నిర్దయగా లాఠీతో కొట్టాడని వారి సామానులు జగ్గులు, కళ్లజోడులు, లాంతర్లను విరక్కొట్టాడని అలా ఎందుకు చేసినదీ మావల్ల తప్పు ఏమిటో మాక్కూడా తెలీదు అని వ్రాసి ఇచ్చారు. ఆ ఉత్తరం నకలు శివరావుగారి చేతి దస్తురీతో వారి నోట్సులోనున్నది. స్వతంత్రయోధుడు, వకీలును అగు పీసుపాటి సీతాకాంతంగారు తిరువూరు జైలులో నుండగా జఫర్షరీఫ్ అనే పోలీసు

హెడ్పోలీసు బంట్రోత్తు సీతాకాంతం గారి ధోవతిని తీసి వైచి దౌర్జన్యంగా కొట్టాడు. అందుకు సీతాకాంతంగారు ఆ పోలీసుమీద క్రిమినలట కేసు పెట్టగా ఆ కేసు విచారించిన జాయింట్మేజిస్ట్రేట్ ఆ పోలీసుకు చాలా తక్కువ శిక్షతో రూ 20/– జుల్మానా విధించారు. ఆ తీర్పును పైఅధికారైన ఆంగ్లేయ జిల్లాకలెక్టరు పక్షపాత దృష్టిలో ఆమాత్రపు శిక్షకూడా ఇచ్చి వుండకూడదని వెల్లడించినట్లు తెలిసింది. స్వాతంత్ర్య సమరయోదులైన బారూ రాజారావుగారు, ధూలియా జైలునుండి విడుదలై వారి స్వగ్రామం రాజమండ్రీకి వెళుతూ బెజవాడలో దిగి శివరావుగారి ఆతిధ్యం స్వీకరించారు. గాంధీ ఇర్విన్సంధి క్రింద పోలీసు కేసులు ఉపసంహరణ ఫలితంగా 02/03/1931 తారీఖ నాడు ఇదివరలో జప్తు చేసిన ఆంధ్రరత్న భవనాన్ని తిరిగి కాంగ్రెస్సువారికి అప్పగించటానికి బెజవాడలో కాంగ్రెస్సు నాయకులందరూ జైలులో వుండబట్టి శివరావుగారిని తత్కాలీన నాయకునిగా ఎంచి వారికి అప్పచెప్పారు. శివరావుగారు వారి మిత్రుడు చెరుకుపల్లి వెంకటప్పయ్య ఇతర కాంగ్రెస్సు కార్యకర్తలు కలసి ఆంధ్రరత్న భననుకు సున్నం కొట్టించి రంగులు కొంతవారుకు స్వయంగానే వేసి జైలునుండి బ్యాచ్లు బ్యాచ్లుగా విడుదలై వచ్చిన స్వతంత్రయోధులకు సన్మాన పుర్వకంగా ఆహ్వానం చేశారు. అప్పుడు కాంగ్రెస్సు వాలంటీర్సు చేసిన నినాదం 'నహీడరెంగే' జైలు నుంచి వచ్చిన మొదటి బ్యాచిలో వున్నవారు జి.దుర్గాబాయి, సృంగార కవి, లక్ష్మణ్రావు మొదలగువారు. 07/03/1931 తారీఖున టంగుటూరిప్రకాశంగారుఆంధ్రరత్నభవన్కువచ్చిజాతీయజండాఎగురవేశారు. 12/03/ 1931 తారీఖున డా.శర్మ, నల్లూరి పాపయ్యచౌదరీ, వేలూరి యజ్ఞన్నారాయణ మొదలగువారిని వెల్లూరు జైలునుండి విడుదల చేశారు. దారిలో మద్రాసులో కొన్నిరోజులుండి వారు 4/03/1931 తారీఖున బెజవాడ చేరుకున్నప్పుడు శివరావు ప్రభృతులు రైలుస్టేషనుకు వెళ్లి స్వాగతం చెప్పారు. కృష్ణా పడమర జిల్లా కాంగ్రెస కమిటీ మీటింగు మార్చి 1931న 10/03/ 1931న ముదునూరులో జరిగిన సత్యాగ్రహ సన్మాన సభకు డా.శర్మ, మతం బాలసుబ్రమణ్యం వెళ్ళారు. తరువాత ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ మీటింగులు ఏప్రిల్ 1931లోను జరిగినవి. స్వరాజ్య పత్రికకు వెంగళరామయ్య బెజవాడలో ఏజన్సీ తీసుకోటానికి నిశ్చయించారు. 10/05/19131 తారీఖున ప్రకాశంగారు బెజవాడ వచ్చారు. నిధులు పోగు చేసుకునేందుకు. వారితో కలసి పనిచేస్తూ తపాలాపెట్టిలా గజనార్ధనరావు అనే ఒక ఇన్స్యూరెన్స ఏజెంటు ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి గ్లాసరీ (నిఘంటువు) కమిటీలో శివరావుగారి కృషి**

1957లో ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులైన అయ్యదేవర కాళేశ్వరరావుగారు వారు ఏర్పాటుచేయనున్న గ్లాసరీ సంస్థ గురించి ముందుగా ముఖ్యమైన నలుగురు

ప్రముఖులుకు వారి అభిప్రాయము కోరుతూ వ్రాయగా వారు నలుగురూ (గిడుగు సీతాపతి, నార్ల వెంకటేశ్వరరావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ) ఏకఖంఠంతో శివరావుగారిని సభ్యునిగా చేర్చమని వ్రాశారు. శివరావుగారు 1934లోనే వ్యవహారిక పదకోశము మరియు శాస్త్ర పరిభాష రచించినవారైనందున వారి పేరు ఆ నలుగురు ప్రముఖులు వక్కాణించటమైనది. శివరావుగారి ఆ పుస్తకమును గూర్చి మద్రాసు హైకోర్టు ప్రముఖ న్యాయవాది అల్లాడి కృష్ణ 20/1/1935న ఇలా వ్రాశారు "this book is first of its kind and supplies a long felt need". ఆ కమిటీ హైదరాబాదులో శాసన సభా మందిరంలో జరిగేది. దానికి విజయవాడలోని రెండు ఉపసభల్లో నొకటి శివరావుగారి ఇంట్లో జరిగేది. మొట్టమొదట అక్టోబరు 1957లో హైదరాబాదు కమిటీలో 32 మంది సభ్యులతో చేయబడింది. తరువాత డిసెంబరు 1958లో సభ్యులని 16 మందిగా చేశారు. తరువాత రెండు సబ్ కమిటీలు విజయవాడలో పెట్టారు. 1958నాటి విజయవాడ శివరావుగారింట్లో సబ్ కమిటీ విశ్వనాధ సత్యనారాయణగారిని అధ్యక్షునిగాను శివరావుగారిని కన్వీనరు. సభ్యులు కాటూరి వెంకటేశ్వరారావు, గరికిపాటి కృష్ణమూర్తి, యమ్.ఆర్.అప్పారావు (శాసనసభ్యులు), గిడుగు వెంకట సీతాపతి, రామనాయడు (శాసనసభ్యులు) మల్లంపల్లి సోమశేఖరశర్మ, భమిడిపాటి కామేశ్వరరావు సభ్యులుగా ఉన్నారు. అదే సబ్ కమిటీని తిరిగి మార్పుచేసి 1959 ఫిబ్రవరిలో శివరావుగారిని అధ్యక్షతన, రామనాయడు, గరికిపాటి కృష్ణమూర్తి, కంభంపాటి సత్యనారాయణ సభ్యులుగా యున్నారు. డిసెంబరు 1958లో History Academy పునావర్ధీకరించబడినది. దాని గవర్నింగ్కౌన్సిల్మరియు ఎడిటోరియల కమిటీ కాళేశ్వరారావుగారి అధ్యక్షతన సభ్యులు శివరావుగారు, రాళ్లబండి సుబ్బారావు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారును. పుట్టపర్తి శ్రీనినివాసాచారిగారు కార్యదర్శి. 1959లో శివరావుగారు వ్రాసిన ఆఫ్రికా జాతీయోద్యమము పుస్తకమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వచరిత్ర విజ్ఞాన అకాడమీవారు ప్రచురణను. 21-08-1959 తేదీన భారత ప్రథమ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్గారు పుస్తకావిష్కరణ చేశారు. 1960 సెప్టెంబరులో కాళేశ్వరరావుగారు శివరావుగారిని భారత రాజ్యాంగమును తెనుగుసేత చేయమని కోరారు. అటు తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు చరిత్ర విజ్ఞాన అకాడమీవారి ఆధర్యములో ఇంకో కమిటీ వేసి అందులో కూడా శివరావుగారిని సభ్యులుగా నియమించారు. 1961లో కాళేశ్వరారావుగారు శివరావుగారు రచించే పుస్తకము ఆంధ్రప్రదేశ్ చరిత్రను తొందరగా పూర్తి చేయమని ప్రేరేపించేవారు. ఈలోపల కాళేశ్వరరావుగారు 26-02-1962లో పరమపదించగా అప్పట్లో విద్యాశాఖామాత్యులుగానున్న పి.వి. నరసింహారావుగారి అధ్యక్షతన అన్ని కమిటీలు కొనసాగాయి. 11/05/1962 నాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ వారి ముగ్గురు సభ్యులు గల కమిటీలో శివరావుగారిని నామినేట్

చేశారు. ఈ కమీటి యొక్క ఉద్దేశం విలువైన వ్రాతప్రతులను మైక్రోఫిల్మింగే చేసి ప్రచురించటం. (for arrangemts to take Micro film copies of Mackenzie manuscripts (to be microfilmed and published) అప్పట్లో జరుగుతున్న ట్రాన్సలేషన్కమిటీలో సభ్యులుగానున్న శివరావుగారు హిందీ మాటలను తెలుగులోకి తీసుకుస్తున్నందుకు శివరావుగారు ఆభ్యంతరం తెలిపి సభకు రాజీనామా చేశారు. పి. వి. నరసింహారావుగారు అప్పటి విద్యామంత్రి ఆ సభకు అధ్యక్షులుగానున్నారు. అలా హిందీ మాటలను తెలుగులోకి తీసురావటం గురించి శివరావుగారు హిందూ పత్రికలో లేఖ వ్రాశారు. వారి రాజీనామాకి కారణం ఆంధ్రప్రభ వారు ప్రచురించారు.

**రాష్ట్రప్రభుత్వంపై కాపీరైటు ఉల్లంఘన దావా**

1941లో ఏనుగుల వీరస్వామయ్యగారి కాశీయాత్ర చరిత్ర అను పుస్తకము మూడవ సంకలనం కాపీరైటుతో శివరావుగారు ప్రచురించారు. మొదటి రెండు (1838 and1860) సంకలనాలు చాల క్లిష్టమైన, వికటమైన గ్రాంధిక తమిళ, తెలుగు పదములు గలిగియుండి ఒకే మెట్టులో కామాగానీ, ఫుల్స్టాపులు గానీ, పేరాలుగాని ప్రయాణం చేసిన దారి (రూట్) మ్యాపుగాని లేక యుండినవి. శివరావుగారు మద్రాసు ఓరియంట ల్లైబ్రరీకి స్వయంగా వెళ్లి బహుముఖ కృషిచేసి మొదటి రెండవ సంకలనంపై నోట్సు వ్రాసుకుని, క్లిష్టమైన పదాల వివరణతో చాల పేజీలకి ఫుట్నోట్లతో వాటిని సాదారణ వాడుక తెలుగు చేసి వీరస్వామయ్యగారి ప్రయాణం చేసిన దారి మార్గపు సూచిక (rout map)తో సంకలనం చేసినట్లుగా వ్రాశారు. 1951 కాపీరైటు యాక్టులో రిజిస్ట్రేషన్కు ప్రావధానం లేదని 1867 కాపీరైటు యాక్టు Press and Registration of Books Act 1867 క్రిందతన 1941 సంకలనానికి తన కాపీరైటును రిజస్టర్ చేశారు. 1975లో ప్రభుత్వ యాజమాన్యములోనున్న ఓరియంటల్మాన్యుస్క్రిప్ట్సు అండ్రిశర్చి ఇనస్టిట్యూట్ (స్టేట్ఆర్కైవ్జ్) వారు శ్రీ పి.సీతాపతి ఐ.ఎ.యస్.అధికారి, వి.పురషోత్తంగార్ల సంపాదకత్వంతో ఈ పుస్తకముకు ఇంగ్లీషు సంకలనం విడుదల చేశారు. శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య, జాయింట్ డైరెక్టరుగా ఆ పుస్తకముకు పీఠిక వ్రాశారు, ఆ ఇంగ్లీషు సంకలనం వచ్చిన కొన్నిరోజులకే వెంకటేశ్వరా యూనివర్సిటీలో ప్రొఫేసర్గా చేసిన డా.జి.యన్.రెడ్డిగారు ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగములో శివరావుగారి 1941 సంకలనం గురించి చెప్పిదానికే ప్రభుత్వమువారు ఇంగ్లీషు తర్జుమా చేశారు అని చెప్పారు. శివరావుగారు తన 1941 సంకలనముతో ఈ 1975 ఇంగ్లషు సంకలనాన్ని పోల్చి చూడగా ఇది నకలేనని చెప్పకనే చెప్పు ఆధారాలు ( శివరావు గారి 3వ సంకలనంలోనున్న తప్పోప్పులు, అపశబ్దాలు, ఫుట్నోట్ల వివరణ) రూట్మ్యాప్పు ఇవ్వకపోడం మొదటి రెండవ సంకలనాలలో రూట్మ్యాపు లేదని) ఇటువంటి విశదమైన ఆధారాలతో శివరావుగారు

హైదరాబాదు సిటీ సివిల్కోర్టులో 1975లోనే ఇంగ్లీషు ప్రతులను ఆపుచేసి తనకు వప్పచెప్పమనీ, నష్టపరిహారం రూ .20000 చెల్లింపమనీ దావావేయటం జరిగింది. కానీ క్రిందకోర్టువారు సంకలనదారుకి వర్తించే కాపీరైటు యాక్టును అన్యధావ్యాఖ్యానించి దావాను త్రోసిపుచ్చారు. తదుపరి శివరావుగారు హైకోర్టుకు అప్పీలు చేశారు. హైకోర్టులో ఏకారణంతో కొట్టివేసిందీ ఇంకా తెలీలేదు.

**శివరావుగారు రచించిన పుస్తకాల అంకితం**

వారి రచనలు ఏ రాజకీయ నాయకునిగాని మంత్రులకుగాని అంకితం చేయలేదు. వారి తల్లితండ్రులకు, గాంధీగారికి, ప్రియమిత్రులకు, సాహిత్యవేత్త, నిస్వార్ధ స్వతంత్ర సమరయోధులకు అంకితం చేశారు. 1928లో దక్షిణాఫ్రికా చరిత్ర గాంధీగారికి, 1933లో అధినివేశ నిజస్వరూపము (డొమీనియన్స్టేటస్) అను స్వతంత్ర సమరయోధుడైన డా. వెలిదండ్ల హనుమంతరావుగారుకు, కొండా వెంకటప్పయ్యగారి సమక్షములో అంకింతం చేశారు. కథలు గాథలను వారి మిత్రులు వాడ్రేవు వెంకట నరసింహారావుగారు, డా. ఘంటసాల సీతారామశర్మ, చెరుకుపల్లి వెంకటప్పయ్య గార్లకు. తమ విశాలాంధ్రవిస్మృతాంధ్ర పుస్తకమును మల్లంపల్లి సోమసశేఖరశర్మ గారికి అంకితం చేశారు. ఇంకో పుస్తకము, పోలీసు వ్యవస్థను సూర్యదేవర రామచంద్రరావు, ఐ.పి.యస్ పోలీసు ఆఫీసరుకు.

**శివరావుగారు ఇతరుల రచనలును ప్రోత్సహించి ప్రచురించిన సందర్భములు**

1. 1929లో భోగరాజు నారాయణమూర్తిగారు రచించిన 'అల్లాహోఅక్బర్' అను పుస్తకముకు తొలిపలుకుగా పరిచయవాక్యాలు శివరావుగారు వ్రాశారు. 2. బసవరాజు అప్పారావుగారి అకాల మరణం తరువాత వారి గొప్ప రచన 'గేయాలు' అను పుస్తకమును శివరావుగారు ప్రేరేపణపైన ఆంధ్ర గ్రంథాలయ ముద్రణాలయం వారు సెప్టెంబరు 1934లో ముద్రించారు (అప్పారావుగారి మరణం 16/06/1933) 3.1936లో బసవరాజు అప్పారవుగారి పాటలను అన్యాక్రాంతముగా వాడుకుని లబ్ధిపొందుతున్నవారు తమ మిత్రులైనను సహించని శివరావుగారు అప్పారావుగారి సతీమణిగారి అనుమతితో మచిలీపట్నంలోని వకీలు నాటక రంగస్థల పద్యప్రియుడైన బంధా కనకలింగేశ్వరరావు తన మిత్రుడైననూ అతను అప్పారావుగారి పద్యాలు పాటలు వాడుకుని లబ్ధిపొందినవాడైనందున అతనిమీద కాళీపట్నం నరసింహమూర్తి చేత బందరులో దావా%[OS45/36] వేయించి సొమ్ము వసూలు చేయించి అప్పారావుగారి వారసురాలైన వారి సతీమణికి అందచేసిన కృషి గణనీయం. 4. మార్చి– ఏప్రిల్ 1939లో బెజవాడలో డి.యస్శర్మ, సివిరెడ్డిగార్లు ప్రచురించుచున్న అమృత సందేశము (mmortal message)

అను ద్విభాషా పత్రికలో గాజుల లక్ష్మీనరసుచెట్టిని గూర్చి పరమేశ్వరపిళ్ళై రచించిన వ్యాసం ముద్రించినది శివరావుగారి ప్రేరేపణపైనే. 5. శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారంతటి మహాపండితుడు తమ పుస్తకము 'ఏకవళి'ని ప్రచురించుకొను పరిస్థితుల్లో లేకపోవడం చూసి శివరావుగారు స్వయంకృషితో 1940లో ఆంధ్రగ్రంథాలయ ప్రెస్సువారిని ప్రేరేపించి ప్రింటింగ్ పేపరు ప్రపంచ యుద్ధ కారణంగా కరువైన రోజులలోనే పేపరును ఇతర దేశమునుండి కొనిపించి ముద్రింపిచారు. ఆ సందర్భమున శివరామశాస్త్రిగారు శివరావుగారికి కృతజ్ఞతలు చెపుతూ ఇట్లా వ్రాశారు "కాగితం తెప్పించటం పుస్తకం ముద్రించట గంభీరమైన ఉదారత. మీ ఔదార్యాన్ని స్వీకరించడానికి నేను తపస్సుచేసి వుండాలి లేదా ఇప్పుడు చేయాలి". 6. బసవరాజు అప్పారావుగారి రచించిన పాటల పుస్తకము శివరావుగారి ప్రేరణపై అప్పారావు మేమోరియల్కమిటీ వారు ముద్రణ చేశారు. శివరావుగారు అప్పారావుగారి జీవితపర్వాన్ని పాలపర్తివారు రచించిన 'మావూరు' పుస్తకము 1972 ప్రచురించారు. 7. గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు రచించిన ముట్నూరి కృష్ణారావుగారి జీవితచరిత్రలో సుబ్బయ్యగారి కోరికపై మొదటి 8 పేజీలు శివరావుగారు సరిదిద్ది తిరగ వ్రాశారు.

**విందులు ప్రచారాలు నిర్మోహమాటంగా నిరాకరించే శివరావుగారు**

18/04/1948 నాడు కాంగ్రెస్సు అగ్రనాయకుడు కె.యమ్మున్షీగారు బెజవాడ వచ్చిన సందర్భములో వారి గౌరవార్ధము విందు ఏర్పాటు చేయగలవా అని అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రశ్నించగా నిరాకరించిన శివరావుగారు ఇలా అన్నారు "cannot foot the bill for Congressmen".

**1972-73లో తెలంగాణాలోని ముల్కీ నియమాలకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రాంతములోని ఆందోళన**

02/12/1972 నాడుఆంధ్రప్రభలోశివరావుగారివ్యాసం"సత్యాగ్రహమునకు సమయము ఆంధ్రలో ఆందోళన గురించిన వ్యాసం ప్రచురించబడింది. అదే రోజున ఆంధ్ర తెలంగాణా సమస్యకు సంబంధిచిన ప్రధానమంత్రి నిర్ణయానికి వ్యతిరేకంగా శివరావుగారు వ్రాసిన రెజొల్యూషన్ను విజయవాడ బార్ అసోసియేషన్ వారు ఏకగ్రీవంగా ఆమోదంతో స్వీకరించడం శివరావుగారు జయంతిపురం రాజాగారు (వాసిరెడ్డి సదాశివేశ్వరప్రసాద్) జాయింటుగా ఇచ్చిన వాగ్మూలం ఆంధ్రజ్యోతిలోను, దైనిక జాగరణలోను అదేరోజు (02-12-1972) నాడు ప్రచురించారు. ఆ సంవత్సరం డిసెంబరు 9వ తారీఖునాడు మఛ్లీ బార్ అసోసియేషన్కు History of Indian Nationalismను గూర్చి ప్రసంగించారు. ఆ నెలలోనే బెజవాడ లాయర్ల కన్వెన్షన్కు రిజొల్యూషన్ రాసి యిచ్చి వారి అధ్యక్షుని కోరికపై ప్రసంగిచారు. తెలంగాణ ముల్కీ నియమాలను

ఖండిస్తూ వారు వ్రాసిన పెద్ద వ్యాసాలను 'వారధి' అనే దినపత్రిక డిసెంబరు 6వ తారీఖున ప్రత్యేక సంచిక వేసి ప్రచురించారు. ఆ ప్రచురణ కాపీలు పంచిబెట్టుట జరిగింది. ప్రముఖ న్యాయవాది Mr. Seervai రచించిన కాన్స్టిట్యూషనల్లానుసరించి శివరావుగారు ఒక మెమొరాండాన్ని వ్రాసి వారి జూనియర్వకీలు యద్దనపూడి హనుమంతరావు ద్వారా ఆంధ్రప్రదేశ్ గవర్నరు (ఖండూభాయ్దే శాయిగారు)కు పంపించారు. భారత ప్రధానమంత్రికి తంతి పంపిచారు. ఆంధ్ర తెలంగాణ సమస్య తీసుకొచ్చిన ముల్కీ విధానం అమలు భారత రాజ్యాంగపై అక్రమం జరిగినట్లని శివరావుగారు ఒక వ్యాసంలో వ్రాశారు. ఆ రోజులలో పోలీసువారు అనవసరంగా విధించిన కర్ఫ్యూపై శివరావుగారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్టు వేయుటకు పెటిషన్స్వయంగా వ్రాసి, తన జూనియర్లాయర్వై. వి. హనుమంతరావు చేత రిట్వేయించారు. జస్టిస్ చెన్నపరెడ్డిగారి బెంచి ఆ రిట్టును స్వీకరిస్తూ గవర్నమెంటుకు నోటీసు జారీచేసి ఇంక ఆ ఆందోళన రోజలలో కర్ఫ్యూ అమలు చేయకుండా నిషేధించారు. మార్చి 1973లో శివరావుగారు "who is responsible for violence?"అను ఒక కరపత్రం వ్రాసి ప్రచురించారు. ఇండియన్ ఎక్స్ప్రెస్ పేపరులో శివరావుగారు సంపాదకుడికి వ్రాసిన లేఖ ఫిబ్రవరి 2 తారీఖున ప్రచురించబడింది. అదే లేఖను తెలుగు అనువాదం చేసి ఆంధ్రప్రభవారు ప్రచురించారు.

శివరావుగారి పుస్తకములన్నిటిలో వారి కథలు గాథలు (1,2,3,4 భాగములు) చాలసార్లు పునర్ముద్రించబడి చాలమందిచే సమీక్షింపబడినది. 1941 నుండి అనేక ప్రముఖ రచయితలు, కళాకారులు, విద్యావేత్తలు సమీక్షించారు. ఆ పుస్తమును శివరావుగారి పెద్ద కుమారుడు కీర్తిశేషులు వెంకటరత్నంగారు 2010లో విశాలాంధ్ర వారిచే పునః ముద్రింపిచారు. ఈ 2010 సంకలనం చాల జనప్రియమైన పుస్తకం. పుస్తకం డాట్నెట్ అను వెబ్ పత్రికలో 2011 జూన్ నెలలో అమెరికా షికాగో వైద్యకళాశాలలో సైకియట్రీ ప్రొఫెస్సర్గానున్న డా. జంపాల చౌదరిగారు ఆన్లైన్పత్రికలో సమీక్షించారు. చిన్నవయస్సులోనే నార్తు అమెరికా తెలుగు అసోసిఏషన్ (TANA TELUGU ASSOCIATION OF NORTH AMERICA)కు ప్రసిడెంటైన చౌదరిగారు వైద్యనిపుణేలాగాక సాహిత్యభిలాషులవటం తెలుగువారికి గర్వకారణం.

**శివరావుగారు 1922 నుండీ స్వతంత్ర పోరాట ఉద్యమాల జ్ఞాపకాల వాగ్మూలం రికార్డింగు**

12/11/1974 తేదీన Dr. పిసత్యనారాయణరావు, డైరెక్టరు, రీజనల్సెక్రటరీ, ఇండియన్కౌన్సిల్ ఆఫ్సోషల్సైన్సురీశర్చి ఉస్మానియా యూనివర్సటీ కాంపస్నుండి వచ్చి శివరావుగారి అనుభావలు జ్ఞాపకాల మీద ప్రశ్నావళికి జవాబులు ఆడియో రికార్డ్ చేశారు. తరువాత మళ్ళీ 26/02/1979 తారీఖన ప్రొఫెస్సర్ సరోజినీరెగాణి ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వంవారి స్వతంత్ర పోరాటలలో హూఈజూ (who is who of freedom during freedom fighting) అను ప్రాణాలిక కోసం ఒక ప్రత్యేక సిబ్బందిని శివరావుగారి వద్దకు పంపిచారు. కానీ శివరావుగారు తాము స్వతంత్ర సమరయోధుడినికానని జైలుకెళ్లలేదని, న్యాయవాదివృత్తిలోనే స్వతంత్ర ఉద్యమాలలో పాలుపంచుకున్నాని చెప్పి తన వాగ్మూలం రికార్డు ఇవ్వటానికి వప్పుకోలేదు. కానీ సరోజనీరేగాణిగారు మరల సిబ్బందిని పంపించి ప్రభుత్వ ప్రణాళిక ఉద్యమంలో పాలుపంచుకున్న హూఈజూ అని బహు ఓరిమితో శివరావుగారిని వప్పించి వారి జ్ఞాపకాలు అనుభావుల వాగ్మూలం 1922 నుండి స్వతంత్రం వచ్చే వరకూ జరిగిన అనేక కార్యకలాపాలు గురించి ఆడియో క్లిప్రికార్డు చేశారు. ప్రభుత్వమువారే కాకుండా వ్యక్తిగతంగా వచ్చి శివరావుగారి వాఙ్మూలం 18/07/1986న రికార్డు చేసినవారిలో త్రిపురనేని వెంకటేశ్వరావుగారు, నర్రా కోటయ్యగారు ఆగస్టు 1980లో ఇండియన్ ఎక్స్ప్రెస్సు పత్రిక ఉపసంపాదకుడు నీలం రాజుమురళీధర్వారిస్టా ఫ్ఫొటోగ్రఫర్ను తీసుకువచ్చి శివరావుగారి ఛాయాచిత్రము తీసి ఆ పత్రికవారి ఆర్కైవ్సులో వుంచారు.

**సన్మానాలు, సత్కారాలు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు శివరావుగారి సాహిత్యకృషికి 1966 సెప్టెంబరు 22లో సన్మానించారు. ఆ సన్మానసభ పార్లమెంటు సభ్యులైన డా.టివియన్ చలపతిరావుగారి అధ్యక్షతన జరిగింది. చాలమంది ప్రముఖులు స్వయంగానే వచ్చి ప్రసంగించి అభినందలు తెల్పినవారిలో సర్వశ్రీ విశ్వనాధ సత్యనారాయణ, మాజీమంత్రి కాకాని వెంకటరత్నం, కవి దీపాల పిచ్చయ్య, ఆంధ్రప్రభ సంపాదకులు నీలంరాజు శేషయ్య, విశాలాంధ్ర సంపాదకులు కంభంపాటి సత్యానారాయణ, నవయుగఫిల్మస్ అధినేత కాట్రగడ్డ శ్రీనివాసరావు, టాటా బెంజ్కంపెనీ విజయవాడ బ్రాంచి మేనెజింగ్డైరెక్టరు బాదుగ శేషగిరిరావు, విజయవాణి సంపాదకులు మల్లెల శ్రీరామమూర్తి, మొదలగువారు. కవిసామ్రాట్ విశ్వనాధ సత్యానారాయణగారు ప్రసంగం చెప్పతూ శివరావుగారి పుస్తకం 1857 పూర్వరంగములు అను పుస్తకం ఆధారంగా తను రచించిన నవల ప్రళయనాయడును శివరావుగారికి అంకితం చేస్తున్నట్టుగా చెప్పారు. అభినందనలు పంపిచిన వారిలో చిరివాడ నుండి శతావధాని వేలూరి శివరామశాస్త్రి, తమిళనాడు ముఖ్యమంత్రి యమ్భక్తవత్సలం, మాజీమంత్రి అవినాషవింగం, ఆంధ్ర లెజిస్లేటి కౌన్సిల్ అధ్యక్షులు గొట్టిపాటి బ్రహ్మయ్య, ఢిల్లీ నుండి నీటిపారుదల మంత్రి కెయల్రావు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు, అంధ్రప్రదేశ్ మాజీమంత్రి తిమ్మారెడ్డి, అడిషనల్డిస్ట్రిక్టు జడ్జి కృష్ణమూర్తి, న్యూ సైన్సు కాలేజీలో అధ్యాపకుడు అక్కిరాజు రమాపతిరావు, జగ్గయ్యపేట నుండి రాజావాసిరెడ్డి సదాశివేస్వరప్రసాద్, ఆంధ్రజ్యోతి

సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు, అమాలాపురం నుండి గోష్ఠి పత్రికాధిపతి గుమ్మడిదల సుబ్బారావు, భీమవరం కాలేజీ అధ్యాపకుడు వై.విరన్రావు మొదలగువారు.

మళ్లీ ఇరవై ఏండ్ల తరువాత 09/11/1986నాడు విజయవాడలో త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు వేమన వికాస కేంద్రం తరపున శివరావుగారిని చాల ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆరోజు జస్టిస్ ఎపి. చౌధరీగారి అధ్యక్షతన ఆ సభ జరిగింది. దాదాపుగా 2000 మంది దాకా రోటరీక్లబ్బ్రాంగణంలో జరిగిన సభకు విచ్చేసి శివరావుగారిని అభినందించారు.

ఆల్ఇండియా తెలుగు రచయితల మహాసభల్లోను, ఆంధ్రప్రదేశహిస్టరీ కాంగ్రెస్సు మహాసభలకును అధ్యక్షత వహించమని కోరటం జరిగిందిగాని శివరావుగారు వెళ్లలేదు. ఎపి హిస్టరీ కాంగ్రెస్సువారు 7/08/1978న విజయవాడ కెబియన్ కాలేజీలో జరిగిన సభలోనూ మరియూ 06/03/1982న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగినసభలోను శివరావుగారిని ఇన్యాబ్సెన్షియాగా (అప్రత్యక్షంగా) సన్మానించారు. దిగవల్లి రామచంద్ర (చర్చ) 04:50, 2015 ఏప్రిల్ 3 (UTC). 22/09/1986: గాంధీ స్మారకనిధి అధ్యక్షులు కోదాటి నారాయణరావుగారు శివరావుగారిని మళ్లీ రెండోసారి 1986లో సన్మానించటాని నిశ్చయించి ఆహ్వానించారు. కాని శివరావుగారు వెళ్లలేదు.

శివరావుగారి మార్గదర్శంతోనూ, వారి పుస్తకాలు ఉపయోగించి పి.హెచ్.డి పట్టబద్రులైన ప్రముఖులు కొత్తపల్లి వీరభద్రరావుగారు 1959లో మహారాజా కాలేజీ విజయనగరంలో లెక్చరర్గానున్నప్పుడు వారు పిహెచ్చి పట్టాకు శివరావుగారు 1941లో సంకలంనం చేసిన ఏనుగుల వీరస్వామయ్యగారి కాశీయాత్ర చరిత్ర 3వ సంకలనం అను పుస్తకమును శివరావుగారి అనుమతితో ఉపయోగించి పట్టభద్రులైరి. వారు 26/01/1960 తారీఖున కృతజ్ఞతాపూర్వక అభివందనముల లేఖ వ్రాశారు. అక్కిరాజు రమాపతిరావుగారు 1964లో న్యూసైన్స కాలేజీ హైదరాబాదులో లెక్చరర్గానున్నప్పుడు వీరేశలింగంగారి మీద సాహిత్యాన్వేషణ చేయుచూ పిహెచ్చడి పట్టాకోసం అన్వేషణ చేసే రోజులలో మొదటిసారిగా శివరావుగారి దగ్గరకు వచ్చివారి మార్గదర్శంతోనూ వారి వద్ద నుండి అనేక అపూర్వ పుస్తకములు చూసి నోట్సు వ్రాసుకుని డాక్టరేటు పట్టా పుచ్చుకుని కృతజ్ఞతాపూర్వక అభినందనలతో 23/07/1965 తారీఖున పెద్ద లేఖ వ్రాయటామేకాక శివరావుగారి గురించి అనేకసార్లు వార్తాపత్రికలలో వ్యాసాలు వ్రాశారు. అందులో కొన్ని 22/12/1972 నాటి ఆంధ్రప్రభలో తాతలనాటి చరిత్రలను త్రవ్వి తీసిన ప్రఖ్యాత చరిత్రకారుడు శివరావుగారు అనియు మరియూ 15/02/1988 నాటి ఆంధ్రప్రభలో ప్రామాణిక చరిత్రకారుడు దిగవల్లి అనియు ప్రచురితమైనవి. వై విరన్రావు W G B College భీమవరం కాలేజీ లెక్చరరుగా ఉన్నప్పుడు వారూ మరియూ ఇంకా

కొందమంది ఇతరలు గూడా అదే విధముగా శివరావుగారి మార్గదర్శన కోసం వారి దగ్గరకు రావటం జరిగింది. ప్రముఖ సాహిత్యవేత్త, చరిత్రకారుడు బంగోరే (బండి గోపాలరెడ్డి), పి. హెచ్. డి పట్టా కోసం కాకపోయినా, శివరావుగారికి "ఏకలౌవ్య శిష్యుడు నమస్కారం" అని సంబోధించి అనేక విషాయాలను సంగ్రహించేవారు. వకుళాభరణం రామకృష్ణ జెఎన్టి విశ్వవిద్యాలయంలో చరిత్ర పరిశోధన చేసే రోజులలో విరేశలింగంగారి మీద చారిత్రక పరిశోధనకు శివరావుగారు 1940 శతాబ్దంలో రచించిన వ్యాసాలనుపయోగించి నటుల తమ పి.హెచ్.డి థీసీసులో పేర్కొనిరి.

**శివరావుగారిని గూర్చి ఇతర రచయితలు తమ తమ పుస్తకాలలో-**

1. బౌద్ధమహాయుగం (విజ్ఞానచంద్రికా గ్రంథమాల ద్వారా 1925లో ప్రచురణ). రచయిత వేలూరి సత్యనారాయణ ఆ పుస్తక పరిచయంలో శివరావు గూర్చి)
2. శ్రీ వాసిరెడ్డి సదాశివేశ్వర ప్రసాద్, (జయంతిపురం జమీందారు) గారు ఆయన రచించిన 'గీతామృతం'లో.
3. గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి 'మిత్రులు నేను'
4. దాసు విష్ణురావుగారి స్వీయచరిత్ర 1939
5. పెద్దిభొట్ల వీరయ్యగారి స్వీయచరిత్ర
6. అయ్యదేవర కాళేశ్వరరావుగారి స్వీయచరిత్ర
7. కురుగంటి సీతారామభట్టాచార్యులు గారు తమ పుస్తకము నవ్యాంధ్ర చరిత్రవీధులు అను పుస్తకములో శివరావుగారిని గూర్చి ప్రశంసిచారు

**శివరావుగారికి అంకితమైన పుస్తకములు**

1. విశ్వనాధ సత్యనారాయణగారి పుస్తకం ప్రళయనాయడు 1960లో న బంగోరె బండిగోపాలరెడ్డిగారి బ్రౌను జాబులు 1973లోన అక్కిరాజు రమాపతిరావు గారి కొమ్మరాజు లక్ష్మణరావుగారి జీవితచరిత్ర 1978లోన ఎన్.గోపిగారి పుస్తకం పారిస్రృతి వేమన పద్యాలు

1988లో వ వ శివరావుగారి ప్రసంగాలు వవవారు సభలకెళ్ళడం ప్రసంగాలు చేయటం సమయం వృధా అవుతుందని చాల తక్కువగా ప్రసంగాలు చేసేవారు. కానీ వారు చేసిన కొన్ని ప్రసంగాలు వారు వెళ్లిన సభలు ఈ క్రింద విశదీకరించబడినవి.

నవంబరు 11 1938 ఆల్ఇండియా రేడియో మద్రాసు స్టేషన్ప్రోగ్రామ్డైరెక్టరు వీరికి ఉత్తరం వ్రాశారు. వారి పుస్తకం అప్పట్లో ప్రచురంచబడి నవ్యవహార కోశం ఆధారం చేసుకుని ఇంగ్లీషు మాటలకు తెలుగు కావలసిన ఇంకా విజ్ఞాన పదకోశం మీద కూడా విశేషంగా చెప్పమని. కానీ శివరావుగారు వెళ్ళలేదు.

ఫిబ్రవరి 6 1951 : ఆల్ఇండియా రేడియో మద్రాసు స్టేషన్నుండి శివరావుగారు ఇంగ్లీషులో కృష్ణదేవరాయలు మీద చేసిన ప్రసంగం ప్రసారం చేయబడింది.

అక్టోబరు 16 1953 : ఆల్ఇండియా రేడియో విజయవాడ స్టేషన్నుండి ఆంగ్లంలో 'నేషనల్వాగ్' మీద చేసిన ప్రసంగమును ప్రసారం చేసారు.

1960: ఆల్ఇండియా తెలుగురచయితల సభ హైదరాబాదులో జరిగినప్పుడు శివరావుగారు బ్రిటిష్ వారి పరిపాలనా కాలంమీద ప్రసంగించారు.

1966: వారికి ప్రభుత్వ సన్మానము చేసిన సందర్భములో వారు మాట్లాడుతూ, స్వతంత్రపోరాటంలో వారికి ప్రేరేణగలుగుటకు తోడ్పడిన శక్తులు, చరిత్ర, చరిత్ర పరిశోధన గూర్చి బహునైపుణ్యముగా విశ్లేషించి చెప్పారు. బ్రిటిష్ వారి కాలంలో ఆ ప్రభుత్వముపై తను చేసిన తీవ్ర విమర్శనలు గురించి చెప్పారు, స్వతంత్ర పోరాటములో నిస్వార్ధముతో బలిదానం అయిన అనేక ప్రముఖులను స్మరించి నివాళులర్పించారు. ప్రభుత్వము చేస్తున్న అసమర్ధక సాహిత్య ప్రచురణలను ఎత్తి పొడిచారు.

జనవరి 22 1969: అయ్యదేవర కాళేశ్వరరావుగారి జయంతి సభ, రామమోహన లైబ్రరీ హాలు, విజయవాడలో జరిగినప్పుడు శివరావుగారు ప్రసంగిచారు.

మే 31 1981: మాడపాటి సుకుమార్స్మారకోపన్యాసము-గ్రామ రాజకీయాలు మీద హైదరాబాదులోని కృష్ణదేవరాయ భాషా నిలయంలో ప్రసంగించారు.

బెజవాడ న్యాయవాద సంఘంలోను, రామమోహన లైబ్రరీలోను చాలసార్లు ప్రసంగించడం జరిగింది

నవంబరు 28 1982: చెరుకుపల్లిలో లైన్సుక్లబ్లో వైద్యనిపుణులు డా. కొడాలి పాపారావుగారి అధ్యక్షతలో శివరావు గారి ప్రసంగము దేశచరిత్రపై మత ప్రభావము అను విషయముపై ప్రసంగించారు.

**మతం, సంస్కృతి మీద శివరావుగారి ఆశయాలు**

ఏ దేశంలో ఉన్నా ఏ వృత్తిలో ఉన్నా మన సంస్కృతి పూర్వచరిత్రను గూర్చి తెలుసకోవాలనీ, వాటిని తరతరాలుగా నోటిమాటగా నైనా వంశపారంపర్యంగా అందజేయాలని ఆయన చెపుతూ వుండేవారు.

**85 ఏండ్ల పైబడిన తరువాత చేసిన సాహిత్యకృషి**

ఆయన 1990 వరకు చురుకుగా 85 యేండ్లు దాటిన పిమ్మట కూడా యధావిధిగా చదువుతూ వ్రాసుకుంటూ వుండి సాహిత్యకృషి చేశారు. ఆయన 1985 నుండి 1990 మద్యకాలంలో వ్రాసిన 55 వ్యాసాలు వివిధ పత్రికలలో ప్రచురించబడ్డాయి. వాటిలో 32 వ్యాసాలు రాజమండ్రి నుంచి ప్రచురింపబడే 'సమాలోచన' పత్రికలోనూ,

3 వ్యాసాలు నెల్లూరు నుండి ప్రచురించబడే 'జామీనురైతు' పత్రికలోనూ, 8 వ్యాసాలు 'ఉదయం' పత్రికలోనూ, 10 వ్యాసాలు 'ఆంధ్రప్రభ' దినపత్రికలోనూ మరియు 2 వ్యాసాలు 'ఆంధ్రప్రభ' వారపత్రికలోనూ ప్రచురించారు. ఏప్రిల్ 25 1983న ఆయన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన నందమూరి తారకరామారావు గారికి కాంగ్రెస్పరిపాలనలో దిగజారిన సాహిత్య పోషన గూర్చి బహిరంగ లేఖ వ్రాసారు.

అక్టోబరు 1981లో ప్రముఖ రచయిత డా.ఎన్.గోపిగారు తమ రచనలను శివరావుగారికి బహుకరించారు. డా.గోపిగారు 1988లో వారు రచించిన పుస్తకం ఒకదానిని శివరావుగారికి అంకితం చేశారు. నవంబరు 1981లో ప్రముఖ రచయిత ఆరుద్ర శివరావుగారిని సాహిత్యగోష్ఠి జరిపారు. మే 4 1983న కావలి జవహర్భారతి సంస్థ అధిపతి ఎం.పి.ఆర్.రెడ్డిగారు శివరావుగారి బహిరంగలేఖని అభినందిస్తూ వ్రాశారు.

ఫిబ్రవరి 26 1983న కాట్రగడ్డ మధుసూదనరావుగారు తమ మిత్రులు మాజీమంత్రితో కలసి వారు తలపెట్టిన 'కృష్ణాజిల్లా కాంగ్రెస్సు చరిత్ర'కు సలహానివ్వమని శివరావుగారిని కోరారు. అటుతరువాత డిశంబరులో ఆ పుస్తకము విడదలవటం చూసిన శివరావుగారు విచారం వ్యక్తం చేశారు.

ఉన్నత ఆశయాల గీటురాయితో పనిచేసే శివరావుగారికి చరిత్రాంశాలపై వ్రాతల లోటుపాటులు సరిపెట్టుకోలేరు. ఆ రోజులలోనే తెలుగు అకాడమీ వారు శివరావుగారిని మాండలిక పరిశోధన గూర్చి తమ అభిప్రాయాలు సలహాలివ్వమని కోరారు. 1985లో వారి ఆఖరి పుస్తకము 'వీరేశలింగం వెలుగు నీడలు'ను త్రిపురనేని వెంకటేశ్వరావుగారి 'వేమన వికాసకేంద్రం' వారు ప్రచురించారు. శివరావుగారు 90 ఏండ్ల తరువాత వారి కుమారునితోపాటు ఆంధ్రేతర రాష్ట్రములకు వెళ్ళడం మూలంగా కొన్ని రచనలు ప్రచురింపబడలేదు. సమాలోచన పత్రికాధిపతి బులుసు సీతారామశాస్త్రిగారు 1988 పరమదించబట్టి వారి పత్రిక మూతపడిపోయింది. అప్పటి దాకా శివరావుగారి వ్యాసాలు ఆ పత్రికలో చాల ప్రచురితమైనవి.

1988 ఫిబ్రవరి 15 ఆంధ్రప్రభలో డా.అక్కిరాజు రమాపతిరావుగారు వ్రాసిన 'ప్రామాణిక చరిత్రకారుడు దిగవల్లి' అనే సమీక్షా వ్యాసం శివరావుగారి సాహిత్య కృషి సమీక్ష. 1990 సంవత్సరంలో శివరావుగారు 93 ఏండ్లు పూర్తిచేసుకుని ఆరోగ్యంగానే వుంటూ అంతర రాష్ట్ర వాసంలో వారికి తగిన పుస్తకాలు పత్రికలు దొరక్కపోయినా కూడా సాధ్యమైనవి తెప్పించుకు చదువుతూ వ్రాస్తూ చాల నిశితమైన మనోబలంతో వుండేవారు. అప్పటిదాకా ఒక కంటిలో కాటరాక్టుతోనే క్రమక్రమంగా చూపు తగ్గిపోతున్నను వారికి కాటరేక్టు శస్త్రచికిత్స యిష్టంలేని కారణంగా శస్త్ర చికిత్సకు ఒప్పుకోలేదు. కాని 1991లో కొత్తగా వచ్చిన ఇన్ట్రాఆక్యులార్లెన్సు ఇమ్ప్లాంటేషన్తోకాటరాక్టు చాలా సులువని భూతద్దంలాంటి కళ్లజోడు పెట్టుకోవక్కర్లేదనీ

టైమ్స్ ఆఫ్ ఇండియా పేపరులో ఒకరోజు చదివి ఆపరేషనుకు ఒప్పుకొని గుజరాత్లోని ఆనంద్ (బరోడా దగ్గర) ఆపరేషన్చేయించుకున్నారు. వారికి చూపు బాగుపడినందుకు వారికి ఆనందమైన పని. చదవటం, వ్రాయటం సాగించారు. మరో ఏడాదిన్నర జీవించి 1992 అక్టోబరు 3లో 95 పడిలో ప్రవేశించిన తరువాత పరమదించారు.

**రచనలు**

ప్రధానవ్యాసము: దిగవల్లివేంకటశివరావురచనలజాబితా

**ముద్రిత రచనలు**

ఆంగ్ల రాజ్యాంగము
కథలు గాథలు
పోతన వేమనల యుగము (1922) (1924)
హిందూధర్మ సంగ్రహము (1926).
హిందువుల ఋణములు, అన్యాక్రాంతములు (1926)
దక్షిణాఫ్రికా (1928): విజ్ఞాన చంద్రికామండలి వారి ప్రచురణ
నీలాపనింద (1929)
సత్యాగ్రహ చరిత్ర (1930) మొదలగునవి.

**అముద్రిత వ్యాసములు**

కథలు గాథలు 5, 6 భాగములు, ఆంధ్రదేశచరిత్ర, విస్మృతాంధ్రము విశాలాంధ్రము 2వభాగము, 1857 నాటి భారత స్వాతంత్ర్యసమరము, జాతీయోద్యమ చరిత్ర, దిగవల్లి తిమ్మరాజుగారి జీవతకాలము (1794–1856), శివరావుగారి దివాన్గిరి, భారతదేశ కులవ్యవస్థ ఇత్యాదులు దాదాపు యాభై వ్యాసములు.

బెజవాడ ఏలూరురోడ్డు అంటే బీసెంట్రామందిరంవీధిలో లాయర్రీ చెరుకుపల్లి కోదండరామయ్యగారి ఇంటికి ఎదురుగా స్వంత ఇంట్లో ఉండేవారు. వీరి ఇంటికి ఎదురుగా ఉన్న పానకాలుగారింట్లో మా చిన్ననాయనమ్మ భాగ్యమ్మగారింట్లో ఉండి నేను ఇంటర్ చదివా. డిగ్రీ ఈ ఇంటికి ప్రక్కనే ఉన్న ఇంజనీర్ కోండయ్యగారింట్లో గదిలో ఉండి చదివా. ఇంటర్, డిగ్రీ రెండూ ఎస్ఆర్ఆర్ కాలేజిలోనే. మా బుల్లిమామ్మ మనవళ్ళు సూరి రాధాకృష్ణమూర్తి, వెలమకన్ను శోభనాద్రి నాకు సీనియర్లు. శోభనాద్రి తమ్ముడు రామమూర్తి నాకు సహాధ్యాయి. శివరావుగారి ఇద్దరబ్బాయిలలో చిన్నవాడు సూర్యనారాయణ అతని అన్నయ్యా మాకు కాలేజీలో సీనియర్లు. కలిసి వెళ్ళటం రావటం సాయంత్రాలలో హోటల్స్లో టిఫిన్ కాఫీలు పార్కుల్లో కూర్చోవటాలుతో మా మధ్య స్నేహం బాగా ఉండేది. తరచుగా శివరావుగారింటికి వెళ్లి వారి దర్శనం చేసేవాడిని. పెద్దగా చనువు పెంచుకోలేదు. అప్పటికే అంటే 1956– 60లో శివరావుగారి ప్రతిభ

ఆంధ్ర దేశమంతా మారు మోగింది. శివావుగారిని చూస్తే లాయర్ గెటప్‌లో అల్లు రామలింగయ్యలాగా అనిపిస్తారు.

చరిత్రగర్భంలో దాగి ఉన్న నిగూఢ అంశాలను వెలికితీసి లోకానికి అందించేవారు. భారతీయ సంస్కృతీ, ఆంధ్ర సంస్కృతీలపై విపరీతమైన అభిమానం ఉన్న రావుగారు వాటిలోని విశేషాలను ఎన్నిటినో పుస్తకాలుగా రాసి విజ్ఞానం పంచారు. ఏనుగుల వీరాస్వామయ్య రచించిన 'కాశీయాత్ర చరిత్ర'ను 1914లో మొదటిసారిగా ప్రచురించి యాత్రాసాహిత్యానికి నాంది పలికారు రావుగారు.

శివరావుగారి కాలంలో బెజవాడ లాయర్లలో శ్రీ చెరుకువల్లి పట్టాభిరామయ్యగారు, ఆయన తమ్ముడు కొదండరామయ్యగారు నాకు దూరపు బంధువులు పట్టాభి రామయ్యగారు సివిల్లాయర్. ఆయనకు గొప్ప సాహితీబృందం ఉండేది. చలం పౌరాణిక నాటక నటుడు కృష్ణ పాత్ర ఫేం అబ్బూరి వరప్రసాదరావు, మొదలైన నటులు ఆనాటి రచయితలూ కవులు వారి బృందంలో ఉండేవారు.❀



## 42) ఆంధ్రచరిత్ర చతురానన శ్రీ చిలుకూరి వీరభద్రరావు

17-10-1872న పశ్చిమ గోదావరిజిల్లా రేలంగిలో ఒక పేద బ్రాహ్మణ కుటుంబంలో చిలుకూరి వీరరాజు దంపతులకు శ్రీ చిలుకూరి వీరభద్రరావు జన్మించారు. సంస్కృత ఆంధ్రాలలో సాధికారత సాధించారు. దేశోపకారి, విబుధ రంజని, సత్యవాదిని, ఆంధ్రకేసరి మొదలైన పత్రికలకు సారధ్యం వహించారు.

1909లో మద్రాస్ వెళ్లి, 'విజ్ఞాన చంద్రికా మండలి' వారి గ్రంథమాలలో 'ఆంధ్రుల చరిత్ర'ను రెండు భాగాలుగా రచించి 1912లో వెలువరించారు. అప్పుడే రూపుదాలుస్తున్న ఆంధ్రోద్యమానికి ఊపిరులూదారు. 'ఇతిహాస తరంగిణి గ్రంథమాల'ను రాజమండ్రిలో స్థాపించి మొదటి ప్రచురణగా 'ఆంధ్రుల చరిత్ర-3' మూడవ భాగాన్ని 1916లో వెలువరించారు. కాకతీయ ఆంధ్రరాజుల చరిత్ర, ఆంధ్రరాజుల చరిత్ర రాసి 1936లో ప్రచురించారు. నిశిత పరిశోధన నిక్కచ్చితనం, అపరిమిత పరిజ్ఞానం నిష్కర్ష విశ్లేషణ రావు గారి సొత్తు. అవే భావితరాలకు మార్గదర్శకాలయ్యాయి.

'పెరిస్తా' అనే విదేశీ యాత్రికుడు, చరిత్రకారుడు "అళియ రామరాయలు ఒకప్పుడు గోల్కొండ నవాబు కుతుబ్ షా వద్ద పని చేశాడని, మరొక సుల్తాన్ ఆయన

కోటపై దాడి చేస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోగా, కుతుబ్ షా తరిమేశాడని, అప్పుడు శ్రీ కృష్ణ దేవరాయలవద్ద ఉద్యోగం సంపాదించాడని, ఈ విషయం తనకు ఒక అనామకుడైన చరిత్రకారుడు చెబితే నమ్మి రాశాను" అని రాశాడు. ఇది యదార్థం కాదని వీరభద్రరావుగారు భావించారు. అళియ రామరాయల వ్యక్తిత్వం, ప్రవర్తన, తల్లి కోట యుద్ధంలో ఆయన చూపిన ధైర్య సాహసాలు చూస్తే ఇదంతా కట్టుకథగా భావించి, లోతైన పరిశోధన చేసి అసలుసిసలైన చరిత్ర రాసి మహోపకారం చేశారు.

❀ చిలుకూరి రచనలు – రాజమహేంద్రపుర చరిత్రము ఆంధ్రుల చరిత్రము, జీర్ణకర్ణాట రాజ్యచరిత్రము, తిక్కన సోమయాజి, తిమ్మరుసు మంత్రి, శ్రీనాథ కవి, శివాజీ చరిత్ర, కర్ణ సామ్రాజ్యము, నవరసిక మనోల్లాసిని, స్వయం సహాయము, వరలక్ష్మీ విలాసము, హిందూ సంసారము, హిందూ గృహము, హాస్య తరంగిణి, సుమిత్ర, ఆళియ రామరాయలు, నాయకురాలి దర్పము, అశ్వత్థామ అచ్చి, అశోక చక్రవర్తి ధర్మశాసనములు.

❀ రాజమండ్రిలో 'ఆంధ్ర పరిశోధన సభ' స్థాపనలో కీలకపాత్ర చిలుకూరివారిదే. 1928లో నంద్యాల పట్టణంలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి ఆధ్వర్యంలో జరిగిన 'ఆంధ్రమహాసభ'లో శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారికి 'ఆంధ్ర చరిత్ర చతురానన' బిరుదు ప్రదానం చేసి సత్కరించారు. చిలుకూరివారు కొవ్వూరులో 17-5-1939న 67వ ఏట మరణించారు.

సత్య ప్రకటనమే సత్పరిశోధనకు లక్షణం అని నమ్మిన నిర్భీకులు రావుగారు. తెలుగువారిలోని కొన్ని జాతులు, వర్ణాలు గురించి ఆయన వెల్లడించిన నిర్ణయాలు కొందరు సంస్థానాదీశులకు కోపం తెప్పించాయి. దీన్ని గమనించిన వేదం వెంకట రాయ శాస్త్రి గారు "వీరభద్రరావుగారు! ప్రమాదము సుమండీ"యని మందలించారట. కాని తను నమ్మిన మార్గంలోనే నడిచారు. మొగమాటం అనేది పూజ్యం. సత్య శోధనానికి ఆస్తి, ఆరోగ్యం ఖర్చు చేసిన మహానుభావులు. ఆయన మిడికింది 'ఇస్కూలు ఫైనల్' మాత్రమే కాని 'చరిత్ర చతురాననులయ్యారు'. ఒక సభలో కట్టమంచి రామలింగారెడ్డి "వీరభద్రరావుగారి విమర్శనశక్తి చాల గొప్పది. దానిని వర్ణింప నా కరతలే"దని చెప్పారు.

"ఆంధ్ర చరిత్రకారులలో వీరభద్రరావుగారు, లక్ష్మణరావుగారు, రామయ్య పంతులుగారు, వీరేశలింగము పంతులుగారు ఒకే శ్రేణికి చెందినవారని విజ్ఞుల భావన. చిలుకూరి వారి 'ఆంధ్రుల చరిత్ర' ఆంధ్రులలో జాతీయోద్యమానికి దారి చూపింది. చిలుకూరి వారి చరిత్ర పరిశోధనా రంగం వలన ప్రాచీన ఆంధ్ర సౌభాగ్యం, ప్రాచీన సామ్రాజ్య వైభవం తెరలు తెంచుకొని వచ్చి మధుర నాట్యం చేసింది" అని అన్నాడొక విశ్లేషణ శిఖామణి. ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ కుందూరి ఈశ్వరదత్ చిలుకూరివారి మేనల్లుడు.

వీరేశలింగంగారి తర్వాత చరిత్రకారులకు చిలుకూరివారే మార్గదర్శకులు అంటారు.❁

## 43) కృష్ణాగోదావరి బేసిన్లో చమురు, సహజ వాయు నిక్షేపాల ఉనికి తెలిపిన అనుపమ భూగర్భ శాస్త్రవేత్త శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రి



భూగర్భశాస్త్ర లోతులు తరచిన శాస్త్రవేత్త శ్రీ వావిలాల వాసుదేవ శాస్త్రి గారు 24-8-1926న కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శ్రీ వావిలాల సీతారామ శాస్త్రి దంపతులకు జన్మించారు. బి ఎస్ సి ఆనర్స్ తర్వాత 1946లో ఏం ఎస్ సి చేసి, కెనడా వెళ్లి ఆల్బెర్టా యూనివర్సిటిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ రిసెర్చ్ ఫెలోగా ఉంటూ పరిశోధనలు చేశారు.

అస్సాంలోని దిగ్బోయిలో అస్సాం ఆయిల్ కంపెనీలో అసిస్టెంట్ జియాలజిస్ట్‌గా చేరి, జియాలజిస్ట్‌గా 1949లో పదోన్నతి పొందారు. అప్పర్ అస్సాంకు సుర్మా వాలీకి మధ్య మైక్రో ఫోర్మానిఫెరల్ అధ్యయనానికి నాంది పలికారు. అలాగే సింధు-బెలూచిస్తాన్ ప్రాంతాలలో మేసో జాయిక్ ప్లాంటానిక్ ఫోరామిని ఫెర అధ్యయనం కూడా చేశారు. రాజస్థాన్‌లోని జై సల్మేర్‌లోనూ అధ్యయనం చేసి 'పాలో జిగ్రాఫికల్ మాప్' తయారు చేశారు.

జియలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో జియాలజిస్ట్‌గా పదవి పొంది, పదేళ్ళు పని చేశారు. డెహ్రాడూన్‌లో ఆయిల్ అండ్ నేచురల్ గాస్ కమిషన్‌కు జనరల్ మేనేజర్‌గా ఉన్నారు. తర్వాత శాస్త్రిగారు 'రిసోర్స్ అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పెట్రోలియం ఎక్స్ ప్లోరేషన్ సంస్థ'ను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సంస్థ తొలి అధిపతిగా ఉండి నాలుగు సంవత్సరాలు సేవలందిస్తూ పరిశోధనలను వేగవంతం చేశారు. .N.G.Cలో ఉంటూనే సీనియర్ శాసన లిపి శాస్త్రజ్ఞులుగా (పాలయింటా లజిస్ట్) 1959-63 మధ్యకాలంలో నాలుగేళ్ళు పరిశోధనలు చేశారు. ఇండియాలో ప్రకృతి వనరులు గుర్తించటంలో అద్భుత పరిశోధనా పాటవం ప్రదర్శించారు. బాంబే హైలో సున్నపు రాళ్ళు ఉన్నట్లు అంచనా వేసి, నిజమని నిరూపించారు. మన రాష్ట్రంలో కృష్ణా-గోదావరీ పరివాహక ప్రాంతాలలో చమురు, సహజ వాయువుల నిక్షేపాలు ఉన్నట్లు మొట్టమొదటగా గుర్తించి అంచనా వేసింది వావిలాల వాసుదేవ శాస్త్రిగారే. పాలార్ బేసిన్‌లో కూడా సహజవాయువు చమురు నిక్షేపాల కోసం అన్వేషణ జరిపారు. 'ఆర్బిటో లైన్స్ ఆఫ్ బర్మా టిబెట్ అండ్ ఇండియా' అనే ఆయన చేసిన అత్యుత్తమ పరిశోధనా ఫలితాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిఫరెన్స్ బుక్‌గా 1957లో ముద్రించింది.

భౌగోళిక ఆకృతీకరణ లేక అమరిక (జగ్రాఫికల్ కాన్ఫిగరేషన్), జియో టెక్నానిక్స్‌లపై శాస్త్రిగారు చేసిన అధ్యయన ఫలితమే కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు, ఖనిజ వాయువు ఉనికి బయట పడింది. గోదావరి తీరంలో ఆన్‌లైన్, ఆఫ్ షోర్లలో చమురు నిక్షాపాలున్నాయని ఆయన చెప్పింది రుజువైంది. ఉష్ణ కుండాల వలన ఆగ్నేయ భారతంలో అత్యధికంగా హైడ్రో దేర్మల్ గ్రేడిఎంట్ ఉందని ఆయన ఊహించి చెప్పిన మాట యదార్ధమైంది కూడా.

ఆసియాలోని 'ఆయిల్ అండ్ గాస్ మాప్'ను 1-5 మిలియన్ నిష్పత్తిలో తయారు చేసే బృందానికి నాయకత్వం వహించి, తెలియజేసిన దానిని 1978లో యు. యెన్. ప్రచురించింది. దీన్ని 1985, 1989లలో మళ్ళీ సవరించి ప్రచురించారు. ఈ బృందమే 'సెడిమెంటరి బేసిన్ మాప్ ఆఫ్ ఇండియా' కూడా తయారు చేసింది. లక్ష ద్వీపంలోని పూగా వాలీ జియోధర్మల్ స్టీం రిజర్వాయర్‌పై శాస్త్రిగారు డా వి ఎస్ కృష్ణస్వామితో కలిసి తీవ్ర కృషి చేశారు. ఇండియాలోని ఈస్ట్ కోస్ట్ బేసిన్‌లు ఐన మహానది, కృష్ణా, గోదావరి, పాలార్, కావేరి బేసిన్‌ల జియో టెక్నానిక్స్, మరియు పరిణామంలపై ధారావాహికంగా విలువైన పరిశోధన పత్రాలు రాసి ప్రచురించారు. తాను పని చేస్తున్న సంస్థలోనే సూపరింటేండింట్ జియాలజిస్ట్‌గా (1963-64) రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ విభాగానికి జాయంట్ డైరెక్టర్‌గా (1964-68) బాధ్యతలు నిర్వహించారు. వీరి తర్వాతనే వో యెన్ జి సి తమిళ గుత్తాధిపత్యంలోకి వెళ్ళింది. తెలుగువారు తెల్లమొహాలు వేసుకొని కూర్చుండి పోయారు.

వాసుదేవ శాస్త్రిగారు నేషనల్ అకాడెమి ఆఫ్ సైన్సెస్ నుంచి ఫెలోషిప్ పొందారు. 1968-75 కాలంలో తొమ్మిదేళ్ళు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్ ప్లోరేషన్ సంస్థకు ముఖ్య అధిపతిగా ఉండి, విద్యార్థులను పరిశోధనా రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దారు. బ్యాంకాక్‌లో ఉన్న స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనికి ఐక్యరాజ్య సమితి విభాగంలో E.S.C.A.P ఆధ్వర్యంలో 1975లో ప్రధాన సలహాదారుగా ఉంటూ భారత కీర్తి పతాకను ఘనంగా ఎగురవేశారు. E.S.C.A.P పధకం నిర్వహణకు ప్రత్యేక విధి నిర్వాహకులుగా, ఆర్ధిక విషయాల అధిపతిగా ఉన్నారు. O.N.G.C ఇన్ సతి ట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోరేషన్ సంస్థల రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలకు డైరెక్టర్ అయి, ఆంధ్రుల మేధా సంపత్తిని పరిశోధనా సామర్ధ్యాన్ని నిర్వహణ చాతుర్యాన్ని లోకానికి చాటి చూపై అంతర్జాతీయ భూగర్భ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. కేశవదేవ మాలవీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం డైరెక్టర్ అయి, పదవీ విరమణ వరకు పని చేశారు. రిటైర్‌మెంట్‌కు ముందు O.N.G.C కి జనరల్ మేనేజర్.

శాస్త్రిగారి శాస్త్ర సామర్ధ్యానికి తగిన పురస్కారాలు ఎన్నో లభించాయి. జియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, సోసైటీఆఫ్ ఎర్త్ సైన్సెస్, ఇండియన్ సైన్స్

కాంగ్రెస్ అసోసియేషన్, పాలయింటో లాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా మొదలైన ప్రతిష్ఠాత్మక సంస్థలు గౌరవ సభ్యత్వం అందించి తమను తాము గౌరవించు కొన్నాయి. 1976 జియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా స్వర్ణ పతకం ప్రదానం చేసి సన్మానించింది.

1976లో ఐక్యరాజ్య సమితివారి E.S.C.A.P ప్రచురించిన 'ఆయిల్ అండ్ నేచురల్ గాస్ ఆఫ్ ఇండియా' పుస్తకం రెండవ, మూడవ ముద్రణలకు కీలక బాధ్యత వహించి మంచి గుర్తింపు పొందారు. ప్రముఖ 'Tectonic Map of India' పత్రికకు 1970 నుంచి కొంతకాలం సంపాదకులుగా వ్యవహరించి, పరిశోధకులకు ఉత్సాహ ప్రోత్సాహాలు కలిగించారు.

ఆయన భార్య శ్రీమతి కమల. వీరికి ఒక కొడుకు ఇద్దరు అమ్మాయిలు సంతానం. 1997లోశాస్త్రిగారు 71వ ఏట వాసుదేవ లోకానికి చేరారు. సైన్స్ తప్ప వేరే విషయం ఏదీ శాస్త్రిగారు మాట్లాడే వారు కాదని ఆయన సన్నిహితులు చెప్పారు. O.N.G.Cలో తనదైన సైంటిస్ట్ బృందాన్ని ప్రొఫెషనల్స్‌ను ఏర్పాటు చేసుకొన్నారు. యు యెన్‌కు పెట్రోలియం అండ్ జియో టెక్నోనిక్స్ ఆఫ్ ఏసియాకు కన్సల్టెంట్‌గా, యు. యెన్. ఎకనామిక్స్ ఆఫీసర్‌గా బాంకాక్‌లో ఉన్నారు. మలేషియాలోని పెట్రోనాస్‌కు అడ్వైజర్. పెట్రోలియం దానికి సంబంధించిన మరియు పలు విద్యాలయాల సంస్థల బోర్డ్‌లలో గౌరవస్థానంలో ఉన్నారు.

ఇంతటి దిగ్దంత భూగర్భ శాస్త్రవేత్త 'మన బందరు' వారవటం మనకు గర్వకారణం. కానీ వారి గురించి ఈనాటి తరానికి ఏమీ తెలియక పోవటం ఆశ్చర్యకరం. శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు కూడా ఎప్పుడూ శాస్త్రిగారి గురించి చెప్పిన జ్ఞాపకం నాకు లేదు. బందరు వారికైనా తెలుసో లేదో? బందరులో వారికి గుర్తింపుగా ఏదైనా ఉందో లేదో నాకు తెలియదు. తెలుగు వీకీపీడియాలోనూ వారి గురించి సమాచారం లేదు. బందరులో మరొక వావిలాల వాసుదేవ శాస్త్రిగారు, అద్వైత పరబ్రహ్మ శాస్త్రిగారు గొప్ప ప్లీడర్లు అని విన్నాను. అక్కడి వావిలాల వారు విద్యావంతులు, ఘన చరిత్ర ఉన్నవారే. ❀



## 44) పురాతత్వ పరిశోధక పితామహ శ్రీ వేలూరి వెంకటకృష్ణశాస్త్రి

వేలూరి వెంకటకృష్ణశాస్త్రిగారు కృష్ణాజిల్లా చిరివాడ అగ్రహారంలో 23-10-1934న శ్రీ వేలూరి పార్ధసారధి శ్రీమతి అనసూయ దంపతులకు జన్మించారు. గుడివాడ కాలేజిలో డిగ్రీ పూర్తి చేసి,

హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటి నుండి ఏం.ఏ.ను, కర్నాటక దార్వా ర్యూనివర్సిటి నుంచి ఫైహెచ్డి అందుకొన్నారు. వి.వి.గా లోక ప్రసిద్ధులయ్యారు.

ఆంధ్రప్రదేశ పురాతత్వశాస్త్రం అంతా కృష్ణమూర్తిగారి చుట్టూనే తిరిగి అంతటి అవినాభావ సంభంధమేర్పడింది. ఈ స్వర్ణకాలం 1970- నుండి 1900 వరకు రెండు దశాబ్దాలు కొనసాగింది. ఆంధ్రదేశంలో చరిత్రకు పూర్వంలోను, చరిత్రకాలంకు సంబంధించిన అనేక విషయాలను ఆ సంస్థ అధిపతిగా త్రవ్వితీసి లోకానికి అందించారు. అలాగే అనేక బౌద్ధ ఆరామాలు, ప్రదేశాలను వెలికితీసి వెలుగులోకి తెచ్చారు. వీటికి సంబంధిన చరిత్ర కూడా రచించారు. అందుకే 'నిజాం తెలంగాణా చరిత్ర పితామహుడు' అనే అన్వర్థ బిరుదు అందుకొన్నారు. ఆంధ్రదేశంకు తెలంగాణాకు సంబంధించిన అనేక పుస్తకాలు రాసిన స్కాలర్ అనిపించుకొని 'లెజెండ్' అయ్యారు. వందలాది పురాతత్వ పరిశోధకులకు గొప్ప మార్గదర్శి అయ్యారు. చాలా జర్నల్స్లో వందలాది పరిశోధనలు వ్యాసాలూ రాసిన ఘనచరిత్ర వి.వి. గారిది. తన పరిశోధన అంశాలపై విలువైన 10 గ్రంథాలు రచించారు. ఆయన పురాతత్వ పరిశోధనకు గౌరవంగా ఒక సావనీర్దాపి చెన్నారెడ్డి సంపాదకత్వంలో రూపుదాల్చింది.

నాగార్జునకొండలో ఆర్కిలాజికల్సర్వ్ ఆఫ్ ఇండియా 1959 నుంచి 1961 నుండి 68 వరకు 'స్కాలర్ట్రెయినీ'గా ఉద్యోగం ప్రారంభించారు. 1961-68 కాలంలో ఆంధ్రప్రదేశ్ పురాతత్వశాస్త్రం, మ్యూజియంశాఖకు టెక్నికల్ అసిస్టెంట్గా ఉన్నారు. 1968-79 కాలంలో 11 సంవత్సరాలు ఆర్కిలాజికల్త్రవ్వకాల శాఖకు అసిస్టెంట్ డైరెక్టర్గాను, 1979-81లో చీఫ్ టెక్నికల్ఆఫీసర్గా 1981 నుంచి 1992 వరకు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ డైరెక్టర్గా సేవలందించారు. 1989 నుంచి 91 వరకు స్టేట్ ఆర్కైవ్స్, అండ్ ఓరియెంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీకి డైరెక్టర్గా కూడా వ్యవహరించారు,

ప్రకాశంజిల్లా చందవరం, గుంటూరుజిల్లా కేసనపల్లి, కరీంనగర్ జిల్లా ధూళికట్ట, కోటిలింగాలలోని భౌద్ధప్రదేశాలను త్రవ్వి వెలికి తీశారు. రంగారెడ్డిజిల్లా మేడ్చెల్తాలూకాలోని కేసనగుట్ట ప్రాంతాన్ని శాతవాహనుల తర్వాత క్రీ.శ. 4-5 శతాబ్దాలలో చాళుక్యరాజులు పాలించినట్లు త్రవ్వకాల సాక్షాధారాలతో నిరూపించారు. కృష్ణశాస్త్రిగారు త్రవ్వి వెలికితీసిన తోట్లకొండ, బావికొండలను భారత ప్రభుత్వం అభివృద్ధిచేసి గొప్ప యాత్రాస్థలాలుగా మార్చింది.

శ్రీశైలం ప్రాజెక్టునిర్మాణం వలన ముంపుకు గురైన చాలా దేవాలయాలను కొత్తగా కట్టిన గ్రామాలైన సోమశిల, ఎర్లదిన్నె, సిద్దేశ్వరం, భుజంగేశ్వరం, క్యాటూరులలో శాస్త్రిగారి ఆధ్వర్యంలో పుఃనర్మించారు. ఇవి కేఇష్ణశాస్త్రిగారి ప్రణాళికాబద్ధమైన ఆలోచన పటిమకు, నైపుణ్యానికి, అంకితభావానికి గొప్ప నిదర్శనాలుగా నిలిచిపోయాయని విశ్లేషకులు భావించి శాస్త్రిగారిని బహుదా అభినందించారు. ప్రతి జిల్లాకు ఒక

మ్యూజియం నిర్మించాల్సిన అవసరం ఉందని శాస్త్రిగారు భావించి అనంతపురం, నెల్లూరు, నల్గొండ, వరంగల్, చందవరంలో నిర్మించి చూపించిన కార్యశీలి. నల్గొండజిల్లాలో పానుగల్లో పచ్చల సోమేశ్వరాలయం ప్రక్కనే మ్యూజియం నిర్మించటం శాస్త్రిగారి ఆలోచనా దృక్పదానికి అద్దం పడుతుంది. ఇప్పుడిది ప్రముఖ టూరిస్ట్సెంటర్ అయింది.

కృష్ణశాస్త్రిగారికి అవుట్స్టాండింగ్ అర్కియాలజిస్టు 'ఎమినెంట్సిటిజెన్' అవార్డును హైదరాబాద్లోని సద్గురు శివానందమూర్తిగారి 'సనాతనధర్మ చారిటబుల్ట్రస్ట్' 2002లో అందజేసింది. ఏలూరుగా పిలువబడుతున్న హేలాపురిలో 'హేలాపురి ఫోర్ట్రస్' సంస్థ 'యశస్వి' బిరుదు ప్రదానంచేసి సత్కరించింది.

శాస్త్రిగారి ఆంగ్లరచన 'ప్రోటోహిస్టారి కల్చర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' గ్రంథం 1982లో ప్రచురణ పొందింది. తెలుగులో రాసిన 'భారతీయ సంస్కృతీ-పురాతత్వ పరిశోధనలు' పెద్దలకు, పిన్నలకు కరదీపికగా భాసించే గ్రంథం.

**ఇంగ్లిష్ పరిశోధన పత్రాలు**

❋ Terracotta' from Peddabankur and Dhulikatta, (1978) Andhra Pradesh Journal of Archaeology, Vol 1, and no.1.

❋ Keesara, part of Vishnukundina empire, (1979) Andhra Pradesh Journal of Archaeology, Vol. 1 no. 1

❋ The Ash mound excavation at Hulikallu (1979) Andhra Pradesh Journal of Archaeology, Vol. 1 no. 2

❋ Recent archaeological discoveries of the Satavahana period in AP,) Satavahana Souvenir, Satavahana Seminar Special Issue. 1981

❋ Ancient Andhra History @Archaeology (Sectional Presidential Address) Proceedings of the AP History Congress, 8th Session, Kakinada, 1984

❋ Vandalism of Archaeological monuments in India -- role of public in their preservation, (1985) preservation, (1985) Proceedings of All India Museums Conference, Bhuvaneswar.

❋ Historical Mosques of Hyderabad (1987) Journal of Salar Jung Museum Annual Research Journal, 1983--84 Hyderabad.

❋ Architectural affiliation of Andhra with rock-cut caves of Ellora, (1988) Proceedings of Indian Art History Seminar.

❋ Kuchipudi dance -- a historical sketch, (1988) Souvenir of the KuchipudiKalaniketan, Hyderabad.

❀ Salient features of the Early Islamic architecture in A.P (1989) Souvenir of the Centenary celebrations of the Victoria Jubilee Museum, Vijayawada.

❀ Seals and ceilings from Peddabankur, EpigraphiaAndhrica, Vo.51989

❀ Recent Trends in Archaeology of Andhra Pradesh, Sectional Presidential Address, 51 Session of Indian History Congress, Calcutta, 1990

❀ Salvage archeological Operations under the Srisailam Project, (1990) Ithihas, and vol. 15 no.2. 1989

❀ Artistic Innovations During the Vijayanagara Times, with Reference to AP, Itihas, Vol XV, 1989

❀ Historical Geography of Andhra Pradesh, General Presidential Address, 28th Session of Andhra Pradesh History Congress, Vijayavada, 2004.

❀ Tummanayeru Grant of Pulakesi 11. Brahmasri, P.V.Parabrahma Sastry Felicitation Vol., 2004

❀ Sects of Buddhism in Andhra, Kevala_Bodhi, Buddhist and Jaina History of Deccan, 2004

❀ Freedom Movement in (Coastal) Andhra, Krishna Pushkaram Celebrations, Special Issue, 2004 మొదలైనవి ఎన్నో ఉన్నాయి.

**తెలుగులో రాసిన రిసెర్చి పేపర్లు**

❀ Andhra Pradesh Raastram lo PuraatatvaParisodhanalu, Andhra Jyoti Special Issue, 1985

❀ Nagarjunkonda -- Oka BouddhaKshetram, (1987), Telugu Samacharam.

❀ Amaravathi, (1987), Telugu Samacharam.

❀ Bavikonda -- Bouddharamam, (1988) Telugu Samacharam.

❀ Nelakondapalli (1988) Telugu Samacharam.

❀ Srisailam Project lonipuratanakattadalaparikshanacharyalu, (1989) Telugu Vignanam.

❀ CharitrikaChihnalu, MaaTeluguTallikiMallepooladanda, A special issue brought out by Andhra Jyothi.1989.

❀ PraachinaandhraSamskuti, Special Issue, Andhra Saaraswata Parishad Diamond Jubilee, 2003

❀ PraachinaNaanemulu-MoosiCharitraParisodhana Telugu, B.Nsastry Com-

memoration Volume,

❋ Tarataraala Telugu Samskruti, Moosi, November--December 2000.

❋ BrihatsilayugaSamskrutulu-Inupayugam, Andhra Pradesh SamagraCharitraSamskruti, Vol 1. Andhra Pradesh History Congress, 2003 మొదలైనవి.

## Discoveries [edit]

❋ Discovered Stone Age Sites Early Stone Age site at Nagarjunakonda in Guntur District, Amarabad, Chandravagu, in Mehboobnagar District Several prehistoric sites near Ramagundam, GodavaryKhani, Early, Middle and Late Stone age sites in Adilabad District near Wankhidi, Pochchara, Kerimeri etc., several Prehistoric sites in and around Yelleswaram in Nalgonda District

❋ Neolithic sites near Togarrai, Kadambapur, Budigapalli, Kolakonda, Devaruppula, and Polakonda in Karimnagar District

❋ Megalithic burial sites near Kadambapur, Valigonda in Nalgonda District, Kolakonda in Warangal District, ChinnaTorruru, Bommera, Ramunipatla, Timmannapalli, Chilpur, Sirisapalli, Mandapalli, Palamakula, Pullur, and Vargas in Medak District

❋ Buddhist Stupas at Kesanapalli in Guntur District, Chandavaram in Prakasam District, Dhulikatta, Kotilingala, Poshigoan in Karimnagar District

❋ Prehistoric rocks art sites at Regonda in Karimnagar District, Edithanur in Medak District, Durgam and Bollaram in Mahbubnagar District, Gargeyapuram in Kurnool District???.

## Salvage archaeology

Under Salvage archaeological operations in the submergible area of the Srisailam Project a large number of ancient temples have been dismantled and reconstructed at higher altitudes. The Somasila Group of Temples, the temples of Siddheswaram, Bhujangeswaram were transplanted and reconstructed. The fourteen temple group of Somasila was dismantled bit by bit and reconstructed at the newly built Somasila village that it now stands aloft in the new Somasila village due to the unceasing efforts of Sastry.

చరిత్రను, పురాతత్వ విషయాలను త్రవ్వి త్రవ్వి అలసిపోయిన శ్రీ వేలూరి వెంకటకృష్ణశాస్త్రిగారు 77వ ఏట 21-8-2012న శాశ్వత నిద్రపోయి విశ్రాంతి తీసుకొన్నారు.

శాస్త్రిగారు మా రెండవ బావగారు చిరివాడకు చెందిన శ్రీ వేలూరి వివేకానంద గారికి అతి దగ్గర బంధువులు. ఆ బంధుత్వంతోనే ఒకసారి వారు మా ఇంటికి ఉయ్యూరు వచ్చారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యక్రమాలకు తప్పక వచ్చేవారు. నేను మా బావగారి చుట్టరికాన్ని జ్ఞాపకం చేసేవాడిని. అలాగే మా బావగారి మేనల్లుడు - చెల్లెలు శ్రీమతి గాడేపల్లి శాంత, శ్రీశ్రీమన్నారాయణదంపతులకు మారుడు మేమందరం "రాంబాబు" అని పిలిచే రామకృష్ణారావు ఆర్కిలాజికల్డిపార్ట్మెంట్లో శాస్త్రిగారి ప్రోత్సాహంతో చేరి, అంచెలంచెలుగా ఎదిగి, సుమారు అయిదేళ్ళ క్రితం రిటైరయ్యాడు. భోపాల్లో ఉండే శాస్త్రిగారి సోదరులు శ్రీ వేలూరి రాధాకృష్ణ ప్రసిద్ధిపొందిన గొప్ప చిత్రకారులు అని జ్ఞాపకం.

"డిపార్ట్మెంట్లో ఎవరైనా రిటైర్ అయితే కొత్తవారిని వేయటంలేదు. తగిన ఫండ్సు ప్రభుత్వం రిలీజ్ చేయటంలేదు. పని చేయటం చాలా కష్టంగా ఉంది" అని సభలలో తరచుగా చెప్పేవారు శాస్త్రిగారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడా వారి సేవలపై ఉదాసీనమే చూపించాయి. కాని ఏ రకమైన బిరుదు, పురస్కారాలు అందించలేదు. ఆయన దీవిటికై వెంపర్లాడే వ్యక్తిత్వం కాదు. తన పనేదో తాను నిర్దుష్టంగా చేసుకుపోయారు. ఇలాంటి మహానుభావులు అరుదుగా ఉంటారు. వారే చరిత్ర పురుషులు. ❁



## 45) మెదడుపై విశేష పరిశోధన చేసిన మానసిక శాస్త్రవేత్త డా. తురగ దేశిరాజు

26-5-1935న పశ్చిమ గోదావరిజిల్లా పెరవలి మండలంలోని పిట్టల వేమవరం గ్రామంలో తురగ దేశిరాజు జన్మించారు. 1954లో ఆంధ్రా యూనివర్సిటిలో బిఎస్సి పాసై బెనారస్ హిందూ యూనివర్సిటిలో చదివి ఏం ఎస్.సి పొందారు. 1964లో ఆంధ్రా యూనివర్సిటి నుంచి పిహెచ్డి అందుకొన్నారు. అమెరికాలోని న్యూయార్క్ దగ్గరున్న అయిన్ స్టీన్ కాలేజి ఆఫ్ మెడిసిన్ 1967-69 కాలంలో డాక్టోరల్ రిసెర్చ్ చేశారు.

విజయనగరం మహారాజా కాలేజిలో లెక్చరర్‌గా 1956లో చేరి రెండేళ్ళు పనిచేసి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ ఆఫీసర్‌గా పరిశోధనలు చేశారు. విశాఖలోని ఆంధ్రా మెడికల్ కాలేజిలోనూ 1958-64 వరకు పరిశోధనలు కొనసాగించారు. తర్వాత ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సీనియర్ రిసెర్చ్ ఆఫీసర్‌గా 1961 నుంచి 75 వరకు 14 ఏళ్ళు ఉన్నారు. బెంగుళూరు నేషనల్ హెల్త్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్స్ N.I.M.H.A.N.Sలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా 1975-76లో రాణించారు. న్యూరో ఫిజియాలజీకి ప్రొఫెసర్‌గా హెడ్‌గా కీర్తి పొందారు.

మానసిక శాస్త్రానికి సంబంధించిన 185కు పైగా విలువైన పరిశోధనా వ్యాసాలను జాతీయ అంతర్జాతీయ పత్రికలకు రాశారు దేశి రాజుగారు. మెదడుపై పరిశోధనలో వీరికృషి అద్వితీయం అపూర్వం. చేతనావస్థలోని వివిధ దశలలో 'Trasmission of neuronnal messages by chemical transmitters electricala potential' అనే విషయం పైనా, 'ట్రాన్స్మిషన్ అఫ్ సిగ్నల్స్ ఆఫ్ సేరేబ్రిల్ కార్టెక్స్ న్యూరాన్స్' పైనా విస్తృత పరిశోధనలు చేసి గణనీయమైన ఫలితాలు సాధించారు. మెదడు పనితీరు, నిర్మాణం అందులోని న్యూరాన్ల మెత్తదనం అభివృద్ధి పరచటంలో దేశిరాజుగారు అపూర్వ కృషి చేసి "మానసిక వైద్యవిధాన మహారాజు" అనిపించారు. యోగా ద్వారా మెదడుకు కలిగే ప్రతిస్పందన, మెదడు పని తీరు పెంపుదు మీద అనితర సాధ్యమైన కృషి చేశారు. తురగ వారి మెదడు 'తురగ వేగం'తో పని చేసేదేమో అనిపిస్తుంది.

ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ పత్రికా సంపాదకులుగా,న్యూరాలజి పత్రికకు సహాయ సంపాదకులుగా తురగవారున్నారు.. వీరి పరిశోధన కృషికి నేషనల్ అకాడెమి ఆఫ్ మెడికల్ సైన్సెస్, జువలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాలు ఫెలోషిప్‌లు అందించాయి. అంతేకాక ఇంటర్నేషనల్ బ్రెయిన్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, న్యురోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, సొసైటీ ఆఫ్ న్యూరో సైన్స్ ఇన్ ఇండియా, ఇండియన్ అకాడెమి ఆఫ్ యోగా, అసోసియేషన్ ఆఫ్ ఫిజియాలజిస్ట్స్అండ్ ఫార్మోకాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా, ప్రిమటలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బయో మెడికల్ సైన్సెస్, ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ న్యూరో పాథాలజి (అమెరికా), సొసైటీ ఆఫ్ బయో మెడికల్ కమ్యూనికేషన్స్ మొదలైన ప్రసిద్ధ సంస్థలకు వివిధ పదవులలో ఉంటూ మార్గ దర్శనం చేశారు.

దేశిరాజు వారి అమూల్య వైద్యవిధాన సేవలకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. 1966లో శకుంతలాదేవి అమీర్ చంద్ రిసెర్చ్ ప్రైజ్, 1971లో గ్లాక్సో వోరేషన్ గోల్డ్ మెడల్, 1980లో శాంతిస్వరూప్ భట్‌నగర్ పురస్కారం, ఎస్ ఎల్

భాటియా వోరేషన్ అవార్డ్, 1982లో, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డ్, 1985లో బసంతి దేవి అమీర్ చంద్ ప్రైజ్, 1986లో డాక్టర్ మేనినో డిసౌజా న్యూరాలజీ ఒరేషన్ అవార్డ్, 1986-87లో హెచ్ జే మెహతా మెమోరియల్ ఒరేషన్ అవార్డ్ మొదలైనవి ఎన్నో అందుకొన్నారు.

మానసిక రోగుల చికిత్సా విదానంలో అత్యాధునిక ప్రక్రియలు ఎన్నో ప్రవేశ పెట్టిన దేశిరాజుగారు 'కరెంట్ షాక్ ట్రీట్‌మెంట్'ను పూర్తిగా వ్యతిరేకించారు. "మనస్తత్వ శాస్త్రాన్ని సరైన పద్ధతిలో అధ్యయనం చేయని వైద్యులు మానసిక వ్యాధుల చికిత్స చేయరాదు" అనే సిద్ధాంతాన్ని ఆయన జీవిత కాలమంతా ప్రచారం చేసిన మానవీయ మూర్తి. ఈ విషయంలో మనదేశం ఎన్నో శతాబ్దాలు వెనకపడి ఉందని భావించారు. దేశిరాజుగారు 1992లో 57వ ఏట మరణించారు.❁



## 46) ప్రముఖ పారా సైకాలజి శాస్త్రవేత్త, తత్వవేత్త పద్మశ్రీ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు

శ్రీ కోనేరు రామకృష్ణారావుగారు కోస్తాతీరంలో 4-10-1932న జన్మించి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీలో బి.ఏ ఆనర్స్1953లో చేసి సైకాలజీలో, ఎం.ఏ. ఆనర్స్ 1955లో పాసై, 1962 పిహెచ్ డి అయ్యారు. అక్కడే ఫిలాసఫీ సైకాలజీ లెక్చరర్‌గా చేరి 1953 నుండి 1958 వరకు అయిదేళ్ళు ప్రొఫెసర్ శైలేంద్ర సేన్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి గార్ల ఆధ్వర్యంలో పని చేశారు. 1958లో ఫుల్ బ్రైట్ స్కాలర్‌గా అమెరికా వెళ్ళారు. చికాగో యూనివర్సిటీలో చేరి రాక ఫెల్లర్ ఫెలోషిప్‌తో మరో ఏడాది గడిపి పిహెచ్ డి చేసి, డి.లిట్ అయ్యారు. 1960లో విశాఖ వచ్చి ఆంధ్రా యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా చేరి, ఒక ఏడాది తర్వాత అమెరికాలోని నార్త్ కరోలిన రాష్ట్రంలోని డ్యూక్ యూనివర్సిటీలో పారా సైకాలజీ లాబరేటరిలో జే బి రైన్‌తో కలిసి పని చేశారు. తర్వాత మానవ ప్రవృత్తి (నేచర్ ఆఫ్ మాన్)పై పరిశోధనకు నాంది పలికి, ఎక్సి క్యూటివ్ డైరెక్టర్ అయ్యారు.

1960 మధ్యలో, 1967లో మళ్ళీ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వచ్చి పారా సైకాలజీ డిపార్ట్‌మెంట్ శాఖను నెలకొల్పారు. ప్రపంచం మొత్తం మీద పారా సైకాలజిపై ఏర్పడిన మొట్టమొదటి డిపార్ట్‌మెంట్ ఇదే. పారాసైకాలజి అసోసియేషన్‌కి చార్టర్

మెంబర్ అయి, 1963లో సెక్రెటరి, 1965లో ప్రెసిడెంట్ అయ్యారు. 1978లో రెండవసారి ప్రెసిడెంట్ అయిన ఘనత ఆయనది. 1977లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారా సైకాలజికి డైరెక్టర్ అయినారు.

శ్రీ యెన్ టి రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయన అభ్యర్ధనపై, మళ్ళీ విశాఖ వచ్చి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పదవి అధిష్టించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి స్థాపించి మార్గ దర్శి అయ్యారు. ఇదే మన దేశంలో ఏర్పడిన తొలి విద్యామండలి. దీన్ని ఆదర్శంగా తీసుకొని ఆ తర్వాత, చాలా రాష్ట్రాలు వాటిని స్థాపించాయి. మానవీయ విజ్ఞానశాస్త్రం, సేవల పరిశోధనపై స్టడీ సెంటర్లు ఏర్పాటు చేశారు. యోగా, చైతన్యం (కాన్షస్నెస్) సంస్తనేర్పరచి డైరెక్టర్ అయ్యారు. 1987లో మళ్ళీ పారాసైకాలజి హెడ్ అయి చాలాకాలం పని చేశారు. భారత ప్రభుత్వ కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రిసెర్చ్‌కు చైర్మన్‌గా వ్యవహరించారు. అమెరికా, కెనడా, బ్రిటన్, జర్మని, ఫ్రాన్స్, గ్రీస్,స్వీడెన్, నెదర్ లాండ్స్, డెన్మార్క్, ఐస్ లాండ్, ఇటలి, జపాన్, పాకిస్తాన్, థాయిలాండ్, సింగపూర్, శ్రీలంక లలో పర్యటించి యూనివర్సిటీలలో ప్రసంగాలు చేశారు.

2002లో ఆయన గౌరవార్ధం ఒక ప్రత్యేక సంచికను వెలువరించి అందులో "a man of many interests. . cross-cultural and cosmopolitan. . His writings are a blend of Eastern and Western traditions. They are an attempt to bring about, to use his own expression, the sangaman (confluence) of East-West streams of thought. Dr. K. Ramakrishna Rao is to Indian psychology what Dr. S. Radha krishnan is to Indian philosophy" అని అభివర్ణించారు.

2006లో రావుగారు 'భారతతత్వ శాస్త్ర పరిశోధన మండలి'కి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 2011లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించింది. ఆంధ్ర, కాకతీయ విశ్వవిద్యాలయాలు డాక్టర్ ఆఫ్ లెటర్స్, ఆచార్య నాగార్జున యూనివర్సిటి డాక్టర్ ఆఫ్ సైన్స్ అవార్డ్లను అందించాయి.


రామకృష్ణారావు గారు 'గాంధీస్ ధర్మ', కాన్షస్నెస్ స్టడీస్ – క్రాస్ కల్చరల్ పెర్ స్పెక్టివ్స్, యోగా అండ్ పారా సైకాలజి, మిస్టిక్ అవేర్ నెస్, గాంధి అండ్ ప్రాగ్మాటిజం, ఎక్స్పెరిమెంటల్ పారాసైకాలజి, psi కాగ్నిషన్ మొదలైన విలువైన గ్రంధాలు రాశారు. గాంధీజీ విద్యా విధానంపై ఏర్పడిన 'ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ హ్యూమన్ సైన్సెస్ అండ్ సర్వీసెస్' అనే ప్రయోగాత్మక సంస్థకు ప్రస్తుతం అధ్యక్షులుగా ఉన్నారు. ఈ మధ్య వరకు విశాఖలోని గీతం యూనివర్సిటి చాన్సలర్‌గా వ్యవహరించారు.

రావుగారు పరంజ్ పే, సి ఆనంద్, రైన్ మొదలైనవారితో కలిసి సైకాలజీ ఇన్ ఇండియన్ ట్రెడిషన్, బుక్ ఆఫ్ ఇండియన్ సైకాలజీ అన్ ది ఫ్రాన్టియర్స్ ఆఫ్ సైన్స్,

కే.ఎస్.మూర్తి అండ్ కరెంట్ ట్రెండ్స్ ఇన్ ఇండియన్ థాట్, ఎక్స్ పెరిమెంటల్ స్టడీస్ డిఫరెన్షియల్ ఎఫెక్ట్ ఇన్ లైఫ్ సెట్టింగ్ గ్రంథాలు రాశారు. అనేక జాతీయ అంతర్జాతీయ పత్రికలలో 200కు పైగా విశేషమైన ఆర్టికల్స్ రాశారు.

సరసభారతి ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణగారు ఆంధ్రా యూనివర్సిటిలో రామకృష్ణారావుగారి శిష్యులు. గురువుగారి ఘనత గురించి ఎంతసేపైనా మాట్లాడుతారు. రావుగారు అమెరికా వెడితే వారిని కలవకుండా తమ ఇంటికి తీసుకుకు వెళ్లి ఆతిధ్య మివ్వకుండా గోపాలకృష్ణగారు ఉండరు. వారి విశాఖ ఫోన్ నంబర్ నాకు ఇచ్చి నాతో మాట్లాడించేవారు. వారిని సరసభారతి కార్యక్రమాలకు ఒకటి రెండుసార్లు స్వయంగా నేనే ఫోన్ చేసి మాట్లాడి ఆహ్వానించాను. అప్పుడు వారి ఆరోగ్యం సరిగ్గా లేదని కదలటం కష్టమని వారూ, వారి శ్రీమతిగారూ చెప్పారు. సరసభారతి ప్రచురణలు అన్నీ వారికి పంపించేవాడిని. అందినట్లు వెంటనే లెటర్ రాసే సౌజన్యం వారిది. వారి విలువైన పుస్తకాలను నాకు గోపాల కృష్ణగారు కొని పంపించగా చదివాను.❀

## 47) వాతావరణ శాస్త్ర నావకు చుక్కాని తూర్పుకోస్తాలో తుఫాన్ హెచ్చరిక రాడర్ కేంద్రనిర్మాత, పద్మభూషణ్ శ్రీ పంచేటి కోటేశ్వరం



25-3-1915న నెల్లూరు జిల్లాలో జన్మించిన శ్రీ పంచేటి కోటేశ్వరం శ్రీ సుబ్బారాయుడు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. మద్రాస్ ప్రెసిడేన్సి కాలేజిలో 1939లో బి ఎస్ సి పాసై, 1943లో డి ఎస్ సి పట్టా పొందారు. ఇండియన్ మెటియోరోలాజికల్ సర్వీస్‌లో అసిస్టెంట్‌గా 1940లో చేరారు. తర్వాత డైరెక్టర్ జనరల్ అయ్యారు. ఇరాన్ ప్రభుత్వంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిపుణుడుగా, వాతావరణ సలహాదారుగా 1975 నుంచి మూడేళ్ళు ఉన్నారు. ఇండియాకు తిరిగివచ్చి, విశాఖ ఆంధ్రా యూనివర్సిటిలో మెటిరియోరోలాజికల్ అండ్ వోషనోగ్రఫీకి గౌరవ ఆచార్యులై 1972 నుండి 82 వరకు పదేళ్ళు పని చేశారు.

కోటేశ్వరంగారు 1974లో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమి లో ఫెలో అయ్యారు. ఇండియన్ అకాడెమి ఆఫ్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్ సైన్సెస్‌ల ఫెలోషిప్ పొందారు. ఇండియన్ మెటియోరోలాజికల్ సంస్థకు అధ్యక్షులై విశేష సేవ లందించారు. వాతావరణ శాస్త్రంలో ఆర్థిక శాస్త్రంలో వాతావరణ శాస్త్ర వినియోగానికి ముఖ్యమైన పరిశోధనలు చేశారు. 1963లో పూనాలోని ఇండియన్ ట్రాపికల్

మెటియోరోలజికి, 1960-65 మధ్య న్యుఢిల్లీలోని నార్దర్న్ హేమి స్ఫియర్ ఎక్స్ చేంజ్ అండ్ అనాలిసిస్ సెంటర్ స్థాపనకు అద్భుత కృషి చేశారు. ఆయన మార్గదర్శకత్వం లోనే 1970-73 కాలంలో దేశంలోని తూర్పు కోస్తా వెంబడి తుఫాన్ హెచ్చరిక రాడార్ సిస్టం ఏర్పాటైంది. ఇదే కాదు ఉత్తర భారతం, మధ్యభారతంలలో వరదలు సృష్టించే నదుల ఆయకట్టుల వద్ద ఫ్లడ్ మెటిరియోరోలాజికల్ సెంటర్‌లను ఏర్పాటు చేసిన ఘనతా ఆయనదే. తన శాఖవారితో 'శాటిలైట్ మానిటరింగ్ సెంటర్'లు ఏర్పాటు చేయించి వాతావరణ సేవలలో ఆధునికత తెచ్చినదీ కోటేశ్వరం గారే. శీతోష్ణస్థితి సంబంధ ప్రయోజనాలు, ముందస్తు సమాచార సేకరణకు, గణాంకాల అంచనాలకు మొదటిసారిగా కంప్యూటర్ వ్యవస్థ నేర్పరచి, దేశీయ వాతావరణ శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి కొత్త అధ్యాయం సృష్టించి, విదేశాలకు దీటుగా నిలబడేట్లు చేశారు. ఋతుపవనాలు అల్పపీడనాలు తుఫానులు, వరదలు వాతావరణ మార్పులుపై అవిశ్రాంత పరిశోధన సాగించి తమ ఫలితాలను అందరికీ పంచేవారు 'పంచేటివారు'.

వరల్డ్ మెటియోరోలాజికల్ ఆర్గనైజేషన్, అసోసియేషన్ ఆఫ్ హైడ్రాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా సంస్థలకు ఉపాధ్యక్షులుగా 1971 నుంచి 75 వరకు నాలుగేళ్ళు విలువైన సేవలు అందించారు. ఆంధ్రా యూనివర్సిటి నుండి గౌరవ పురస్కారం అయిన D.S.C.(HON-Cau) పొందారు. 1975లో భారత ప్రభుత్వం 'పద్మ భూషణ్' పురస్కారం అందించి, గౌరవించి సత్కరించింది. ఢిల్లీ తెలుగు అసోసియేషన్‌కు అధ్యక్షులుగా1959 నుండి 10 ఏళ్ళు 1969 వరకు సేవలందించి, అక్కడి తెలుగు వారికి విశేషమైన సేవలందించారు. చికాగోలో ఇండియన్ అసోసియేషన్‌కు కూడా 1955-56లో అధ్యక్షులై ప్రవాస తెలుగు ప్రజలకు అండదండగా ఉన్నారు.

వాతావరణ శాస్త్ర పరిశోధనలకు అమెరికాలోని చికాగో, మియామీలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా వెళ్ళారు. వీరి సేవలను గుర్తించి ప్రపంచ వాతావరణ సంస్థ గౌరవ అధ్యక్షునిగా ఎంపిక చేసింది. 70కి పైగా పరిశోధన వ్యాసాలను దేశీయ విదేశీయ మేగజైన్స్‌లో రాశారు. వాతావరణ శాస్త్రంపై ఇంతటి అభిరుచి ఏర్పడటానికి కారణం 1927లో ఆయన 12 ఏళ్ళ వయసులో వచ్చిన తీవ్ర తుఫాను నెల్లూరు జిల్లాను అతలాకుతలం చేసి భీభత్సం సృష్టించి విశేష జనప్రాణ నష్టం కలిగించటమే. తన ప్రజలను ఈ తుఫానుల నుండి కాపాడాలి అనే సంకల్పం అప్పుడే ఆయన మనసులో బీజ రూపంలో ఏర్పడి వట వృక్షమై, ఈ విశేష కృషికి దారితీసింది.

వాతావరణ శాస్త్ర నావకు చుక్కాని డా. పంచేటి కోటేశ్వరంగారు 1997 నవంబర్ 1న 82 ఏళ్ళ వయసులో పంచత్వం చెందారు. ఆయన భార్య శ్రీమతి సరోజినీ. వీరికి నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు.

**పంచేటి వారి రచనలు** – 'Low and high Raman frequencies for water".,

"Additional Raman frequencies for water", The Surface Structure of the Tropical Cyclones in the Indian Area, The Easterly Jet Stream over the tropics", Study of Pre-monsoon Thunderstorms over Gangetic West Bengal by Radar, Vertical Development of Precipitation Echoes from Cumulus Clouds near Calcutta during the Pre-monsoon season"., The Upper-tropospheric and Lower-stratospheric Structure of Several Hurricanes, 'On the Structure of Hurricanes in the upper Troposphere and lower Stratosphere".

ఈ శాఖలో పని చేసిన శ్రీ యడవల్లి పరమ శివరావు నెల్లూరు జిల్లాలోనే 1920లో జన్మించి కేంద్ర వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ అయిన రెండవ తెలుగు వారుగా (మొదటివారు శ్రీ పంచేటి కోటేశ్వరం) రికార్డ్ సృష్టించారు, వాతావరణ అబ్జర్వేటివ్ డైరెక్టర్ కూడా అయ్యారు. 'సౌత్ వెస్ట్ మాన్సూన్' పరిశోధన గ్రంథం రాశారు.

మరో శాస్త్రవేత్త శ్రీ టి.ఎస్ మూర్తి (తాడేపల్లి సత్యనారాయణ మూర్తి) 1937 ఆగస్ట్ 5న జన్మించి చికాగోలో వాతావరణ శాస్త్రంలో పిహెచ్ డి పొంది, అక్కడే లెక్చరగా చేరి కెనడా వెళ్లి ఓషన్ సైన్సెస్ వారి ఫిషరీస్‌లో సీనియర్ రిసెర్చ్ సైంటిస్ట్ అయి, చికాగో కెనడాలలో లో డిస్టింగ్ విష్డ్ మెడల్, అప్లైడ్ ఓషనోగ్రఫీ ప్రైజ్ పొందారు. ఐతే ఆంధ్రాలో పుట్టినా వీరి సేవలు ఇండియాలో జరగలేదు. మన దేశం కొత్తగా అడుగు లేస్తున్న వాతావరణ శాస్త్రానికి తొలితరం శాస్త్రవేత్త మూర్తిగారు.❁

## 48) ఇమెయిల్ ఇన్ఫార్మర్ సృష్టికర్త టి.సోనీరాయ్

ఇ మెయిల్స్ చెక్ చెక్ చేసుకోవటానికి డెస్క్ టాప్మీద ఆధారపడి వచ్చేది. ఈ ఇబ్బందిని అధిగమించటానికి హైదరాబాద్‌కు చెందినా పారిశ్రామికవేత్త సోనీ రాయ్ పరిశోధకుడిగా మారి తానే ఒక యంత్రాన్ని సృష్టించాడు. 2001లో రూపొందించిన ఈ గాడ్జెట్ అంటే ఇ మెయిల్ ఇన్ఫార్మర్ ఎప్పుడు ఇ మెయిల్ వచ్చినా అందించి కాలాన్ని ఆదా చేస్తుంది. దీన్ని టెలిఫోన్‌కు రిసీవర్‌తో సిరీస్‌లో కలపాలి. సోని రాయ్ ఇంవెంతర్స్ అసోసియేషన్ సంస్థాపక అధ్యక్షుడు. E.S.P అంటే ఇ మెయిల్ సర్వీస్ ప్రోవైడర్‌లో వినియోగదారులు తమ ఫోన్ నంబర్లతో ఇ మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోవాలి. ఇన్‌బాక్స్‌లో కొత్తమేయిల్ రాగానే యి ఎస్ పి 'లైట్ ఏమిటింగ్ డయోడ్' C.E.D ఒక బజ్ శబ్దం చేస్తుంది.❁



## 49) ఆర్థిక, రాజకీయ, సాంఘిక శాస్త్రవేత్త ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

మామిడిపూడి వెంకటరంగయ్య 1889–1981 ప్రముఖ రచయిత, విద్యావేత్త, మరియు ఆర్థిక, రాజనీతిశాస్త్ర పారంగతుడు. ఈయన విజ్ఞాన సర్వస్వ నిర్మాత కూడాను.

### బాల్యము, విద్యాభ్యాసము



ఈయన 8 జనవరి 1889లో నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిణి గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు వెంకటేశమ్మరియు నరసమ్మ.

బాల్యంలో తెలుగు, సంస్కృతం అభ్యసించిన తర్వాత ఆంగ్ల విద్య కోసం మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుండి 1907లో బి.ఎ.పరీక్షలో మొదటి తరగతిలో మొదటివాడిగా ఉత్తీర్ణులయ్యారు. తర్వాత పచ్చయప్ప కళాశాలలో పనిచేస్తూ అదే విశ్వవిద్యాలయం నుండి చరిత్ర, ఆర్థిక, రాజకీయశాస్త్రాలలో ఎం.ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. చదువుతున్న కాలంలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ప్రముఖ రచయిత, విద్యావేత్త, మరియు ఆర్థిక, రాజనీతిశాస్త్ర పారంగతుడు. ఈయన విజ్ఞాన సర్వస్వ నిర్మాత.

### ఉద్యోగము

రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రోత్సాహం మీద కాకినాడలోని పిఠాపురం రాజావారి కళాశాలలో చరిత్రాధ్యాపకులుగా 1910లో చేరి 1914 వరకు నిర్వహించారు. తరువాత విజయనగరం మహారాజా కళాశాలలో ఆర్థిక, రాజకీయశాస్త్రాలలో అధ్యాపకులుగా 1927 వరకు పని చేశారు. ఆ కాలంలో యువరాజైన అలక నారాయణ గజపతికి విద్యాదానం చేశారు. తర్వాత సంస్థానంలో దివానుగా నియమితులయ్యారు. వీరు సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశము నిర్మాణంలో సంపాదకవర్గానికి అధ్యక్షులుగా 1958లో మొదటి సంపుటాన్ని విడుదల చేశారు. ఇతనికి భారతప్రభుత్వం 1968లో పద్మభూషణ్ పురస్కారం ఇచ్చి గౌరవించింది.

### వ్యక్తిత్వం

ఎంతటి చిన్నవారైనా, చర్చలో ఎదుటవ్యక్తి నోరు విప్పితే, ఆయన మౌనంగా

వినేవారు. చివరిరోజులలో మంచంమీద పడుకునే వ్రాసేవారు, చదివేవారు. మరొకరికి డిక్టేట్చేసే అలవాటు లేదనేవారు. విమాన ప్రయాణం అంటే ఆయనకు భయం. రైల్లోనే ప్రయాణించేవారు. ఆయన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి సన్నిహితులు. అయితే 1968–69లో ఆంధ్రజ్యోతి దినపత్రికను దృష్టిలో పెట్టుకుని, ప్రెస్బిల్ అసెంబ్లీలో బ్రహ్మానందరెడ్డి తెచ్చారు. పత్రికా స్వేచ్ఛను హరించే ఆ బిల్లును వెంకటరంగయ్యగారు తీవ్రంగా విమర్శించారు. బ్రహ్మానందరెడ్డి ప్రెస్బిల్లును మూల బెట్టేశారు.


నరిశెట్టి ఇన్నయ్యతో కలిసి ఆంధ్రలో స్వాతంత్ర్య సమరం అనే తెలుగు గ్రంథాన్ని జాయింట్ రచయితలుగా వ్రాశారు. అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1972లో ప్రచురించగా, సర్వీస్ కమిషన్ విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా పెట్టారు. సోక్రటీస్భారత దేశంలోని గుర్గాన్జిల్లాలోని ఓ గ్రామంలో తిరుగాడితే ఎలా ఉంటుందన్న విషయంపై ఈ గ్రంథాన్ని కల్పించి రాశారు. మామిడిపూడి వెంకటరంగయ్య నెల్లూరిజిల్లాలోని గ్రామంగా మార్చి అనువదించారు. ఇతనికి భారతప్రభుత్వం 1968లో పద్మభూషణ్ పురస్కారం ఇచ్చి గౌరవించింది.

**మరణం**

వీరు 1981, జనవరి 13వ తేదీ హైదరాబాదులో తమ 93వ యేట మరణించారు. మరణించేనాటికి వీరికి భార్య, ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

**మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్**

మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ ప్రస్తుతం సికింద్రాబాద్లో 1982 స్థాపించబడింది. దీనికి ఇతని మనుమరాలు శాంతాసిన్హా కార్యదర్శిగా పనిచేస్తూ అనాథ పిల్లల గురించి నిర్విరామంగా కృషి సల్పుతున్నారు. ఈమెకు పద్మశ్రీ మరియు రామన్మెగసెసే పురస్కారం లభించాయి.❋




## 50) ఆంధ్ర భగీరథ

## డా. కానూరి లక్ష్మణరావు

(జూన్ 6, 1902 – మే 18, 1986) ప్రముఖ ఇంజనీరు, రాజకీయ నాయకుడు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు సాకారం కావడానికి ఈయన కృషి చేశాడు. పదవీ విరమణ చేసాక కేంద్రములో నెహ్రూ మంత్రివర్గములో నీటిపారుదల శాఖామంత్రిగా కూడా పని చేసాడు. 1972లో గంగా కావేరి అనుసంధానాన్ని

ప్రతిపాదించినది ఈయనే.

లక్ష్మణరావు 1902, జూన్ 6న కృష్ణాజిల్లా విజయవాడ సమీపమున ఉన్న కంకిపాడు గ్రామములో జన్మించాడు. ఈయన తండ్రి గ్రామకరణము. బాల్యము నుండే ఈయన ప్రతిభావంతమైన విద్యార్థిగా పేరు తెచ్చుకొన్నాడు. సుప్రసిద్ధ కొమర్రాజు వెంకటలక్ష్మణరావు వీరి బావ.

మద్రాసు విశ్వవిద్యాలయములో ఇంజనీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుంచి ఇంజనీరింగులో పోస్టుగ్రాడ్యుయేట్ చేశాడు. ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తి ఈయనే. కొన్ని రోజులు రంగూన్లో ప్రొఫెసర్‌గా పనిచేసి ఆ తరువాత ఇంగ్లండులోని బర్మింగ్హాం యూనివర్శిటీ నుండి డాక్టరేటు పొందాడు. ఈయన ఇంగ్లండులో అసిస్టెంటు ప్రొఫెసరుగా పని చేశాడు. ఆ కాలములో స్ట్రక్చరల్ ఇంజనీరింగు మరియు రీఇన్ఫోర్స్డ్ కాంక్రీటు అను పుస్తకము రచించాడు.

1946లో భారతదేశము తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వములో డిజైన్ ఇంజనీరుగా పని చేశాడు. 1950లో ఢిల్లీలో విద్యుత్కమిషనులో డైరెక్టరు (డిజైన్స్) పదవిని నిర్వహించాడు. 1954లో చీఫ్ ఇంజనీరుగా ఉన్నతి పొందాడు. ఈయన కేంద్ర వేర్‌హౌసింగ్ కార్పోరేషన్‌లో సభ్యుడు. 1957లో పదవీ విరమణ పొందినా 1962 వరకు సభ్యునిగా కొనసాగాడు.

1962 నుండి 1977 వరకు మూడు పర్యాయములు విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనాడు. ఈయన నెహ్రూ, లాల్ బహదూర్శాస్త్రి, ఇందిరాగాంధీల మంత్రివర్గములలో పది సంవత్సరాలపాటు కేంద్ర నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగా పని చేశాడు. అనేక భారి ఆనకట్టల యొక్క రూపకల్పనలో ఈయన పాత్ర ఉంది. ఈయన కేంద్రమంత్రిగా ఉన్న కాలములో అనేక జలవిద్యుచ్ఛక్తి మరియు నీటిపారుదల ప్రాజెక్టుల రూపకల్పన చేశాడు. ప్రపంచములోనే అతి పెద్ద మట్టితో కట్టిన ఆనకట్ట నాగార్జునసాగర్ ఈయన రూపకల్పన చేసినదే. మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికా కాలములలో ఈయన నాగార్జునసాగర్, దిగువ భవానీ, మాలంపుయ, కోసి, హీరాకుడ్, చంబల్, ఫరక్కా శ్రీశైలం మరియు తుంగభద్ర ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడు.

ఈయన స్మృత్యర్థము పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామకరణము చేయబడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమము.

**కె.ఎల్.రావు ప్రతిపాదనలు**

❋ నదులపై భారీ డ్యాములకు బదులు బ్యారేజీలు, మినీ రిజర్వాయర్లు విస్తృతంగా

కట్టాలి.


❀ నదుల కరకట్టలనే నాలుగు లైన్ల రహదారులుగా మార్చాలి.

**పురస్కారాలు**

❀ 1960లో ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఆఫ్ ఇంజనీరింగ్ గౌరవ పట్టాను ప్రదానం చేసింది.

❀ 1963లో కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ఇచ్చింది.

❀ ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కారం లభించింది.



## 51) మన లిపి పుట్టుపూర్వోత్తరాల పరిశోధకుడు తిరుమల రామచంద్ర

తిరుమల రామచంద్ర సంపాదకుడు, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, భాషావేత్త. తిరుమల రామచంద్ర మాతృభాష తెలుగుతోపాటు కన్నడ, తమిళ, సంస్కృతం, ప్రాకృతాదిభాషల్లో ప్రావీణ్యం కలిగిన బహుభాషావేత్త. రకరకాల వృత్తులు చేసి, వివిధ అనుభవాలు సంపాదించి విస్తృత లోకానుభవ శాలి ఐన రామచంద్ర తనను తాను వినమ్రంగా భాషాసేవకుడు అని అభివర్ణించుకునేవారు.

**బాల్యం, విద్యాభ్యాసం**

అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకా రేగటిపల్లెలో జన్మించిన రామచంద్ర హంపీ శిథిలాలలోని గ్రామమైన కమలాపురంలో తన బాల్యం గడిపారు. వీరు సాక్షాత్తూ విజయనగర సామ్రాజ్యంలో కానవచ్చే తాతాచార్యుల వంశీయులు. సంస్కృత భాష, శాస్త్రాలను గురు శుశ్రూష చేసి నేర్చుకోవడం ప్రారంభించాకా కారణాంతరాల వల్ల తిరుపతిలోని కళాశాలలో చేరారు. తెలుగు, సంస్కృతాలలో విద్వాన్గాహిందీలో ప్రభాకరగా పట్టాలు పొందారు.

**ఉద్యమ రంగం**

స్వాతంత్ర్య సమరయోధునిగా మద్రాసు కుట్రకేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకున్నారు. తిరుపతిలో చదువుతున్నపుడు వ్యష్టి సత్యాగ్రహంలో

పాల్గొని ఏడాది జైలుశిక్ష అనుభవించారు. సహాయ నిరాకరణ సభల కోసం మార్చింగ్సాంగ్స్రాశారు.

**విస్తృత లోకానుభవం**

ద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో సైన్యంలో హవల్దార్గుమాస్తాగా ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్, సరిహద్దుల్లో పని చేశారు. ఆ ఉద్యోగాన్ని ఆత్మాగౌరవానికి భంగం కలిగిన కారణంగా విడిచిపెట్టిన రామచంద్ర ఆ సమయంలోనే ఉత్తర భారతదేశంలో విస్తృతమైన పర్యటన చేశారు. ఉమ్మడి పంజాబులో భాగమైన లాహోర్పట్టణంలో కొందరు మహాపండితులను, పంజాబు పల్లెల్లో భారతీయ గ్రామీణ జీవితం, మొహెంజదారో, హరప్పా ప్రాంతాల్లో ప్రాచీన నాగరికతా చిహ్నాలను దర్శించారు.

**పత్రికారంగం**

వేటూరి ప్రభాకరశాస్త్రికి ఏకలవ్య శిష్యునిగా చెప్పుకుంటున్న తిరుమల రామచంద్ర విద్వాన్ విశ్వం వంటి సహాధ్యాయులతో పని చేశాడు. అనంతరం ఢిల్లీ వచ్చి డెయిలీ టెలిగ్రాఫ్ ఆంగ్లపత్రికలో చేరి పాత్రికేయ వృత్తిలో స్థిరపడ్డాడు. 1944లో పత్రికారంగంలో పని చేశాడు. తొలుత తెలంగాణా పత్రికలో పనిచేసి తర్వాత మీజాన్లో చేరి ఆ పత్రిక సంపాదకుడు అడవి బాపిరాజు శిష్యరికంలో రాటు దేలాడు.

సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల దంపతులతో ఏర్పడిన సాన్నిహిత్యంతో సోషలిష్టు భావజాలానికి దగ్గరయ్యాడు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, హిందుస్తాన్ సమాచార్లలో వివిధ హోదాలలో పని చేశాడు. భారతి మాసపత్రిక ఇన్చార్జ్ ఎడిటర్గా పనిచేసిన కాలంలో దేవరకొండ బాలగంగాధర తిలక్ వ్యాసం ప్రచురించిన కారణంగా తలెత్తిన భేదాభిప్రాయాలతో రాజీనామా చేశాడు. నార్ల వెంకటేశ్వరరావుతో విభేధించి ఆంధ్రప్రభలో ఉద్యోగం వదులుకున్నాడు.

పరిశోధన అనే ద్వైమాస పత్రికకు సంపాదకత్వం వహించి 1953–1956 మధ్యకాలంలోప్రచురించాడు.

**రచన రంగం**

❀పదమూడవయేట ఒక శృంగార రచన చేసి నామానపల్లి రామకృష్ణకవి మందలింపుతో దేశభక్తి గీతాలవైపు మళ్ళారు రామచంద్ర. కొన్ని వందల వ్యాసాలు సమీక్షలు రాశారు. 'హైదరాబాద్ నోట్‌బుక్' వంటి 15 శీర్షికలు నిర్వహించారు. 'సత్యాగ్రహ విజయం' నాటకం, రణనినాదం గీతాన్ని సంస్కృతంలో రాశారు.
❀ తిరుమల రామచంద్ర తన 84 ఏళ్ళ జీవితంలో అర్ధ శతాబ్ది పత్రికా రచనకే

అంకితమైనారు. తెలుగునాట, భారతావనిలో ప్రసిద్ధులైన కవిపండితులు, కళాకారులు, భాషావేత్తలు, తత్త్వచింతకులు అయిన ప్రతిభాశాలురు అనేకమందిని ఆయన ఇంటర్వ్యూ చేశారు. సుమారు 50 పుస్తకాల దాకా ఆయనవి అచ్చైనాయి.

❋ రాహుల్సాంకృత్యాయన్ను స్వయంగా కలుసుకున్నారు. బహుభాషా కోవిదుడైన రఘువీర తన ప్రపంచ భాషా నిఘంటు నిర్మాణంలో తనతో కలిసి పనిచేయవలసిందిగా సహాయ సహకారాలు అర్థించగా, జీవనోపాధికి ఆ పని కలిసిరాదని ఉత్సుకత చూపలేకపోయానని, అటువంటి గొప్ప అవకాశం వదులుకోవలసినది కాదనీ పశ్చాత్తాపం చెందినట్లు స్వీయచరిత్రలో చెప్పుకున్నారు.

❋ 'మనలిపి – పుట్టుపూర్వోత్తరాలు' భాషా చరిత్రకే తలమానికం. ఇతర భాషలలో కూడా ఇలాంటి రచన లేదని ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు అన్నారు.

**వ్యక్తిత్వం**

చిన్నతనంలోనే భారతదేశపు సాంస్కృతిక వైశాల్యాన్ని దర్శించిన రామచంద్ర ఆ కారణంగా తన దృక్పథంలో ఏర్పడ్డ సమ్యక్దృష్టి, సంస్కృతి పట్ల ప్రేమను జీవితాంతం నిలబెట్టుకున్నారు. నార్ల వెంకటేశ్వరరావుతో విభేదాలు, 'భారతి' పత్రికలో ఒక వ్యాసం గురించిన వివాదాలు వంటి సందర్భాల్లో రాజీనామాలు చేసి తన ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. గాంధీని దర్శించారు. వారితో హరిజనోద్యమంలో పాల్గొన్నారు. ఖద్దరు దుస్తులు కట్టేవారు. నాస్తికునిగా, హేతువాదిగా ప్రకటించుకున్న వీరే దేవాలయంలో పూజ చేయడం, ఉన్నవ లక్ష్మీనారాయణగారి వద్ద సహాయకునిగా పౌరోహిత్యం చేయడం వంటివి చేశారు. ప్రతి ఉత్తరంలోనూ ఇట్లు భాషాసేవకుడు తిరుమల రామచంద్ర అంటూ సంతకం చేసే రామచంద్ర భాషా సేవలోనే జీవితాన్ని గడిపారు.

**పుస్తకాలు**

ఆయనకు ఎనలేని కీర్తి ఆర్జించి పెట్టిన పుస్తకాలు 'మన లిపి– పుట్టు పూర్వోత్తరాలు', 'నుడినానుడి', 'సాహితీ సుగతుని స్వగతం', 'గాధాసప్తసతిలో తెలుగు పదాలు', 'తెలుగు పత్రికల సాహిత్య చరిత్ర'. ఇందులో 'సాహితీ సుగతుని స్వగతం' గ్రంథానికి 1970లో రాష్ట్ర సాహిత్య అకాడమీ నుంచి ఉత్తమ సాహిత్య విమర్శ పురస్కారం, 'గాధాసప్తసతిలో తెలుగు పదాలు'కు 1986లో సాహిత్య అకాడమీ నుండి అవార్డు, లభించాయి. రెండు వేల ఏళ్ళనాటి భారతీయుల సాంఘిక జీవనాన్ని కమనీయంగా వ్యాఖ్యానించడమే కాక, గాధాసప్తసతిలో ఏయే సందర్భాలలో ఏయే అర్థాల్లో తెలుగు పదాలు కనబడతాయో వివరించారు. కాళిదాసుపై గాధాసప్తసతి ప్రభావం ఉందని తేల్చి చెప్పారు.

**కొన్ని రచనలు**

హంపి నుంచి హరప్పాదాక ముఖచిత్రం

1. సాహితీసుగతుని స్వగతం: రామచంద్రగారు, చాలా చిన్న వయసులోనే భారతి పత్రికకు వ్యాసాలు రాసేవారట. అప్పట్లో భారతి పత్రికలో వ్యాసం పడ్డం అంటే, అదో గొప్ప గౌరవమట. ఆ వ్యాసాల సంకలనం ఈ పుస్తకం. ఇందులో కొన్ని అద్భుతమైన వ్యాసాలు.

1. ఆంధ్రచ్ఛందో విశేషములు: 'ఎసగు, ఒసగు' అన్న పదాల చర్చకు సంబంధించి శ్రీ వజ్ఝల చినసీతారామశాస్త్రి గారి వాదనను ఆక్షేపిస్తూ వ్రాసినది. ఈ వ్యాసం చదివిన పండితుడొకాయన ప్రభాకరశాస్త్రి గారి వద్ద ప్రస్తావిస్తూ, భారతిలో ఎవరో గొప్ప వ్యాసం రాసేరని అన్నారట. శాస్త్రిగారు పక్కనున్న రామచంద్రగారిని చూపించేరట. ఆ పండితుడు విస్తుపోయి, "ఎవరో శాలువా పండితుడనుకున్నాను. ఈ కుర్రవాడా?" అని మెచ్చుకున్నారుట. ఈ ప్రస్తావన 'హంపినుండి..'లో ఉన్నది.

2. నువ్వులు కొట్టిన ఇడి నూటిడి: నన్నెచోడుడి కుమారసంభవం పరిష్కరిస్తూ, వేదం వెంకటరాయశాస్త్రి గారు ఓ చోట, "నూటిడి" అన్న భక్ష్య విశేషాన్ని, "నూబిడి (నువ్వు ఊ పిడి –టపిడికిలిమేరనువ్వులు)"గా పేర్కొంటే, రామచంద్రగారు, "నూటిడి" పదాన్ని అన్నమయ్య కీర్తనలోనూ, శ్రీనాథుని హరవిలాసంలోనూ వాడినట్టు ఋజువు చేశారు. ఇదో అత్యద్భుతమైన వ్యాసం.

3. బుద్ధుడికి ముందే ఉన్న ధూమపానం: ధూమపానంపైని వివరణ. ఇంకా ఇందులో ఆఫ్రికా కాల్పనిక సాహిత్యం, అనువాద సమస్యలు వంటి అద్భుతమైన వ్యాసాలున్నాయి. సాహితీ ప్రేమికులు మరువకూడని అద్భుతమైన పుస్తకం ఇది. విశాలాంధ్ర ప్రచురణ. ఇప్పుడు దొరకం లేదు!

2. మనలిపి – పుట్టు పూర్వోత్తరాలు: లిపిపైన తెలుగులో కానీ, మరే భాషలో కానీ ఇంత సాధికారికమైన, సమగ్రమైన గ్రంథం వెలువడలేదు అంటే అతిశయోక్తికాదు. రామచంద్రగారు ప్రాకృతం పరిష్కరింపబడి, సంస్కృతంగా మారిందని, సంస్కృత, ప్రాకృతాల మధ్య జన్య జనక సంబంధంలేదని ఎన్నో ఋజువులు (ఆచార్య హేమ చంద్రుడు, గాథాసప్తశతి వగైరా) చూపించారు. ఈ రచనలో పాళీ నుండి సాగిన లిపి ప్రస్థానం ప్రస్తుత తెలుగులిపి పరిణామం వరకు ఎంతో అద్భుతంగా వివరించబడింది. లిపి గురించి తెలుసుకోవాలన్నవారు ఈ గ్రంథం చదవకపోతే, వారి ఆసక్తి, అనురక్తి, అసమగ్రం అని చెప్పడానికి సందేహించనక్కరలేదు. ఇంకో గొప్ప విషయం. ఈ రచన వ్యవహారభాషలో సాగటం. ఇలాంటి గ్రంథం వ్యవహార భాషలో అదీ అప్పటికాలంలో రాయడం ఓ నేర్పు. ఇదీ విశాలాంధ్ర ప్రచురణే.

3. మనవి మాటలు : ఇదో చక్కని వ్యాస సంకలనం. ఇందులో కేరళవారి 'ఓణం'

గురించీ, మాఘుని జ్యోతిశ్శాస్త్ర పాండిత్యం మీద, వినాయకచవితి మీద చక్కటి వ్యాసాలు.

4. అహంభో అభివాదయే: రామచంద్రగారు ఆంధ్రప్రభలో పని చేస్తున్నప్పుడు, ఎందరో ప్రముఖులను ముఖాముఖి జరిపారు, మరెందరి మీదో అద్భుతమైన వ్యాసాలు రాసారు. అప్పటి ప్రముఖుల మీద రాసిన వ్యాస సంకలనం ఇది. విశ్వకవి రవీంద్రుడు, ఎం.ఎస్. సుబ్బలక్ష్మి, దాలిపర్తి పిచ్చహరి, విస్సా అప్పారావుగారు, చిలుకూరి నారాయణరావుగారు... ఇలా ఎందరో గొప్ప వ్యక్తుల గురించి ఈ పుస్తకం మనకు పరిచయం చేస్తుంది.

5. ప్రాకృత వ్జాఙ్మయంలో రామకథ: పైన ఇందాక చెప్పినట్టుగా, ప్రాకృతం అన్నది జనపదాల్లో వాడుకలో ఉన్న భాష కాగా, సంస్కృతం సంస్కరింపబడి, సమాజంలో ఉన్నత వర్గాల ఆదరణకు నోచుకున్న భాష. పల్లెసీమల్లో ఉన్న జీవన రమణీయత, వారి గాథలు మొట్టమొదట సంకలనం చేసిన సహృదయుడు హాలుడు. ఆ గాథలు గాథాసప్తశతిగా పొందుపరుచబడ్డాయి. ఈ పుస్తకంలో కొన్ని వ్యాసాలు :వజ్జాలగ్గంలో తెలుగుపదాలు, ప్రాకృత ప్రకృతి (ఇది చాలా అద్భుతమైన వ్యాసం), వివిధ ప్రాకృత కవులు, బౌద్ధ రచనలు మొదలైనవి. ఇది ఓ అందమైన పుస్తకం.

6. నుడి–నానుడి: మహీధర నళినీమోహన్‌గారి ఓ చిట్టి రచన, పిడుగు దేవర కథ. ఇందులో పిడుగు గురించి చాలా విషయాలు చెప్పారాయన. అందులో ఓచోట తెలుగు పదాలు ఎలా మొదలయ్యాయి అని ఆసక్తి ఉన్నవారికి నుడి–నానుడి పుస్తకం సూచించారు. ఇదో శీర్షిక, ఆంధ్రజ్యోతి వారపత్రికలో. ఈ పాకెట్సైజు పుస్తకంలో అనేక తెలుగు పదాలకు మూలాలు వెతికారాయన. ఇది కేవలం వ్యాసం రాస్తున్నట్టుగా, మధ్య మధ్యలో పిట్టకథలు చెబుతూ, కావ్యాల్లో ఉదాహరణలు పేర్కొంటూ, అందంగా సాగుతుంది. తెలుగు భాషాప్రియులకు ఇదో ఆవకాయ. ఇందులో పేర్కొన్న కొన్ని పదాలు: గోంగూర, మిరపకాయ, నాచకమ్మ, చారు, సేపు వగైరా వగైరా..

7. లలిత విస్తరం: ఇది బుద్ధమహానుభావుని జీవితం. బౌద్ధపురాణం. దీన్ని ఈయన, బులుసు వెంకటరమణయ్యగారు తెనిగించారు.

8. హంపీ నుంచి హరప్పాదాక: కేంద్ర సాహిత్య అకాడమీ (2002) పురస్కారం పొందిన పుస్తకం. తిరుమల రామచంద్ర రచనావ్యాసంగంలో ప్రముఖమైన స్వీయచరిత్ర. దీని తొలిముద్రణ ఆయన పరమపదించిన రెండు నెలల తరువాత ప్రచురించబడింది. దీనికి ముందుమాట రాసిన అక్కిరాజు రమాపతిరావు ఈ పుస్తకం నవలకన్నా వేగంగా, ఆకర్షకంగా, ఉత్తేజభరితంగా చదివిస్తుంది అని పేర్కొన్నాడు. దీనిలో బొమ్మలు జి.వి.అమరేశ్వరరావు ఆకర్షణీయంగా వున్నాయన్నాడు. కరుణం, శుచిరుజ్జ్వలమైన శృంగారం, సుకుమార హాస్యం, పరమ మనస్విత ఈ గ్రంథం నిండా పాఠకులు పూలతోటలో విహరించేంత సంతోషాన్ని కలిగిస్తాయని పేర్కొన్నాడు.

9. చెప్పుడు మాటలు నాటికల సంపుటిని కన్నడంలో శ్రీ రంగ ఎన్.కస్తూరి రాశారు.

ఆ పుస్తకాన్ని తిరుమల రామచంద్ర తెలుగులోకి అనువాదం చేశారు.

ఇంకా తెలుగు పత్రిక సాహిత్యసేవ, బృహదారణ్యకం, మరపురాని మనీషులు, గాథాసప్తశతిలో తెలుగుపదాలు, హిందువుల పండుగలు-పర్వాలు, హాలగాథలు, వీరగాథలు, దక్షిణాంధ్ర వీరులు, కాటమరాజు కథ, శశాంకవతి, ధర్మదీక్ష మొదలైన పుస్తకాలు వ్రాశాడు. సంస్కృతంలో సత్యాగ్రహ విజయం, సుమతీ శతకం వ్రాశాడు. అనువాదకుడిగా కన్నడ నవలలు శాంతల, మరలసేద్యానికి తమిళం నుండి రాజాజీ కథలు, ఆంగ్లం నుండి భక్తి వేదాంతస్వామి కమింగ్బ్యాక్, హిందీ నుండి సుశీలానయ్యర్ రాసిన గాంధీజీ కారాగార గాథ, సంస్కృతం నుండి క్షేమేంద్రుని బృహత్కథా మంజరి, ప్రాకృతం నుండి లీలావతి కావ్యం తెలుగులోనికి అనువదించాడు.

**బిరుదులు**


❀ పత్రకార శిరోమణి

❀ కళా సరస్వతి

❀ మహా మహోపాధ్యాయ

**పురస్కారాలు**

1. 1993లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం పొందారు.❀



## 52) సృజనశీలి, నైరూప్య చిత్రకారులు పద్మశ్రీ ఎస్.వి. రామారావు

**ఇంతింతై ఎదిగిన యశస్వి ఎస్వి**

కృష్ణాజిల్లా గుడివాడలో వడ్రంగంలో అద్భుతాలు సృష్టించిన శ్రీ శిరందాసు గంగయ్య, శ్రీమతి లక్ష్మమ్మ దంపతులకు 1936లో శ్రీ రామారావు జన్మించారు. చిన్నతనం నుండే బొమ్మలు వేస్తూ, తొలి గురువు శ్రీ.కే వేణుగోపాల్ గారి గురుత్వంలో 13వ ఏడు వరకు బాగా రాణించారు. గుడివాడ ఎ.యెన్ ఆర్ కాలేజీలో ఇంగ్లీష్ బోధించిన వైస్ ప్రిన్సిపాల్ శ్రీ యడవల్లి సన్యాసిరావు గారంటే ఎస్విగారికి వీరాభిమానం. ఎకనామిక్స్, కామర్సులో డబుల్గ్రాడ్యుయేట్ అయి, 1955 నాటికే ఆర్ట్లో 4 డిప్లమాలు సాధించారు. తండ్రిగారే ఆయనకు స్ఫూర్తిప్రదాత. మద్రాస్ వెళ్లి ప్రముఖ చిత్ర దర్శకుడు, కథారచయితా, స్నేహితుడు మాధవపెద్ది గోఖలే సలహాపై మద్రాస్ ఆర్ట్సుకాలేజ్లో చేరారు. ప్రిన్సిపాల్ శ్రీదేవీప్రసాద్రాయ్చౌదరిని తన కళాప్రదర్శనతో మెప్పించి 6 ఏళ్ళ కోర్సుగా ఉన్నదానిలో సరాసరి 3 సంవత్సరం కోర్స్లో చేరారు.

ఫణిక్కర్, ధనపాల్, రాంగోపాల్సంతానరాజ్, మునిస్వామి వంటి ప్రముఖుల చిత్రాలు పరిశీలిస్తూ ఎంతో నేర్చారు. 1960లో డ్రాయింగ్లో డిప్లొమా పొందారు. భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్ వరుసగా మూడేళ్ళు పొందారు. కామన్వెల్త్లో షిప్కు భారతదేశం మొత్తంమీద 315 మంది పోటీపడితే, రామారావు ఒక్కరే ఎంపికైన ఏకైక వ్యక్తిగా రికార్డ్ సృష్టించారు. అప్పుడు ఆయన వయసు కేవలం 23 మాత్రమే.

**కళానిష్టత –శైలీ నిర్మాత**

1962లో లండన్ వెళ్లి అత్యున్నత ప్రమాణాలకు నిలయమైన 'స్లేడ్స్కూల్ ఆఫ్ఆర్ట్'లో చేరి, సర్విలియంకోల్డ్స్టీం, విలియం రోజర్స్, బెర్నార్డ్మెహెన్వంటి లబ్ధప్రతిష్టుల వద్ద కళా విద్యా రహస్యాలు గ్రహించారు. ఆయన చిత్రాలు ప్రచురించని ప్రసిద్ధ పత్రిక ఉండేది కాదు. తన చిత్రాలపై 'ఆర్యదేవ' అని సంతకం చేసేవారు. "అక్కడ ఈయన గీసిన చిత్రాన్ని ప్రిన్సిపాల్ ఇండియాలో గొప్ప ఆర్టిటిక్రిటీ రామన్కు ఎస్వి పేరు కనిపించకుండా చేసి "ఇది ఎవరు గీసింది?" అని అడిగితే 'పికాసో' అని చెబితే "కాదు –మీ దేశ చిత్రకారుడు ఎస్వి రామారావు చిత్రించినది" అని చెప్పగానే ఆశ్చర్యపోయాడు రామన్. సమకాలీనుడైన పికాసోతో పోటీపడాలని భావించి బోర్డిదనే ఆసియా కళ ఆధారంగా బొమ్మలు వేస్తూ, తనదైన స్వంతశైలి కోసం తపిస్తూ, మ్యూజియంలో బొమ్మల్ని చూస్తూ లైబ్రరీలలో అధ్యయనం చేస్తూ, ప్రపంచ చిత్రకళారీతులను అవగాహన చేసుకొన్నారు. వివిధ దేశాల చిత్రకళారీతుల నుండి తనకు కావలసిన అంశాలు ఎన్నుకొని తనదైన చిత్రప్రవాహాన్ని సృష్టించుకొన్నారు. ఆఫ్రికా జానపదుల మాస్కునుండి పికాసో ముడిసరుకు తీసుకొన్నట్లు, రామారావుగారు మొఘల్, రాజపుట్కళ నుంచి అలంకరణ రీతిని, జపాన్ చిత్రకళ నుండి రేఖలను తీసుకొని వాటి మేళవింపుతో చిత్రాలు గీశారు. రామారావుగారి చిత్రకళపై వ్యాఖ్యానిస్తూ 'ఇలస్ట్రేటెడ్వీక్లీ ఆఫ్ ఇండియా' సంపాదకుడు శ్రీ ఏ.ఎస్.రామన్ "For as artist, in his style, idiom and technique Rama Rao is as Western as any of his Western counterparts, in spite of his passion for basic Indian values" అన్నాడు.

1966లో 'మోస్ట్అవుట్స్టాండింగ్లితో గ్రాఫర్'గా గుర్తింపు పొందారు. 1965కు కోర్సు పూర్తిచేసి 'వర్ణచిత్ర రచనలో నూతనశైలీ నిర్మాత' 'ఇన్వెంటర్ ఆఫ్స్టైల్ ఇన్ ఆయిల్పెయింటింగ్' అని కీర్తి పొందారు. 1965లో విఖ్యాతమైన 'లార్డ్నాష్ట్స్ అవార్డ్' అందుకొన్నారు.

పికాసో సరసన కామన్వెల్త్ ఆర్ట్ ఎక్సిబిషన్లో చిత్రప్రదర్శన నిర్వహిస్తూ, లండన్కౌంటి కౌన్సిల్లో పెయింటింగ్ డ్రాయింగ్లను 1965 నుండి –69 వరకు బోధించారు.

లండన్లోని న్యువిజన్సెంటర్గాలరీ వారు 'ఆల్ఫబెట్ ఆఫ్మోడరన్ ఆర్ట్'పై

నిర్వహించిన ఎక్సిబిషన్లో శ్రీ రామారావు పాల్గొన్నారు. ఆనాటి ప్రముఖ ఆర్టిస్టైన పాబ్లో పికాసో, బ్రాక్, మీరో, డాలి, మాక్స్ఎర్నెస్టాక్సన్పొలాక్వంటి హేమాహేమీ ఆర్టిస్ట చిత్రాల సరసన రామారావుగారి చిత్రాలు చోటుచేసుకొన్నాయి అంటే అద్భుతః అనిపిస్తుంది.. ఆసియా మొత్తంమీద ఎస్వి ఒక్కరికే ఈ అరుదైన అవకాశం లభించటం ఆయన ప్రతిభకు తగిన పురస్కారం. లండన్లో జరిగిన ప్రతిష్టాత్మకమైన 'బ్రిటిష్ ఇంటర్నేషన్రప్రింట్బైన్నియల్' ప్రదర్శనకు పికాసో చిత్రాలతోపాటు ఇండియన్ పికాసో ఎస్విగారి చిత్రాలు కూడా ఎంపికయ్యాయి. ఇది తన అదృష్టం అని వినయంగా చెప్పారు ఎస్వి. ఈ ఎంపికను చిత్రకారులు నోబెల్బహుమతితో సమానంగా భావిస్తారని రామారావుగారు అన్నారు. ఎన్నో దేశాలలో తన చిత్రాలను ప్రదర్శించారు. అధిక ధరలకు అవి అమ్ముడయ్యాయి.

## కళాబోధన -పద్మశ్రీ పురస్కారం

శ్రీ ఎస్వి 1969లో అమెరికా వెళ్లి టఫ్ట్స్, బోస్టన్, సిన్సినాటి, వెస్లెంటకి యూనివర్సిటీలలో 1978 వరకు బోధించారు. డాక్టర్ శ్రీమతి సుగుణగారిని వివాహమాడి చికాగోలో ఉంటున్నారు. వీరి కుమార్తె శ్రీమతి పద్మావతి భరతనాట్యంలో గొప్ప నర్తకీమణి. అల్లుడు డా. హర్షవారధి.

రామారావుగారికి 2001లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని నాటి రాష్ట్రపతి శ్రీ కె ఆర్.నారాయణగారి చేతులమీదుగా ప్రదానం చేసింది. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటి, గౌరవ డాక్టరేట్ అందజేసింది.

తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ముఖర్జీ గారిచేత సత్కార సన్మానాలు అందుకొన్నారు. అమెరికాలోని నార్తిక్సాస్తెలుగు సంస్థ మొదలైన ప్రసిధ సంస్థలచేత సత్కారం పొందారు. శ్రీ మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డలో ఏర్పాటుచేసిన నేతాజీ శతజయంతికి, కృష్ణాజిల్లా రచయితల సంఘం నిర్వహించిన ప్రపంచసభలకు హాజరై సన్మానాలు అందుకొన్నారు.

రామారావుగారికి తెలుగు సాహిత్య కళారంగాలలో లబ్ధప్రతిష్టులందరితోను గాఢమైన పరిచయం ఉంది. ఆయన ఏనాడూ మూలాలను విస్మరించలేదు. శ్రీ ఆచంట జానకిరాం, శ్రీ కొడవటిగంటి కుటుంబరావు, శ్రీమతి కె.రామలక్ష్మి, శ్రీ సొంఠి సదాపూర్ణ, శ్రీ శివలెంక శంభుప్రసాద్ శ్రీ వాకాటి పాండురంగారావు వంటి దిగ్గజాలతో ఆయనకున్న ఆత్మీయత మరువలేనిది. వీరంతా ఎస్విగారి సృజనశీలతను బహుధా ప్రశంసించినవారే. ఆంధ్రపత్రిక, భారతిల సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్గారి కోరికపై శ్రీ రామారావు కళా రహస్యాలపై ప్రత్యేకమైన విశ్లేషణాత్మక వ్యాసాలు భారతికి, రాసి, తెలియని ఎన్నో విషయాలను లోకానికి ఎరుక పరచారు. వీటిని చదివి అబ్బురపడిన

అమెరికాలో బెర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటి ఇంగ్లీష్ ప్రొఫెసర్ వీటిలో ముఖ్యమైన వాటిని ఇంగ్లీష్‌లోకి అనువాదం చేసి రామారాగారి భావాలకు విశ్వవ్యాప్తి కలిగించారు.

**మూర్తీభవించిన మానవీయత**

ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారులైన శ్రీరామారావుగారు వ్యక్తిగా అతి సున్నిత మనస్కులు. ఎవరికి ఏ బాధా, ఆపదా కలిగినా తనదిగానే భావించి, వెంటనే స్పందించి, స్నేహహస్తం చాచి, ఆదుకొనే సహృదయత ఉన్న సంస్కారం వారి విశిష్ట లక్షణం. మానవత మూర్తీభవించిన ఉత్తమ కళాకారులాయన. 1977 కృష్ణాజిల్లా దివిసీమను అల్లకల్లోలం చేసిన ఉప్పెన విషయం తెలిసి, ఇక్కడి బాధితులను ఆదుకోవటానికి అమెరికాలో తెలిసిన వారందరి వద్ద స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి పంపించిన మానవతామూర్తి శ్రీ రామారావు. ఆనేక కవితలు ఆంగ్లంలోను తెలుగులోను రాసి పుస్తకాలుగా తెచ్చారు ఎస్వి.

**నైరూప్య చిత్రకళా యశస్వి**

రామారావుగారి నైరూప్య చిత్రాల ప్రత్యేకత గురించి తెలుసుకొనే ముందు అసలు నైరూప్య చిత్రాలు అంటే ఏమిటో తెలియాలి. “ఆకారాలలో కనిపించేది అబద్ధం, అశాశ్వతం కనుక వస్తు రూపమే మిథ్య” అనే భావన కిందటి శతాబ్దం మధ్యలో పుట్టి అదే ఒక రూపంగా ఎదిగింది. ఈ భావన మొదట చిత్రకళలో, తర్వాత శిల్పం, సంగీత, సాహిత్యాలలో ప్రవేశించి విలక్షణమైన భావోద్రేకాలను ప్రకటించే విధానంగా రూపొందింది. సహజ రూపాన్ని వదిలేసి, అందులోని ప్రాథమిక రూపాన్ని విశ్లేషించే బొమ్మలు గీసే విధానమే నైరూప్య చిత్రకళ. అంటే చిత్రకళలో ఒక విలక్షణ ప్రక్రియ నైరూప్య చిత్రకళ. వాస్తవాన్ని వదిలిపెట్టి కళలోని ఊహల వర్ణనలను సూచిస్తుందన్నమాట. మనకు వచ్చే కలలలో నైరూప్య చిత్రాలు అంటే అబ్స్ట్రాక్ట్ ఇమేజెస్ ఉంటాయి. ఆ కలల స్వభావాన్నీ, వాటికీ నిజజీవితానికీ ఉన్న సంబంధాన్ని మనం అన్వయించుకొంటాం. ఈ చిత్రాల్లో మనకు పరిచయమున్న రూపాలేవీ కనిపించవు. అంతా రేఖల, రంగుల ఇంద్రజాలంగా అనిపిస్తుంది. ఇందులో ప్రసిద్ధుడైనవాడు ఫ్రెంచి చిత్రకారుడు పాబ్లోపికాసో. ఎస్వి రామారావుగారు ఈ నైరూప్య చిత్రకళలో కొత్త శైలిని అలవరుచుకొని ‘ఇండియన్ పికాసో’గా విఖ్యాతులయ్యారు. డాక్టర్ రామారావు చిత్రలేఖన ప్రతిభ క్రమంగా స్వీయ వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొని, ఎన్నో దశల ప్రయోగాలు దాటి నైరూప్య – అబ్స్ట్రాక్ట్చిత్ర కళారూపంలో పతాక సదృశంగా నిలిచింది. “కవి, రచయిత, విమర్శకులు అయిన రామారావు బహుముఖ ప్రజ్ఞ అనితర సాధ్యమనిపిస్తుంది” అన్నారు డా. సినారాయణరెడ్డిగారు. ఆధునిక చిత్రకళా ప్రపంచంలో ఫ్రెంచి చిత్రకారుడు పాబ్లో

పికాసో ధ్రువతార. ఇవాళ ఎస్విగారి చిత్రకళా విశ్వరూపాన్ని దర్శించినవారు ఆయనను 'ఇండియన్ పికాసో' అంటారు. కాని ఆయన మాత్రం "నేను పికాసోకు వీర అభిమానిని. ఆయనే నాకు మార్గదర్శి" అని సగర్వంగా చెప్పుకున్నారు. అది ఆయన సంస్కారానికి నిదర్శనం.

నేటి నవ్యకళ ఎన్నోయుగాల కిందటి నీగ్రోమూర్తికళలో కన్పిస్తుంది. ఈ నీగ్రోమూర్తి కళ నుంచే 'ఫాదర్ ఆఫ్మోడరన్ ఆర్ట్' అని పిలువబడే పికాసో స్ఫూర్తి పొందాడు. సహజ రూపచిత్రణ కంటే అసహజ రూపచిత్రణకు ప్రతిభను పదునుపెట్టి నవ్య చిత్రకళా నిష్ణాతుడైనారు శ్రీ రామారావు. నవ్యచిత్రకళ విశ్వజనీనమై తైలవర్ణ చిత్రాలలో ఒదిగిపోయింది. ఇందులో రూపం కంటే రంగుకే ప్రాధాన్యం ఎక్కువ. రంగుల ఇంద్రజాలం దీని విలక్షణత్వం అన్నారు సంజీవదేవ్.

క్యూబిజం ఇంప్రెషనిజం ఎక్స్ప్రెషనిజం సర్రియలిజంలోనూ అనేక ప్రయోగాలు చేసి ఎస్వి, చిత్రాలలో మంచి టెక్చర్ అంటే స్పర్శించదగిన పైభాగం సృష్టించటంలో మహా నిష్ణాతులయ్యారు. తాను మనోచక్షువులతో చూసే రూపాన్ని చర్మచక్షువులకు అందించే నేర్పు అద్వితీయం. స్వయంగా చిత్రకళా మర్మజ్ఞులు కూడా అయినందున, కళావిమర్శకులకు అందని లోతులు ఆయన అందుకోగలిగారు. 'సామాన్యంగా నైరూప్యచిత్రాలు ఏదో ఒక వ్యక్తికో వస్తువుకో, స్థలానికో చెంది ఉండవు. కాని ఎస్విగారి నైరూప్యచిత్రాలు విషయాలకు సంబంధించినవిగా ఉంటాయి. లండన్లో మొదటి చిత్రప్రదర్శనకు 'కృష్ణానది'ని వస్తువుగా తీసుకొని ఆప్టికల్ ఇల్యూజన్తో ధారావాహిక చిత్రాలు గీసి అద్భుతం అనిపించారు. కృష్ణానది మనకు తెలిసినా ఆయన చిత్రించిన కృష్ణానది మనకు తెలియదు. అంటే ఆ నదీప్రవాహం, ఒడ్డు, కెరటాలు, వేగం వంటి స్థూలరూపాలు కాకుండా, సూక్ష్మరూపం, దాని నైరూప్యరూపాన్ని చిత్రిస్తారన్నమాట. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీవారు దీనిపై కవిత్వం రాశారు. "లేపాక్షి, ఉషోదయం చిత్రాలూ పెద్ద పేరు తెచ్చుకోన్నాయి.

తర్వాత పూర్తిగా అమెరికాలో స్థిరపడి ప్రయోగశీలతతో తైల, నీటి రంగుల చిత్రాలలో కోమలత్వ, మార్దవత్వాలే కాక విశిష్టమైన వర్ణ సంగీతాన్ని సృష్టించారు. నీటిరంగుల్లో మాత్రచే కనిపించే పారదర్శక వాష్పద్ధతిని, ఆయిల్పెయింటింగ్లో తెచ్చి అబ్బురపరచారు. పేలట్నైఫ్ని, కుంచెకాని వాడకపోవటం ఎస్విగారి మరో ప్రత్యేకత. వీటి బదులు గుడ్డపీలికలతో రంగులు పట్టిస్తారాయాన. దీనివలన పాలరాతి నునుపుదనం రావటమేకాక మేఘాల తెరలలాంటి వాయునీయత ప్రత్యక్షమౌతుంది అన్నారు సంజీవదేవ్. "భారతీయ దృశ్య కవితాసారాన్ని 20వ శతాబ్దపు నైరూప్య చిత్రాలలో చూపటంపై దృష్టి పెట్టారు. ఇది విలక్షణ కృషి. ప్రాక్పశ్చిమాలకు ఒక దృఢమైన సేతువు అయ్యారు రామారావు. ఆయన చిత్రం 'వసంతఋతువు'లో

అమెరికాలోని ప్రాణస్పందన, ఉల్లాసం, మధుర రసానందం, నైసర్గిక శోభ అన్నీకూడా ఆధునిక నైరూప్య వాయునీయ వర్ణాలలో ప్రదర్శితమౌతుంది. 'ఉషోదయం' చిత్రంలో ఉష్ణవర్ణాలతో చిత్రింపబడి, వెచ్చని పశ్చిమ పవనాలతో మృదువర్ణలయతో తాండవించే చెట్లూ కొండలు పూత పూస్తున్నట్లు ఉంటాయి.

శ్రీ ఎ.కృష్ణారెడ్డి, శ్రీ ఎస్వి రామారావులు ఇద్దరే ఇద్దరు తెలుగుచిత్రకారులు ఇతరదేశాలలో స్థిరపడ్డవారు. ఇండియాలో ఉండగానే ఎస్వి చిత్రకళ వాస్తవం నుండి కల్పనకు ఎదిగి పాశ్చాత్య దేశాలలో నైరూప్యానికి విస్తరించింది. "వర్ణచిత్రకారులైన శ్రీ రామారావు వర్ణవ్యతిరేకతలనూ వర్ణాల ఐక్యతనూ సమతూకంగా చిత్రించారు. ఆయనది అమెరికన్నైరూప్యాకలకు అనుకరణ కాదు ప్రాచ్యరీతులున్న నైరూప్యకళ" అన్నారు విశ్లేషకులు. "తెలిసిన రూపాన్ని తెలియని రూపాలలో చిత్రించటమే రామారావుగారి కళాసృష్టి" అన్నారు చిత్రకళలో పండిపోయిన శ్రీ సంజీవదేవ్.

శ్రీ రామారావుగారిని "An important color-based non-figurative artist" అంటారు. కుండలిని మేలుకొలుపు, సాగరమధనం, ఎర్రమట్టిలోనదీప్రవాహం, వెన్నెలలో నది, నల్లడవిలో నీలినది వంటి చిత్రాలలో రంగులు మహావేగంగా ప్రవహించేట్లు చేశారు. ఆయన చిత్రాలను "పొయేమ్స్ ఇన్పిగ్మెంట్స్ అంటే వర్ణ ద్రవ్య కవిత్వం" అంటారు. పంచభూతాలలో నీరు, గాలి, అగ్ని అనే మూడింటిని చక్కగా ఉపయోగించుకొన్నారు శ్రీ రామారావు. నీరు ఆవిరై మేఘాలను చేరి కుంభవృష్టికి కారణమౌతుందని, తానెప్పుడూ తెలుపు రంగును ఉపయోగించనే లేదని, అదే తన పేపర్ని యంత్రణకు కారణమయిందని నలుపు రంగు ఉపయోగించటమూ చాలా కష్టమేనని, కాని మిగిలిన రంగులకు డెప్త్ ఇవ్వటానికే వాడతానని, పెర్షియన్బ్లూ, క్రింసన్లేక్రంగులు వాడి సూర్యాస్తమయ సమయంలో బంగారు మేఘాలను సృష్టిస్తానని వివరించారు. రెండవదైన గాలిని గూర్చి చెబుతూ మనచుట్టూ ఉండి ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు కారణమైన గాలి, అదే ప్రళయ జంఝగా, ప్రశాంత మలయానిలంగా ఉండే రీతిని వర్ణించానని చెప్పారు. మూడవదైన అగ్ని హిందూపురాణాలకు సంబంధించినదని, పృధ్విని రక్షించే ఎనిమిది మూలకాలలో అతిముఖ్యమైనదని, అది శాశ్వతత్వానికి, తాత్కాలికానికి చిహ్నంగా తన చిత్రాలలో జ్వాలలుగా కనిపిస్తుందన్నారు.

**భారతీయతకై ఆరాటం**

ఇంతగా ప్రపంచ ప్రసిద్ధి పొందినా, తనను భారతీయులు మనస్ఫూర్తిగా ఆదరించలేదని భావించి గతకొన్నేళ్లుగా ఢిల్లీలో ఉంటూ, స్వదేశీయుల కోసం 80 చిత్రాలు గీశానని, మరో 20 పెయింటింగ్లు వేస్తానని ఎస్వి అన్నారు. ఇప్పుడు తన చిత్రాలు భారతీయ స్పిరిట్ప్రకారం కొత్తరూపాన్ని దాల్చాయని అంటారు. ఆర్ట్లోని

ప్రక్రియలు తెలియనివాళ్ళనూ ఆకర్షించేలా ప్రతిదీ వైవిధ్యంగా రూపొందించారు. 'నేచర్స్ ఆబ్స్ట్రాక్షోరీ' పేరిట ఢిల్లీలో దూమిమల్ ఆర్టాలరీలో చిత్రకళాప్రదర్శన ఏర్పాటుచేసి ఆకట్టుకొన్నారు. భారత మాజీరాష్ట్రపతి, భారతరత్న డా.ఎ.పి.జె అబ్దుల్కలాంగారు ఎస్వీగారిసోలోఎక్సిబిషన్ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కలాం తమ తదుపరి రచన ముఖచిత్రంపై శ్రీ ఎస్వీరామారావు గారి పెయింటింగును ముద్రించుకొంటానని సగర్వంగా తెలియజేశారు. నిరంతర ప్రయోగశీలి అన్వేషకులు పద్మశ్రీ ఎస్వి.రామారావుగారి కళ. భారతీయులకు, భారతీయతకు దగ్గరవ్వాలన్న వారి ఆకాంక్ష నెరవేరుతున్నందుకు అందరం సంతోషంతో అభినందిద్దాం.

**విశ్వవిఖ్యాత నైరుప్యచిత్రకళా యశస్వీ పద్మశ్రీ రామారావుకు 2-9-16న ఉయ్యూరులో ఘన సత్కారం**

నేటి విద్యార్థులు చదువుతోపాటు కళలపట్ల మక్కువ చూపాలని, నైరుప్యంగా ఎదగాలని విశ్వవిఖ్యాత చిత్రకళా యశస్వీ పద్మశ్రీ ఎస్వీ రామారావు అన్నారు. గురువారంనాడు సరసభారతి మరియు శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన సత్కరసభలో రామారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నాటి భారతీయులైన రవీంద్రనాథ్, హరగోవింధ్ఖురానా, రాధాకృష్ణ, చంద్రశేఖర్లకు నోబుల్ అందినాయని నేటి యువత దానిని అందిపుచ్చుకోవడంలో వెనుకంజలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని గ్రంధలయలల్లో ఎక్కవసేపు గడిపితే జీవితం తెలుస్తుందని, కానీ యువత ఉద్యోగాలకోసం ఉపయోగపడే విద్యనే అభ్యసిస్తున్నరన్నారు.

సభలో శాసనమండలి సభ్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రామారావులాంటి పెద్దలను చూసి యువత కళలపట్ల అధ్యయనం చేయాలనీ, చదువుతోపాటు విద్యార్థులకు కళలను విద్యాసంస్థలు ప్రోత్సాహం అందించాలని సూచించారు.

రియో ఒలింపిక్స్లో రజిత, కాంస్య పతకాలు సాధించిన సింధు, సాక్షిలను ఆదర్శంగా తీసుకోవాలని, అలాంటి క్రీడలు, కళలజోలికి నేటివిద్యార్థులు ఆసక్తి కనబరచడం లేదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సరసభారతి అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రామారావులాంటి చిత్రకారులు మన కృష్ణాజిల్లా, రాష్ట్రానికి, దేశానికి తమ చిత్రలేఖనం ద్వారా పేరు ప్రఖ్యాతలు సంపాదించచడం గొప్ప విషయమని అన్నారు. అనతరం పద్మశ్రీ రామరావుని శాసనమండలి సభ్యులు రాజేంద్రప్రసాద్, సరసభారతి అధ్యక్షులు గబ్బిట దుర్గాప్రసాద్, శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల చైర్మన్ పరుచూరి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధనరావు, ఎం పి టి సిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసరనేని మురళి ఘనంగా సత్కరించారు. అమెరికాలో ఉంటూ ఉయ్యూరు, సరసభారతి

పట్ల విశేష అభిమానంకల శ్రీ మైనేని గోపాలకృష్ణగారు నగదు కానుకగా పంపిన 11, 116 రూపాయలు సరసభారతి అధ్యక్షులు దుర్గాప్రసాద్ పద్మశ్రీ శ్రీ ఎస్వీరామారావుగారికి సభాముఖంగా అందజేశారు.❀



## 53) స్టాటిస్టిక్స్‌లో శాశ్వతకీర్తి నార్జించిన స్వర్గీయ డా. శ్రీ పరుచూరి రామకృష్ణయ్యగారు

**జనన విద్యాభ్యాసాలు**

శ్రీ పరుచూరి రామక్రష్ణయ్యగారు ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరుజిల్లా రేపల్లె దగ్గర నల్లూరు అనే చిన్న గ్రామంలో 15-7-1932న మధ్యతరగతి రైతు కుటుంబంలో శ్రీ పరుచూరి భావన్నారాయణ చౌదరి, శ్రీమతి రత్నమాణిక్యమ్మ దంపతులకు జన్మించారు. వీరి బాల్య విద్యాభ్యాసం నల్లూరు, రేపల్లెలో జరిగింది. నేటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెకండరీ విద్య పూర్తిచేశారు. మద్రాస్ లయోలా కాలేజిలో ఇంటర్ చదివి, ప్రెసిడెన్సి కళాశాలనుండి గణితశాస్త్రంలో 'స్టాటిస్టిక్స్' అభిమాన విషయంగా బి.ఎస్.సి. ఆనర్స్డిగ్రీ పొందారు. అమెరికాలోని మిన్నెసోటా యూనివర్సిటిలో చేరి తమ అభిమాన స్టాటిస్టిక్సుబ్జెక్ట్ (గణాంకశాస్త్రం)లో ఎం.ఎస్.ను పి.హెచ్.డి.సాధించారు. 1956లో నార్మరోలిన యూనివర్సిటి ప్రొఫెసర్ శ్రీ ఎస్. యెన్. రాయ్మిన్నెసోటా సందర్శించినపుడు క్రష్ణయ్యగారిని 'మల్టివేరియేట్స్టాటిస్టికల్ అనాలిసిస్వోర్క్స్'లో చేరమని ప్రోత్సహించగా, కొలరాడోలోని బోల్డర్లో ఉన్న ఐ.ఎం.ఎస్.సమ్మర్ ఇన్స్టిట్యూట్లో 1957లో స్టూడెంట్ మెంబరుగా చేరారు. ఇక్కడ ఉండగానే అనాలిసిస్ ఆఫ్వేరిఎన్స్, దానికి సంబంధించిన సమస్యలపై జరిగిన సెమినార్లలో బోస్, కెంఫ్థోర్నే, కృస్కాల్, షెఫే మొదలైన ప్రొఫెసర్ల ప్రభావంతో తన ప్రతిభకు రాణింపు తెచ్చుకొన్నారు. ఏడాది తర్వాత మిన్నెసోటాలో జరిగిన మరొక సెమినార్లో శ్రీ క్రష్ణయ్య 'రాంకింగ్ అండ్సెలెక్షన్ప్రాబ్లెమ్స్'పై ఆకర్షితులయ్యారు. ఈ మూడు ప్రత్యేక విషయాలే ఆ తర్వాత ఆయనకు కన్సల్టేషన్, పబ్లికేషన్కు బాగా తోడ్పడినాయి. 1959-60లో ఆయన చాపెల్హిల్లో ఒక ఏడాది గడిపి ఈ సబ్జెక్టపై ప్రొఫెసర్ రాయ్‌తో విస్తృతంగా చర్చించారు.

**గణిత శాస్త్రమేధావి - పరిశోధన**

మిన్నెసోటా యూనివర్సిటిలో విద్యార్థిగా 1955-60 వరకు బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్రిసెర్చిపార్ట్మెంట్లో 'స్టాటిస్టికల్అనలిస్ట్'గా సేవలందించారు. 1960-నుండి 1962 వరకు పెన్సిల్వేనియాలో బ్లూబెల్లో ఉన్న రెమింగ్టన్రాండ్కంపెనీలో

సీనియర్స్టాటిస్టీషియన్గా పనిచేశారు. 1963 నుంచి 1976 వరకు ఒహాయోలో డేటన్లోని రైట్పాటర్సన్వైమానిక స్థావరం మాధమాటికల్స్టాటిస్టీషియన్గా ఉండి. గణితశాస్త్ర పరిశోధన, అభివృద్ధిలో కృషిచేశారు. 1976లో పిట్స్బర్గ్యూనివర్సిటి స్టాటిస్టిక్స్శాఖలో ప్రొఫెసర్గా బోధనావృత్తిలో ప్రవేశించి ఉత్తమ ఆచార్యునిగా గుర్తింపు పొందారు. స్టాటిస్టిక్స్లో ఆధునిక ప్రోగ్రాం రూపొందించి స్టాటిస్టిక్స్కు అమెరికాలో విశేషమైన, విశిష్ట స్థానాన్ని చేకూర్చారు. ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్రిసెర్చ్ప్రాజెక్టుకు నిర్దుష్టంగా ప్రపోజల్స్తయారుచేసి, సకాలంలో వాటిని పూర్తిచేసి, వందల వేల డాలర్ల ఫండ్సు డిపార్టుకు సమకూర్చి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి అడ్మినిస్ట్రేషన్వారి గౌరవ ప్రశంసలకు ప్రీతిపాత్రులై, ఆ శాఖకు, యూనివర్సిటికి గొప్ప పేరు ప్రతిష్టలను చేకూర్చారు. ఇక్కడితో ఆగిపోకుండా 'మల్టివేరియేట్విశ్లేషణా కేంద్రం'ను 1982లో స్థాపించి వ్యవస్థాపక డైరెక్టర్గా ఉంటూ, గ్రాడ్యుయేట్స్కూల్ ఆఫ్బిజినెస్లో ప్రొఫెసర్గా, కార్నెగిమెల్లన్విశ్వవిద్యాలయంలో కన్సల్టెంట్గా వ్యవహరించారు. మల్టివేరియేట్విశ్లేషణపై 1965, 68, 72, 75, 78, 1983 సంవత్సరాలలో 6 అంతర్జాతీయ సింపోజియంలను నిర్వహించిన ఘనత శ్రీ రామక్రష్ణయ్య గారిది. ఈ సింపోజియం 'ప్రొసీడింగ్స్'ను ప్రచురించి శాశ్వతం చేశారు. అందులో మొదటి సమావేశ ప్రొసీడింగ్స్ను ఈ రంగంలో తమకు విశేష అభిరుచి కలిగించి, మార్గదర్శనం చేసిన ప్రొఫెసర్ ఎస్.యెన్.రాయ్జ్ఞాపకార్థం ప్రచురించారు. తరువాతి వాటిని తమ అభివృద్ధికి సాయపడిన హెచ్. హోటెల్లింగ్, పి. సి. మహలనోబిస్, హెచ్. షెఫేలకు కృతజ్ఞతగా అంకితమిచ్చి ఋణం తీర్చుకున్నారు. దీనిపై భావధారకోసం ఒక ప్రత్యేక పత్రిక 'జర్నల్ ఆఫ్మల్టివేరియేట్ అనాలిసిస్' స్థాపించి, దానికి అంతర్జాతీయ గుర్తింపు కలిగించారు. నార్తాలండ్ప్రచురించిన 'హాండ్బుక్ఆఫ్స్టాటిస్టిక్స్'కు జనరల్ ఎడిటర్గా ఉన్నారు. ఇవికాక 'స్టాటిస్టికల్ప్లానింగ్ అండ్ ఇన్ఫరెన్స్'కు ఎడిటోరియల్బోర్డుసభ్యులుగా, నార్తాలండ్సిరీస్ 'స్టాటిస్టిక్స్ అండ్ప్రాబబిలిటీస్'కు కోఆర్డినేటింగ్ ఎడిటర్గా సేవలందించారు. నిరంతర పరిశోధన, అమలు వీరి అభిమాన విషయాలు. 'ప్రాబబిలిటి అండ్మాథమాటికల్స్టాటిస్టిక్స్'పై రష్యాలోని వెల్నియస్లో జరిగిన మూడు అంతర్జాతీయ సమావేశాలకు ఆహ్వానింపబడి విలువైన ప్రొఫెషనల్పత్రాలను సమర్పించి దిశానిర్దేశనం చేశారు. 1981లో చైనాలో యూనివర్సిటీల ఆహ్వానంపై మూడువారాలు పర్యటించారు.❋

## 54) ప్రపంచ ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త డా. అరిగపూడి ప్రేమ్చంద్

శ్రీ ఆరిగపూడి ప్రేమ్చంద్ తండ్రి శ్రీ వెంకట రామయ్య చౌదరిగారు కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కడవకొల్లు గ్రామంలో 1925లో స్వంత ఖర్చులతో, ఇతరుల



సహాయ సహకారాలతో హయ్యర్ ఎలిమెంటరి స్కూల్ నిర్మించి విద్యపట్ల తన అభిమానాన్ని చాటారు. ఆర్ధిక పరిస్థితులు కలిసిరాక, దానిని కృష్ణాజిల్లా బోర్డ్‌కు అప్పగించి, కాపురం ఉయ్యూరుకు మార్చారు. ఆంధ్రపత్రిక, హిందూ పేపర్‌ల ఏజెన్సీ తీసుకొని, కొన్ని వ్యాపారాలు చేసి, ఏదీ కలిసిరాక బాగా నష్టపోయారు. వీరి తాతగారు కడవకొల్లు ప్రక్కనే ఉన్న వీరవల్లిలో శ్రీరామాలయం కట్టించి భక్తిని చాటారు. వీరిది దిగువ మధ్యతరగతి కుటుంబం.

కడవకొల్లులోనే 22-8-1933న జన్మించిన ప్రేమ్‌చంద్ గారు, తండ్రి కాపురాన్ని ఉయ్యూరు మార్చటంతో పామర్రు హైస్కూల్‌లో ఎస్.ఎస్.ఎల్.సి చదివి ఉత్తీర్ణులయ్యారు. విజయవాడ ఎస్. ఆర్.ఆర్. కాలేజిలో హిస్టరితో ఇంటర్ చదివి ఉత్తమ శ్రేణిలోఉత్తీర్ణులై, ఆర్ట్స్ సబ్జెక్ట్‌లో ఘనత సాధించి రికార్డ్ నెలకొల్పారు. కుటుంబం దుర్భర జీవితాన్ని గడుపుతున్నా, స్వయంశక్తి, తెలివి తేటలతో కృషి చేసి ప్రగతి సాధించారు.

విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్‌లో బి.ఎ. ఆనర్స్‌లో చేరి, చదివి మొదటితరగతిలో పాసై, మరో రికార్డ్ నెలకొల్పారు. తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి రమ గారితో వివాహం జరిగటంతో కష్టాలన్నీ మాయమవటం ప్రారంభమయ్యాయి. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డిప్లొమా చేసి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ట్యూటర్‌గా చేరి, విద్యార్ధులకు ముందస్తు తరగతులు బోధించారు. ఆలిండియా సర్వీస్ పరీక్ష పాసై, ఢిల్లీ సెంట్రల్ సెక్రెటేరియట్‌లో చేరి, కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు తోడ్పడ్డారు.

ప్రేమ్‌చంద్‌గారు రాసిన 'కంట్రోల్ ఆఫ్ పబ్లిక్ ఎక్స్ పెండిచర్' అనే బృహత్ గ్రంథాన్ని ప్రపంచ ఆర్థిక వేత్తలు చదివి, అది 'కరదీపిక'గా ప్రశంసించారు. ఆర్థిక రంగంలో వచ్చిన ఈ మొదటి పుస్తకం నాలుగు నెలలలోనే ద్వితీయ ముద్రణ పొంది విశేష ప్రచారమైంది. తర్వాత ప్లానింగ్ కమిషన్ ఆర్థికవేత్తగా పని చేసి, ఢిల్లీలోని ఫోర్డ్ అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగించారు. 'పెర్ఫార్మన్స్ బడ్జెటింగ్' అనే అరుదైన పుస్తకం రాసి, మరింత పేరు ప్రఖ్యాతులార్జించారు. అదృష్టం, స్వయం కృషి, ప్రతిభ అన్నీ కలిసొచ్చి, అమెరికాలోని వాషింగ్టన్‌లో ఉన్న అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ.ఎం.ఎఫ్)లో ఈ సమర్ధునికి అనువైన ఉద్యోగం, హోదా, గౌరవం లభించాయి. ఆ సంస్థలో 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం పని చేసి, తన అనుభవాలను అందించి ఐ.ఎం.ఎఫ్. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేశారు. ఆర్థిక విషయాలపై డజనుకు పైగా అపూర్వ గ్రంథాలు రాసి ప్రచురించారు. అందులో లేటెస్ట్ బుక్ 2017 మార్చిలో రాసిన 'పబ్లిక్ ఎక్స్పెండిచర్ మేనేజ్‌మెంట్ అండ్ పబ్లిక్ పాలిసి ఇన్ ఇండియా – క్రైసిస్

అండ్ రెన్యువల్'. ప్రపంచ దేశాలన్నీ పర్యటించారు. ఎన్నో దేశాలకు ఆర్థిక సలహా దారుగా ఉంటూ ఆ దేశాల ఆర్థిక పరిపుష్టికి విలువైన సూచనలు చేసి మార్గదర్శి అయ్యారు. వారి సలహాలు పాటించి కుదేలైన తమ దేశ ఆర్థికాన్ని మెరుగుపరచుకొన్న దేశాలెన్నో ఉన్నాయి. ఆర్థిక రంగంలో వీరి సేవలను, ప్రతిభను గుర్తించి, అమెరికాలోని 'తానా సంస్థ' 'ఎక్సెలెంట్ అండ్ ఒరిజినల్ కంట్రిబ్యూషన్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఎకనామిక్స్' పురస్కారం అందించి సత్కరించి గౌరవించింది. భారత ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వాలు వీరి సేవలను గుర్తించి స్పందించి తగిన పురస్కారాలు అందించకపోవటం శోచనీయం.


ప్రేమ్‌చంద్ గారు తమ జీవిత చరిత్రను 'ఆన్ ది ఫ్రింజెస్ ఆఫ్ గవర్నమెంట్ –ఎ పర్సనల్ జర్నీ'గా రాశారు. తాను పుట్టిన, తిరుగాడిన కడవకొల్లు, వీరవల్లి, ఉయ్యూరులలోని ఆనాటి జనజీవన పరిస్థితులను గ్రంథస్థం చేసిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. తన కుటుంబం చదువు, ఉద్యోగాలు, సామాజిక పరిస్థితులు, సహచరులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొదలైన వారి గురించి నిర్మొహమాటంగా ఆత్మీయంగా రాశారు. ఆయన జీవితచరిత్ర 'ఒక సమర్థుని జీవిత చరిత్ర' అనిపిస్తుంది. అర్ధ శతాబ్దికి పైగా అమెరికాలో ఉంటూ, ప్రపంచ ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలలో ఒకరుగా గుర్తింపు పొందారు. సదరన్ కాలిఫోర్నియా ఇర్విన్‌లో నివాసముండే వీరు, ప్రస్తుతం పదేళ్ళ నుంచి హైదరాబాద్‌లోనే గృహిణి అయిన అర్థాంగి శ్రీమతి రమగారితో కాపురముంటున్నారు. మద్య మాంసాలకు దూరంగా శాకాహారిగా ఉంటున్న ఆ దంపతులు అందరికి ప్రేరణ, ఆదర్శం. నిజాయితి బాధ్యతా, అంకితభావంతో కర్తవ్య నిర్వహణ చేసిన ప్రేమ్‌చంద్ గారు, అందరిలో వాటిని ఆశిస్తారు.

శ్రీ మైనేని గోపాలకృష్ణగారి ప్రేరణ, పూనిక, స్పాన్సర్ షిప్‌తో ప్రేమ్‌చంద్ గారికి ఉయ్యూరులో 2008 డిసెంబర్‌లో నేను కన్వీనర్‌గా ఉన్న సాహితీ మండలి ఆధ్వర్యంలో చంద్రునికో నూలుపోగులాగా ఆ 'ప్రతిభా ప్రేమ్ చంద్రునికి' ఘన సత్కారం జరిపి ధన్యులమయ్యాం.

ఆధారం– నేను రాసిన 'కెమోటాలజి పిత డా కొలచల సీతారామయ్య'గారి పుస్తకంలో "అజ్ఞాత మార్గదర్శి" పేరుతో ముందుమాటలు రాసిన ప్రేమ్‌చంద్ గారిపై నేను రాసిన "శ్రీ ప్రేమ్ చంద్ గారి పరిచయం" వ్యాసం.❁

## 55) బోదకాలు, పాండురోగం, టైఫాయిడ్లకు మందు, ఆరియోమైసిన్ కనిపెట్టిన డా.యల్లాప్రగడ సుబ్బారావు

యల్లాప్రగడ సుబ్బారావు (జనవరి 12, 1895 – ఆగష్టు 9, 1948)



భారతదేశానికి చెందిన వైద్యశాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. లెదర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా ఫోలిక్ ఆమ్లం యొక్క నిజస్వరూపాన్ని కనుగొన్నాడు. అందులోని బంగారువన్నె భస్మం స్ప్రూవ్యాధి, మక్రోసైటిక్ అనీమియా అనురక్త హీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అసమానమైన, అద్భుతమైన మందుగా నిర్ణయింపబడింది. క్షయ రోగనివారణియగు ఐసోనికోటినికాసిడ్, హైడ్రాక్సైడ్మందులను కనుగొన్నారు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మందులను కనుగొన్నాడు.

**బాల్యం - విద్యాభ్యాసం**

ఇయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరంబస్తీలో 1895, జనవరి 12న జన్మించారు. తండ్రి పేరు జగన్నాథం. ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల చదువులు పూర్తిచేసేటప్పటికి తండ్రి చిరు ఉద్యోగిగానే రిటైర్ అయ్యాడు. ఇక ఈయనను చదివించడానికి తండ్రి వెనుకంజవేయగా తల్లి పట్టుబట్టి ఈయనను రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ పరీక్ష చదివించారు. ఫెయిలయ్యారు. ఇంతలో తండ్రి మరణించాడు. తల్లి పట్టుదలతో మద్రాసుకు పంపదల్చగా చేత చిల్లిగవ్వలేదు. పుస్తెలు అమ్మి కొడుకు చదువుకు ఇచ్చింది.

మద్రాసు హిందూ ఉన్నత పాఠశాలలో చేరి, చదువులో ముందడుగు వేశాడు. పేదరికంలో విద్యాపరమైన నైరాస్యంతో కూడా భవిష్యత్తుపట్ల ఆత్మవిశ్వాసంతో వర్తమాన ఇబ్బందులను అధిగమించే సాహసం ఈయనకు బాల్యంలోనే అబ్బింది. సంఘ సంస్కర్త చిలకమర్తి లక్ష్మీనరసింహం ప్రభావం ఈయన మీద బాగా పొడ సూపింది. మద్రాస్, మైలాపూర్లోని రామకృష్ణమిషన్వైపు కూడా ఆకర్షితుడాయ్యారు. వైద్యం నేర్చి, మిషన్లో చేరి సన్యాసిగా అందరికీ వైద్యసేవలు అందించాలన్న అలోచన కూడా చేశారు. తన ఆలోచనను వివరింపగా, ససేమిరా అంగీకరించలేదు. బంధువుల సహకారంతో మద్రాసు మెడికల్ కాలేజీ ఇంటర్మీడియట్డిస్టింక్షన్లో పాసయిన ఈయనను చేర్పించిందింది. ఈ ఘటన చరిత్ర గతిని మార్చివేసింది.

దేశ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో విదేశీ దుస్తులను బహిష్కరించి, ఖద్దరు దుస్తులతో కాలేజీకి వెళ్ళిన ఈయన కాలేజీ అధికారుల ఆగ్రహానికి గురయ్యారు. ఇంతలో మరో దుర్ఘటన జరిగింది. అత్యంత సన్నిహితుడైన పెద్దన్నయ్య పురుషోత్తం భయంకరమైన 'స్ప్రూ' వ్యాధితో మరణించాడు. ఈ బాధనుండి కోలుకోలేకముందే, వారం రోజుల వ్యవధిలో మరో సోదరుడు కృష్ణమూర్తి కూడా ఇదే వ్యాధికి బలయ్యాడు. ఈ రెండు

మరణాలు ఈయనను తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. ఎంతటి శ్రమపడి అయినా ఈ వ్యాధికి ముందు కనుగొనాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

ఆర్థిక ఒత్తిడి ఎంతగా ఉన్నా, ఎన్ని అవరోధాలు ఎదురైనా చదువు కొనసాగించాలని నిశ్చయించుకున్నాడు. మద్రాసు ఇండియన్మెడికల్ కాలేజీలో ఎల్.ఐ.ఎం.చేసి, కార్పొరేషన్ ఆయుర్వేద హాస్పటల్లో నెలకు అరవై రూపాయల జీతం మీద పనిచేశాడు. విదేశాలకు వెళ్ళి పరిశోధనలు చేయాలని వైద్యశాస్త్రాన్ని శోధించి, పరిశోధించి అనేక రహస్యాలను వెలికితీయానల్ల దృఢకాంక్షను రోజు రోజుకీ బలపరచుకున్నాడు. ఈ సందర్భంలోనే ఈయన ఆలోచనాశైలి ఇలా ఉంది.

ఈ ప్రకృతిని శోధించి పరిశీలించే శక్తిని, తనను తాను ఉద్ధరించుకునే మేధస్సును మానవుడు అంతరాత్మ ద్వారా సాధించాడు. అయితే విజ్ఞానశాస్త్ర పరిధిలో అది చాలా చిన్న అడుగు మాత్రమే. సంఘర్షణ, పరిశోధకత్వం మానసిక స్థాయిలోనే జరిగింది. ఈ అంశాన్ని నేను ద్రవస్ఫటికాలను అధ్యయనం చేసినప్పుడు గ్రహించాను. ఇవి ఏకకణ సూక్ష్మజీవి (అమీబా) భౌతిక ధర్మాలను కలిగి ఉంటాయి. ప్రాణశక్తి మాత్రం గ్రహాంతర రోదసి నుంచి లభించింది. ఈ జీవశక్తి ఏదో తెలియని కారణాలవల్ల విచిత్రంగా ద్రవస్ఫటికాల తరహా పదార్థాలలో ప్రవేశించి వుంటుందని నా అభిప్రాయం. ప్రకృతి-సృష్టి భ్రమణంలో మనకు తెలియకుండా అవగాహనకు అందని ఖాళీలను మనం పూరించవలసి ఉంది.

సుబ్బారావు భావాలలో నైశిత్యము ఉంది. లోతైన పరిశోధనా పటిమా ఉంది. 1925 ప్రాంతంలో ఆయన అతిసారవ్యాధితో శుష్కించిపోయారు. మద్రాసులోనే ఉన్న ఆనాటి ప్రసిద్ధ ఆయుర్వేద భిషగ్వరులు ఆచంట లక్ష్మీపతి వైద్యం చేసి ప్రాణరక్షణ చేశారు. ఈ వ్యాధినే ఉష్ణమండలస్ప్రూ వ్యాధిగా నిర్ధారించారు. ఇరువురు సోదరులూ ఈ వ్యాధితోనే మృతి చెందారు. ఆ రోజుల్లో దీనికి సరైన ఔషధం లేదు. రెండు దశబ్దాల అనంతరం దీనికి మందు (ఫోలిక్ఆసిడ్) కనిపెట్టారు.

**పరిశోధనలు**

హార్వర్డ్స్కూల్ ఆఫ్ట్రాపికల్మెడిసి న్నుండి డిప్లొమా పొందిన తర్వాత, హార్వర్డ్లో తనకు ఆచార్య పదవి తిరస్కరించడము వలన ఈయన లెడర్లీ ప్రయోగశాలలో చేరాడు. ఈయన రూపొందించిన హెట్రజాన్ అను ద్రగ్రపంచ ఆరోగ్య సంస్థచే ఫైలేరియాసిస్ (బోదకాలువ్యాధి) నివారణకు ఉపయోగించబడింది. సుబ్బారావు పర్యవేక్షణలో బెంజమిన్డుగ్గర్ 1945లో ప్రపంచములోనే మొట్టమొదటి టెట్రాసైక్లిన్యాంటీ బయాటిక్ అయిన ఆరియో మైసిన్ను కనుగొనెను.


సుబ్బారావు సహచరుడు మరియు 1988లోగెట్రూడ్ఎలియాన్తో కలిసి

వైద్యశాస్త్ర నోబెల్బహుమతి పంచుకొన్న జార్జిచ్బింగ్స్మాటల్లో "ఫిస్క్ అసూయతో సుబ్బారావు యొక్క పరిశోధనలను వెలుగు చూడనీయకపోవడము వలన సుబ్బారావు కనుగొనిన కొన్ని న్యూక్లియోటైడ్లను అనేక సంవత్సరాల తర్వాత ఇతర పరిశోధకులచే తిరిగి కనుగొనవలసి వచ్చినది".

కొత్తగా కనుగొనిన ఒక శిలీంద్రము (ఫంగస్) నకు ఈయన గౌరవార్ధము సుబ్బారోమైసిస్ప్లెండెన్స్ (Subbaromycessplendens) అని నామకరణము చేశారు. 1947లో అమెరికా పౌరసత్వమునకు అర్హత పొందినా సుబ్బారావు తన జీవితాంతము భారతీయ పౌరునిగానే మిగిలిపోయాడు. తన జీవితమును మొత్తము వైద్యశాస్త్ర పరిశోధనకు అంకితము చేశాడు.

**మరణం**

డాక్టర్ యల్లాప్రగడ 'కరోనరిత్రాంబసిస్' వ్యాధితో 1948 ఆగష్టు 9వ తేదిన అమెరికాలో కన్నుమూశారు. లెడర్లీ వైద్యపరిశోధనా కేంద్రం ముఖద్వారం దాటిన తర్వాత పెద్ద కాంస్యఫలకంపై ఉన్నడా. యల్లాప్రగడ సుబ్బారావుగారి చిత్రం క్రింద 'యల్లాప్రగడ సుబ్బారావు-1886-1948 పరిశోధకులు, విద్యావేత్త, తత్వవేత్త, దయామయుడు. లెడర్లీ పరిశోధనా సంస్థ డైరెక్టర్" అన్నవాక్యాలు ఆయన జ్ఞాపకార్థం ఉంచింది. అంతేకాకుండా ఈ ప్రముఖ భారతీయ వైద్యునిపట్ల గౌరవ సూచకంగా బొంబాయిలోని బల్సార్లో నిర్మించిన తమ ప్రయోగశాలకు డా.యల్లాప్రగడ సుబ్బారావు సంస్థ అని నామకరణం చేశారు లెడర్లీ సంస్థవారు.❀



## 56) కంప్యూటర్‌పై తొలి తెలుగు పుస్తకం రాసిన ఆచార్య వేమూరి వెంకటేశ్వరరావు

**జీవితవిశేషాలు**

వేమూరి వేంకటేశ్వరరావు వృత్తిరీత్యా యూనివర్సిటీ ఆఫ్కేలిఫోర్నియాలో, కంప్యూటర్సైన్సు విభాగంలో, ఆచార్య పదవిలో పనిచేశాడు. వేమూరి వేంకటేశ్వరరావుగారు విశాఖజిల్లా, చోడవరంలో వేమూరి సోమేశ్వరరావు మరియు తెన్నేటి సీతమ్మ దంపతులకు జన్మించారు. తూర్పుగోదావరి జిల్లా, తునిలో పెరిగారు. ప్రాథమిక, ఉన్నత విద్యను తుని ఉన్నత పాఠశాలలో పూర్తిచేసి, బందరులో గల హిందూకళాశాలలో 1952-54లో

ఇంటర్మీడియట్ చదివారు. 1954– 58లో కాకినాడలోని ఇంజనీరింగు కళాశాలలో బి.ఇ.ని పూర్తిచేసారు. తరువాత ఆయన మిచిగన్లోని డిట్రోయిట్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.పట్టాను పొందారు. 1968లో లాస్ఏంజిల్స్లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి చేసారు. నైవేలీలిగ్నయిట్ప్రాజెక్ట్, భిలాయ్యిన్ప్రాజెక్టులోఉద్యోగాలను చేసారు.

**విజ్ఞానశాస్త్ర రచయితగా**

ఆధునిక విజ్ఞానశాస్త్రాన్ని జనరంజక శైలిలో రాయటంలో సిద్ధహస్తుడు. ఈయన 1967 ప్రాంతాలలో కంప్యూటర్లమీద మొట్టమొదటి తెలుగు పుస్తకం రాశాడు. ఇది తెలుగుభాషా పత్రికలో రెండున్నర ఏళ్ళపాటు ధారావాహికగా ప్రచురించబడింది. తరువాత ఈయన తెలుగులో రచించిన పుస్తకాల జాబితా:

❀ జీవరహస్యం (ప్రాణంలేని జడ పదార్థం నుండి జీవి ఎలా పుట్టిందో చెప్పే కథ), రసగంధాయ రసాయనం (ఇంటింటా, వంటింటా వాడే సాధారణ పదార్థాల వెనుకఉన్న రసాయన శాస్త్రం),

❀ జీవనది (మన శరీరంలో ప్రవహిస్తూ మనకి ప్రాణాన్ని ఇచ్చే రక్తం కథ), కినిగె ప్రచురణ

❀ విశ్వ స్వరూపం (ఈ విశ్వం యొక్క పుట్టుపూర్వోత్తరాల కథ), కినిగె ప్రచురణ

❀ నిత్య జీవితంలో రసాయన శాస్త్రం, (సాధారణ పదార్థాల వెనుక ఉన్న రసాయన శాస్త్రం), కినిగె ప్రచురణ

❀ ప్రాణి ఎలా పుట్టింది? (జడ పదార్థం నుండి జీవి ఎలా పుట్టిందో చెప్పే కథ), కినిగె ప్రచురణ

❀ అలనాటి అమెరికా అనుభవాలు, (1960 దశకంలో అమెరికా ఎలా ఉండేదో చెప్పిన అనుభవాలు), కినిగె ప్రచురణ

❀ కించిత్భోగో భవిష్యతి (సైన్సు ప్రాతిపదికగా కల కథలు), కినిగె ప్రచురణ

❀ మహాయానం (సైన్సు ప్రాతిపదికగా కల కల్పిత కథలు), కినిగె ప్రచురణ

❀ ధర్మ సంస్థాపనార్థం (రకరకాల కల్పిత కథలు)

❀ రామానుజన్నుండి ఇటూ అటూ, (రామానుజన్చేసిన పనిని అందరూ అర్థం చేసుకోడానికి చేసిన ప్రయత్నం), కినిగె ప్రచురణ

❀ ఫెర్మా చివరి సిద్ధాంతం, (పైథాగరోస్సిద్ధాంతాన్ని సాధారణీకరించడంలో ఇబ్బందులు అందరికీ అర్థం అయ్యే పద్ధతిలో), కినిగె ప్రచురణ

❀ తెలుగులో కొత్తమాటలు (తెలుగులోకి క్రొంగొత్త మాటలు ప్రవేశపెట్టే విధానాలు), కినిగె ప్రచురణ, 2016

❋ చుక్కల్లో చంద్రుడు: చంద్రశేఖర్కథ, (ప్రఖ్యాత నక్షత్ర భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత జీవిత చరిత్ర), సుజనరంజని, ఆగస్టు 2017, సిలికాన్ ఆంధ్ర ప్రచురణ, కినిగె ప్రచురణ, 2017

❋ గుళిక రసాయనం (క్వాంటం కెమెస్ట్రీ), కినిగె ప్రచురణ, 2018.

ఈ కాలంలోనే ఈ కథలని రాయటానికి కావలసిన శాస్త్రీయపదజాలాన్ని ఈయన ఒకచోట చేర్చి ఆంగ్లం–తెలుగు మరియు తెలుగు–ఆంగ్లం నిఘంటువు మరియు పర్యాయ పదకోశం అనే (English-Telugu and Telugu-English Dictionary and Thesaurus) నిఘంటువుని ప్రచురించాడు. దీనిలోని ఆంగ్లం–తెలుగు ప్రతిలోని పదాల వెతుకుటకు సాహితీ.ఆర్గ్‌లో లభ్యం. ఈ నిఘంటువులోని ఇంగ్లీషు–తెలుగు భాగం వికీపీడియాలో కూడ చూడవచ్చు. వేమూరిని ఘంటువు (ఇంగ్లీషు–తెలుగు). బర్కిలో ఉన్న కేలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో తెలుగుపీఠం నెలకొల్పడానికి 2006 నుండి నిధులు సేకరిస్తున్నారు. తెలుగు పాఠాల బోధన 2007లో మొదలయింది. ఇప్పటికి (అనగా 2017కి) శాశ్వతనిధిలో దరిదాపు 500,000 నిల్వ ఉన్నాయి. ఈయన ఎకో ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థని స్థాపించి నడిపేరు (2000–2010 వరకు). పర్యావరణ పారిశుధ్యం, గ్రామీణ సంక్షేమం, బీద విద్యార్థులకి వేతనాలు కల్పించటం, విద్యారంగంలో ప్రతిభావంతులకి పురస్కారాలు, తెలుగుభాషని పునరుద్ధరించటానికి ప్రయత్నాలు ఈ సంస్థ ఆశయాలు.❋



## 57) నంబర్థీరీ, సమ్మబిలిటిలపై గొప్ప పరిశోధనలు చేసిన డా. కొమరవోలు చంద్రశేఖరన్

21-11-1920 మచిలీపట్నంలో పుట్టిన డా.కొమరవోలు చంద్రశేఖరన్ గుంటూరులో ప్రాథమిక విద్య బాపట్లలో హైస్కూల్ విద్య చదివి, మద్రాస్ ప్రెసిడెన్సి కాలేజి నుంచి గణితంలో మాస్టర్ డిగ్రీ పొందాడు. 1943–45లో మద్రాస్ యూనివర్సిటీలో రిసెర్చ్ స్కాలర్‌గా ఉండి, 1943–46లో ప్రెసిడెన్సి కాలేజ్లో పార్ట్టైం లెక్చరర్‌గా పనిచేస్తూ కేంబ్రిడ్జిలో రామానుజన్గారి సహచరులైన

ఆనందరావు వద్ద పి.హెచ్. డి.అయ్యాడు.

అమెరికా వెళ్లి ప్రిన్సన్యూనివర్సిటిలో ఇన్స్టిట్యూట్ఫర్ అడ్వాన్స్డ్‌స్టడీలో 1949లో పనిచేస్తుండగా హోమీభాభా ఆయనను టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ఫండమెంటల్రిసెర్చ్లో చేరమని ఆహ్వానించగా చేరి, ప్రపంచ గణిత శాస్త్రవేత్తలతో చక్కని సంబంధాలు నెరపి, వారిని ఆహ్వానించి విలువైన ప్రసంగాలు చేయించి ప్రేరణ కలిగించాడు. అప్పటికే అది ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందిందగా, దాని కీర్తి మరింత వ్యాపించేట్లు చేశాడు. 1955-61లో ఇంటర్నేషనల్మాథమెటికల్యూనియన్ ఎక్సిక్యూటివ్కమిటీ మెంబర్ అయి సెక్రెటరి చేసి, 1971-74లో ప్రెసిడెంట్ అయ్యాడు. ఈ సంస్థలో ఆయన పని చేసిన 24సంవత్సరాల కాలం అత్యంత విలువైనది.

తర్వాత ఇంటర్నేషనల్యూనియన్ ఆఫ్సైంటిఫిక్యూనియన్స్కు 1963-66లో వైస్ ప్రెసిడెంట్, 1966-70లో సెక్రెటరి జనరల్ అయ్యాడు. 1961-66 భారత ప్రభుత్వానికి సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీలో మెంబర్గా ఉన్నాడు. 1959లో పద్మశ్రీ అవార్డ్, 1963లో శాంతిస్వరూప్భట్నగర్ అవార్డ్, 1966లో రామానుజన్గోల్డ్మెడల్పొందాడు. 1956 నుంచి నాలుగేళ్ళ కొకసారి టాటా ఇన్స్టిట్యూట్లో జరిగే 'ఇంటర్నేషనల్ మేథమెటికల్కల్లొక్వియం'కు ముఖ్యభూమిక పోషించాడు. చంద్రశేఖర్పూనిక పట్టుదలతోనే 1957లో టాటా సంస్థ శ్రీనివాస రామానుజన్ నోట్బుక్స్ను ప్రచురించింది. ఇండియన్మాథ మాటికల్సొసైటీజర్నల్కు ఎడిటర్గా కూడా ఉన్నాడు. ఈ జర్నల్లో ప్రపంచవ్యాప్త గణితశాస్త్ర వేత్తల విలువైన పరిశోధన పత్రాలు ముద్రిచబడినాయి.

1965లో 'టాటాకు టాటా' చెప్పి, జూరిచ్లో EidgerossischeTechnische Hochschule లో చేరి పనిచేస్తూ నంబర్థీరీ., సమ్మబిలిటిలపై విలువైన పరిశోధనలు చేశాడు. గణిత శాస్త్రానికీ, ముఖ్యంగా భారతీయ గణితశాస్త్రానికి డా. కొమరవోలు చంద్రశేఖరన్ సేవలు చిరస్మరణీయం.❁



## 58) కంట్రోల్ మెకానిజం ఫర్ అన్ నోస్ సిస్టమ్స్కు పేటెంట్ పొందిన ఏయిరోస్పేస్ సైంటిస్ట్ బందా శివసుబ్రహ్మణ్యం

ఇండియన్, అమెరికన్ ఎయిరోస్పేస్ ఇంజనీర్డా.బందా శివసుబ్రహ్మణ్యం విజయవాడలో జన్మించాడు. 1974లో వరంగల్రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ నుండి ఎలెక్ట్రానికల్ ఇంజనీరింగ్లో డిగ్రీ పొంది,

బెంగుళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్సైన్స్లో ఏయిరో స్పేస్ ఇంజనీరింగ్లో ఏం.ఎస్సి. 1976లో అయ్యాడు. అమెరికా వెళ్లి సిన్సినాటి యూనివర్సిటిలో కొద్దికాలం, ఒహాయోలోని డేటన్లోనిరైట్యూనివర్సిటిలోనూ సిస్టమ్స్ ఇంజనీరింగ్లో మరో మాస్టర్ డిగ్రీ 1978లో పొందాడు. ఇక్కడే ఏయిరో స్పేస్ ఇంజనీరింగ్‌లో 1980లో పి.హెచ్‌డి అయ్యాడు. ఆయన పరిశోధన అంశం "Maximum likelihood identification of aircraft lateral parameters with unsteady aerodynamic modeling".

రైట్పాటర్సన్ ఎయిర్ఫోర్స్బ్ స్లోయుఎస్ ఎయిర్ఫోర్స్లొట్టైనమిక్లాబ్ అనేలో రిసెర్చ్ ఇంజనీర్‌గా 1981లో చేరి, హౌస్రిసేర్చ్ఛర్గావృత్తి ప్రారంభించాడు. బ్రాంచ్చీఫ్ అయ్యేముందు గ్రూప్లీదర్, ప్రోగ్రాం మేనేజర్‌గా చేశాడు. 1996- 2000లో ఎయిర్వెహికల్స్డైరెక్టరేట్కు టెక్నికల్ లీడర్‌గా ఉన్నాడు. 2000 నుంచి 2011 వరకు డైరెక్టర్ ఆఫ్టికంట్రోల్సైన్స్సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ అండ్సీ నియర్సైంటిస్టా, 2011-12లో అయిర్వెహికల్స్డైరెక్టరేట్లో చీఫ్సైన్టిస్టా ఉన్నాడు.

నావల్రిసెర్చ్, నేషనల్ ఎయిరోనాటిక్స్ అండ్స్పేస్సెంటర్వంటి ప్రముఖ సంస్థలకు కూడా బందాగారు సలహాదారు. ఎన్నో టెక్నికల్ ఆర్గనైజేషన్లలో పనిచేశాడు. ప్రొఫెషనల్సైంటిస్ట్స్ అవార్డ్కమిటీ సభ్యుడు. ఎయిర్ఫోర్స్రిసెర్చ్లాబ్స్లో కూడా control mechanism for unknown systems which can be applied to an arbitrary electro-mechanical system without prior knowledge of its transfer function,[4] and the second for a smart controller[5] using artificial intelligenceలపై పేటెంట్లు పొందాడు.

Awards and honors [edit]

- 2000 IEEE Control Systems Technology Award [6]
- 2001 Evening plenary speaker, Special Sessions, IEEE Conference on De cision and Control [7]
- 2002 Fellow, Institute of Electrical and Electronics Engineers (IEEE)[8]
- 2002 Board of Governors, IEEE Control Systems Society [9][10]
- 2002 General Chairman, AIAA Guidance, Navigation and Control Confer ence
- 2004 National Academy of Engineering



## 59) ఆంధ్రప్రదేశ్‌లో మొదటి గుండెమార్పిడి శస్త్రచికిత్స చేసిన డా.ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా తమిరిశ గ్రామంలో శ్రీ ఆళ్ళ వెంకటేశ్వరరావు శ్రీమతి ఝాన్సిబాయి దంపతులకు జన్మించిన డా.ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, అక్కడే జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివి 1974లో పదవతరగతి ఫస్ట్క్లాస్లో పాసయ్యాడు. కుటుంబం గుంటూరుకు మారటం వలన గుంటూరు జేకేసి కాలేజిలో, చదివి 1976లో బిఎస్సిడిగ్రీఫస్ట్క్లాస్డిస్టింక్షన్లో పాసయ్యాడు. అక్కడే మెడికల్కాలేజిలో చదివి 1982లో ఎంబిబిఎస్పాసయ్యాడు. 1985లో జనరల్సర్జరిలో ఎం.ఎస్.చేసి, వెల్లూరులో ప్రొఫెసర్నాన్లీజాన్, ప్రొఫెసర్పిఎస్తైరాజ్లతోనాన్పిజి రిజిస్ట్రార్‌గా, పిజి రిజిస్ట్రార్‌గా క్రిస్టియన్మెడికల్కాలేజి హాస్పిటల్లో కార్డియోథొరాసిక్సర్జరీడిపార్ట్మెంట్లో పనిచేశాడు. కార్డియోథోరాసిక్సర్జరీలో 1990 ఏం. సి. హెచ్.ను చెన్నైలోని డా.ఏంజిఆర్మెడికల్యూనివర్సిటిలో చేశాడు. అదే ఏడాది ఢిల్లీ నేషనల్బోర్డ్ ఆఫెక్సామినేషన్స్ అదే సబ్జెక్ట్లోడిఎన్బి. పాసయ్యాడు. 1992 నుంచి రెండేళ్ళు హైదరాబాద్ నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్మెన్సెస్ (నిమ్స్)లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేసి, కలకత్తాలోని ఐ. ఐ. ఎం.లో 2010 సీనియర్మేనేజిమెంట్ప్రోగ్రాం పూర్తిచేశాడు.

హైదరాబాద్ అపోల్లో హాస్పిటల్ సీనియర్ కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మొదటి గుండెమార్పిడి శాస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి రికార్డ్ సృష్టించాడు కూడా ఆళ్ళ గోపాలకృష్ణగోఖలే. 2016లో కేంద్రప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించింది.❁


## 60) ట్రాంబే న్యూక్లియర్రియాక్టర్, బాంబేహై ఆయిల్ క్షేత్రాల పరిశోధకుడు డా. నూతక్కి భానుప్రసాద్


21-2-1928న విజయవాడలో డా. నూతక్కి భానుప్రసాద్ మాజీ పార్లమెంట్ మెంబర్, ఒరిస్సా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ నూతక్కి రామశేషయ్య, శ్రీమతి పున్నమ్మ దంపతులకు జన్మించాడు. పార్వతీపురం విశాఖాలలో చదివి, 1947లో మద్రాస్

యూనివర్సిటి నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఆనర్స్డిగ్రీ పాసయ్యాడు. 1953లో అమెరికాలోని ఒహాయి రాష్ట్రంలో క్లీవ్లాండ్లోనికేస్ ఇన్స్టిట్యూట్ ఫ్ టెక్నాలజీలో అడ్వాన్స్డ్రిసెర్చ్చేసి, ఇండియా తిరిగివచ్చి, కలకత్తాలోని అల్యూమినం కంపెని ఆఫ్కెనడామాంత్రియాల్కు అనుబంధ సంస్థలో చేరి ఒక ఏడాది ఉన్నాడు.

1954లో డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జిలో లోహెడ్రిసెర్ర్చ్గాప్లో చేరి 61 వరకు పనిచేశాడు. ఈ కాలంలోనే CIRUS రియాక్టర్కు ప్రాజక్ట్ మేనేజరుగా 1958 నుంచి 61 వరకు ఉండి రిటైరయ్యాడు. తర్వాత 1962 నుంచి 1974 వరకు AFM, SEL, OXEECO, PIPL మొదలైన ప్రైవేట్ కంపెనీలలో పనిచేశాడు. 1974లో ఆయిల్ అండ్నే చురల్గాస్కమిషన్ ఛైర్మన్ అయి 1978 వరకు ఉన్నాడు. తర్వాత మినిస్ట్రీ ఆఫ్పవర్లో ప్రభుత్వ సెక్రేటరిగా వాషింగ్టన్డిసిలోని వరల్డ్బాంక్కుకన్సల్టంట్గా 1992 వరకు పనిచేశాడు. ఆంద్రప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా 1986 నుండి రెండేళ్ళు సేవలందించాడు. తర్వాత దాని బోర్డ్ ఆఫ్గవర్నర్స్మెంబర్ అయ్యాడు. ఇండియన్ ఎలెక్ట్రానిక్స్ కార్పోరేషన్, ఇండియన్ ఓవర్సీ స్బాంక్లకు బోర్డ్మెంబర్. శ్రీమతి అనంతలక్ష్మిని పెళ్ళాడి నలుగురు కుమారులకు తండ్రి అయ్యాడు. 85వ ఏట డా. భానుప్రసాద్ హైదరాబాద్‌లో 29-4-2013న మరణించాడు.

భానుప్రసాద్ సేవలలో మూడు ముఖ్య విశషయాలున్నాయి 1) ట్రాంబేలోని మొట్టమొదటి న్యూక్లియర్రియాక్టర్నిర్మాణంలో భాగస్వామి 2) బాంబే హై ఆయిల్క్షేత్రాల అభివృద్ధిలో పాలుపంచుకొన్నాడు 3) మొదటి ఇండియన్మెగ్నీషియం ప్లాంట్నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాడు. ఈయన సేవలకు హైదరాబాద్ జవహర్లాల్నెహ్రూటెక్నలాజికల్ యూనివర్సిటి 'ఆనోరస్కాసా' డిగ్రీ 1975లో ప్రదానం చేసింది. 1978 డాక్టర్ ఆఫ్ఫిలాసఫీ ఇచ్చి అంధ్ర విశ్వవిద్యాలయం సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్సైన్సెస్కు మెంబర్‌గా ఎన్నికయ్యాడు. హైదరాబాద్ మేనేజిమెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుడు. 1960 పద్మశ్రీ పురస్కారం పొందాడు. 2003లో 'పెట్రోటెక్లైఫ్టైం అచీవ్మెంట్' అవార్డ్ పొందాడు.❁





## 61) లోహశాస్త్ర పరిశోధకుడు

## డా.బూదరాజు శ్రీనివాసమూర్తి

13-2-1964న విజయవాడలో జన్మించిన డా. బూదరాజు శ్రీనివాసమూర్తి, అక్కడి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో మెటల్లర్జికల్ ఇంజనీరింగ్లో డిప్లోమా పాసై, నాగపూర్విశ్వేశ్వరయ్యారీజినల్కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్లోమెటల్లర్జికల్ ఇంజనీరింగ్లో 1986 సర్వోత్కృష్ట స్థాయిలో బిటెక్ పాసయ్యాడు. బెంగుళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్సైన్సెస్లోమాస్టర్స్డిగ్రీ, 1992లో డా. ఎస్ రంగనాథన్ వద్ద పిపెచ్డి అయ్యాడు. Study of Amorphous Phase Formation by Mechanical Alloying in Ti Based Systems అనేది ఆయన పరిశోధన అంశం. మెకానికల్ అల్లాయింగ్లో మొదట కృషిచేసింది ఆయనే. నాన్క్రిస్టలైన్మెటల్స్ అండ్ అల్లాయ్స్, హై ఎంట్రోపి అల్లాయ్స్, బల్క్మెటాల్లిక్గ్లాస్, క్వాజిక్రిష్టలైన్ అల్లాయ్స్, గ్రైన్రిఫైన్మెంట్ అండ్మాడిఫికేషన్స్ ఆఫ్ అల్లాయ్స్, అల్యూమినంబెసేడ్కాంపోజిట్స్, దిథర్మోడైనమిక్స్ అండ్కైనేటిక్స్ ఆఫ్ట్రాన్స్ఫర్మేషన్స్, ఎలెక్ట్రాన్మైక్రోస్కోపి, యాటంప్రోబ్టోమోగ్రాఫి వంటి క్లిష్ట విషయాలపై అద్భుత పరిశోధనలు చేసి ఫలితాలు రాబట్టాడు.

మూర్తి ఐఐటి మద్రాస్లో 'నేషనల్ఫెసిలిటిఫర్యాటంప్రోబ్టోమోగ్రఫీ' నెలకొల్పాడు. ప్రపంచం మొత్తంమీద ఇదే మొట్టమొదటి యాటంప్రోబ్. ఇది characterize materials in 3D at the atomic scale చేయగలదు. అక్కడే ఈలిబిదిరిదీ-IITM Centre of Excellence on Advanced Materials and Manufacturing' కూడా ఆస్ట్రేలియాలోని డీకిన్యూనివర్సిటితో కలిసి ఏర్పాటుచేసి ప్రపంచానికే మార్గదర్శి అయ్యాడు. తన పరిశోధనలపై నాలుగు విలువైన గ్రంథాలు, 400 పరిశోధన పత్రాలు రాశాడు. 39 మంది ఈయన మార్గదర్శకత్వంలో పిహెచ్.డి పొందారు. మరో 20 మంది చేస్తున్నారు. 55 రిసెర్చ్ప్రాజెక్టకు ఆధ్వర్యం వహించాడు. ప్రస్తుతం 13 ప్రాజెక్టతో బిజీగా ఉన్నాడు. 20 పేటెంట్ల కోసం అప్లై చేశాడు.

డా. శ్రీనివాసమూర్తి సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రిస్టేజియస్ అవార్డ్ 'శాంతిస్వరూప్భట్నగర్ అవార్డ్'ను 2007లో పొందాడు. మద్రాస్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్టెక్నాలజీకి హెడ్ ఆఫ్డిపార్టెమెంట్గా, ఐ.ఐ.టి. ఖర్గపూర్లో ప్రొఫెసర్గా చేసి, 2019 నుంచి హైదరాబాద్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్టెక్నాలజీకి డైరెక్టర్గా ఉంటున్నాడు.❁

# 2020 సంవత్సరంలో విడుదలైన ‘సరసభారతి’ వారి నూతన ప్రచురణలు

